UNIVERSAL LIBRARY
OU_204376
UNIVERSAL LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T83 S41Ka   Accession No. T 2498

Author సుబ్బరామప్ప

Title కళాభాషావిజయము. 192

This book should be returned on or before the date last marked below.

శ్రీ ర స్తు.

శ్రీరామచంద్రాయ నమః.

శ్రీ క ళా భా ను వి జ య ము.

(౧) ఆ ర్త ప్ర క ర ణ ము.

శా. లావొక్కింతయు లేదు ధైర్యము విలోలంబయ్యె బ్రాణంబులున్
ఠావుల్ దప్పెను మూర్ఛ వచ్చె తనువున్ డస్సెన్ శ్రమంబయ్యెడిన్
నీవేతప్ప నితఃపరం బెఱుఁగ మన్నింపన్ దగున్ దీనునిన్
రావే యీశ్వర కావవే వరద సంరక్షించు భద్రాత్మకా.

శ్రీకైలాసవాసా! పార్వతీరమణా! శంకరా! భక్తవశం రక్షింపుము. రక్షింపుము. అక్కటా! పరమేశ్వరుఁడు సృజించి నాకీ యధికారం బొసంగినది మొదలిదివఱ కొరికైనను కించిదపకారం బొనర్చి యెఱుఁగ. లోకోపద్రవం బొనరించుచున్న భూతగణంబులను శాసించుటకే గదా పుట్టుకకు కారణము. ఈమహారాజ్య సార్వభౌమపట్టాభిషేకమొనర్చుటయే గాక యణిమాదిసిద్ధులును అఘటనాఘుట మాపరమేశ్వరుఁ డొసంగియున్నవాఁడు. నేనిట్టి పటుఁడను గదా యని యొకపరియైనను గర్వము నొందక [illegible]ానుసారినై యధికారము చూపుచుందును. అఖండమయిన నాయాజ్ఞకుబద్ధులై బహువిధభూతగణములు సంచరించుచుండినను వారిమనముల కెంతయో యాహ్లాదకరుఁడనై యుందుదు. శాంతమార్గముననే భూతగణముల దుర్వృత్తుల

మాన్పి వారియిష్టానువృత్తి వర్తింపకుండునట్లు కొన్ని హద్దులు గల్పించి కర్తృత్వకర్తనాశక వారిప్రేమకు పాత్రుండనై పరిపాలించు చుందును. ఇట్టి నిరపరాధిని యైన నే నెట్టిబంధనంబులం దగులు వడితి, అబ్బా నా సంధు లన్నియు మహామంత్రపాశంబులం బంధింపబడి యమబాధ నొందించుచున్నవి. అయ్యో! నేఁటి కెట్టు వదిదినము లయ్యె. కపాలపురీమధ్యవిభాసితసహస్రసప్తమమ స్తంభసంభృతమహామంటపాంతరసింహాసనంబుపై ... భూ రాజ్యమూర్ధాభిషిక్తుఁడనై పేరోలగం[illegible] నాకు భూ ములు ఛత్రములఁ బట్టుచుందురు. ప్రేతములు చామరము వీచుచుందురు. పిశాచములు మకరతోరణములు బాగు దీర్చుచుందురు. బ్రహ్మరాక్షసులు స్వస్తివాచనాశీర్వచన లొనర్చుచు ప్రత్యహమును పంచాంగశ్రవణ మొనర్చుచుం[illegible] కూశ్మాండములు భేరీమృదంగాది బహువిధవాద్యముల కొల్పుచు ముందు ప్రక్కనిలుచుచుందురు. నైనాయకులు రంబులొనర్చుచు వందిమాగధులు వడువున నడుచుచుం[illegible] ఇట్టి నావైభవం బెందుఁబోయె. దశకోటిభూతగణము ప్రాతనై యున్న నా కింత యాహార మొసఁగువా రైరి[illegible] తుదకు నీర మొసంగువారైనను గనరాక యాఁకటిచే [illegible] మాడి యఘోరింపవలసివచ్చె. భూతములలో నొ[illegible] నా చెంతకు రానియ్యక నన్ను విచారించకుండునట్లు [illegible] యీదురాత్ముం డెంతటి ప్రతిభావంతుఁడో తెలియ జగమున నాకన్న నధికులు లేరను గర్వంబున ను[illegible] ఱుచుంటి, ఇట్టి నాప్రతాప మీదురాత్ముని చెంత ధూళి జనమైనను లేకపోయె. దురాత్ముఁ డన నేల మహాత్ము[illegible]

చెప్పనగునా, లేకున్న జగదప్రతీపప్రతాప తేజోదుర్నిరీక్షుణ
డైన నన్ను మంత్రపాశములచే బంధించునంతటి శక్తి గలుగునే?
అబ్బా! యీ ఘోరమంత్రపాశములచే బంధింపఁబడి నాప్ర
త్యంగంబును నిప్పుడే భస్మమగునేమో యను నంతటి
మంటలు వోడమి గోరుఁ గుడిపించుచున్నవి. ఊపిరి విడుచుట
కైనను శక్తి లేకున్నది. హా! నే నేమి తనవలె క్రూరకృత్య
మొనరించలేదే? యబల నమాయిక తరుణవయస్క యగు
కబాలిక త్ముని బారినుండి తప్పించుట
ప్రక్రమించితి నంతియే గదా! సర్వదేవతామూర్తులును
దకు నేనును మంత్రాధీనులము. అట్టి మంత్రము లన్నియు
నా భైరవుఁడు యానీచుఁడు యీ రాక్షసుని స్వాధీనమం దుండు
నా కిట్టిపాటు వచ్చె. అతనిపై నేఁ జేయు ప్రయత్నము
బూడిదలోని హోమ మయ్యె. ఎంతటివారికైనను
గతులు చాలనప్పు డాఫల మనుభవించియే తీరవలయు.
య్య యాఁకలిచే కడుపు దరికొని మండుచున్నది. నన్ను
రుువా రెవ్వరు? నాపాశబంధములం ద్రెంచువా రెవరు?
రకర్ముని ద్రుంచువా రెవరు? నాయాఁకలి దీర్చువా
ఇఁక ముప్పదిదినములే నాయవధి. ఆవల సజీవముత్రో
గంబును ఖండింపంబడి మంత్రపూతముగా విధియు
నభిచారహోమమున మరణించవలసినదే గదా!
మాత గాయత్రీమహాశక్తి విశ్వామిత్రు నభిచారహో
షుప్పదయై యుండియు త్రిపదాగాయత్రియై యుండు
ంతటివాఁడు. మంత్రాభిచారహోమంబునం దెంతటి
ను నశించవలసినదే. నో రెండె. ప్రాణవాయువులు

స్వస్థానచలనంబు నొందె. హా! యని భూమ్యాకాశంబులు నిండునంతటి యార్తారవంబుచే హిమవత్పర్వతసానుదేశంబు నం దుండు భయంకరారణ్యమధ్యమునం దొక యశ్వత్థవృక్షంబుపై పెద్దభూతము దుఃఖించుచుఁ దన్ను రక్షించుట కేదేవు డైనను జనుదెంచునేమో యని నలుదిక్కులం గాంచుచు నెవ్వరిం గానక నార్తిఁ దూలుచుఁ బ్రాణంబులపై యాశవదలి మరణమే శరణ మని దుఃఖించుచుండె.

(౨) వృ త్తాం త ప్ర క ర ణ ము.

పరమపావన మైన జంబూద్వీపంబునందు గల నవవర్షములలో నతిశ్రేష్ఠతమ మైనది భారతవర్షము. దీనిచుట్టుపరిమితి తొమ్మిదివేలుయోజనములు. స్వాయంభువమన్వంతరమునఁ బ్రియవ్రతమహారాజకుమారుఁ డైన యాగ్నీధ్రునికాలమునుండి తద్వంశీయుఁ డైన జడభరతునిపరిపాలనపర్యంతరం బజనాభం బనియుఁ, బిమ్మట భారతవర్షం బనియుఁ బ్రసిద్ధిఁ జెందినది. ఈ వైవస్వతమనువంశీయుఁ డైన సగరచక్రవర్తి సుతు లఱువదివేలమంది యజ్ఞాశ్వమునకై భూమినిద్రవ్వినందున సముద్రసంధులును ద్వీపకల్పములును యేర్పడి సముద్రమునకు సాగర మను పే రొసంగిననాఁటినుండియే భారతవర్షమే నవఖండములుగా నేర్పడినవి. ఈ నవఖండములలో పరమోన్నతప్రభావప్రకాశతర మైనది మన హిందూఖండము. దీనిని శకుంతలానందనుఁ డైన భరతుఁడు పరిపాలించినప్పటినుండియు భరతఖండ మని యెన్నిక గన్నది. ఈ దేశమునకు మూఁడు దిశలయందు సముద్రమును, వుత్తరదిశయందు హిమాల

యపర్వతమును హద్దులు గలిగియున్నది. సప్తద్వీప నవవర్ష నవఖండములలోఁ బ్రధానమణిప్రాయ మైనది మనహిందూదేశము. ఇందలి ప్రజలు సకలవిద్యాసార్వభౌములు, గౌరవనీయులు, గంభీరహృదయులు, ఆర్తజనరక్షణదీక్షావిచక్షణులు, హీనవిషయములందుఁ బ్రవేశించువారు కారు, హీనమును దూషించెదరు, అందుచేతనే హిందూదేశ మని పేరు వడసినది. "శ్లో॥ హీనం చ దూషయ త్యేషాం హిందూ రి త్యుచ్యతే ప్రియే" అని మేరుతంత్రమునందు గలదు. "హీనం దూషయతీతి హిందూః" అని శబ్దోత్పత్తియు చాటుచున్నది. వీరు కేవలశరీరారోగ్యమునే పురుషార్థమునే స్వార్థలాభమునే ముఖ్య మని నమ్మువారు కారు. ఏకార్య మాచరించవలసి యున్నను తొలుదొలుత భగవదారాధనం బొనర్చి యావల కార్యప్రయత్నం బాచరింతురు. తత్ఫలమును భగవత్ప్రీతి నొనర్చుచుందురు. సర్వభూతసమత్వం బీదేశీయులదే సొమ్ము. పుణ్యపాపముల తారతమ్యం బధికముగా నెఱుంగుదురు. పాపకార్యము లన్న వెనుకంజవేయుదురు. వర్ణధర్మముల కాశ్రమధర్మముల కీదేశమే గణనీయము. పుణ్యతరంగిణులా పుణ్యక్షేత్రములా బహుళతరతరుశోభితదశవిధారణ్యములా? ఆహా! భూస్వర్గం బన, భూకైలాసం బన, భూవైకుంఠం బన, హిందూదేశమే యని ప్రతిజ్ఞచేసి చెప్పనగున. ఇట్టి వున్నతస్థానము ఆర్యావర్తం బనియు, దక్షిణాపథం బనియు రెండువిధములుగా వింధ్యపర్వత దక్షిణోత్తర భూభాగములు ప్రసిద్ధిఁజెందినవి. శ్రీమదాదినారాయణావతారం బగు వేదవ్యాసమహామునీంద్రుఁ డీదేశప్రభావము వర్ణించునప్పు డితరదేశములయందు సహస్రవర్షములు

జీవించి పునరావర్తిగల్గి బహుదుఃఖంబు లనుభవించి పుట్టుచు
చచ్చుచుండుటకన్నను హిందూదేశమున ముహూర్తమాత్ర
ము జీవించి ఖట్వాంగమహారాజాదులవలె శీఘ్రముమోక్షపదవి
జెంది పునరావర్తిరహితశాశ్వతసౌఖ్యం బనుభవించుట మే లని
మహాభాగవతమున వ్రాసియున్నవాఁడు. భగవంతుని యేక
వింశత్యవతారములకు జన్మభూమి యీ భరతఖండమే. షట్చ
క్రవర్తులు, షోడశమహారాజులు, కవిసార్వభౌములు, మన్వంతర
పురుషులు, త్రైలోక్యరాజ్యార్హులు నీ దేశముననే జనించి
యితరవర్షద్వీపములను జయించి వారలచే యరిగొని దేవేంద్ర
వైభవమున నిచ్చుటనే యునికిఁ గల్పించుకొనిరి. వేదములు,
శాస్త్రములు, నానాదేశభాషావైచిత్రియు, వ్రాతవైఖరియు,
నైవోత్సవములు, ధర్మనిర్బంధముల కీదేశమే బీజాంకురము. వే
యేలవిరాట్స్వరూపమున సగుణమూర్తియైన పరమపురుషుని
కీహిందూదేశమే సహస్రారస్థానము. భగవంతుఁ డను శుభ
గ్రహమున కీభరతఖండమే పరమోచ్చస్థానము. జపతపస్స్నాన
సంధ్యాద్యనుష్ఠానముల కీదేశమే యునికిపట్టు. కర్మ భక్తి జ్ఞాన
వైరాగ్య స్వార్థత్యాగ పరోపకారముల కీయజనాభమే మంది
రము. సమస్త సస్య వస్తు ఖనిజంబుల కీ సేతుశీతాచలాంత
ర్నాభియే ధామము. ఇట్టి దేశవాసులు యీపరమపుణ్యాత్ములు
శక్తిహీను లనియుఁ, దెలివి తక్కువ గలవా రనియు, సనాగ
రకు లనియు, హీనస్థితి గలవా రనియు నితరదేశవాసులచే
హేళనం బొనర్పఁబడు చున్నారు గాని యట్లు హేళనం బొనర్చు
వారియందే యీపరిహాసవాక్యములకు దగుచర్య లణఁగి యా
శ్రమించియున్నవి. భారతీయులు కేవలవైరాగ్యపరులు, శరీ

రిములను ప్రపంచవైభవములను నమ్మువారు కారు. సమస్త
వేదశాస్త్రము లెఱింగియుఁ, బ్రకృతిచిత్రములు గమనించియు,
దద్విమర్శ చేసియు పారమార్థికచింతయే ప్రాధాన్యంబు
గా నున్నవా రగుటచే జడభరతునివలె దెలియనివారిరీతి నటిం
తురు. భారతీయులకుఁ దెలియని ప్రకృతిపరతత్త్వవిషయిక
రహస్యములు లేవు. పరమతపస్సిద్ధిగల యామనస్క యోగులు
తమమహిమలం జూపక బాలోన్మత్తపిశాచములరీతి నెట్లు
వర్తింతురో వీ రట్లుందురు. అహంకారమున విఱ్ఱవీగరు. పరా
క్రమముననో ప్రళయకాలరుద్రులు. చెట్లచాటున దాగియు,
నేమరించియు, యంత్రసాధనములఁ బ్రయోగించియు, విష
వాయువులను భూమిలో నుండి విడచియు, కందకములలో
దాగికొనియు శత్రువులను జంపువారు కారు. వీరికీ
యింద్రజాలమాయ లధర్మము లని మనసొగ్గదు. ముఖా
ముఖియుద్ధముఁ దమప్రతాపమునర్గళముగాఁ గనుబఱచి విజృం
భించి శత్రువులను చెండాడుదురు. వెన్నుఁజూపి పఱువెత్తరు.
ఆతత్త్వమును తమలోపమును నెఱుఁగఁగ లేక యితరు
లీనిందావాక్యములు ప్రయోగించి దేవునిచే తాము నిందిం
పఁబడుచున్నారు. మనభారతీయులలో నొక్కొక్కరి నిందా
వాక్యముల కోర్వక భారతీయతత్త్వ మెఱుంగని మూర్ఖుల
కెఱుకగునట్టుల విజృంభించి మహాశక్తిని బైలుపఱచి సకలదేశం
బులవారిని యేవిషయమునందైనను తమకుఁ గ్రిందు చేసి
కొని యున్నవారు. ఇందులకు శ్రీరామ పాండవాది పురాణపు
రుషులును, శంకరాచార్యస్వామి వివేకానందాదిచరిత్రకారు
లును, బాలగంగాధర మహాత్మ గాంధిప్రముఖయాధునికులును

నిదర్శకులు. మఱియు పరమసుస్వభావసాధ్వీతిలకంబు లగు హిందూదేశయువతీమతల్లులసుచరిత్రంబు లెన్న పరమేష్ఠికైన నలవి యగునే? వీరు భర్తయే పరదైవత మని భావించి తదాజ్ఞా బద్ధులై తన్మనశ్చరులై తత్సేవాపరులై తద్ధ్యానమానసులై యుందురేగాని తమసిగ్గును బాటింపక తమధర్మముల ననుసరింపక తమలక్షణములు గమనింపక యితరపురుషులతో సభలలో నుపన్యాసంబు లిచ్చుచుందురా? ఇతరపురుషకరగ్రహణంబు లటుండనీ, స్పర్శచేయుటకైనను మన సొగ్గియుందురా? స్వేచ్ఛల హద్దుమీరి మాటలాడుదురా? తమయధికారమును వెల్లడి పఱతురా? పురుషగౌరవంబున సమభాగార్హ లయ్యుండియుఁ బురుషులకన్న మునుపు తా మితరులచే గౌరవంబు ననుభవింతురా? తమవిద్యను భర్తలకు సహాయ మొనరించుటయందును పుత్రులకు బుద్ధిఁ గఱపుట యందును, పాతివ్రత్యాభివృద్ధియందును, సువ్రతనియమములయందును, శిశుపోషణలయందును, అభ్యాగతాతిథులపూజలయందును వినియోగింతురే గాని తమ ప్రతిభ పత్రికాముఖంబుల వెల్లడించి భర్తను పాకయజ్ఞంబునకు నియమించి యుపన్యాసము లొసంగుపనియే ప్రధానముగా గమనించి మహావిద్వాంసురాం డ్రనుకొనవలె నని పెద్దల నవమానించుచు సనాతనమార్గావలంబకులై యున్న సాధ్వీమణులం జూచి పూర్వకాలశాన స్త్ర మని హేళనం బొనర్చుచు విటపురుషులకు నయనానందకరంబుగ తమసర్వాంగంబులు దృశ్యాదృశ్యంబుగా నుండునటుల దోమతెరవంటి సూక్ష్మవస్త్రంబులం ధరియించి కునిలేనిపని కిటు నటు చరించుచుఁ దమభర్తలకన్నను దామే ప్రజ్ఞావతుల మని వి

వీఁగుచు భర్త భుజియింపక మున్ను భుజియింపుచు విచ్చలవిడి వర్తింతురా? రుగ్నతయో శక్తిహీనతయో యగుసమయమం దైనను తమభర్త లుపచరించుచుండగా మనసొగ్గక విధిలేక వలదని ప్రార్థించుచు దమ్ము నిందించుకొనుచు పశ్చాత్తాపంబు నొందుచుందురు. ఇట్టి సుజ్ఞాననిధులు గనుకనే మనహిందూ సుందరులలో నొకసతి తనభర్త మృతి జెందియుండినను మరల బ్రతికించుకొనియె, నొకసతి తనపతిసన్నిధియం దగ్నిముఖము గాఁ దనపాతివ్రత్యమును స్థిరపఱచుకొనియె, ఒకసతి తనభర్త నిర్యాణమై యున్నను దనకుమాత్ర మహర్నిశలయం దగుప డునట్లు వరమును సంపాదించుకొనియె, ఒకసతి మహాసభ యందు క్రూరులు దనకట్టినపుట్టంబు లొలువబడుచున్నను దన పాతివ్రత్యప్రభావముచే నెడతెగనివలువల నభివృద్ధి నొం దించుకొని తనమానంబును గాపాడుకొనియె. ఇట్టి మాన వతు లీదేశంబున వేనవేలు గలరు. ఈ సతులు దైవభక్తి పతిభక్తిపూరితంబు లగు గ్రంథంబులం జదువుచుందురే గాని లోకవార్తలకు మరగి గృహకృత్యంబులు మాని భర్తసేవ విడనాడి దైవభక్తి మఱచి వ్రతములు మంటగల్పి వాయనదానములపై దుమ్ముఁజల్లి గౌరీపూజల నణఁగఁద్రొక్కి దేశదేశవృత్తాంతపత్రికలను దెప్పించుకొని ప్రత్యేకభవనము లలో దారుమయాసనంబులపైఁ గూర్చొని పరపురుషులతోఁ గరగ్రహణములతోఁ గరతాళధ్వనులతో జదువుచు నవ్వు కొనుచుందురా? ఆహా! యీ భారతీమణుల నొక్కసారి స్మరించిన బహుజన్మపాపములఁ దరియించు. వీరికి వ్రతము లన్న కడుభక్తి. వ్రతము సద్యఃఫలవంతము లైనవి. అపుత్రకు

లనేకు లనేకవ్రతంబు లొనర్చి పుత్రవంతులై యున్నవారు. కొందఱు వ్రతములొనర్చి తమభర్తల నెడతెగని రుగ్మతలనుండి విముక్తిఁ జెందించి రక్షించియున్నవారు. కొందఱు కన్యకలు వ్రతముల నాచరించి తాము కోరినవారినే భర్తగా వరించి సుఖముల నందియున్నారు. వ్రతము లనేకము లీహిందూదేశమున ననేకవిధములుగానున్నవి. అందులో ప్రతిశుక్రవారమును కొందఱు భారతయోషారత్నము లొకవ్రతం బొనర్తురు, ఆవ్రతము దేవీపూజగా పరిణమించును.

ఇంక, మనకథా కాలము చెంత కరుగుదము. నాఁడు శుక్రవారము, పాంచాల (పంజాబ్) దేశముఖ్యపట్టణ మగు మణిస్యందన (కాంపిల్య - లాహోర్) పట్టణమునకు బహిరమునందు భువనేశ్వరీదేవాలయం బలంకరింపఁబడి యుండెను. దేవీవిగ్రహము నపరిమితభూషణములతో బలువిధపుష్పములతో శుభ్రతరచేలములతో హారిద్రాచూర్ణ కుంకుమాక్షతలతో నలంకరించి యుండిరి. పతంగుఁడు పశ్చిమాద్రి నుండి సముద్రమున స్నానంబొనర్చుట కుద్యుక్తుండై యుండె. మహావిష్ణువు హృదయమునఁ బ్రకాశించు కౌస్తుభమణి యన మార్తాండబింబం బెఱ్ఱవారి చూడచూడ వర్తులంబై యర్ధచంద్రాకృతియై రేఖామాత్రంబై తుద కదృశ్యం బయ్యె. ప్రదోషకాలప్రవేశం బయ్యె. భేరీముఖమంగళధ్వనులు చెలరేగె. నక్షత్రంబు లొక్కటొక్కటియే తలచూపుచుండెను. సంజచీకట్లు వాడమె. పురిలోనుండి దేవాలయమార్గముగా పుణ్యాంగనలు గుంపులు గుంపులుగాఁ జనుదెంచి దేవికి జ్యోతులు జోతలు

సమర్పించి తమమందిరములకుఁ జనుచుండిరి. ఏడుగడియల రాత్రియయ్యె. రాజపథము వెంట యిర్వురు స్త్రీలు జనుదెంచుచుండిరి. అందులో నొకసుందరి సర్వాంగసుందరి, నూతన బాల్యాధిక యౌవన, పదునైదేండ్లుగల ముద్దియ, సమస్తాభరణోపేతయై స్వర్ణతంతురేఖాబిందుసంయుతం బగు సరిగంచు ధౌతచేలము ధరియించి బంగారుబిందువులు గల రక్తవర్ణకంచుకముఁ దొడగి హరిద్రావర్ణమైన యమూల్యతర చీనాంబరము మేలుముసుంగిడి జగంబులం గెలువ శంబరారి గాంగేయ శకల చంద్రకిళల నమృతంబున నూరి తటిల్లతాతతులచే మెఱుంగొనర్చి విరించిపై మాఱొడ్డి సృజయించిన భువనమోహినీలతికయుంబోలి తేజరిల్లుచు పలువిధ పుష్పాక్షత జ్యోతికుంకుమ హరిద్రాచూర్ణ తాంబూలముల చేతను, ఘనసార గంధసార ప్రముఖసౌరభద్రవ్యముల చేతను కదళీ ఖర్జూర ద్రాక్షాదిఫలసంతతుల చేతను, పరిపూరితం బగు బంగారుపళ్లెరము వామకరంబునం ధరియించి నొక కుశేశయంబును దక్షిణకరంబునందు బట్టికొని పదనూపురమంజీర ఝుళాఝుళధ్వను లుప్పతిల్ల జనుదెంచుచుండె. మఱియొక సతి యిరువదియైదు వత్సరములవయస్సుగల్గి స్వర్ణకలశంబుచే జలంబును తాళవృంతంబును ధరించి సాముద్దియకు సేవలొనర్చుచు తాళవృంతంబుచే విసరుచు వచ్చుచుండె, నామెం గన్ననొక చేటికంబోలి చెప్పకజెప్పుచుండె. ఇట్లు రాజపథంబున వచ్చి వచ్చి కుంకుమరేఖాపరిశోభిత నిటలతటముతో మందహాస సుందరవదనారవిందముతో పరమభక్తియుత సువ్రతనియమముతో మందగమనముతో యానందహృదయముతో దేవా

లయమహాద్వారము చెంతకరుదెంచె. వారలం గని దేవాలయ పరిచారకార్చకాదు లెల్లరు వెనుకల కొదిగి నిలువంబడిరి. వారలకడకంటిచూపులం దిలకించుచు రంగమంటపమునం బ్రవేశించి ద్వారములను మూసికొని గర్భగృహంబులోని కరిగి భువనేశ్వరీబింబమునకు ధ్యాన స్నాన నైవేద్య తాంబూల పూర్వకంబుగా షోడశోపచారపూజ లొనర్చి పునఃపూజాంతమున తన్మూర్తిని మనఃపీఠంబునందు నెలకొల్పి యామోహ నాంగి లేచి కరపుటంబుముకుళించి నిలువంబడి;

శా. స్రగ్వస్త్రాగరుధూపధూమపటలీసాంకర్యచిద్రూపిణీ
వాగ్విద్యాంతరహాస్యభూషణమణీ బ్రహ్మాండసద్గర్భిణీ
భృగ్వత్రిచ్యవనాబ్జభూసురమరుద్భిర్గీయమానాగ్రణీ
ఋగ్వేదాశ్రిణి పాపసంహరణి శ్రీరుద్రాణి నన్ బ్రోవవే.

ఓజగన్మాతా! మంగళాంగీ! నీవరప్రసాదముననే మాజననీజనకుల కేను జనియించితి, నీకృపచే సమస్తవిద్య లెఱింగితి, సౌందర్యమును సుఖము నొసంగియున్నదానవు, ఇట్టినన్నొక విద్యావిహీనుండైన బిదమానవున కొసంగునట్టి మాతలిదండ్రులమనంబున సంకల్పింపజేసి యున్నదానవు. నాకా రూపహీనుడైన లోమకేశుని వరించుటకు మనం బొప్పకయున్నది. బంధువులతో సఖీజనులతో మాపితరు లీ లోమకేశు న్వరియించుటకై చెప్పించుచున్నవారు. దేశదేశమునుండి రాబడిన రాజకుమారుల చిత్రపటములం గని వారొక్కొక్క రొక్కొక్క విషయమున కొదువగలవారైనందున నవమన్మథాకారులై యున్నను నామనం బొప్పకయున్నది. వారిలోపము లాపటములం గనినమాత్రముననే నీకరుణచే నాకుస్ఫురించుచున్నవి. అట్టి

నం బట్టి నిర్భాగ్యునివాత ద్రోయుటకా యొసంగితివి. ఇట్లొనర్చు
ట కన్నను నీఖడ్గముచే నామస్తకముం దునిమి బలి గొనుము,
లేకున్న నాకోర్కె నెఱవేర్ప నెంచితివా? హరిద్వారబ్రాహ్మ
ణోత్తమునిచే వినిన మహాపురుషుఁడు, నవమన్మథాయమాను
డైన యామోహనాంగుఁడు, సమస్తకళ్యాణగుణవిచక్షణు
డైన యావిద్యానిధి,ధనుర్వేదపారీణుఁడైన యాప్రతాపవంతు,
పరోపకారదీక్షాబద్ధుఁడైన యాసాధుస్వభావు,నాయజ్ఞానాంధ
కారప్రతాపభానుం డగు కళాభానుఁ డను రాజకుమారుఁడు
నాచే వరింపఁబడియున్నవాఁడు. అమ్మహాత్ము నేనెఱుఁగ,నతని
చెంత కరుగుటకే సాహసింపఁజాల, నాబ్రాహ్మణునిచే నాప్రా
ర్థన రహస్యముగా వ్రాసి పంపియున్నదాన. పరమపతివ్రతా
తిలకము లగు సావిత్రీ దమయంతీయునతులవలె నేనును కోరి
యున్నదాన, అమ్మహాపురుషు లాసాధ్వీమతల్లులచెంత కే
విధంబునం జనుదెంచి పాణిగ్రహణం బొనర్చిరో యావిధి
నిమ్మహాత్ముఁడు నాచెంత కేతెంచి నాకరగ్రహణం బొనర్ప
జేయుము. నే నమాయికురాల, ప్రపంచజ్ఞానం బెఱుంగ, తల్లీ!
భువనేశ్వరీ! సమస్తభక్తులకోర్కెల నెఱవేర్చు నీకు నాయొక్క
దాని కోర్కె నెఱవేర్చుట భారమగునే?జగజ్జననీ! నే నిదే మంది
రంబునకై జనియెద నని నమస్కరించి తీర్థప్రసాదముల స్వీక
రించి దేవాలయోపరిభాగమున కేతెంచి ద్వారంబులం దెఱచి
గృహోన్ముఖులై జనుచుండిరి. ఆ మార్గమునకు నుత్తరమునం
దానుకొనియున్న నదీతీరమునం దిద్దరు బ్రాహ్మణులు సాయం
సంధ్యావందనాదినిత్యకృత్యము లొనర్చి మడిపంచలుదట్టు
మాట్లాడుకొను చుండుట మనతరుణు లిర్వురు విని

వీ రేవిషయమును మాట్లాడెదరో యని నిలిచి యాలకింప భువన మోహిని యనియు, మణిస్యందన మనియు వినుపించె. నంత చేటికం గాంచి భ్రమణికా! వీ రేదియో ప్రస్తావవశమున భువన మోహినీ యని నాపే రుచ్చరించుచున్నారు. అదో! విభావసు మహారాజు గారని మాతండ్రిగారిని, శ్యామలాదేవి యని మా తల్లిగారిని పేర్కొనుచున్నారు, కొంచెము సేపు నిలువుము. వీ రింక మనదేశరహస్యము లేమి మాటలాడుదురో వినవలయు ననిన, అమ్మా! ప్రొద్దుపోయియున్నది, దేవాగారపరిచారకు లొక్కరొక్కరే పురిలోనికరుగుచున్నవారు, మన మిరువురమే యగుదుము, వీ రేదేశబ్రాహ్మణులో వీరికంటబడిన మన కేమి యపాయము తటస్థించునో? మీ జననీజనకు లూరకుందురా? నన్ను మన్నింతురా? నిన్నువిశ్వసింతురా? పోవుద మని చెలి జెప్పె. చెలీ! నీ కెందు కింతభయము, మా తలిదండ్రు లింత మాత్రమునకే నీప్రాణము దీసి నన్ను నిందింతురా? ఈ వృద్ధబ్రాహ్మణులపైననా సంకోచపడియెదవు? ఇప్పుడు మన కేరి వలననైన నపాయము తటస్థించెనేని వీరే మనకు సహాయ పడుదురు, సాంబశివులం బోలి యున్నవారు భయపడకుము. మాపితరులను సమ్మతిపఱచుటకు నేనున్నదానను గదా వలదు, భయపడవలదు. పలుమాఱు వీరు మనపేరుల నుచ్చరించు చున్నారు వినియెదము నిలువు మని చెప్పి రాజమార్గము వదలి నదీతీరమున నున్న సహకారవృక్షముక్రింద నిలువంబడిరి. నా బ్రాహ్మణు లీవిధముగా మాటలాడుచుండిరి.-

౧-బ్రా:—అయితే సూర్యనారాయణశాస్త్రిగారూ! మీరు కాశీపురినుండి యిచ్చటికి వచ్చి మూడురోజు లయి వుండునా?

౨-బ్రా:—లేదండి నిన్న సూర్యోదయ మగుసరికి యిచ్చటికి వచ్చి స్నానాది నిత్యకృత్యము లొనరించుకొని వూరిలోనికిం బోయితిని గాని, మీవూరును మీరు వచ్చినకార్యమును తెలియచేయలేదే. ఒకటి రెండుసార్లడిగినను నా వృత్తాంతమునే విచారించుచూ మఱపించుచున్నారే గాని కారణమేమి ?

౧-బ్రా:—అదేమి యప్పుడే జెప్పితినే, మరల నేమి జెప్పవలయు?

౨-బ్రా:—యేమి చెప్పితిరి, మీపేరు సుబ్రహ్మణ్యశర్మయని జెప్పితిరి గాని మీవృత్తాంతము వివరింపలేదే ?

సుబ్ర:—నాకథ మీబోటి నిష్కల్మషచిత్తులు విన యోగ్యమైనది కాదు, నావంటి నిర్భాగ్యుఁడే వినవలయు. కానిండు తాము దెచ్చిన మీరాజకుమారుసిపట మీభువనమోహినికిం గనుపఱచితిరా? ఆకాంత సమ్మతించినదా?

సూర్య:—మీ కెపుడు దయగలుగునో అప్పుడే మీవృత్తాంతము జెప్పుదురు లెండు, నేను వచ్చినపని వాకిటిలో ముగిసిన దన్నట్టున్నది. ఈ కన్యకమాత్రమే యీరాజుగారికి సంతాన మఁట, పుత్రులు లేరఁట, రాజు చిన్నభార్య మేనల్లుఁడు లోమకేశు డనువానికి భువనమోహిని నిచ్చి

వివాహమొనర్చి యీరాజ్యం బాతనికే యొసంగుదు రఁట,
ఆ కన్యకకుమాత్రము యిష్టము లే దఁట.

సు|బ:—ఆ కన్యక యిష్టపడ కుండుట కేమికారణమో మీకుఁ
తెలుసునా ?

సూర్య:—(చిన్నగా) ఆలోమకేశునకు తల్లిదండ్రులు లే రఁట,
గర్భదరిద్రు డఁట, ఈ రాజుగారు కలభాషిణీదేవియొక్క
సౌందర్యమునకు మెచ్చి రాజవంశమునకు చేరిన బీదవారి
యింటిలో రెండవభార్యగా వివాహము చేసికొని వచ్చి రట,
యీ లోమకేశుఁ డిరువదిసంవత్సరములు వయస్సు గల
వాఁ డైనను మూర్ఖుఁ డట, దరిద్రమునకుఁ దోడుగా విద్యా
దరిద్ర మావరించి యున్న దఁట, బహ్వాశి యఁట, నాగరికత
లే దఁట యందుచే నుండవలయు.

సు|బ:—అట్లయిన యీరాజుగారి రెండవభార్య పుట్టిని
ల్లెచ్చటయో?

సూర్య:—ఆంధ్రదేశమున విజయవాటి యనుపురముగలదఁట.

సు|బ:—ఓహో మహేంద్రవరమున కించుమించుగా సమీ
పమే నే.

సూర్య:—మీది మహేంద్రవరమా ?

సు|బ:—యిప్పుడు కాదండి నాకథ వివరింతును లెండు,
తొందరపడకుడు. ఆమె మఱి యెవ్వరిని వరించినది ?

సూర్య:—దేశదేశములనుండి రాజపుత్రుల చిత్రపటములను

దెప్పించి రాజునకు దెలియక కనఁబఱచినను యేదియో యొకలోపము గల్పించి యెవ్వరిని యిష్టపడకున్నదట.

సుబ:—వివాహమే యగత్యము లేదని యామె కిష్టముండు నా?

సూర్య:—అటుకాదు, హారిద్వారరాజకొమారుని చిత్రపటము తెచ్చియున్న యొక బ్రాహ్మణుఁడు ప్రస్తావవశమున యొకానొక రాజకుమారునివిషయమై కొంతవఱకుఁ జెప్పెనట, నాటనుండియు యారాజకుమారునే పెండ్లియాడవలె నని యున్నదనియు, లోమకేశుని వరియింపు మని యెంత బోధించినను సమ్మతించకున్నదనియు, నీపురిలో నేఁడు వింటిని. ఇఁక మీవృత్తాంతముఁ దెలియఁజేయక తీరదు.

సుబ:—బ్రాహ్మణోత్తమా! నేను ప్రయాగనుండి వచ్చుచున్నాను, నావృత్తాంత మెఱింగించుటకు నోరాడక యున్నది, నాకడుపు దరికొని మండుచున్నది, నాదుఃఖం బింతింత యని వచించుటకు వీలుపడనిది, ఎట్టి ఱాతిగుండెఁ గలవాఁడైనను నాకథ వినెనేని కంటఁ దడిపెట్టక మానఁడు. ఊరు విడిచి కొంత మఱచియున్నాను. మరల నెందులకు జ్ఞాపకమగునట్టు లొనర్చెదరు. మీబోఁటి నిర్మలచిత్తులమనంబున కాయాసము గల్పింపఁ జాల, నాకథ యుండనీ. ఆకాంత వరియించిన రాజసుతుఁ డెవరో మీరు విచారించి యున్నారా?

సూర్య:—విచారించ కేమి. అతని దేశ మేదియో తలిదండ్రు

లెవ్వరో తెలియదు గాని యతని పేరుమాత్రము కళాభానుఁడట.

సుబ్ర:—ఆహా! ఆ విద్యానిధని, ఆ నవమన్మథుని, ఆ ధనుర్ధరుని, ఆ ప్రతాపభానుని, ఆ కళాభానుని యీ రాజపుత్రికయే గాదు ప్రపంచమునఁ గల కన్యక లందఱు వరియింపఁ జెదరుగాని యాకన్యకలకు లభ్యముగావలయుఁ గదా.

సూర్య:—ఏమండీ, ఆతనివిషయము మీరును నద్భుతము గా వచించెద రేఁ? మీ కెట్లు దెలియును.

సుబ్ర:—మా రాజకుమారునిసంగతి నాకు దెలియదేమండీ. ఆతని ప్రతాపాదు లెఱుంగుదు గాని యాకుమారుని జూచుభాగ్యము నాకు లేకున్నది ?

సూర్య:—మీ రాజకుమారుఁ డని జెప్పితిరి, ఆ కుమారుని జూడ లే దని చెప్పితిరి, మీసంగతి నాకు బోధపడక మిడుకుచున్నాను. స్వామీ! మన మిరువురము దేశాంతరగతులము, మన కెవ్వ రిచ్చట స్నేహితులుగాని బంధువులుగాని లేరు. స్నేహితము సాప్తపదాధీనము. చాలాప్రొద్దునుండియు మాటలాడుచున్నవారము. మన మిపుడు స్నేహితుల మైతిమి. మీవృత్తాంత మెంతటి దుఃఖకర మైనదైనను నాకెఱింగించి మీదుఃఖమున నాకొకభాగం బియ్యుఁడు, చెప్పక తప్పదు.

సుబ్ర:—శాస్త్రిగారూ! నన్ను నిర్బంధపఱచుచున్నారు. తనకుఁ గల సంతాప మితరులతోఁ జెప్పికొన్నఁ గొంత

యూరట గలుగునని లోకోక్తి గలదు. నాకథ వివరించె
దను వినుఁడు. ఆంధ్రదేశమున గోదావరీనదీతీరమున
మహేంద్రవర మను నగరము గలదు. ఆపట్టణమున నరేం
ద్రచంద్రుఁ డను రాజు గలఁడు. ఆ రాజేంద్రుఁడు దనప్రతా
పముచే దక్షిణాపథ మంతయు జయించి ధర్మముఁ
దప్పక శ్రీరామచంద్రునిరీతి ప్రజలను దన కన్న
బిడ్డలవలెఁ జూచుచు పరిపాలించు చుండె. అతనిచెంత
నేను రాజపురోహితుఁడను, కవీశ్వరుఁడను, ఆస్థానపండి
తుఁడను, పౌరాణికుఁడను, స్నేహితుఁడను యిన్ని పదవులతో
నెక్కుడగౌరవము నార్జించి యుంటిని. నాకు నెల కొక్క
నూరు దీనారములు గౌరవవేతన మొసంగు చుండె.
ఆరాజేంద్రునకు సంతానము లేక యజ్ఞయాగాదు లొనర్చె,
దానము లొనర్చె, దేవాలయములు కట్టించి బింబప్రతిష్ఠలు
జేయించె, నాగప్రతిష్ఠలుఁ నశ్వత్థవివాహము లొనర్చె,
దీనానాథజనుల నాదరించె, యాత్ర లొనరించె నెన్ని
ప్రయత్నము లొనర్చినను సంతానము కలుగ దయ్యె.
రాజ్యముపై విసుకు జనియించె, పభోగము లనుభవించు
టకు విరక్తి గలిగె, చింత మితిమీఱె, పరమసాధ్వీతిలకం
బగు ప్రియంవదాదేవి యను తనపట్టఁపుదేవేరియుం
దానును దపం బొనర్చి సంతానంబు పడయవలయు నని
నిశ్చయించి రాజ్యమును మంత్రియాధీన మొనర్చి తపో
వనంబునకై ప్రయాణ మయ్యె. నేనును నా భార్యాసహి
తముగా వారివెంట వెడలుట కుద్యుక్తుఁడనై రాజుతో
విన్నవించుకొంటిని యంగీకరింపఁడయ్యె, బహువిధముల వేఁడి

కొంటిని వలదనియు నన్నుఁ జక్కఁగా గాపాడవలె ననియు నా కేవిధమయిన కొఱంతయు గలుగఁగూడ దనియు మంత్రికిఁ గట్టుదిట్టము లొనర్చి భార్యాసమేతుఁడై యారాంజేంద్రుఁడు నైమిశారణ్యమునకుం జనియె. రాజ్యమంతయు మంత్రికి స్వాధీన మయ్యెఁ, గొంతకాలము జరిగె, మంత్రికిఁ దుర్బుద్ధి వొడమె, మొదలనే మహాక్రూరుఁడు రాజ్యమంతయుఁ గరగతం బగుటచే మఱింత దుర్మార్గము ప్రబలె, వానికి కవిత్వపురాణవేదశాస్త్రములయం దేమియుఁ బరిచయము లేదు, శుద్ధమూర్ఖుఁడు, ద్రవ్యార్జనమునందే కడు ప్రీతి, బహులుబ్ధుఁడు, నానాఁటి కాతని క్రూరకృత్య మభివృద్ధిఁ జెందుచుండె, నాపాండిత్య మాతని కెంత నిష్ప్రయోజన మయ్యె, నాకుఁ బ్రతినెల కొసంగుచుండిన నూరుదీనారములపై నాతనిదృష్టిపాఱె, కొన్ని దినములనుండి కడుపులోఁ గుములుచుండెనో యొకానొకదినమున దగ్గఱ నుండి నన్నుఁబిలిపించి శర్మగారూ! మీరు నిర్నిమిత్తముగా నెలకు నూరుదీనారములు రాచనగరునుండి తీసికొనుచున్నారు, విశ్వాసముచే రాజుగా రొసంగినను మనము వృథాగా నుపయోగించుకొన రాదు, రాజద్రవ్యాపహారకు లగుదుము, మీ కొక యధికార మొసంగెదఁ బన్నులు వసూలు చేసెదరా యనియె. మంత్రివరా! నేను వైదికుఁడను, మిక్కిలి ఛాందసుఁడను, లౌక్యవృత్తులు నా కేమియుఁ దెలియదు, నావలన కాదని మీకుఁ దెలిసియుండియు నన్నడుగుచున్నారే యంటిని. అట్లయిన వృథాగా నెలయొకటికి నూరుదీనారము లిప్పటినుండి యొసంగుట నిల్పుదలఁ జేసి యున్నాఁడ,

పండితగౌరవార్థము నెల కొక పదిదీనారము లిచ్చెద మీరు భార్యాభర్త లిరువురే గాదా జీవనమునకుఁ జాలు ననియె. బహుకాలము నుండియు నత్యంతగౌరవముతోఁ నూరుదీనారములు తీసికొని మహాపదవియం దుండిన నేను బదిదీనారముల కే మని సమ్మతింతును, మంత్రీ! నాపైన నీ కెందు కింతటి నిర్దయ, మా రాజేంద్రుఁడు న న్నత్యంతప్రేమచే రక్షించు చుండవలె నని నీ కప్పగించి యున్న వాఁడే వలదు, వలదు. నాగౌరవవేతనముపై. నీదృష్టిఁ బారనియ్యకు మని బహువేఁడికొంటి. నెంత వేఁడుకొన్నను దుష్టకీటకవిషము వోలె నాతనిమనస్సు మఱింత యుద్రేకమై యింక మాట్లాడిన నేనిచ్చెదనన్న పదిదీనారములుసహా మొసఁగను, మీ రాజున కేమి యడవిలోఁ దపము సేయు చున్న వానికి రాష్ట్రముయొక్క లాభనష్టము లే మెఱుంగును, వాగ్దత్తము లందఱుఁ జేయవచ్చును నెఱవేర్చుట గదా దుర్లభము, ఇచ్చుట రాజభాండాగారమున ద్రవ్యము క్షీణించు చున్నది వృథా ద్రవ్యధ్వంస మొనరించి రాజ్యమును భ్రష్టు బట్టించవలె ననియా నీసంకల్పము, చాలు చాలు. నీపాండిత్యము మా కనావశ్యకము, ఊరక పదిదీనారములు దీసికొని పడి యుండు మనియె. అయ్యా! బ్రాహ్మణుండను, పౌరోహితుండను, బహుకాలమునుండి మి మ్మాశ్రయించుకొనినవాఁడను, దయయుంచు మని వేఁడికొంటిని. నీవు బ్రాహ్మణుఁడవా? చండాలుఁడవు, ఋణపాతకుఁడవు, రాజద్రవ్యాపహారివి, నీవు పౌరోహితుఁడ వేమధికార మొనర్తువు? పౌరోహితునికిఁ

దగినదక్షిణ పదిదీనారములే యొసంగెద. నిష్ట మున్నఁ
గైకొనుము లేకున్న వదలు మనియె. చండాలుఁడ వన్నం
దుకు నా కత్యాగ్రహము గలిగె. అమాత్యాధమా! నేను
నిక్కముగా నీ వన్నట్లు పౌరోహితుఁడనే, నాయధికారముఁ
జెప్పెద వినుము. నీభార్యయో నీకుమారుండో చచ్చిన
నీమెడకు బద్దె వేయించి కుడికి నెడమకును ద్రిప్పించి ప్రేత
కార్య పిండప్రదాన తిలోదకముల నేలోపము లేకుండా
నెఱవేర్చు యధికారము గలదురా? నీచా! పౌరోహితుని
కిదియే గొప్పయధికార మని యింకను బరుషోక్తు లాడితిని,
మంత్రి కాగ్రహము ద్విగుణీకరించె. బ్రాహ్మణాపశదా! ఈ
రాత్రియే నీవును నీభార్యయును నీపురి దాఁటి పొండు,
రే పుదయమున నీపురిలో నగపడితి రేని మీయిరువురకును
శిక్ష విధియించెద నని దండనాధికారిని రప్పించి రే పుదయ
మున నీబ్రహ్మబంధు డీపురమునం దగపడిన శూల
ప్రోతముఁ గావింపు మని నాయెదుటనే కఠిన మైన యాజ్ఞా
పత్రిక నొసంగి నారాత్రియే నామందిరమునందుఁ గల
సమస్తవస్తుసామగ్రి నంతయుం గైకొని కట్టుబట్టలతో
విడిచి చనియె. నే నతిసంతాపముచే భార్యం దోడ్కొని
యాప్రత్యూషముననే మహేంద్రవరము నిర్గమించి యాఁ
కలి ప్రొద్దున కన్నమును నీరమును దొరకక పరితపించుచు
కాయగూరలం దినుచు బంధువులు స్నేహితులు నన్నెఱిం
గినవారు నుండుపురములందు జొరక బహుదూర మేతెంచి
కానరానిదేశమున భిక్షాన్నముం దెచ్చి యుదరపోషణ
నొనర్చికొనుచుఁ బ్రయాగపట్టణముం జేరి యచ్చటనే

ధర్మశాలయం దావాసము గల్పించుకొని యుంటిని. నా భార్య నవమాసముల గర్భవతి యయ్యును నావెంట బహు దుర్గమమార్గమునఁ గష్టముల కోర్చి సహధర్మచారిణీ ధర్మమును సార్థకపఱచె. మఱికొన్ని దినముల కొక యాఁడశిశువుం బ్రసవించె. నాపురమందు గల సాధ్వీమతల్లులు కటాక్షించి కాను పొనరించి బాలెంతరాలిని శిశువు నతిశ్రద్ధచేఁ గాపాడిరి. యాత్రికులకు సంకల్పములు చెప్పుచు శ్రీమంతులకు ఫలమంత్రాక్షత లొసఁగుచు సాంవత్సరీకములందు నిమంత్రణ కొప్పికొనుచు యజ్ఞంబుల ఋత్విక్కరణంబు లందుచు నుదరపోషణఁ జరిపికొనుచు నాభార్యను నాకూఁతురను రక్షించుకొను చుంటిని. నాకొమార్త యగు సుశీల ప్రజ్ఞాశాలియై నావలన సమస్తవిద్యల నభ్యసించె. మఱికొన్నిదినములకు రజస్వల యయ్యె. పరిణయవయస్కురాలగు నాపుత్రికకుఁ దగినవరు నన్వేషింపవలయు, పరిణయ మొనర్చుటకుఁ దగిన వస్తుసామగ్రి సమకూర్పవలయు నని యోచించి తొలుత వరు నన్వేషించి యాంవల సామగ్రి సమకూర్పవలయు నని నిశ్చయించి యుంటిని. మాఘమాస మేతెంచె. మాఘస్నానార్థమై దేశదేశములనుండి యనేకులు జను దెంచి మే మున్న ధర్మశాలయందే భోజనపానములఁ దీర్చికొనుచుఁ ద్రివేణీసంగమమున స్నాన మాచరించుచు నుండిరి. వారిలోఁ గాశీపురమునుండి స్నానార్థమై వచ్చియున్న విద్యార్థి యొక బ్రాహ్మణబ్రహ్మచారి రూపయౌవన లక్షణ ప్రజ్ఞా బ్రహ్మవర్చస్వియై బ్రహ్మచర్యంబాచరించుచుండఁ గాంచితి. నాసుత నతని కియ్యవలయు

నని నిశ్చయించి యతనివృత్తాంతము విచారించితిని. తనది
కాశీపుర మనియుఁ దలిదండ్రులు గలరనియు భారద్వాజస
గోత్ర మనియు ఋక్శాఖ యనియుఁ గాశీపురముననే
యానందవనమునం దాశ్రమంబు గల్పించుకొనియున్న
భట్టపాదాచార్యులవలనఁ దర్కశాస్త్ర మభ్యసించుచున్నా
ననియుఁ దనపేరు శ్రీపాదశర్మ యనియుఁ దన కిరువది
యైదువర్షములు వయ స్సనియుఁ జెప్పె. మేము ఋక్శాఖ
యందు శ్రీవత్ససగోత్రజుల మగుటచే నితనికే యొసంగ
వలయు నని నిశ్చయించి ఘటితార్థముసహా చూచుట లే
దనుకొని, నాయనా! శ్రీపాదా! నాకొమార్త సుశీలను
చూచియున్నావు గదా? ఆబిడ నీసహధర్మచారిణి యగు
టకు నీకు సమ్మతమేనా? అని యడిగితి నని చెప్పు
చుండఁగా; సూర్యనారాయణశాస్త్రిముఖమునం దొక
విధ మయిన వికాసము గలిగి యేదియో మాట్లాడ నుం
కించి మరల నుపశమించుకొనియె. అంత సుబ్రహ్మణ్య
శర్మ యిట్లనియె. మరల నాబ్రహ్మచారి నాప్రశ్నకు జవా
బుగా మాతల్లిదండ్రులనడిగి వారు సమ్మతించి గైకొందు
మన్న మీరు సమ్మతించి యొసంగెదమన్న మీ యుభ
యులయాజ్ఞకు బద్ధుఁడనే కదా యనియె. నాభార్యయును
సమ్మతించె. నాకూఁతు రొప్పికొనియె. యతఁ డొప్పికొన్న
ట్టు ముఖలక్షణమువలనఁ దెలియుచుండె. అంతలో సూర్య
నారాయణశాస్త్రి తనయుల్లాస మణఁచుకొన లేక శర్మ
గారూ! యాబ్రహ్మచారి శ్రీపాదుఁడు నాకొమారుఁ డేనండీ,
మీబోఁటి సత్పురుషులబాంధవ్యము దొరకుట దుర్ల

భము గదా! నేనును సమ్మతించియున్నవాఁడ, నుభయుల సెలవులు నేనే భరియించెద, నీ శ్రావణమాసముననే లగ్నము లున్నవి, కర్కాటక శ్రావణము గాదు, ముఖ్యముగా గురువు కర్కాటకమం దున్నవాఁడు, నాకును మా శ్రీపాదునకును గురుబలము చక్కఁగా నున్నది, "శుభస్య శీఘ్రమ్" అని పెద్దలు వచింతురు. మీ రేవిధమయిన కొఱఁతె నుంచుకొనక మాగృహమునందే వివాహ మొనరింపుఁ డనినంతనే సుబ్రహ్మణ్యశర్మ మహాదుఃఖాక్రాంతుఁడై హాసుశీలా! ఈనిర్భాగ్యునిగర్భమున నెందుకు జనియించితివి తల్లీ యని యేడ్చె. అది గాంచి శర్మగారూ! దుఃఖింపకుఁడు. గడచిన వైభవమును దలఁచుట గతజలసేతుబంధనముగాదే. కలిమి లేము లెవ్వరికిని శాశ్వతము గాదు. ఎవ్వరెవ్వరి కేయేకాలమున కేయేరీతిఁ జరుగునది మన మెఱుఁగుదుమే. పూర్వజన్మకర్మ బోఁ ద్రోయుటకు మనతర మగునే. పూర్వకృత సుకృత దుష్కృతముల ననుసరించి యుండు జననకాల గ్రహ దశాంతర్దశలరీతిఁ జరుగు ననే శాస్త్రోక్తులు మీ కెఱింగింప నేసమర్థుఁడనే. మీ రెఱుఁగని శాస్త్రము లున్నవే? దుఃఖింపకుఁ డనిన, స్వామీ! నే నా కలిమి లేములకుఁ గా దుఃఖించ లేదు. తండ్రీ! మీబోఁటి యాగర్భశ్రీమంతుల బాంధవ్యము నావంటి గర్భనిర్భాగ్యున కలవడునే? ఏమి చెప్పుదు. నాకడుపు సంతాపదవానలముచే దహించుచున్నది. మీపుత్త్రునితో నిట్లు మాటలాడి మనమున నిశ్చయించుకొని సామగ్రుల సమకూర్చుచుంటి. మాఘమాస మతిక్రమించె. శ్రీపాదుం డందే యుండె. మరల రెండు

మాసములు జరిగె. ఒకదినమందు వేకువన లేచి త్రివేణీ సంగమమున స్నాన మాచరించి నాపుత్త్రికయు నేనును నాభార్యయు ధర్మశాల కరుదెంచుచుంటిమి. ప్రళయమారుతమువలె నొకసుడిగాలి వొడమె. అందుఁగన్నులు మోడ్చితిమి. తెరచుసరికి నాకుమార్తె లేదయ్యె. నాకొకతెయే పుత్త్రిక నేనెందుఁజొత్తు నాసంతాపమునకు మేరయే లేదు. నేనెందెందో వెదకితి వెదకించితి నగుపడ లేదు. నాపుత్త్రిక నొసఁగెద నని మీకుమారునితో నేఁ జెప్పినప్పటినుండియు వారిరువురు నూతనోద్వాహవధూవరులరీతి. నపుడేయన్యోన్యమైత్రి మెలఁగుచు నొంటిపాటగునప్పు డొకరితో నొకరు లజ్జాభరములచే మాటలాడుచు భక్ష్యపదార్థము లేదేని యొసఁగిన నొకరికొకరై యొకరు పెద్దవారలకుఁ దెలియకుండునట్లుడాఁచి యొసంగికొనుచు నరక్షణ మెవ్వరో యొకరగపడకున్నఁ దహతహపడుచు నెద్దియో యొకపని గలవారివలె నేదియో వెదకువారివలె నటునిటు తిరుగుచు నెంతయో యుల్లాసములచే మామనస్సంతోషంబగునటుల మెలఁగుచుండిరి. నాకూఁతు రదృశ్యయైనంతనే మీసుతునకదే చిత్తభ్రాంతి గలిగి వెదకుచు నే నెంత నిర్బంధముతో నాతని కనిపెట్టుకొని యున్నను మఱుదినము వేకువనే లేచి యెందరిగెనో తెలియ దయ్యె. నాభార్యనూరార్చి నాఁటనుండియు వారిరువురిని వెదకుచు నరణ్యములలో గుహలలో జనావాసములలోఁ జూచుచు నీపట్టణంబున కేతెంచి యున్నవాఁడ. నిందు నగపడ దయ్యె. అనునంతనె హా! శ్రీపాదా! యెట కేగితివిరా? నాయనా! భట్టపాదాచార్యులవద్ద విద్యా

భ్యాసము సేయుచున్న వాఁడవని యే యున్నవాడనే? అని యఱచి సూర్యనారాయణశాస్త్రి మూర్ఛిల్లె. అది గాంచి శాస్త్రిగారూ! మీరెందుకు దుఃఖింపవలయును. మన ముభయుల మొకేగురుని యొద్దఁ జదువుకొన్న వారివలె నున్నవారము. నేఁడు బహుళపంచమి గదా! చంద్రుఁ డుదయించుచున్నవాఁడు. దైవ మొనర్చిన ట్లగును. మన మిరువురము బిడ్డలను వెదకుచుఁ బోవుదము. ఈ రాత్రి పురియందు శయనించి రే పుదయమున నెందైనా వెడలుద మని యనుకొనుచు నిట్టూర్పు విడుచుచు వా రాపురిలోనికిం జనిరి. సహకారతరుచాటున విను చున్న మనతరుణు లిరువురు వారిమాటలు విని వారికష్టములకుఁ దామును శోకింపుచు భ్రమరికా! యాబ్రాహ్మణున కేకపుత్రిక యట, యదృశ్య యగుట కేమి కారణమై యుండు నని భువనమోహిని యనియె. వా రిరువురి కీరీతి వాక్యార్థము జరిగె.

భ్రమ:—దేవీ! నీవును మీతండ్రి కేకపుత్రికయే గదా! ఆ చిన్నదాని నేదైన భూతమో పిశాచమో యెత్తికొని పోయి యుండవచ్చును.

భువ:—భూతప్రేతము లైన నొకవ్యక్తిపై నావహిల్లి నావ్యక్తి బంధువు లొసఁగుబలులవలనను శాంతులవలనను తృప్తిఁ జెంది పోవును, అట్లు లేకున్న స్తంభనమోహనాది మంత్రములచేఁ బలాయన మగును. పూర్తిగా మనుష్యు నెత్తికొని పోయి యే మొనర్చును? అయ్యో! ఆబ్రహ్మచారి యెట కేగెనో; ఆచిన్నదానిపై నెంత మమత గలిగి యుండెనో;

పాపము ప్రేమ యనున దెంతటికష్టమున కైనను బాల్పఱచును గదా! ఇచ్చెద నను మాటమాత్రమె; ఇంకను వివాహామే కాలేదే; ఎచ్చటెచ్చట వెదకుచున్నాఁడో పాపము.

ప్రమ:—దేవీ! నీవుమాత్రము వివాహితవై యున్నదానవా; ఆ కళాభానుమహారాజగారిని జూచియైన నుండలేదే? ఆ పురుషోత్తమునియందె నీభక్తివిశ్వాసప్రేమము లగపఱచుచుండలేదా? అన్నిటికిని మనస్సే కారణము. ఒకక్షణమున నతిదూరమునం దున్న ప్రేమపాత్రుల నరసి చనుదెంచునది మనస్సే. పాతాళాది చతుర్దశభువనముల నరక్షణములోఁ దిరిగి వచ్చునది మనస్సే. అనేకకోటి బ్రహ్మాండబ్రహ్మ ప్రళయావ్యక్తాదుల నన్నిఁటిని దాఁటి పరమాత్మతత్త్వము గాంచి యందుఁ జొర నభ్యాసము లేమి తదీయతేజంబును గాంచ నశక్యమై యొక్కక్షణముననే యందుండి మఱలఁ జనుదెంచు బంధమోక్షము లొనరించునదియు మనస్సే. అందు మీబోఁటిసాధ్వీకులతల్లుల మన మతిసాధుత్వమున నచంచలమై సంకల్పించినమాత్రముననే యదియే పరమగతిగా నెన్నికొని తదేకధ్యానపారీణతఁ బొందుచుండుటఁ జూడవలయునా? వివాహామే కావలయునా; సంకల్పము మాత్రముచాలదా. ఆత్మతత్త్వ మందఱియందు నొక్కటియే కదా? మనోగోళకేంద్ర సృష్టిపరికరభూతతత్త్వ మందఱి యందు నొక్కటియే కదా? ధారణాశక్తిచే నభ్యాసవశముచే మహోన్నతిఁ గాంచు మీబోఁటివారల లిట్లన్నఁ జెప్పఁ గలదాననా? ఆ బ్రాహ్మణులు తమకష్టసుఖములను

చెప్పికొనుచునే కాలం బంతయుఁ గడపిరి. మనకళాభానుని కథ కొంతవఱకు మాట్లాడి సాంగము గానియ్యరైరి. వారలీరాత్రి మ్మునయూరనే యేదో యొకధర్మశాలయందు శయనించి యుందురు. రేపటియుదయమున వెదకి మనరాకుమారునికథను దెలిసికొని చనుదెంచెద నీకఁ దడయక మందిరంబున కరిగెద మని యిరువురు మాట్లాడుకొనుచుఁ బురిలోనికి వచ్చు చుండిరి. అప్పటికిఁ బదునొకండుగడియలరాత్రి కావచ్చెను. జ్యోతిర్గణములును, చంద్రభగవంతుఁడును దప్ప మఱియెవ్వరును లేరు. పక్షులు రెపరెప మని యెగసి యొకచెట్టునుండి మఱియొకచెట్టున వ్రాలుచుండె. కొమ్మ కొమ్మల కెగురుచు దుముకుచు శాఖామృగము లేవైనఫలములు భక్షించి పాఱవేయుచున్న నారాజపథపార్శ్వమునందున్న సాలిచెట్ల క్రిందటపటపటశబ్దమగుచుండె. నాతరుణులు సహజభీరులుగాననులికిపడుచు నటునిటుఁజూచుచుఁ గాలము మీఱి యున్నందున పెద్దలయాక్షేపము గల్గు నని చింతిలుచు నడుగులు తడఁబడ నడచుచుండిరి. ప్రక్కననుండు చెట్ల చాటునుండి యొకవ్యక్తి భయంకరఖడ్గమును ధరించి తటాలున యాకాంతల కెదురై వచ్చి నిలిచె. అతనిముఖమునకు నల్లఁగామసిపూయఁబడి యుండె. తెల్లనికృత్రిమగడ్డము కట్టఁబడియుండె. నల్లనిచీటీగుడ్డ తలకట్టు కట్టఁబడియుండె. అతఁడునలువదియైదేండ్లవయస్సుగలవాఁడై భయంకరాకారముతో నొకశిథిలవస్త్రము ధరించియుండె. అతనివెంట మఱి యిద్దఱు ఖడ్గములు ధరించి తమరూపము బయలుపడ కుండునట్లు ముఖమునఁ దెల్లనిచుక్కలు పెట్టికొని కంబడిచుట్టలు

తలపై వేసికొని చల్లడములఁ దొడిగి క్రూరాకారముతోఁ జనుదెంచిరి. ఆ మువ్వురు భువనమోహిని నదిమిపట్టుకొని నోట బట్టలు దుఱిగి కాలుసేతులు బిగియఁగట్టి మొత్తికొని దేవాలయమార్గముగాఁ జెట్లచాటునకుఁ బోయిరి. ఆవిపత్తును గని భ్రమణిక కేరునఁ గేక వేసి స్మృతి దప్పి నేలఁబడియె. మణిస్యందనపురమునకు వెలుపల గుడిసెలు వేసికొని కాపుర మున్న బీదజను లా కేక విని పఱుగుపఱుగునఁ జనుదెంచి యచ్చటఁ బడియున్న స్త్రీని గని యిది రాజాంతఃపురపరిచారిక యగు భ్రమణిక యని తెలిసికొని కూఁతలుపెట్టిరి. ఊరంతయుఁ గూఁత లెగసె. వీథివీథినుండియు జనులు గుంపులు గుంపులై దేవాలయమార్గముగాఁ బరుగిడు చుండిరి. పురరక్షకభటులు తమధనుర్బాణాదిసాధనములతోఁ బరుగెత్తి వచ్చి యచ్చటఁ బడియున్న కాంతచుట్టును మూఁగియున్న జనులను వెనుకకుఁ ద్రోయు చుండిరి. ఈవార్త రాజనగరునకుం దెలిసి యంతఃపురమునందుఁగన్న భువనమోహిని లేకయుండె. ప్రతిశుక్రవారమును దేవీపూజ లొనర్చి వచ్చి యంతఃపురమున నుండెడితీరున నున్నారని యేఁ వారనుకొని యుండిరి. రాజునకును రాజదేవేరులకును గలవరపాటుజనించె. రాజధర్మము నేమియుఁ బాటింపక సామాన్యునిరీతి నడచుచుఁ బాదచారియై యారాజేంద్రుఁడు దేవాలయమార్గముగాఁ బరుగిడుచుండె. రాజదేవేరు లిర్వురును రాణివాసనిర్బంధము లేమియుఁ బాటింపక నలసటచేఁ దొట్రిలుచు నడుగులు తడఁబడ నేడ్చుచుఁ బోవుచుండిరి. తన కాభువనమోహిని నోసంగెద రనుమాట బుట్టినప్పటినుండియుఁ

దనపై నాకన్యక కిష్టము లే దని తెలిసియు, నొకటి రెండు పర్యాయములు లాకాంతచేఁ జీవాట్లు నొందియు, నాకన్యక మీఁద [illegible]మగలిగి యున్న లోమకేశుఁ డొకఖడ్గముఁ గేల నంది తొట్రిల్లుచు రాజమార్గమున నత్యాతురతతోఁ బరుగెత్తుచుండె. నాయంతఃపుర పరిచారిక పడియున్న చోటునకుఁ బోయి యారాజేంద్రుఁ "డమ్మా! భువనమోహినీ!" యని యఱచె. రాజుయొక్క ధ్వనివిని రాజభటులు వచ్చుట మూఁగి యున్న ప్రజలును మార్గము విడిచి భయభ్రాంతులై నలు ప్రక్కల నొదిగి నిలువంబడిరి. పడియున్న భ్రమణికను దట్టి మెల్లన లేవనెత్తి యెదపై నొరగించుకొని, "భ్రమణికా! భ్రమణికా;" యని యొకవిధమగు గద్గదస్వరముచేఁ బిలిచె. పరిచారికకు స్మృతి గలిగి, "భువనమోహినీ! అయ్యో! భువనమోహినీ!" యని యఱచి మరల నేలఁ బడియె. రాజదేవేరు లాసమయమున డగ్గరిల్లి భువనమోహిని కేదియో యపాయము తటస్థించిన దని యందఱు నొక్కపెట్టున హాహారు మని యేడ్చిరి. రాజదుఃఖమునకు మేరయే లేదు. ఆ గోడుగాంచిన నమనస్కయోగులైనను స్థిరచిత్తము గల్గి యుండఁ జాలరు, పామరులసంగతి చెప్పనేల? చేటికకు మరల స్మృతి గలిగె. రాజు తనదుఃఖము నడఁచుకొని చేటికను సేద దేర్చి, "దాసీ! భువనమోహిని యేమయ్యె" నని యడిగె. దాసికిఁ బూర్తిగాస్మృతిగలిగె. రాజు తన్నొఱగించుకొనికూర్చుండి యున్నాఁ డని కలవరపాటుచే లేచి చేతులఁ జోడించుకొని, "దేవా! నేఁడు శుక్రవారమయినందున దేవీపూజ లొనర్చి వచ్చుచుండఁగా నీ నదీతీరమునం దిద్దఱు బ్రాహ్మణులు

మనభువనమోహినీవివాహవిషయమును, లోమకేశులవారి
వృత్తాంతమును దమపేరు నుగ్గడించుచు [illegible] దేశవృత్తాం
తములు వారికష్టసుఖములు మాట్లాడుకొ[illegible]ండిరి. మన
దేశవృత్తాంతము లింక నేమయినరహస్యములు మాట్లాడుదు
రేమోయని యట్లే నిలువఁబడివినుచుండఁగా వారంతటితోఁ
జాలించి ధర్మసత్రమార్గముగాఁ బురములోనికిఁ బోయిరి. మే
మీామార్గముగా నింటికివచ్చుచుంటిమి. ఈచెట్లచాటునుండి
ముగ్వురుపురుషు లేతెంచి రని చెప్పి యేడ్చుచు మాదేవిని
సిగఁబట్టినోటగుడ్డలుదుఱిమి కాలుసేతులు బిగియఁగట్టి యె
త్తుకొని దేవాలయమార్గముగా నుత్తరదిశఁబట్టి పరుగెత్తిరి.
నేను దుఃఖము బట్టలేక గట్టిగా నఱచి నేలం గూలితి నని
చెప్పగా నందఱు భోరుమని యేడ్చిరి. పురమంతయు ఘూ
ర్ణాయమాన మయ్యె. సైన్యాధిపతి జనుదెంచె. దిక్కు-
దిక్కు-లకును నాకాంత తెలుపరయ నియమింపఁబడియె.
తదేకమనోభావముచే నున్న లోమకేశుఁడీవార్తవినినంత నే
మన్మథోన్మాదమునఁ బ్రేమానుబంధమున మైమఱచి
యెవ్వరికిం జెప్పక యారాత్రియే వెదకుచు ఖడ్గధారియై
యుత్తరదిశగా వెడలిపోయె. మంత్రినియామకమున సారథి
యొకరథమాయత్తపఱచుకొని వచ్చె. ఆబ్రాహ్మణులే యిం
ఘోరకార్య మొనర్చియుందురా యని రాజు దాసి నడిగె.
అయ్యో! శుద్ధశ్రోత్రియులు. వారికి నీలాంటి పుత్త్రపుత్త్రికా
వియోగము తటస్థించి యున్నందున వెదకుచు వచ్చి
నట్లు వారిమాటలవలన స్పష్ట మగుచున్నది. వారల నను
కొన్న లేనిపాప మార్జించిన ట్లగు నని దాసి చెప్పె. అంత

దేవేరులతోడను చేటికతోడను రథముపై నారోహించి సంక్షోభించుచున్న దేవేరుల నాశ్వాసించుచు నారాజేంద్రుండు నగరునకుం జనియె. అట మూఁగియున్న జనులును, పురరక్షకభటులును వారివారి యునికిపట్టుల కరిగిరి.

(3) ప్రతిజ్ఞా ప్రకరణము.

ప్రపంచంబునం గల పర్వతంబుల కన్నిఁటికిని మహోన్నతంబైనది హిమనన్నగము, సమస్తోషధిబృందముల కాలవాల మీ శీతశైలము, నిఖిలమాణిక్యరాశికి జనకసీమ యీ హిమధామము, బహుమహర్షిజనావాస మీ చలిమల, ఆకసంబున నుండి భూమికిం దిగుటకు గంగామార్గ మీ మిహికాహార్యము, సకలతపస్విధ్యాశ్రమం బీ తుషారగిరి, గౌరీశంకరుల కునికిపట్టీ ప్రాలేయధరము, చతుర్ముఖ శౌనకముఖ మఖహోమధూమ ప్రకీర్ణ మీ శైలరాజము, వసుధార బదరికారణ్య నైమిశారణ్య బిందుసరోవర లోకపాలసరోవర కేదారేశ్వర బ్రహ్మకపాల అనంగనిర్యాణ గౌరీకల్యాణ రతీమాంగల్యాభివర్ధనాదిపుణ్యక్షేత్ర సంయుతం బీ హిమవంతము. ఇట్టి పర్వతోపరిమహారణ్యంబునం దొకానొకదినంబున లేళ్లను దఱుముచు వరాహంబులం ద్రుంచుచు నేనుఁగుల పాదంబులలోఁ ద్రొబ్బుచుఁ బక్షులం దోలుచు నలుదిశలం జాఱు జివ్వజివ్వన శబ్దభూయిష్ఠం బగు బాణజ్వాలలతో వేఁటసల్పుచుఁ దలచుట్టలం జుట్టి నడుమునకు నారచీరలం గట్టి కౌపీనంబుఁ బెట్టి కుఱుచని యెముకదబ్బలం బట్టి సూదులవలె వాడిగా జవిరిన యెనురు పుల్లలను యినుపములు కులను నిండించిన యంబులపొదులు వీపునం దూఁగాడుచుండఁ

గూఁకటులు ముడివైచి కోహో కోహో యను ధ్వను లాకసంబున కెగయుచుండ వేయిమంది శబరార్భకులు జనుదెంచుచుండిరి. వారి వెనుక బాలసూర్యప్రభం బోలు నొకవిధం బగు తేజం బరణ్యం బంతయుఁ గ్రమ్ముకొనుచుండఁ గాంచనబిందుయుతం బగు నెఱ్ఱనిపీతాంబరము నడుమునకుఁ జుట్టి దివ్యాంబరవినిర్మితం బగు కవచంబుఁ దొడిగి పసుపువన్నె గల పట్టుదుకూలము ఱింగులువారఁ గట్టికొని శుకదేహచ్ఛాయను బురుడించు పట్టువస్త్రం బంగుగా ధరియించి కేశపాశంబు లూర్ధ్వంబునఁ గూఁకటిగా ముడివైచి పుష్పంబులం జుట్టి సువర్ణరత్నమయం బగు హారంబులును పుష్పమాలికలును యురంబునఁ దాండవిల్లుచుండఁ గరకంకణాంగుళీయకర్ణకుండలాది భూషణములు ప్రకాశింపఁ బరిపక్వజంబీరఫలసదృశదేహచ్ఛాయ యొప్పార నొక ధనుస్సు వామహస్తంబునను బాణతూణీరంబులు మూఁపునను శరములు దక్షిణకరమునందును ధరియించి లోకమోహనానందకరం బగు ప్రసన్నవదనంబునఁ జందనవినిర్మితోర్ధ్వపుండ్రంబును గస్తూరీపరికల్పితబిందువును క్వచిత్కుంకుమపరివేష్టితం బగు భ్రూమధ్యంబును నొప్పార దారుమయపాదరక్షలఁ దొడిగి తొల్లి విశ్వామిత్రమహామునీంద్రు వెంటనంటి యాగసంరక్షణార్థమై చనియెడి శ్రీరామచంద్రునిఁబోలి యిరువదియైదు వత్సరంబులు గల యొకబాలకుండు చనుదెంచుచుండె. అతండు శబరార్భకుల కప్పటప్పటి కాజ్ఞ యొసంగుచు సింహకిశోరంబులఁ జంక నిఱికించుకొని పైఁబడ నుంకించుచున్న యాఁడుసింహమును శరాసనాగ్రంబునఁ బొడుచుచు వేఁట

లాడుచుఁ జనుదెంచు చుండ "హా పరమేశ్వరా! కైలాసవాసా! శంకరా! రక్షింపుము, రక్షింపు" మనెడి యార్తారవంబు విని యిట్టి యార్తారవం బొనర్చు వా రెవ్వరో యని యా దిక్కునఁ జూచుచుండ మఱల నదే యార్తారవము విన నయ్యె. అది గాంచి భిల్లులారా! మీ రిచ్చటనే వేఁట సల్పు చుండుడు, నే నచటికిం జని సమాచారంబు నారసి జనుదెంచెద నని చెప్పి సింహకిశోరంబుల నాఁడుసింహంబు చెంత బాఱవైచి కవదోనల జక్కఁగా బిగించి శరవేగమున నార్తారవము బఱతెంచు నుత్తరదిశం బట్టి చని యొక్క యశ్వత్థవృక్షాగ్రంబుపై నార్తారవంబు సల్పు నొక పెద్దభూతంబును గనియె. అదియు శల్యావశిష్టంబై క్రమక్రమంబున హీన మగు స్వరముతో సమస్తాంగంబులు కట్టువడి కడుపుచిచ్చుచే నెఱ్ఱవాఱిన నేత్రములొప్పారఁ బరితపించు చున్నఁ గని కరుణారసంబు వెల్లిగురియ నాపురుషోత్తముం డి ట్లనియె.

ప్ర:—అయ్యా! నీ వెవ్వరు? ఎందుల కీరీతిఁ బరితపించుచున్నవాఁడవు?

భూ:—బాలకా! నే నొక దైవోపహతుఁడను, మంత్రపాశబద్ధుఁడను, కడుపుచిచ్చుచేఁ గడతేఱు చున్నాఁడను.

ప్ర:—ఎవరిచే మంత్రపాశముల బద్ధుఁడ వైతివో, అయ్యో! శుష్కించి యున్నావే, పాపము! కారణ మేమి?

భూ:—నాకథ వివరించుట కిపుడు శక్తిహీనుఁడనై దాహముచే సుడివడి యున్నాను. నే నాహారంబుఁ గైకొని రెండు మాసము లయ్యె. ఆ పర్ణపుటికలచే నదీపావనోదకంబు

దెచ్చి యిచ్చినఁ గ్రోలి నాకథ వచియింతు నింతమా
త్రము పుణ్యము గట్టికొమ్ము.

అనిన నిది యొకమహాసహాయమా యని తామరాకు
లను దొప్పగాఁ గూర్చి జలంబులఁ గొని తెచ్చి యిచ్చినఁ గను
పువిండఁ ద్రావి సేదఁదేర్చుకొని, తండ్రీ! నిన్నుఁ గన్న సాక్షా
త్పరమేశ్వరుఁడు నన్ను గృతార్థుం జేయుటకుఁ జనుదెంచె
నేమో యని యొకవిధం బైన యుల్లాసము గలుగుచున్నది,
రెండుమాసములనుండి యింతమాత్రము నన్నుఁ బల్కరించిన
వారు లేరు, నీవు బాలుఁడ వయ్యు నా యాకృతికి దిగులొందక
నన్ను సేదదేర్ప నుద్యమించి యున్నవాఁడవే? నీ ధైర్యసాహ
సంబు లెంతని కొండాడుదును, నాకథ సాంగముగా వివరించెద.
నేను భూత ప్రేత పిశాచాది సకలవిధభూతగణములకు
నాథుండ, నన్ను బేతాళుఁ డందురు, ఇచ్చటికిఁ దూర్పుదిశ నిదే
హిమాలయారణ్యమున బ్రహ్మపుత్త్రానదీతీరమునం దొక
భైరవపూజాపరుం డగు భేండాభైరవుం డను కాపాలికరాక్ష
సుం డాశ్రమంబుఁ గల్పించుకొని యున్నవాఁడు. అతఁడు మహా
క్రూరుఁడు. అతనిచెంత వేయిమంది చార్వాకరాక్షసులును
వేయిమంది భైరవానుచరులును, వేయిమంది యాశ్రమ
శిష్యులును గలరు. ఆ రాక్షసభటులు ప్రజల కొనరించు బాధ
లింతింత యని చెప్పుటకు వలనుపడదు. ఆభైరవుఁడు మహా
మంత్రవేత్త. వామకాంతదీక్షితుఁడు. వామాచారపరుఁడు.
ప్రతిమంత్రమును శీఘ్రఫలంబుఁ జెందగల వాక్శుద్ధిపరుఁడు.
తనుత్వసాధనోపకరణం బగు నథర్వణ వేదం బాతనికిఁ గర

తిలాపులకిము. ప్రయోగోపసంహారములందు నేర్పరి. ఆ దురాత్ముండు ప్రతిదినమును భైరవవిగ్రహమున కొక నరబలి నొసంగుచుండును. ప్రతిసోమవారంబునం దొకశృంగారవంతురాలును, యౌవనాంగియు నగు కన్యకను బలి యిచ్చుచుండు. అనవరతం బేదియో క్షుద్రమంత్ర మనుష్ఠానంబు చేయుచుండు. అతం డొకదినము కర్ణకపాల యను మంత్రానుష్ఠాన మొనర్చి యా మంత్రాధిదేవత నాహ్వానంబు గావించె. ఆ కర్ణకపాల నాముఖ్యపరిచారిక యగుటచే నాతో విన్నవించె. అది విని యెవ్వఁడురా నా చెంతనున్న నిన్నుఁ బిలుచువాఁడు? పోవల దని నా ప్రయోగ ముపసంహార మొనర్చితి. మఱియొకటి ప్రయోగించె నదియు నుపసంహరించితి. మఱియొకటి ప్రయోగించె నదియు నుపసంహరించితి. “ఆ దురాత్ముఁ డెవ్వఁడో చూచెద” నని కర్ణకపాలం దోడ్కొని భైరవాశ్రమంబునకుం జని చూచితిని. రక్తమాంసములచే రొంపియై మక్షికములును, కాక ఘూకములును ముసురుకొను చుండఁ జూడ నసహ్యంబుగను ఘోరంబుగ నుండె. బలికొఱకై బలవంతమునఁ దెచ్చిన స్త్రీపురుషుల కిలకిలము, నార్తారవముఁ జెప్ప నలవిగాదు. నాఁడు సోమవారము. ఒక సర్వాంగసుందరిని రక్తవస్త్రగంధమాల్యములచే నలంకరించి యిరువురు చార్వాకాంగనలు చెఱియొకప్రక్క నీడ్చుకొని వచ్చుచుండుటయు, నా కాంత తనతలిదండ్రులం దలఁచి యేడ్చుచుండుటయుఁ, బలుమాఱు మూర్ఛలం జెందుటయుఁ గాంచితి. నాయనా! భూతరాజైన నాకే యాలజడి గలె. మీబోఁటి సాధుపురుషుల కిం కెంతటి యారాటంబు గల్గునో

నేఁ జెప్పఁజాల. అది గాంచి యాకన్యక నెట్లయినఁ దప్పింప వలయు ననుకొని మొక్కయేటున నారాక్షసాంగనల నిర్వారం బడఁద్రొబ్బి యాకాంత నెత్తికొని మహావేగమున కాశీపట్టణ మునకుం జనుదెంచి యన్నపూర్ణాదేవాలయోపరిభాగంబు నందు దించి కర్ణకపాలం దోడ్కొని భైరవప్రయుక్తము లగు మంత్రముల ఖండించుచు నతని దుర్వృత్తి మాన్పి గర్వం బణంచవలె నని యోచించుచుంటి. భైరవునకు బలి జేయు స్త్రీని దప్పించుటచేఁ దనపరిచారులవలన నావృత్తాంత మెఱింగి మహాకోపమున నన్ను సంహరించుట కనేకమంత్ర ములు నాపైఁ బ్రయోగించె. నే నవి యన్నియు నుపసంహా రము గావించితి. అతని మంత్రవిద్యయు, దూరబంధన ప్రయోగములు, మహాస్త్రము లెన్నియో నన్ను బంధించు టకును భంజించుటకును బ్రయోగించె నవి యన్నియు నన్నేమి చేయును? నిష్ఫలము లయ్యె. అతండు మఱింత రేఁగి వీరశరభ సాళ్వాస్త్రం బభ్యసించి ప్రయోగించుటకై మంత్రానుష్ఠా నము చేయుచుండె. ఆ మంత్రసిద్ధి గాకుండునట్టుల నెన్నియో పాయ లొనరించితి. అతఁడు సామాన్యుఁడు గాఁడు. చలిం పక జపతత్పరుఁ డయ్యె. దాని గాంచి యనేకపిడుగు లతనిపైఁ బడునట్లును, శిలావర్షంబు గురియునట్లును, కొండ లుర్లిపడునట్లును, భూమి తలక్రిందగు నట్లును జేసితి. మఱియు నాతని స్వాధీనమందు లేకుండ కొన్ని క్షుద్రశక్తుల నతని దిగ్బంధనావధులయందు నిలిచి దిక్కుదోఁచన ట్లనిపిం చితి. ఏమొనర్చినను జలియింపక మూఁడుమాసములకు మంత్ర సిద్ధిఁ జెందె పట్టినపట్టు వదలువాఁడు కాఁడా రాక్షసుఁడు.

సిద్ధిఁ జెందిన శరభసాళ్వాస్త్రముచే దూరబంధనవిధిగా నన్ను బాధించుట కుపక్రమించె. దానిం దప్పించుకొనుట కుపాయము యోచించితి ప్రయోజనము లేకపోయె. నా కాయాసం బధికం బగుచు వచ్చె. ఈ యశ్వత్థవృక్షంబుపైఁ గూలఁబడితి, ఉన్నదియున్నట్టె నా దేహం బట్టె కట్టువడియె. లేచుటకును గదలుటకును శక్తి చాలకపోయె. నాఁటనుండియు నన్నోదకంబులు లేక తపించుచున్నవాఁడ. నేఁడు నీ వొసంగిన నీరంబే యమృతంబువలెఁ గ్రోలినాఁడ. నతఁడు నన్నిట్లు బంధించి మారణహోమంబు సేయ మంత్రం బభ్యసించి యా మంత్రసిద్ధికై యిప్పుడు జపము సేయుచున్నవాఁడు. ఆ మంత్రసిద్ధికి మూఁడుమాసములు కావలయు. ఇప్పుడు రెండు మాసము లతిక్రమించినది, ఇంక నొక్కమాసంబే యవధి. పిమ్మట నా ప్రత్యంగంబును నభిచారమంత్రంబుల ఖండింపఁబడి సజీవముతో మారణహోమంబున యజ్ఞేశ్వరున కాహుతియై నామావశిష్టుండు గావలసినదే. నా గతి యిట్లయ్యె. నా దేహం బంతయు మంటలచే దహించుచున్న దని తట్టుకొన లేక ఘోరున నేడ్చె. అది గాంచి యా బాలకుండును యేడ్చి అయ్యో! బేతాళా! ఈ విపత్తునుండి కడతేరుమార్గం బేమైనఁ గలదా? విమర్శింపుము. నే సహాయం బొనర్చెద.

బే:—నాయనా! నీవు పసివాఁడవు. అది మహాయసాధ్య కార్యము. నీచే నెట్లగును?

పు:—ఎంతటి కఠినకార్యం బైనను నాచరించెద. నీకై యగ్నిఁ

జోర మన్నను నుఱికెద. ప్రాణంబులు విడువు మన్నను విడిచెదఁ జెప్పుము. జెప్పుము.

బే:—నాతరుణోపాయంబు నే నెఱుంగను. ఉత్తరదిశగా నిల్లె పోయి యతిదుర్గమం బగు పర్వతంబులు గడచి బదరీనారాయణంబును బ్రవేశించి యచ్చట నున్న నరనారాయణులను ఋషులను గూర్చి మూఁడుదినంబులు తపం బాచరింపుము, నిరాహారుండవై యుండుము. నీవు దేవాంశసంభూతునివలె నగపడుచున్నావు. వారు నీకు దర్శనం బొసంగి యాబంధవిముక్త్యోపాయం బెఱింగింతురు. "తండ్రీ! యీమార్గమున నీకంతరాయము లనేకములు సంభవించును. నీ విట్టిపనికిఁ బోవుచున్నా వని యొకరికిం దెలియక బహురహస్యముగాఁ జనవలయు. బయ లగునేని యా దురాత్ముఁడు సామాన్యుఁడు గాఁడు. నీ కనేకవిఘ్నము లొనఁగూర్చును. తుదకు బ్రాణంబున కెగ్గు బెట్టును. మరల నాగతియే నీ కగును. ఇట్టి దుర్ఘటకార్యంబునకుఁ బసికూన వగు నిన్ను బ్రేరేపించు చున్నవాఁడ" ననిన నమ్మహాత్ముం డట్టె యాకాశంబుపై దృష్టులు సారించి "ఒరీ దురాత్మా! ప్రపంచమున నెందఱో పురుషులను, ఎందఱో స్త్రీలను ఆ పాపి భైరవవిగ్రహమునకు బలి యిచ్చియున్నావో? వారిబంధువుల నెంతమందిని గోడు గుడిపించియున్నావో? ఛీ! దుష్టాత్మా! నీయట్టిదుష్టులు ప్రపంచంబునం దుండఁదగదు; మానవద్రోహీ! భండాభైరవా! నిన్ను నా బాణజ్వాలలచే నేటికి ముప్పదియవదినం

బున నిదే యశ్వత్థవృక్షంబునకు బలియిచ్చెద. ఓయీ! బేతాళా! ఇదే నా ప్రతిజ్ఞ వినుము. హరిహరబ్రహ్మాదు లడ్డమైనను, సకలగిరికాననంబుగా భూమండలం బొడ్డగిలి పడినను, సముద్రంబులింకినను, నేటికి ముప్పదియవదినంబున యాభైరవుని సంహరించెద. నీబంధవిముక్తి యాచరించెద. ఆ రాక్షసగణంబులను బంచభూతంబులకు గ్రాసం బొసంగెద. ఆ మనుజాహారభైరవవిగ్రహంబును జూర్ణం బొనర్చెద. ఇట్లొనర్పనైతినేని మాతృద్రోహిగతికిఁ, బంచ మహాపాతకంబు లొనర్చువారిగతికి బోవువాఁడ. మఱియు, నాయస్త్రశస్త్రంబులతోఁ జితిఁ బేర్చుకొని యగ్నికాహార మయ్యెద. ఇఁక నీవు భయపడకుము. ఇదె నారాయణకవచంబున నీ కష్టదిగ్బంధనం బొనరించితి. నిన్నే మంత్రంబులును మారణహోమంబులును బాధింపవు. నా యానతిచే శబరార్భకులు ప్రతిదినంబును నీ కాహారమును నీరమును దెచ్చి యిచ్చుచుందురు, దుఃఖింపక స్వల్పకాలం బోర్చుకొనుము. శబరార్భకులను భయపెట్టక సౌమ్యతచే వారిచ్చు యాహారంబుఁ బరిగ్రహింపుము. ఇదో నీకు నమ్మిక గల్గుటకై మరలఁ బ్రతిజ్ఞ నాచరించెద వినుము.

శా. రుద్రుం డడ్డము వచ్చినన్ మఱి సరోరుడ్గర్భుఁ డేతెంచినన్
భూధ్రక్ష్మాముఖకాండమెల్ల ప్రళయాంభోరాశిలో గ్రుంగినన్
సుప్రాఘిష్టకఠోరపాశముఖి యత్యుగ్రాస్త్రపాతంబుచే
నాద్రోహిన్ దలద్రెవ్వ సేతు రణరంగంబందు భూతాధిపా.

ఇఁకఁ బోయి వచ్చెద నని చెప్పి ధనుష్టంకారము గావించుచు నుత్తరదిశఁ బట్టి చనియె.

(౭) అటవీప్రకరణము.

అదే హిమాలయారణ్యమునం దిద్దఱు బాటసారులు మార్గమును గమనింపక కంటకములకు వెనుదీయక శిగి పొదలను లెక్కింపక వంకలు వాఁగులు గణింపక గిరికందరములకు జంకక మృగగర్జనలకు బెదరక మోములఁ జిఱుచెమటలు గ్రమ్ముచుండఁ జిడిముడిపాటుతో నడచుచు గోఁచులూడి పోవుచుండఁ బలుమాఱు సవరించుకొనుచు నెద్దియో వెదకువారివలెఁ బగ లేడవముహూర్తమున నిరువదియాఱవ నాడికయందుఁ బడమరనుండి తూర్పుగాఁ బ్రయాణము చేయుచుండిరి. వారిలో నొకనికి యెఱ్ఱనిచాయగల యురమునందు రుద్రాక్షమాలలు తూఁగాడుచుండెఁ, గృష్ణాజినపుచుట్టఁ జంక నిఱికించుకొని యుండె, ఎడమచంక నొకమూట నలంకరింపఁబడి యుండె. దివ్యస్వర్ణతంతుపరిచిత్రితకాశ్మీరశాలువ తలకుఁ జుట్టుకొని రత్నస్థగితకుండలములు కర్ణములం దుయ్యేలలూఁగ నడుమున నొక సన్నపంచ బిగించి పదిరెండుమూరలు గల జరీపంచ పంచకచ్ఛలు వైచి గట్టుకొని మూఁడుగజములు గల యంగవస్త్రము ధరించి నలువదియైదు సంవత్సరములు వయస్సు గలిగి యుండె. మఱియొక బాటసారి చామనిచాయ పొడుగాటి శరీరము శిథిలమైన శాలువ తలకుఁ జుట్టుకొని యజ్ఞోపవీతము వ్రేలాడుచుండ దర్భపవిత్ర మనామికమునం దలంకరించి రుద్రాక్షమాల లురమునఁ దాండవింప భస్మకూశ్మాండము వలె నొడలెల్ల విభూతిచే నలంకరింపఁబడి సన్నపంచ నడుమునకుఁ జుట్టి సాధారణధౌతచేలముం గట్టికొని పారాయణ

పుస్తకమును, కాశీఖావళియును గల మడిసంచి వామభుజమునఁ దూఁగాడుచుండ నేఁబదివర్షములు వయస్సు గలిగి యుండె. వారివేషభాషలు గన్న బ్రాహ్మణోత్తము లని చెప్పకఁ జెప్పుచుండె. చెట్లు పొదలు చీఁకటిగ్రమ్మినీడలు గుహలు కోనలు పెద్దపెద్దశిల లగుపడినపు డంతయు "శ్రీపాదా" యని యొకరును, "సుశీలా" యని యొకరును బిలుచుచుఁ బ్రత్యుత్తరము రానందునఁ గన్నుల నీరు గార్చికొనుచు నొకరి నొకరోదార్చుకొనుచు నున్మత్తులరీతి వచ్చుచుండిరి. సూర్యుం డస్తమించె. వెలుతు రంతకంతకు మఱుఁగుపడి చీఁకటి తలఁ జూపఁదొడఁగె. చుక్కలొక్కటొక్కటియే గానుపించుచుండె. అంధకార మతిక్రమించె. మార్గ మగుపడ దయ్యె. మన బ్రాహ్మణు లుదయమునుండి యడవులం దిరిగి కుడుపులేక కడుపుచిచ్చుచే నొడలెల్లఁ జిడిముడిగొల్ప నడుగులు తడఁబడ మరల "శ్రీపాదా" యనువారు "సుశీలా" యనియును, "సుశీలా" యనువారు "శ్రీపాదా" యనియును పిలుచుచు నిరాశాపరులై యొకరు మార్గదర్శకులై మఱియొకరు తదనుసారులై నడచుచుఁ దమప్రయత్న మంతయు వృథ యగుటచే నా ఇరువు రీరీతి మాట్లాడిరి.

సుబ:—శాస్త్రిగారూ! ఇఁక మనము నిరాశఁ జెందవలసినదే గదా?

సూర్య:—శర్మగారూ! ఇది మిథునమాసము. ఇప్పు డస్తమానలగ్నము ధనుస్సు. మీ రొనర్చిన ప్రశ్నకాలము మకరలగ్నము. లగ్నాధిపతి యైన శనియును మార్గాధిపతి

మైన కుజుఁడును లగ్నమం దున్న వారు, కార్యాధిపతి యైన శుక్రుఁడు శుభగ్రహ మైన బుధయుక్తుఁడై వృషభమం దున్నవాఁడు, గురువు కర్కాటకమం దుండి లగ్నమును జూచుచున్నాఁడు, యోచించఁగా లగ్నములో శని కుజు లుండుటచేతను, గురు శని కుజుల కన్యోన్యవీక్షణంబులు గల్గుటచేతను నిట్టి విపత్తు తటస్థించినది. ఈ సమయము నకు రెండు ఉచ్చగ్రహములును రెండు స్వక్షేత్రగ్రహము లును బలవంతమై యున్నవి. కార్యస్థానాధిపతు లిరువురు బలవంతులై యున్న వారు. శుభగ్రహమును బలవంతుఁడైన గురుఁ డుచ్చంగతుఁడై లగ్నమును జూచుచుండుటచే మన కార్యము లన్నియు ననుకూలమే యగు నని తోఁచు చున్నది. నిరాశఁ జెందునంతటి దుర్మార్గము లేదు. కానీ చూతము, ఇంకను విమర్శింతము. కష్టము లనుభవించిన వాఁడు సుఖము లనుభవించియే తీరును. ఇది మిత్థము దుఃఖింపకుము.

సుబ:—స్వామీ! నాకూఁతు రంతర్హితమైనది, నేను బ్రత్యక్ష ముగా గాంచి యున్నాఁడ. ఎంత వెదకినను మొలఁకువయే తెలియ దయ్యె. ప్రపంచమున జీవితమై యున్న దని యెట్లు నమ్మవలయు. నే నెట్లు నిరాశఁ జెంద కుండుట.

సూర్య:—దేహస్థానమును జీవుఁడు చూచుచున్నాఁడు. ఆత్మ కారకుఁడైన రవి యారింట బలవంతుఁడై యాయుస్థానము నకు లాభస్థానములో నున్నవాఁడు. దేహాధిపతి దేహము లోనే యున్నవాఁడు. గ్రహయుద్ధము తటస్థించి యున్నం

దున ప్రాణాపాయము తటస్థించియు బలాధిక మగుటచే సుఖము గల్గి యుండును. గురువు కర్కాటకమునకు వచ్చి యయిదునెల లయ్యె. ఇంకను మీకాతురు విపత్తులోనే యుండు ననుకొంటి రేమో? అట్లనుకొనకుఁడు. ఇప్పుడు విపత్తునుండి కడతేఱి సుఖవంతురాలై యుండును. భయపడఁ బని లేదు. నా పుత్త్రివిషయములో నిన్నరాత్రి మీరు నాతోఁ జెప్పినప్పుడే కాల మెట్లున్నదో యని చూచుకొని యోచించి ప్రాణభయము లేదని నిశ్చయించితి. వారుభయులకుఁ బ్రాణాపాయము కలుగదని దృఢముగాఁ బ్రతిజ్ఞఁ జేసి చెప్పఁగలను. వృథా దుఃఖించుచు శరీరమును గృశింపఁ జేసి కార్యప్రయత్నముల యందాయాసాసూయలఁ జెందిన నేమిలాభము.

సుబ్ర:—మీ రేదియో యొక విధముగా మనస్సున కూఱట గలుగఁ జేయుచున్నవారు. మీరు మహాత్ములు. మనోనిశ్చయము గలవారు. దైవజ్ఞు లగుటచే నూఱట గల్గి యున్నవారు. నేనో, పండితనామధేయుఁడనే గాని నాయంత చంచలచిత్తుఁ డిఁక నొకఁ డుండ డని నా నిశ్చయము.

సూర్య:—అట్లనకుఁడు. ఎవ్వరికైనను గష్టము లేమాత్రము స్వల్పముగాఁ దటస్థించినను నవియే బ్రహ్మప్రళయముగా భావించి కడతేరుటకు మార్గమే లేదని దశదిశలు పరికించుచుండుట సహజము. ఈ విషయము లన్నియును మీ రెఱుఁగనివి కావు. పుత్త్రికాశోకపరీతు లగుటచేతను, దదన్వేషణార్థమై గృహము విడిచి దేశాటనము నరణ్యా

వాసము దటస్థించుటచేతను కేవల పామరత్వ మగు
పడుచున్నారు. ధారణాశక్తి గల మీ కెఱిఁగింప నే
సమర్థుఁడనా ?

సుబ్ర:— శాస్త్రిగారూ! ఇప్పటికైదు నెల లయ్యె. నరణ్యరోదన
మొనర్చితి, బడలిక హెచ్చయ్యె. మన సూఱట కలుగ
దయ్యె. ఇఁక నాభార్యకును నాకును త్రివేణీసంగమమే
దిక్కు. నే నొకఁడనే వెదకునప్పుడు నాకీబాధ యేమియు
దోఁప కుండె. ఇపు డాఁకలి బాధించు చున్నది. అడుగులు
తడఁబడు చున్నవి. జవసత్త్వములు తగ్గుచున్నవి. మృగ
గర్జనలకు భీతి పొడముచున్నది. నాఁడు లేని దేహాభిమాన
మీనాఁడు గలుగు చున్నది. ఈ యరణ్యమునం దిఁక దిరు
గాడలేను. ప్రయాగ కరిగి యెట్లో దేహయాత్ర గడపెద.
ఈ రాత్రి యిం దెందైనా విశ్రమించి వారివారి యునికి
పట్టులకు వారువారు వెళ్లుద మని పశ్చాత్తాపముచే మెల్ల
మెల్లన నడుగిడుచుఁ బక్షులు రెపరెపమని చెట్లనుండి లేచిన
నులికిపడుచు లతయో పూరిపుడకయో మార్గమునందు
బడియున్న సర్ప మను భ్రాంతిచే మిట్టిపడి మరల నిదా
నించి పరికించి వృథా భ్రాంతిపడితి మనుకొనుచు మరల
మరల నట్లనే భ్రమచెందుచు వచ్చుచుండ నచ్చట నొక
దేవాలయ మగుపడియె. అయ్యది గోపురప్రాకారములు
శిథిలమై భూమి నాశ్రయించి యుండె. లోపలి కరుగు
టకు దారి యగుపడ దయ్యె. బహిఃప్రదక్షిణప్రదేశం బం
తయు నాగజెముడుతో నిండుకొని యడుగిడ నసాధ్యమై

యుండె. నిదానించి చూచి యొకచో మంటితిన్నెఁ గాంచిరి. ఆ తిన్నె నెక్కి దేవాలయములోఁ బ్రవేశించిరి. ఒక దినుసు పురువులు జీరు మని దేవాలయరంగమంటపమునం దఱచు చుండె. గబ్బిలమలముయొక్క దుర్గంధము చెప్ప వీలు లేదు, నాసికారంధ్రము భేదించుచుండె. బుఱ్ఱుబుఱ్ఱున నెగురుచు ఖేలనం బొనర్చుచు నటు నిటు దిరుగాడుచు విషయోపభోగిచిత్తమువలె నిలుకడ లేక గబ్బిలములు గుంపులుగుంపులుగా నుండె. ఆ దేవాలయమున కానుకొని యుత్తరదిశగా నొకవటవృక్షముపై భయంకరఘూకధ్వను లంబరము బగుల్చు నట్లు మన బ్రాహ్మణులచిత్తం బుత్తలము పెట్టుచుండె. అది గాంచి వెలుపల శయనించుటకు ఘూకారవములకును, మృగగర్జనలకును దిగులు జెంది యెట్లో యీదేవాలయముననే యీరాత్రి గడపి యుదయమున వెళ్లెద మని సన్నపంచలతో నారంగమంటపమున శయనోపయోగస్థలముమాత్రము నూడ్చికొని కరతాళధ్వనులచేఁ గబ్బిలములను దరిమి "కృష్ణా" యనుచు "వాసుదేవా" యనుచు "శంకరా" యనుచు నిట్టూర్పులు విడుచుచు సన్నపంచలును గృష్ణాజినములును పఱచుకొని మూటలు తలక్రింద నిడుకొని శయనించి మార్గాయాసము చేతను, నాహారము లేనందునను నిద్రరాక యిటుయిటుపొరలు చుండఁగా, "అయ్యో! జననిజనకులారా! వృద్ధాప్యదశలో నానిమిత్తమై యెంత దుఃఖించుచున్నవారో? హా పరమేశ్వరా! నాగతి తుద కీ పాడుదేవాలయములో నఘోరించ

వలసినదేనా?" యని దేవాలయగర్భగుడిలోనుండి యొక శబ్దము విన నయ్యె. అది విని బ్రాహ్మణు లులికిపడి లేచి, శర్మగారూ! ఇం దేదియో భూతమో, పిశాచమో యునికిం గల్పించుకొని యున్నది. ఇది పాడుదేవాలయము. నేనుమాత్ర మిం దుండను. చలి యైనను మానె. మృగములు చంపినను సరియే. బయిట కరిగి యం దెందైనా బండలపై నీ రాత్రి గడిపి యుదయముననే మాయూరికి నేను బోయెద. హా! మాశ్రీపాదుఁడు నా కెంత బాధ కలుగఁజేసె ననియె. ఔనండీ! నాకును భయ మవుచున్నది. ఇందు మీ రన్నట్లు భూతమే యుండవలయు. మీ యోచన బాగుగనే యున్నది. బైట పోవుద మని లేచి శర్మ నిలువఁబడియె. మరల లోపలనుండి యెవరయ్యా మీరు? బ్రాహ్మణులుగా నున్నారే? భూతప్రేతముల కింత భయపడువారు మీ రేమాత్రపు బ్రాహ్మణులో నాకుఁ దెలియకున్నది? బ్రాహ్మణుఁడు ప్రతిదినమును అర్క పావక సంధ్యోపాస్తి చేయుచు బ్రహ్మగాయత్రి జపించుచున్న నెట్టి భూతబాధలు గలుగునే? అమ్మహాత్ముని దర్శన మైనమాత్రముననే నాదుష్టగ్రహములు పలాయనమై పరుగిడవే? బీజమాత్ర బ్రాహ్మణులై ప్రవర చెప్పుమన్న మాపెద్దవారల నడుగవలె ననుచుఁ బరిశుద్ధజలములయందు మంత్రపూతముగా విధిప్రకారము స్నానం బొనర్పక ముఙ్కికి దోముకొనుచు లలాటశూన్యులై సంధ్యావందనాదుల మంటఁ గలిపి బ్రహ్మగాయత్రిపై దుమ్ముచల్లి దైవభాషయందును, తమ దేశభాషయందును వైరాగ్యము వహించుటయే గాక

బహునీచముగాఁ జూచుచు వేదాధ్యయన మడుగింటఁ జేసి
యితరదేశభాషయే తమపరలోకసాధన మనియు దమ
మహాపాతకోత్తారక మనియుఁ దలంచుచు దుష్టకర్మ లొన
ర్చుచుఁ దమవర్ణగౌరవమును బాటింపక తమపూర్వ
స్థితులు గమనింపక తమతపశ్శక్తిని దలంపక అన్యదేశ
భాషాప్రగల్భములే వేదమంత్రములుగా నుపయోగించి
పరిషేచనాపోశనాహుతు లభ్యాసవశమునవో విధిలేకనో
మనోవేగముకన్నను నధికత్వరచే నాచరించుచుఁ బక్వ
పదార్థములరుచులుమాత్రము విధ్యుక్తముగా దొల్లిటి
వారలకన్న నెక్కుడుగా నెఱుంగు ప్రజ్ఞావంతులై భోజ
నాంతమున నొనర్చు బ్రాహ్మణవిధులు మఱచి చరించు
చున్న కర్మభ్రష్టులు బ్రాహ్మణనామధేయులు భూత
ప్రేతము లన్న భయపడవలయు గాక. మీబోటికర్మనిష్ఠా
గరిష్ఠులు తపశ్శక్తిపరులు బ్రాహ్మణోత్తములు భయ
పడఁ దగు నేమండీ. నేను భూతప్రేతములలో నెవ్వతెను
గాను, మీవలెనే యొకమానవజాతిలోఁ జేరిన యబలను
అనాథను నన్నెవ్వరో దుష్టు లెత్తికొని వచ్చి యీ పాడు
దేవాలయమునందు గాలుసేతులు బంధించి వైచి పోయి
యున్నవారు, మీరు నాపాలిటి పరమేశ్వరులవలెఁ
దోఁచుచున్నారు, నా కాలుసేతులు కట్లువిప్పి బాధవిముక్తఁ
జేయు డనిన; సుబ్రహ్మణ్యశర్మ యోచించి ఆశ్చర్యముఁ
గాంచి భూతప్రేతము లన్నందుకు నామె చెప్పిన వాక్య
ములకు లజ్జించి ధైర్యము వహించి గర్భాలయములోప
లికిం బోయి నాయంధకారముననే తారాడి కాలుసేతులు

కట్లు విడిచి యేమియో మాట్లాడ నుంకించి ఔనో! కాదో! యని సందేహించి యూరకుండె. ఆ యబలయు లేచికూర్చుండి మీ రెవ్వరో ఆపద్బాంధవులు, మీ యుపకారమునకు నమస్కరించు చున్నదాన ననియె. వారిరువు రీరీతి మాట్లాడుకొనిరి.

సుబ్ర:—అమ్మాయీ! నీ వీ ఘోరారణ్యమున కేదురాత్ముల వలనఁ దీసికొని రాఁబడితివి? నీకంఠధ్వనిచే మా సుశీల కా దని స్పష్టపడు చున్నది. నీ వెన్ని దినములనుండి యీ గుడియందు బాధపడు చున్నదానవు?

కాంత:—నావంటి నిర్భాగ్యురాలేనా మీసుశీల. ఆమెకు నా వలెనే యరణ్యరోదనము తటస్థించియున్నదా? ఆమె యెవరు? ఆమె కథ యేమి?

సుబ్ర:—మా సుశీలకథ యటుండ నిమ్ము. నీకథ వివరింప వమ్మా.

కాంత:—అయ్యో! మీ ధ్వని నే నెచ్చటనో విన్నట్టున్నది, ఔను. నిన్న సాయంతనమున మణిస్యందనభువనేశ్వరీ దేవాలయోపరినదీతీరమున మాటలాడుచుండిన బ్రాహ్మణు లిరువురు మీరే యనుకొన్నాను.

సుబ్ర:—ఓహో! నీ వేమి ఆ విభావసుమహారాజపుత్త్రిక యగు భువనమోహినివా?

భువ:—తలిదండ్రులదుఃఖమునకు మూలమై సఖీజనులవియోగబాధకు చోవలమైఁ బోరులచేఁ జిక్కి యన్నాహారాదులు లేక కాలు సేతులు బంధింపఁబడి యరణ్యరోదన మొన

ర్చుచు నీ పాడుగుడియందు మీచే బంధవిముక్తిఁ జెందిన కష్టాత్మురాలు నిర్భాగ్యురా లైన యీ భువనమోహిని నేనే.

సుబ్ర:—నదీతీరమున మేము మాట్లాడుచుండుట నీ వెట్లు వింటి వమ్మా ?

భువ:—నిన్నటిదినము శుక్రవార మగుటచే దేవీపూజకొఱకై వచ్చి యుండి నపుడు.

సుబ్ర:—ఆవెంటనే రాజసుతను చోరు లపహరించి రని పురమంతయు గగ్గోలుపడుచుండెను. ఆచోరులచేఁ జిక్కినది నీవే యని యిపుడు నిశ్చయించి యున్నా నన నంతనే పట్ట లేని దుఃఖముచే భువనమోహిని యేడ్చుచు మాతల్లిదండ్రు లెంత సంతాపపడు చున్నవారో; ఈ దురాత్ములు న న్నెందులకుఁ దెచ్చి యున్నవారో; కొన్ని ఫలములు తెచ్చి యిచ్చి వా రెచ్చటికో పోయి యున్నారు, వారి కంఠధ్వనివలనఁ జిరపరిచితులుగాలెఁ దెలియుచున్నది గాని స్ఫురింపలేదు. తమరూపములు బయలుపడ కుండునట్లు వివిధములుగా వేషములు మార్చుకొని యున్నారు, వారియుద్దేశ మేమో తెలియకున్నది. ఇంకను మాతల్లిదండ్రులను జూచుభాగ్యము నాకుఁ గలదో లేదో; నాపాలి దైవములవలె నీయంధకారారణ్యమున మీరు తో డైతిరి, ఆ దురాత్ములు రా మున్నే యీ దేవాలయము విడిచి యెందో మఱుగుస్థలములో నీరాత్రి దాగికొనియుండి సమయముఁ జూచుకొని మా పట్టణమునకుఁ బోవుదము,

నా ప్రాణరక్షణ సేసినందులకు మాతండ్రిగారిచే మీ కెక్కువబహుమతిఁ జేయించెద. మహాత్ములారా! ఇంత మాత్రము పుణ్యము గట్టుకొనుం డనియె. అంత సుబ్రహ్మణ్యశర్మ యి ట్లనియె. ఈ స్థానము విడిచి యెచటికిఁ బోవుటకు వలనుపడదు, ఉదయమునుండి బహుశ్రమ పడియున్నాము, అడుగిడలేము, ఇందే యుందము. వారు రానీ చూతము. మే మిరువురము, నీవొకతెవు ముగ్గుర మున్నాము. నిశ్చింతగాఁ బండుకొనుము. వారింకేమివత్తు రెందో పరుండి నిద్రించియుందురు. రే పుదయముననే లేచి మనము చెట్ల చాటుగా వారికగపడక యూరఁ జేరికొందము. నిన్ను మీ తల్లిదండ్రులచెంతకుఁ జేర్చుపర్యంతము నీవెంటనే మే ముందుము, భయపడవల దని యూరడించుచుండిరి. ఎవ్వరో మాట్లాడుచు దేవాలయసమీపమునకు వచ్చుచున్నట్లు చప్పిడియయ్యె, అదే వారు వచ్చుచున్నా రని భువనమోహిని చెప్పి భయపడుచు లేచి బ్రాహ్మణులమఱుఁగున నిలువంబడియె. బ్రాహ్మణు లట్టె లేచి సన్నపంచెలకుఁ జెంబులు బిగించి కృష్ణాజినపుచుట్టు లొక చేతఁ బట్టికొని రంగమంటపద్వారమునకు జేరి యొకప్రక్కన నిలువఁబడిరి. వా రరుదెంచి ధ్వజస్తంభవేదికపైఁ గూర్చుండి యీవిధముగా మాట్లాడిరి.

వీరుఁడు:—శకుంతా! మన మతిక్రూరకార్య మొనర్చితిమి. చేయునపు డేదియో యుత్సాహము ప్రబలియుండెను గాని యిప్పుడావిషయ మన్న మనసు వెనుకంజ వేయుచున్నది. ఇందులకు నీ వేమందువు?

శకుం:—తండ్రీ! ఏదో యొక కార్యమున కుపక్రమించునప్పు డే కార్యాకార్యములు యుక్తాయుక్తములు యోచించి చేయవలయు, ఇపు డాయోచన లేక యేమును మించి కార్య మొనర్చి యున్నాము. పట్టి విడుచుట పురుషలక్షణము గాదు. వచ్చిన యాపత్తి వచ్చియే యుండును, అనుభవింపకతప్పదు. అందులకు మఱల యోచించిన నేమి లాభము? మనకౌశికునియభిప్రాయ మెట్లున్నదో.

వీరుఁడు:—కౌశికా! ఇందులకు నీయభిప్రాయ మేమి?

కౌశి:—తండ్రీ! మాయన్న యభిప్రాయమే నాయభిప్రాయము. కాఁగల కార్యములు కాకమానవు. ఆ యబలకర్మ మట్లు క్రూరమరణము జెందునట్లు ఘటయోగము గలిగి యున్నది. అందువలననే మన కిట్టిబుద్ధి కలిగి యున్నది. తెచ్చి యున్నాము. నెనుదీయుక లే పుదయముననే మనకార్యము ముగించికొని వెళ్లవలసినదే; సిరి వచ్చెద నన్న వలదను నిర్భాగ్యుఁడు గలఁడే? సార్థక మగు వీరనామధేయముచే నలంకార మొందు చున్న మీరే యీవిషయమున వెనుకంజ వేయ నే నేమి విన్నవింపఁ గలవాఁడ?

వీరుఁడు:—చేతులార నొకయబలను సంహరింపవలె నన్న మన స్సొప్పకయున్నది. ఈకార్యము మీరే యొనర్చి రండు. ఆవల జరుగుకార్యములు యోచింపనగును.

శకుం:—నేనుమాత్ర మట్టిక్రూరకార్య మొనర్చుటకు భైరవుఁడనా? నావలనఁ గాదు. మనకౌశికుఁడే యీపని యొనర్పవలయు.

కౌశి:—తండ్రీ! ప్రయత్నించితిమి, చేయకతీరదు. చేసినను జేయుటకు సమ్మతించినను జేసినఫలమున కేమాత్రము లోప ముండదు. అందులకు సందేహ మేల? మీ యిష్టము లేకున్న నేను సర్వసిద్ధుండనై యున్నవాఁడ. రేపుదయముననో యిపుడేనో నే నీ దేవాలయమునం దీకార్య మొనర్చెద. మీ కోరక చూచుచుందును.

వీరు:—కుమారులారా! మన చేతులార నీ క్రూర కార్య మొనర్చుట కిష్టము లే కున్నది. ఈ ఘోరారణ్యమున విడిచి వెళ్లిన నేవేని క్రూరమృగములు భక్షించును. మన మేల నంతటికార్య మొనర్ప వలయు?

శకుం:—అరణ్యములో విడిచిన నుపయోగము లేదు. ఎవ్వ రెఱుంగన ట్లొక జరతలోనో గుహలోనో ద్రొబ్బి జనుదెంతము. అన్నాహారము లేక యుండే మరణము జెందును.

వీరుఁడు:—ఔను. శకుంతా! ఇచ్చటి కొక్క క్రోసుదూరమున సుప్తముఖీ యను గుహ యొకటి గలదు. అందు ద్రొబ్బి రెండుద్వారములకు బలమైన శిలల నడ్డపెట్టి జనుదెంతము. ఆవల నీవు జెప్పిన ట్లగును.

శకుం:— ఆ గుహ మీ రెందులకుఁ జూచి యుంటిరి? మీ కెట్లు తెలియును?

వీరు:—ఆయన వెంట నొకతూరి వేఁటకొఱకై వచ్చి యుంటిని. న న్నొక్క వనగజము దరుముకొనియె. నా సాహస మంతయు విని యోగపఱచినను ప్రయోజనము లేకపోయె. పరువెత్తితిని నా వెంటఁ దరుముకొనియె. నాకు దిక్కుదోఁ

చక యిష్టము వచ్చినట్లాతయుఁ బోయితి. పెద్దగుండులో నొకసరవ యగుపడియె. అదియే గుహాముఖము. లోపలఁ బ్రవేశించితి. గజము నావెంటదూరి ఆతిసందులో నిఱికి కొనియె. నేను లోపల నటు నిటుఁ బరికించితి. నావలఁ బది గజములదూరములో నుత్తరదిశగా నొకద్వార మున్నట్లు దోఁచె. అచ్చటి కరిగి లోపలనుండి బండను ద్రొబ్బితి. మార్గ మగుపడియె. బయటికి వచ్చి ముఖద్వారము చెంత కరుదెంచితి. నాయేనుఁగు ఆతిసందులోఁ జిక్కి తనుకులాడుచుండెఁ. నాచే నున్న శూలముచే వెనుకనుండియు మర్మస్థానములందుఁ బొడిచి చంపి జనుదెంచితి. అందుచే నాకాగుహా సంగతి తెలియును. దానిలో నీయబలను ద్రొబ్బి వచ్చితిమని యెవ్వరు దెలిసికొనలేరు. అన్నాహారములు లేక యు క్లేశమరణము జెందును. తడవు చేయుక యూపని యొనర్తుము. లెండు. రేపుదయమునం దాకార్యమొనర్చుట యసాధ్యమగును. ఇపుడే యాకార్యమున కుపక్రమింతము. కౌశికా! నీవును శకుంతుండును గర్భగుడిలోనుండు నాకాంత నెత్తికొని రండనిన వారు లేచి దేవాలయములోనికిఁ బ్రవేశించుట కుపక్రమించిరి. వీరిమాటలా బ్రాహ్మణులాద్యంతము విన్నవారగుటచే వారిని లోపలఁ బ్రవేశింపనీయఁగూడదని బ్రాహ్మణులయ్యును తెంపు బూని ద్వారమునకుఁ జెఱియొకప్రక్కన ఘట్టించి నిలువఁబడి యుండిరి. చోరులు లోపలఁ బ్రవేశించుట కుపక్రమింపఁగా నెవ్వరు లోపల రాఁగూడదని గర్జించిరి. ఆ ధ్వని విని వీరిరువురు నులికిపడి తొలుత వెనుకంజ వేసి ఘటాల

నిదానించి పదపద మని తమలోఁ దాము పురికొల్పుకొని పెద్దవాఁ డైన వీరునిసహాయముతో లోపల నుగ్గబోయిరి. వారిం గాంచి దురాత్ములారా! మీ వృత్తాంతమంతయు మీమాటలవలనఁ దెలిసికొన్నాము. మేము బ్రాహ్మణు లము. మాదేహములోఁ బ్రాణము లుండునంతవఱకు నీకాంతను మీ కప్పగింపము. లోపల రాకుఁడు. శరములతో నైనను శాపములతో నైనను జంపువారు బ్రాహ్మణు లను మాట మీరు వినలేదో? పొండు. ఇఁక మీ కీకాంత దక్క దు. ఆశ వదలుకొని పొం డని భీషణముగాఁ జెప్పిరి. ఓహో బ్రాహ్మణులారా! అట్లయిన సరే. మాకు బ్రహ్మ హత్య రానీయక మార్గము విడువుఁడు, మాకార్యమునకు మీ రభ్యంతరము చేయకుఁ డని బలవంతముగా నొక బ్రా హ్మణుని ద్రొబ్బుకొని కౌశికుఁడు లోపలికిం దూరెను. మఱియొక బ్రాహ్మణుఁడు తనచేతిలో నున్న చెంబుతోఁ దనముష్టికొలఁది నతనిమస్తకముపై నొకపోటుఁ బొడిచె. ఆ దెబ్బచేఁ గేకవేసి కౌశికుఁడు స్మృతిఁ దప్పి భూమిపై బడియె. శకుంతవీరులకత్యాగ్రహముబొడమె. ఒక్కపెట్టున లోపల దూరి బ్రాహ్మణులను గ్రుద్దిరి. వారును చెంబుల తోఁ గొంతదూరము పోరాడి తుదకుఁ జోరులచేఁ బట్టు వడిరి. ఆ దేవాలయస్తంభములకుఁ గట్టివేయఁబడిరి. పాప మా బ్రాహ్మణు లేమి చేయుదురు? కట్టుబడిరి. భువనమో హిని చీఁకటియందు బ్రాహ్మణులమఱుఁగున నుండుటచేఁ గౌశికాదులు గర్భాగారమున నెంత వెదకినను దొరక లేదు. మఱల నచ్చటికి వచ్చిరి. పదమంజీరధ్వనులు కరకం

కణధ్వనులు బ్రాహ్మణులవెనుకనుండి సన్నగా విన వచ్చె. అచ్చట నుండవలయు నని పోయి తారాడి యాకాంతను బట్టుకొనిన నామె వాపోయె. బలవంతముగా నీడ్చుకొని వచ్చి మఱల గాలుసేతులు బంధించి యిరువు రెత్తికొని దేవాలయము నిర్గమించిరి. వీరుఁడు ఖడ్గపాణియై వారిముందర నడచు చుండె. అప్పుడప్పుడే చంద్రుఁ డుదయించుచుండెను. వా రందఱును నుత్తరదిశగా వెళ్లి యాకాంతప్రాణములను దీయ యత్నించు చుండ నామె యాయరణ్యమంతయు మాఱుమ్రోగునట్లుగా నేడ్చుచు "ఈ దురాత్ములు నన్నుఁ జంపుట కెత్తికొని పోవుచున్నారు. ఎవ్వరయినను వచ్చి నన్ను రక్షింప రాదా? దైవమా! నీవును దయమాలి యున్నావా? తరులారా! మీలో నెవరికైనను నాయందుఁ గనికరము గలుగదా" యనియు, మఱల నపుడే యుదయించి తనచల్లనికిరణములచే లోకమంతయు వ్యాపింపఁ జేయు చున్న చంద్రునిం గాంచి, "దేవా! సమస్తజగంబులలో జరుగు సత్యాసత్యము లెఱింగి దుష్టుల శిక్షించి శిష్టుల రక్షించు మహానుభావుఁ డైన నీ వీ దుష్టుల సంహరించి నన్ను రక్షించ కున్నవాఁడ వైతివా"

గీ. "చంద్రవంశోత్తమ మహాత్మ సర్వజ్ఞ
మునివరాశ్రమవర్ధన మోహాబింబ
ఓకళాఖాను నీకళాయుధముతోడఁ
ద్రుంపవే వీరి నన్ను రక్షింప రావె"

అనియు బిగ్గఱగా నఱచుచుండె. అంత చంద్రోదయమై యుండినను దట్టమైన వృక్షములనీడనుండియు మేఘగర్జనం

జోలు నొక సింహనాదముతో "భయపడ వల" దను ధ్వని విన నయ్యె. తటిల్లతయో యను నంతటి కాంతిచే నొక ఖడ్గ విజృంభమాణము చోరుల కన్నులకు మిఱుమిట్లు గొలిపె. పద ఘట్టనలచేఁ బృథివి కంపించున ట్లొక వ్యక్తి తటాలున నాచో రుల మూఁపులపైఁ బిడికిటచేఁ బొడిచె, వారు నిశ్చేష్టితులై నిలువంబడిరి. ముఱల వారలకు ముష్టిప్రహారణములైన తాపుల కోర్వలేక యాకాంతను విడిచి శక్తిహీనులై నేలం గూలఁబడిరి. నిదానించిచూడ నా తేజోమూర్తి యామె కాలు సేతుల కట్లు విప్పుచుండె. ఆ దుష్టులు తమప్రాణములపై నాశ వదలిరి. కౌశికుం డట్టె లేచి తప్పించుకొని పరువెత్తె. తక్కిన యిరువురు పైకి లేచుటకును బాఱిపోవుటకును బ్రతిఘటించు టకును దిక్కుతోఁచక "హాఁ దెవ్వఁడు; ఈ యపరరాత్రివేళ నిం దెందులకుఁ జనుదెంచె; ఈతని ప్రభారాశి యఖండంబుగా నున్నదే" యని యనుకొనుచు వెలవెలఁబోవు చున్న నాయి రువురిం బట్టికొని యా నూతనపురుషుఁడు తరుమూలంబులకుం బంధించి గడగడవడఁకుచు దుఃఖించుచున్న నాయబల నూఱ డించి "తరుణీ! నీకష్టములు గట్టెక్కినవి, దుఃఖింపకు" మని చేతిం బట్టికొని వీఁపుపైఁ దట్టి తల నిమిరె. అది విపత్సమయ మైనను నక్కాంతకుఁ బరపురుషకరస్పర్శ సమ్మతి లే కుండియు విధి లేనందున నూఱ కాతనిముఖముఁ జూచుచు "మహాత్మా! ఈ యాపత్కాలమున నన్ను రక్షించితివి. నీవే నా కాపద్బాంధవుఁడవు. భగవంతుఁ డీరూపమునఁ జనుదెంచి నన్ను రక్షించి యున్నవాఁడు. ఆ పాడుదేవాలయమునం దిద్దఱు బ్రాహ్మణులు నానిమిత్తమై వీరిచే దెబ్బలు దిని బాధ జెంది

స్తంభములకు బంధింపఁబడి యున్నవారు, వారి నిట్లే బంధవిముక్తి యొనర్పవలె” నని ప్రార్థించుచున్నదాన ననియె. అంతటి యాపత్కాలమైనను గద్గదకంఠముచే స్పష్టాక్షరములు లేక మాట్లాడుచుండినను నామాట లమృతమును మథింపఁ బుట్టిన నవనీతముంబోలె నా నూతనపురుషున కానందమయంబై యామె వెంట దేవాలయమార్గముగాఁ బోవుచుఁ దన మనమున నిట్లని యోచించె. ఈ సతీతిలకం బెవ్వరో? ఈ దురాత్ము లేమికారణముచేఁ గైకొని పోవుచుండిరో? ఈ తన్వి నామాక్షరంబు లెవ్వియో? ఈకాంత యేభూకాంతుని పుత్త్రికయో? ఆహా! ఎట్టి క్రూరకాల మరుదెంచి యున్నది ఎందుఁ గన్నను భైరవపూజలు పెచ్చుపెరిగి యున్నది. ఆ పాపి భైరవమతమును స్థాపన జేసిన దురాత్ము లెవ్వరో; ఎందరు పురుషుల నైనను నెందరు స్త్రీల నైనను బలి యిచ్చుచుందురు. దానికొఱ కీసుందరిని గైకొని పోవుచుండిరో? ఏమో? ఆహా! ఈ సతీతనూవిలాసము దేవాంగనలయందైనం గలదే? వివాహితయో? నవివాహితయో? బ్రాహ్మణియో? క్షత్త్రియాంగనయో? చంద్రభగవానుని తేజఃకరండము బ్రహ్మాండమంతయు నిండి యుండుటచే నీయండజయానలక్షణములం బరికింప క్షత్త్రియాంగనవలెఁ జెప్పక చెప్పుచున్నది. ఈ తరుణి కరస్పర్శం బైనప్పటినుండియు మనమునం దొకవిధమయిన మోహం బంకురించి యున్నది. ఈరీతి ప్రాణాపాయమునం దుండిన దగుటచే శృంగారమోహములం దిరస్కరించి కేవల భయవైరాగ్యముల నాశ్రయించినట్లు చూపులచేఁ దెలియనగుచున్నది. శీఘ్రబుద్ధి నిష్ప్రయోజనము. నిదానించి విచారింతము. అన్ని

యు స్పష్టపడును. దేవాలయమునందు బంధింపఁబడి యున్న బ్రాహ్మణులచే సర్వవిషయములు తెలియ నగు నని యనుకొనుచు దేవాలయము చెంతకు వచ్చి యంధకారబంధురమై యుండుటచే లోపలఁ బ్రవేశించుటకు సాధ్యము లేక తనకవచమునం దున్న ఘర్షణశిల (చెకుముకి) చే ననలంబు సంధించి పూరిపుడకలచే రగుల్కొల్పి బృహదగ్ని సృష్టి చేసె. ఆ వెలుతురుచే దేవాలయములో బంధింపఁబడి యున్న బ్రాహ్మణు లగుపడిరి. వారి కట్లు విప్పినమాత్రముననే వా రా తేజోరాశిం గాంచి సంతోషసాగరమున నోలలాడి భువనమోహినిం గాంచి "తల్లీ! భువనమోహినీ! వచ్చితివా? ప్రాణములతో నున్న దానవా?" యని మితిమీఱి పలుకుచు నప్పుడే శతమానం భవతీతి మంత్రములచే నాశీర్వచనాక్షతలు నూతనపురుషున కొసంగి "మహాపురుషా! ఈ కాంతయును మేమును నీచే బునర్జీవితుల మైతిమి; నిన్నుఁ గన్న తేజోరాశివై బాలభానునివలెఁ బ్రకాశించుచున్నావు; మాపాలిటి దేవుఁడవు; ఆపద్బాంధవుఁడ" వని పొగడు చుండిరి. ఆతం డేదియో మాట్లాడ నుంకించు చుండ దేవాలయోపరిభాగమునుండి;

ఆ. "ఓలతాంతగంధి! యోచంద్రబింబాస్య!
యోసరోజపాణి! యోసువాణి!
భువనమోహనాఖ్య! భువనైకమోహిని!
యెందుఁ గలవొ! పలుక వేల తన్వి"

అనుశబ్దము వినుపించె. అంతలోఁ దత్పరిసరంబునందొక్కసింహంబు భువనభయంకరముగా గర్జించె. "అయ్యో! భువనమోహినీ! చచ్చితి; చచ్చితి నను నొకయార్తారావము

మఱల విన నయ్యె. మననూతనపురుషుఁ డట్టే లేచి యొకపెట్టున దేవాలయోపరిభాగమున కేతెంచి చూడ నొకవ్యక్తి ఖడ్గధారియై స్మృతిఁ దప్పి పడి యుండె. దానిం గాంచి మెల్లనఁ దట్టి లేవనెత్తి సేదఁదేర్చి యోపురుషపుంగవా! భయపడకుము, లెమ్ము లెమ్మనియె. అతనికి స్మృతి గలిగి వచ్చితివా భువనమోహినీ! నీ విందే యున్నావా? మంచిసమయమునకు వచ్చి నన్నుఁ గాపాడితివే? భువనమోహినీ! భువనమోహినీ! యని మఱల నేలంబడియె. అయ్యో! ఇతఁ డెవరో? ఈకాంత నరయుచుఁ జనుదెంచి మహాఆయాసముచే నుండి సింహగర్జనకు మఱింత భీతిల్లి పడియున్నవాఁడు. ఈకాంతకు భువనమోహినీ యను నామం బుండవలయుఁ గానిమ్ము చూత మని మఱల వీఁపుపైఁ దట్టి భయపడకుము, సింహగర్జన కింత భయపడు మనుజులు గలరే? అయ్యో! లెమ్ము లెమ్మని సేదఁ దేర్చె. అతఁడును లేవఁ గా నాతనిచేతిం బట్టుకొని దేవాలయములోనికిఁ దోడ్తెచ్చుచుండ నతం డీపురుషోత్తముని తేజంబు నుం గని నిర్విణ్ణుఁడై, అబ్బా! ఇతఁడు దేవేంద్రుఁడు కాఁబోలు? లేకున్న నిట్టి తేజంబు మానవులయం దుండునే? ఈ యర్ధరాత్రివేళ నిచ్చటి కెందులకు వచ్చి యుండునో? ఇతనిం బల్కరించుటకే గళం బెగరక యున్నదే యనుకొనుచు నాతనివెంటఁ బోవుచుండె. దేవాలయము లోనం బ్రవేశించిరి. చేయివిడచి యమ్మహాపురుషుఁ డొకక్క చోఁ గూర్చుండె. ఆవ్యక్తి యం దున్న బ్రాహ్మణులను లోకమోహనాంగి యగు నాసుందరినిం గాంచి యానా కాదా యని యట్టె నిదానించి జూచి మఱల బ్రాహ్మణులపై దృష్టి సారించి యాపురుషపుంగవుం గని యాకాంతం బరికించి దృఢనిశ్చ

యుండై ఆహా! భువనమోహినీ! భువనమోహినీ! నాపుణ్యవశ మున నిన్నుఁ గంటి. నిన్నటినుండియు నన్నాహారముల వదలి యడవులం బడి వెదకి వేసరిల్లి తుద కిచ్చటికి జనుదెంచి సింహ గర్జనకు బెగడి స్మృతిఁ దప్పి యిమ్మహామహునిచే నూరడిఁ జెంది వచ్చిన నా యాయాసమంతయు ఫలియించె. తరుణీ! నిన్నుఁ బరిణయంబై రాజ్యాభిషేకంబును బొంది రాజనై చంద్ర కాంతశిలాసౌధమున హంసతూలికపై యనంగసామ్రాజ్య మనుభవించు చున్నాఁడో యని యువ్విళ్లూరు చున్న నన్ను మోసగించి యెవరో దురాత్ములు నిన్న పహరించుటచే నీ వర ణ్యమున నిడుమలు బడుచుండ నేను మందిరమునఁ గుడిచి కూర్చుండి సుఖము లనుభవించు చుందునే? నీచెంత నున్నపుడు ప్రళయ మేతెంచినను నాకుఁ గష్టముగాఁ దోఁప కుండె. ఈ యొకటి రెండుదినములకే నీవియోగముచే యుగములై మన్వం తరములై బ్రహ్మప్రళయములై తోఁచు చుండె. నిన్నుం గని ధన్యుండ నైతి. తరుణీ! నీ యాశ్లేషసౌఖ్యం బిమ్ము. నీమృదు కరములచే నన్నాలింగనం బొనరించి యొకముద్దొసంగుము. కనకకుంభోపమము లగు నీకుచకుంభములకు నాకరముల దాస త్వం బంగీకరింపుము. అడవులలో నిడుమలఁ బడి యడుగిడ లేక నడచి వచ్చిన నన్ను నీమృదుతర మగు నుడువులచే యలజడి మాన్పుము. పద్మసుకుమారము లగు నీయడుగు లొత్తెద నను గ్రహింపుము. నా చేఁ బరిచర్యఁ గొమ్ము. నన్ను నిరసింపకు ము. నే నేమి విద్యావంతుఁడను కానో; రూపము లేదో; నా చెంత యౌవనము కఱవో; న న్నేల తృణీకరించెదవు? సరసకుఁ జేర్పుమా? నీయిష్ట మేమి? పలుక వేల? అని మోహోన్మాద

మున మైమఱచి మహాపురుషసమక్షమం బని గమనింపక తన మూర్ఖత్వము బైలుపడఁ బలుకసాగె. మహాపురుషుఁ డాశ్చర్య మొందె. బ్రాహ్మణులు నిర్విణ్ణు లైరి. భువనమోహిని కమా నుషంబై శోకరోషములు ద్విగుణీకరింపె. క్రూరనిరీక్షణముల తో నాతనిం గాంచి, దురాత్మా! లోమకేశా! నీయజ్ఞానము పెచ్చుపెరుగుచున్నది. ఉత్తమక్షత్రియుఁడవై యుండిన నీకీ నీచ గుణ మలవడదు. మీతల్లి ని న్నెవ్వరో కిరాతకునికిఁ గని యు న్నట్టున్నది. ఎన్ని విధముల నిన్నుఁ జీకొట్టినను నీమూర్ఖతనము మానక. పెక్కులు ప్రేలెదవు. నానిమిత్తమై యరణ్యరోదన మొనర్చి కడుబడలియున్నందున నిన్ను మన్నించితి. లేకున్న, ఇదే నాగుప్తఖడ్గముచే నీశిరం బెగురకొట్టియుందును. నే నేమి వెలయాలి ననుకొంటివే? ఉన్మత్తా! ఇదివఱ కనేకము లగు మార్లు చీకొట్టితినే; తెలివిలే దఁటరా? ఇఁకఁ బ్రేలిన నీ నాలుకఁ గోసివైచెద నని కరాళించి మహిషాసురమర్దనివలె విజృంభించుచున్న నమ్మహాపురుషుఁ డడ్డము వచ్చి, అయ్యా! నీ వెవ్వరో; కేవలప్రాకృతపురుషునివలె నగుపడియెదవు; పండి తుఁడవు కావు; ప్రపంచజ్ఞాన మెఱుంగవు. ఈ యరణ్యము నందీవిపత్సమయములో బ్రాహ్మణులయెదుట మోహో న్మాదమున నిట్టి మాటలు బల్కిన నీ వెట్టి యార్యుండవో తెలి య కున్నది; కూర్చుండుము. బడలియున్నవాఁడవు. మనస్సును స్వాధీనమం దుంచుకొనక యింద్రియానంతవ్యు డైన మాన వుండు తప్పక చెడును. ధారణాశక్తి గలవాఁడవు గమ్మ. నీ పల్కులు వినుటకసహ్యాకరములే గాక నిన్నిపుడే హత మొన రించునంతటిరోషముసహా బొడముచున్నది. చాలుఁ జాలు

నని రెట్టఁబట్టి గూర్చుండఁబెట్టి బ్రాహ్మణోత్తములారా! చాల
ప్రొద్దయినది శయనింపుడు. ఉదయమున నందఱి సమాచా
రము వినవలె నని యున్నవాఁడ; నేనును శయనించెద.
అయ్యా! లోమకేశా! నీవును శయనింపుము. అందఱు శయ
నింపవచ్చు నని యొకవిధ మగు నోరజూపుచే భువనమోహినిం
జూచి తాను శయనించె. అందఱును విశ్రమించిరి. మనలోమ
కేశునకు నిదుర రాలేదు. అటునిటుఁ బొరలుచు నిట్లని
యోచించె. ఎవ్వరో దుష్టులీకాంత నెత్తికొని పోవుచుండ
నీపురుషుఁడు రక్షించి యున్నవాఁడు. ఈతని రూపప్రతాపము
లచెంత నేను శలభప్రాయుఁడను. భువనమోహిని యీతనిం
బలుమఱు గాంచు చుండె. అన్యోన్యమోహాంకురం బపుడే
సూచించుచున్నది. తొలుతనే నాపే రన్న నోకరించు
చుండె. ఇట నిందఱి యెదుట ప్రత్యక్షముగా నిందించె.
ఇంక నీపురుషుని గన్నకంటితో నన్నుఁ గాంచి యెంత
మాత్రేను భ్రమించును. ఎట్టిమూర్ఖుఁడైనను సామ్రాజ్య
మును విడిచి భిక్షాటనమున కాశించునా? సర్వవస్తుజల
నిధిప్రముఖనసతులయుం దారి తేరు దివ్యదేశపట్టణమును
వర్జించి మరుభూమియందుఁ గాపురం బుండుటకు యోచించు
నా? ఇతం డున్న నాకును భువనమోహినికినిగడుదూరము.
ఇట్లు ప్రయోజనము లేదు. ఏదో యొకకలహముఁ గల్పించు
కొని సమరం బొనర్చి యితని సమయింతమన్న నాకు
సహాయముగా దేవేంద్రాదు లరుదెంచిన నితనిం జయించుట
దుర్లభము. జయించుట యుండనిమ్ము. బ్రతుకుటయే సందేహ
ము. ఇదియుఁ బ్రయోజనము లేదు. ఈతఁ డొంటిపాటుగా

నున్నపుడు నమ్మించి మోసగించి యేదియో యొకయుపాయముతోఁ గడతేర్చవలయును. ఇతఁడు సమసెనేని యీవల నీసతి నాకుఁ గరతలామలకము. ఇదియే సరియగు యోచన కాని మ్మని యింకను పలువిధములుగాఁ గోర్కెలుఱ్ఱటూఁగుకొనుచు నాఁ డుదయమునుండి తిరిగిన యాయాసముచే నటు నిటుఁ బొరలుచు నిద్రించె. భువనమోహినియు గర్భాగారమున శయనించి నిద్రరాక నటునిటుఁ బొర్లుచు తనగతికిఁ జింతించుచు నీమహాత్ముఁ డెవ్వఁడో సమయమున కే తేర కున్న నన్నాదురాత్ములు గిరికందరములోఁ బాఱవైచి వచ్చి యుందురు. ఇతనిం గన్న దేవతాసంతానములోని వాఁడుగా గనఁబడుచున్నాఁడు. నన్ను రక్షించుటకు భువనేశ్వరీమనోహరుం డగు శంకరుఁడు భక్తజనవశంకరుఁ డీవిధముగా వచ్చి యుండవలయు. లేకున్న నీయపరరాత్రివేళ నొంటిగాఁ దటిల్లతాతతిం బోలు తనదేహకాంతి కన్నులకు మిఱుమిట్లు గొల్ప నెందులకుఁ జనుదెంచు? ఇమ్మహాత్ముఁ డాయురారోగ్యభోగభాగ్యముచేతను పుత్త్రపౌత్త్రాభివృద్ధిచేతను దులదూఁగు నటుల భగవంతుని బ్రార్థించుచు గృతజ్ఞనై యుండెద. మా తలిదండ్రు లెంత దుఃఖించు చున్నవారో; వారి నోదార్చువారెవ్వరు గలరు? వార్ధక్యదశలో నేకపుత్త్రిక యగు నావియోగముచే నింకను జీవవంతులై యుందురో యుండరో యని సంశయించు చున్నదాన. ఈ బ్రాహ్మణోత్తము లెంతటి దయామయులో తమబిడ్డల నైనం దలంపక నాకొఱకా దురాత్మలచేఁ దాపులుబడి బంధితులై ప్రయాస వహించి యున్నవారు. వీరిమేలున కే ననవరతమును వందనము లాచరించు చుం

డెద. ఈబ్రాహ్మణు లమ్మహాపురుషుఁడు న న్నేవిధముననైనను రేపు మా తలిదండ్రులచెంతఁ జేర్తు రిది నిశ్చయము. ఈ మూర్ఖుఁడైన లోమకేశునికిఁ గొన్ని విధములచే నీతి బోధించితి. కసరితి. చెలులచే నావల ద్రోబ్బించితి. ఎంతటి యగౌరవ మొనర్చినను దుర్భాష లాడుచుఁ బతివ్రతాభాగధేయ నైన నామనస్సు నొప్పించుచున్నాఁడు. నన్ను బాధించుటచే నీతని కేదియో విపత్తు మూఁడ నున్నది. ఈమహాపురుషుని సన్నిధిలో నీచతరముగా నీదురాత్ముఁడు మాట్లాడె. ఛీ ఛీ; నాబ్రతు కన్నిట గౌరవహీనముగా నున్న దనుకొనుచు నిద్రరాక యట్లే పరుండి యుండె. ఆ నూతనపురుషుండు శయనించి యేదేదియో యోచించుకొనుచు నిద్రరాక పొర్లు చుండి చోరులపై జ్ఞాపకము పోయి వారినిఁ గట్లు విప్పి యిచ్చుటకీడ్చుకొని వచ్చి వారి సంగతి విచారింపవలయు ననుకొని దిగ్గున లేచి ధనుఃఖడ్గములు సవరించుకొని దేవాలయము దాఁటి వెడలి పోయె. నిద్రరాక యిఁటు నిటుఁ బొర్లు చుండిన భువనమోహినియుఁ జవాలున లేచి యాతని వెనుక ననుసరించె. అతండును బదమంజీరధ్వనులు విని వెనుకం జూడ నాకాంత వచ్చు చుండం గని యిది మహాగహనము; అంధకారము; నిన్నుఁ జెఱఁగొని చను చుండిన చోరుల బట్టికొని వచ్చి వారియపరాధము విచారించెద నీ వంతవఱకిందె యుండు మనియె. లజ్జాభరముచే మఱల నే నీ నరకకూపమునం దుండఁ జాల; నన్నుఁ దోడ్కొనిపోయి నాతలిదండ్రుల చెంత విడిచిపెట్టి పుణ్యముఁ గట్టికొనుఁ డనియె. ఇదె వచ్చెద; భయపడకుము; బ్రాహ్మణు లున్నవారు; త్వరగా మీతల్లిదండ్రులచెంతఁ జేర్చెద. అచ్చట లోమకేశుం డున్న

వాఁడని యోచింపకుము. నీ కేదేని ద్రోహము తలపెట్టనేని నే నిందే యుందును గదా యని చెప్పుచున్నంతలో నా యడవి యం దున్న సింహము మఱల గర్జించె. సహజభీరువు గాన నాగర్జన కోర్వ లేక హా! యని యొక్కయేటున నాపురుషుని దబ్బుకొని గడగడవడఁకుచు నిలువఁబడియె. సుకుమారమృణాళ సదృశకోమలబాహువల్లరీ పరివేష్టితుండై తదీయతనూస్పర్శమున కానందపరవశుండై మైమఱచి కొంతదడ వూరకుండి మానవతీ! భయపడకుము. నీ లక్షణములు గన్న క్షత్రియాంగన యని స్పష్టమగు చున్నది. సింహగర్జనలకు ధనుష్టంకారములకు భేరీభాంకారములకు క్షత్రియులు భయపడుదురే? ఊరడిల్లుమని వీఁపు దట్టి నీ వీ దేవాలయమునందే యుండుము; నే నిదే వచ్చెద నని సమ్మతిఁ జెప్పి చేతులు విడిపించి వెనుకకుం దోడ్కొని దేవాలయమున నే విడిచిపెట్టి యతం డపరాధుల బంధించి యున్న దిశం బట్టి చనియె. మఱి కొంతదడ వరకుఁ దూర్పు తెల్లవారెఁ; అరుణకిరణము లన్ని దిక్కులయందును బ్రసరించుచుండె; లోమకేశుండును బ్రాహ్మణులును మేల్కాంచిరి. ఆపురుషుం డెందేగె నని లోమకేశుఁడు బ్రాహ్మణుల నడిగె. మే మెఱుంగ మని వారు చెప్పిరి. అపరాధులను బంధించిన స్థలమునకుఁ బోయి వారినిఁ బట్టుకొని వచ్చెద నని వెళ్లియున్న వాఁడని భువనమోహిని బ్రాహ్మణులతోఁ జెప్పె. తన కిదే సమయ మనియు నొంటిపాటు తటస్థించి యున్నదనియు నేదియో మాయ గావించి యాతని సంహరించియే తీరవలయు ననుకొని, బ్రాహ్మణోత్తములారా! ఆ దురాత్ము లెవ్వరో నేనును జని చూచి యాతనికిఁ దోడై యిచటి కీడ్చికొని వచ్చెద నని

లోమకేశుం డనియె. మంచి దని బ్రాహ్మణులు చెప్పిరి. సగముపీడ వీడిన దని భువనమోహిని గొణిగె. అతం డామాటవినియు విననిరీతిగా దేవాలయము దాటి లజ్జారోషములు వెనుగొను చుండ వెడలిపోయె. ప్రాతఃకాలకృత్యము లొనర్చుటకై బ్రాహ్మణు లాసమీపమునం దున్న జలాశయముచెంత కరుగుచు తల్లీ! నీ విందే యుండుము; భయపడకుము; సంధ్యావందనాదు లొనర్చుకొని త్వరలోఁ జనుదెంచెద మని చెప్పి వారు వెడలిపోయిరి. ఆ కాంతయుఁ జెక్కిటఁ జెయి చేర్చి ప్రాణభీతిచేఁ బాతివ్రత్యధర్మమును గమనింపక పరపురుషునికరస్పర్శయు నాలింగనమును సల్పితిని. లోమకేశుం డిట్లాడె. నే నెంత యవివేకురాల నైతిని; ఉదారణాశక్తి లేనికాంత తనవ్రతమును గాపాడుకొనఁ జాలునే? సింహము గర్జించినమాత్రమున నతనిం దబ్బుకొనఁ దగునా? ఛీ! నాజన్మమంతయు మానహానికరముగాఁ బరిణమించు చున్న దని కంటఁ దడివెట్టి వామపదాంగుష్ఠముచే నేల రాయు చుండె. అంత నకస్మాత్తుగా దేవాలయమంతయుఁ బొగగ్రమ్ముకొనియె. ఆమె భయపడి చూచుచుండఁ గన్నులు మూఁతబడునంతటి కాంతిచే నా ధూమమధ్యమునుండి ఖడ్గకాంతి గానుపించె. భోరను శబ్దము బొడమె. దిక్కుతోఁచక భయపడి యామె కన్నులు మూసికొనియె. ఒక్కక్షణములో నకస్మాత్తుగా నామె యంతర్హిత యయ్యె. భోరను శబ్దమును విని జలాశయమునుండి బ్రాహ్మణులు బఱువిడి వచ్చి చూడ భువనమోహిని లేకుండె. మఱల నిదేమిదో యని యనుకొనుచుఁ బిలుచుచు నఱచుచు వా రెందో చనిరి.

అన్వేషణప్రకరణము.

సుశీలాంతర్హిత యైనంతనే యున్మత్తునిరీతి శ్రీపాదబ్రహ్మచారి కోనలలో దూరుచు గుహాలయం దరయుచుఁ దిరిగి తిరిగి దుఃఖించుచు నాహార మాశింపక నీరముం గోరక యెటుల సంకోచస్థలము లగుపడినను;

క. శీలాచారసుశీలా, బాలా బాలేందుఫాల పల్కవి వేలా
యేలా గైతివో గద నా, మాలిమి వీడకను జూచి మయి లలి లలనా.

సీ. కలకాల మిటు గానకను జీరుచుండఁగా
నో యన వేల నో హో సుశీల
ఘనసారగంధి నామన సారయంగ నీ
పాదరిండ్ల మన్నావో పువ్వుబోణి
కలకుటసురలు నిన్ను సఖికిగో కొఱికిగో
యెటుబోయితో గదే యిందువదన
నాపైని ప్రేమంబు లోపమై యుండిన
తల్లిదండ్రుల నైన దలఁపరాదా
జాలిఁ జెందితి నీలీల మేలమేల, పాలితునిలీల జూడకో భ్రమరవేణి
రావె నను గాంచ వేవేగ రాపు లేల, శీలగుణజాల చాల సుశీలబాలా.

తల్లిదండ్రుల విడిచితి; చదువుఁ జాలించితి; గురుసేవ విడనాడితి; సర్వము నీవే యని భావించి యున్న న న్నిట్లు యలజడి నొందింపకుము.

మ. తమి గాంధర్వము గోరు చున్నయది చిత్తం బుత్తలం బయ్యె ని
క్క్రము కామున్ గెలువంగ సాధన మహో కంజాక్షి గారింపకే
గమికర్మీకృతుఁడై యరణ్యములలోఁ గష్టంబులం జెంది నీ
సమరాలింగన మేను గోరితిని కాంక్షన్ దీర్పవే మానినీ.

తరుణీ! నన్నలయించుట కిదియేనా సమయము? ఇదే యెందో డాఁగి యున్నదానవు. అదిగో;

ఉ. ఈతరుసీమ నుండినను నిచ్చలు గాంచి భ్రమింపఁజేయ నీ
వాతరుకుంజపుంజములయందు మఱింగిలి కావె జూచితిన్
పీతదుకూలరేఖ లివె పెంపెసలారఁ దటిల్లతాగతిన్
హా! తరుణీ! సుశీల! హృదయంబున నాఁటి మరుల్ దలంపవే.

అని యున్మత్తుఁడై చెట్లచాటున వెదకి నటఁ గానరాకున్న మఱల;

క. శీలాచారసుశీలా, బాలా బాలేందుఫాల పల్కవి దేలా
యేలా నైతివో గద నా, మాలిమి నీదకను జూచి మయి లల లలనా.

అయ్యో! ఇఁకఁ జూడఁగలనా? యమునానదీతీరమున సైకతస్థలియం దానాఁడు మన మిరువురమై యున్నప్పుడు.

మ. అరవిందానన జూచితే కమలనాళాహారముఁ గాంచి మై
యొరపుం జెట్టుమ చెక్కు లొత్తుచును దా నొయ్యారముం జూపుచున్
వరటల్ గూరఁగఁ జేరు నంచఁ గని దవ్వైపోయె నీ వేగతిన్
వరుణోర్కన్ నెఱవేర్తువో యిటులనే వర్తించెదో పైదలీ.

అని నే నాఁడు నర్మోక్తులు విని లజ్జాభరముచే లేని కోపంబునుం దెచ్చుకొని కనుబొమలు ముడివడఁ జాఱుచుఱుకున యపాంగవీక్షణంబుల నన్నుం జూచి యెందులకే నలయుదునో యని మఱలఁ జిఱునవ్వు నవ్వి నాహృదయం బపహరింప లేదో; ఇదే యిచ్చటఁ బొదరిల్లు అగుపడు చున్నది చూచెద నని అటకుం బోయి;

క. శీలాచారసుశీలా, బాలా బాలేందుఫాల పల్కవి దేలా
యేలా నైతివో గద నా, మాలిమి నీదకను జూచి మయి లల లలనా.

ప్రత్యుత్తరము రాకున్న నిర్విణ్ణుఁడై పక్షులను వృక్షములం గాంచి.

గీ. లికుచతరువర! గంటివే; లికుచకుచను
భృంగభూపాల! జూచితే; భృంగకచను
శుకకులేశ్వర! గంటివే; శుకనుచను
కరుణతోఁ జెప్పుడీ మీరు కాంత తెలియఁగు.

ఇం కెందుఁ గలదు. ఏదురాత్ములచే నేమిపాటు బడెనో; అయ్యో! అదిగో; నే నెంత బేల నైతి? ఈ పొదరిండ్లయందే యగుపడి మఱల నెందెందు వెదకినను గానరా కున్నావు. నేఁ బలుమాఱు బిలచుచుండినను;

క. విన లేదో యిటు లేవో, గని యున్నను బల్కరింపఁగా మనసీదో
మనమున యే మనియెదవో, ననుమధ్యా యింకనైన దయఁ జూడగదే.

అయ్యో సుశీలా! బాలా యని వెఱ్ఱిబట్టినవానిరీతిఁ జూచుచు నఱచుచుఁ దిరుగుచుండఁ గొంతదూరమునం దొక సంబోధనారావము వినఁబడియె, అది విని యెవ్వరో తన్నుఁ బిలుచుచున్నవా రనుకొని యాలకించె. ఓకళాభానుభూపాలా! అని పిలుచుట స్పష్టపడియె. ఎవ్వరో యని యాదిశం గాంచుచుండ నొకబ్రాహ్మణుఁ డేఁబదియేండ్లవయస్సు గలవాఁడు మఱల మఱలఁ గళాభానుభూపాలా! యని పిలుచుచు నాతనిచెంత కరుదెంచె. అయ్యా! మాసుశీలం జూచితివే? అని శ్రీపాదుఁ డడిగె. మాకళాభానుం గాంచితివే? అని యాబ్రాహ్మణుం డడిగె. వార లీరీతిఁ బ్రసంగ మొనరించిరి.

శ్రీపా:—ఆహా! మాకళాభానుని వెదకుచుఁ జనుదెంచిన పుణ్యాత్ములు మీ రెవరండీ?

సీనమై యపాంగవీక్షణంబులఁ దిల కించి కించిత్పరిహాసితవదనారవిందమై యలనాఁ డాడిన నర్మగర్భోక్తు లనెడి సుధారసధార లీనాఁడుం దులకించి నా పరితాపాతపం బాఱఁద్రోలు మాపితరులసన్నిధి నధికలజ్జాభరముచే నన్నుఁ దేఱిజూచుటకే శంకించుచు వారు మఱుఁగైన నదె సందుగొని కుందగుచ్ఛంబును విసరి నాహృదయమునకు వైచి నే మఱలఁ బుష్పబంధము విసర నది తప్పించుకొనుటకు యతిశీఘ్రయానమునఁ బితరుల సన్నిధి కేగి తెలియనిదానిరీతి నటించు చుండ లేదా? ఆ నటన; ఆ చూపు; ఆ మాలిమి; ఆ మరులు; ఆ విరాళి; ఆ నర్మగర్భములు మఱచితివో? నాతో మాటలాడ వెఱచితివో? ఆ విశ్వాసమును నీ హృదయ పీఠమునుండి చెఱచితివో? నిన్నెత్తికొని పోయిన దురాత్ము లేదేని బాధపెట్ట నుంకించిన నన్ను దలఁచి యఱచితివో? నిన్ను బాసిభూమియం దుండు టెట్లు? అని యనుకొను చున్న శ్రీపాదుని చెంతఁ జేరి నావిశ్వాసుం డర్భకా! యెందుల కింత పరితపించెదవు? మీ సుశీలను నేఁ జూపించెద; ఇంకఁ బిలువకుము; అలయకుము; రమ్మర మ్మని కరంబుఁ బట్టికొనఁ బోయిన, నోహో వచ్చితివా సుశీలా! యెందులకు స్త్రీవేషము విడిచి పురుషవేషము ధరించి యున్నావు? నన్ను మోసగించుట కిట్టు లున్నావో యని యాలింగనం బొనర్చుటకై జనుదెంచె. అది గాంచి బాలకా! ఇట్లున్మాదము వహించు బ్రాహ్మణుని నే నెందును గాంచలేదు; మీ సుశీలను నేఁ జూచియున్నాను; నా వెంట రమ్ము; నా మాట నమ్ముము; నీ పే రేదియో చెప్పు మని చేతిం బట్టికొని తన చెంబునం దున్న జలము నాతనిముఖము

పైనం జల్లె. జలస్పర్శ మైనంతనే కొంతప్రజ్ఞ గలిగి నలుదిశలం బరికించి తా నరణ్యమున నున్నా ననియుఁ, ద న్నొక బ్రాహ్మణుఁడు మాట్లాడించు చున్నవాఁ డనుకొని; మహాత్మా! మీ రెవరో పుణ్యపురుషు లీ యరణ్యమున కెందులకుఁ జనుదెంచితి రనియె. బాలకా! నే నెవ రయినది మఱల వివరింతు. ఇప్పుడుసాయంకాల మైనది; ఈ పుణ్యనదియందుఁ గాలకృత్యములు దీర్చికొని వత్తము ర మ్మని బ్రాహ్మణుం డనియె. అక్కటా! నేను సంధ్యావందన మొనరించి యెన్నిదినము లయినదో నాకే జ్ఞాపకము లేదు; సుశీలావియోగసంతాపభూయిష్ఠుఁడనై యన్నియును మఱచి యున్నవాఁడ నని శ్రీపాదుఁడు జెప్పె. నాయనా! మనము బ్రాహ్మణులము, పరమేశ్వరుఁడు గుణకర్మములు విభజించి యీ యీవర్ణములవారి కీయీవృత్తు లాచరణీయ మని నియమించి యున్నవాఁడు; మనవృత్తులు మనమే యాచరింప కున్న నింక నాచరించువా రెవ్వరు; నీవు బ్రాహ్మణ బ్రహ్మచారివి; యజ్ఞేశ్వరు నర్చించుటో, గురుశుశ్రూష చేయుటో, అధ్యయనము జదువుటో విడిచి యనవరతము సుశీలావియోగసాగరమగ్నుఁడవై స్నానసంధ్యాదులు మఱచి దైవోపాసన విడనాడి గురుశుశ్రూష విసర్జించి చదువుట మాని యరణ్యమున నొంటరిపాటున నిట్లు సుశీలా! సుశీలా! యని కలవరింపుచున్న బ్రాహ్మణవర్ణజాతుఁడవైనను నిక్క మారయ బీజమాత్రబ్రాహ్మణుఁడవే గాని గుణకర్మసహితబ్రాహ్మణుఁడవు కావు. కర్మచండాలుని కన్నను జాతిచండాలుఁ డుత్తముఁ డని పెద్దలు వచింతురు. కర్మభ్రష్టుఁడే కర్మచండాలుఁ డగును. ఛీ! చాలుఁ జాలు;

ర మ్మని పిలుచుకొని పోయి యమ్మహానదియందు స్నాన సంధ్యావందనాదు లొనరించి యొకశిలాతలంబుపైఁ గూర్చుండి తనచెంత నున్న సత్తు వాతనికిఁ గొంచె మొసఁగి తానును భుజించి, నాయనా! నీవృత్తాంత మెఱింగింపు మన్న శ్రీపాదుఁడు దనకథ సంక్షేపముగా వివరింపఁదొడఁగె. మాది కాశీనగరము; మాతండ్రి సూర్యనారాయణశాస్త్రి; మాతల్లి శ్రీదేవి; నాపేరు శ్రీపాదుఁడు; నేను ఆనందవన మునం దున్న భట్టపాదులవారియొద్ద తర్కశాస్త్ర మభ్యసిం చుచుఁ గడచినమాఘమాసమున స్నానార్థమై ప్రయాగ కరిగి ధర్మశాలయం దావాసముగాను సుబ్రహ్మణ్యశాస్త్రి గారికూతు రగు సుశీలను పాణిగ్రహణ మొందుటకు సమ్మ తించి యన్యోన్యప్రేమానుబంధమున విడువీఁగుచు స్నాన మాచరించుచు వారిచెంతనే యుంటిని. ఒకానొకదినమునం దా సుబ్రహ్మణ్యశర్మగారు కుటుంబసమేతముగా వేకువనే త్రివేణీసంఘమమునందు స్నాన మాచరించి ధర్మశాల కరు దెంచు చుండనకస్మాత్తుగా వారికూఁతు రగుసుశీల యంతర్హిత యయ్యె. నే నాసతిని వెదకుచు నాలుగైదుమాసములనుండి యరణ్యములలోనే యున్నవాఁడ ననిన; అయ్యో సుబ్రహ్మ ణ్యా! నీయవస్థ తుద కేరీతి పరిణమించెరా; చెల్లెలా సుమతీ! పుత్రికాశోకమున నీ వెంత లయుచున్నదానవో; సుశీలా! ని న్నుజూడవలె నని యెన్నియోమారులనుకొని విధిలేక మాను కొనియుంటిని; తుదకు నిన్నుఁ జూచుటకే భాగ్యము లేకపో యెనే? అమ్మాయీ! నిన్ను వెదకుచు మాసుబ్రహ్మణ్యుఁ డెం దెం దవస్థపడు చున్నాఁడో? దైవమా! ఎవ్వా రెవ్వారి

కేరీతిఁ జరుగునదియు దెలియదు గదా! మహావైభవమున మహేంద్రవరమున నరేంద్రచంద్రమహారాజునొద్ద నమేయసౌఖ్యంబు లొందుచున్న నీ కెట్టి విపత్తులు తటస్థించెనో యని యాబ్రాహ్మణుఁడు దుఃఖించె. శ్రీపాదుఁడు నిర్విణ్ణుఁడై మహదాశ్చర్యమగ్నుఁడై; అయ్యా! మీ రెవ్వరు? సుశీల నీకేమి కావలయు? మీచరిత్ర వివరింపవలె నని ప్రార్థించుచున్నా ననిన; నాపేరు విశ్వావసుశర్మ; నాయూరు హరిద్వారము. మీమామ సుబ్రహ్మణ్యశర్మ యాత్రార్థమై నరేంద్రచంద్రమహారాజుగారివెంట హరిద్వారమునకు వచ్చి గంగాద్వారమున స్నానము సేయుచుండ మాతండ్రి వాసుదేవశాస్త్రిగారు సంతసించి నాచెల్లెలు సుమతి నొసంగె. వా రుభయులు సంతోషముచే మహేంద్రవరము చేరిరి. నే నప్పుడప్పుడు మహేంద్రవరమునకుఁ బోయి చూచి వచ్చుచుంటిని గాని మాతండ్రిగారు కాలధర్మ మొందినయనంతర మతిబాధలచే ననుకూలపడ దయ్యె. అతనికి స్థానభ్రష్టత్వము కలిగిన దనియుఁ, బ్రయాగయం దున్నవాఁ డనియు విని పోయి చూచివత్త మని యనుకొని యుంటిని. తుద కీగతిఁ బరిణమించె? ఏమి సేయుదు నని దుఃఖించి; నాయనా! శ్రీపాదా! నీ వీ యరణ్యమున సంచరింపకుము. మీ తల్లిదండ్రు లెంత దుఃఖించుచుందురో; పాపము. నీవు కాశీనగరమునకు వెళ్లుము. నేనును గళాభాను నారయుచు నం దెందైనా సుశీలయునికిఁ దెలిసిన తగుప్రయత్న మొనర్చి విపత్తునుండి తప్పించుకొని జనుదెంచెద. పొమ్ము; సుఖంబున నుండు మనిన; స్వామీ! నా సహపాఠి యైన కళాభానునికొఱ కెందులకు వెదకు-

చున్నా రని శ్రీపాదుఁ డడిగిన మఱల వా రీరీతి సంభాషించిరి.

విశ్వా:—ఏమీ; కళాభానుఁడు నీసహపాఠియా? ఏగురువు నొద్దఁ జదువుకొంటిరి.

శ్రీపా:—ఆనందవనములో భట్టపాదాచార్యులయొద్ద నేను తర్కశాస్త్ర మభ్యసించుచుంటిని. ఒకానొకదినమం దీకళాభానుఁడు మాగురువులచెంతకుఁ జనుదెంచి పాదాభివందనము లొనర్చి వారియనుమతిచే నొకచోఁ గూర్చుండి ప్రసంగవశమున వారిరువురికి వాక్యార్థము జరిగె. వ్యాకరణభాగములో నుభయులును మహాపాండిత్యముతో రెండు దినములు పోరాడిరి. ఆహా! ఆకళాభానునిమేధాశక్తి నే నేమని చెప్పుదును. మూఁడు వ్యాకరణములయం దద్భుతపాండిత్యవైఖరిగలిగి యుండుటచే మాగురువులు పరాభవము చెంది; బాలకా! నీవు దేవాంశసంభూతుఁడవే గాని మానవుఁడుగా దని యగ్గించె. అంత విద్యావంతుఁ డయ్యును గర్వపడక మాగురువుల చెంత భయనమ్రతలు జూపుచు మిగుల భక్తి గలిగి వర్తించుచు, మహాత్మా! జ్యోతిషశాస్త్రమును గవిత్వలక్షణమును నాకుఁ దెలియఁజేయువలయు నని ప్రార్థించె. మా గురువు లామోదించి పుత్రా! నీకన్న నాకు ముఖ్యశిష్యుఁడు గలఁడే? అవశ్యముగా నేర్పించెద నని చెప్పిరి. మూఁడు మాసములకే యా విద్యల రెంటియందును మహోపాధ్యాయుఁ డయ్యె. అపుడు మే మిరువుర మత్యంతమిత్రులమై సహపాఠులమై యుంటిమి. తర్కశాస్త్రమం దొక్క

పూర్వపక్షము నైనను సిద్ధాంతీకరించ లేక పోయితి. మా ప్రతిభ నే నేమి చెప్పుదు? అట్టి మహానుభావుని వెదకుచు నరణ్యములలో నిడుమలుబడు చున్న మీ రెంతటి మహానీయులో యని సంతోషపడు చున్నవాఁడ. నాఁడు మా గురువు చెంత సెలవు గైకొని నైమిశారణ్యమున కాకళాభానుఁడు వెడలె. మీ రిచ్చట వెదకుచున్నా రెందులకు?

విశ్వా:—మృగయావినోదార్థమై శబరార్భకులతో నిచ్చట నున్నవాఁ డని యాశ్రమశిష్యులచే నెఱింగి చనుదెంచి యిచ్చట వెదకు చున్నాఁడ.

శ్రీపా:—ఆ మ్మహాపురుషునితో మీ కంతటి త్వర యైన కార్య మేదేనిఁ గలదా? వినఁ దలఁచి యున్నాను.

విశ్వా:—నేను మాహారిద్వారరాజకుమారుఁ డయిన బృహద్వర్మ చిత్రపటముఁ గైకొని పాంచాలదేశమున మణిస్యాదనపట్టణేశుఁ డైన విభావసుమహారాజకూఁతు రగు భువనమోహినీదేవి చెంతకుఁ దీసికొని పోయి యుంటిని. ఆకన్యక మహామేధాశాలిని. ఏరాజపుత్త్రుని చిత్రపటముఁ గాంచినను ముఖవిలాసములోనే యాతనిగుణగణము లన్నియు విమర్శించి యాతనియం దున్న ప్రధానదుర్గుణము లుగ్గడించి యితని నే వరింప నని చెప్పుచుండును. మా రాజసుతునిపటమును జూచినపు డేమి చెప్పునో యని చూచుచుండ నితనికి వామకరాంగుష్ఠనఖమధ్యమునం దొక్కమచ్చ గలదు; అందుచే నీతఁడు రాజ్యభ్రష్టుఁ డగును. మఱియు నీతని వామజానుజంఘులమధ్యమునం దొకగ్రంథి గలదు;

అందుచే నితఁడు ముప్పదియాఱవవత్సరమున నరణ్యసంచారి యగును గాన నితని నే వరియింప ననియె. ఇంతటి నిశ్చయవిషయము లుగ్గడించెడి మహామేధాశాలినికీ కళాభానుఁడే తగువరుఁ డని యుతనిప్రతిభ నే నెఱుంగుదును గాన నామె చెంత నితనిగుణము లుగ్గడించితి. కించిన్మీలితలోచన యై యోచించి యాతఁడే తనవరుఁ డని నిశ్చయించి తన వేడికో లమ్మహాత్మునకెఱిఁగింపవలయు నని నన్నుఁ బ్రార్థించి యొకపత్రికాముఖమునఁ దనహృదయము ప్రకటపఱచి యొసంగియున్నది. ఈ వృత్తాంత మాతనికిం దెలియఁబఱచి పత్రిక యొసంగుటకే యిందు వచ్చి యున్నవాఁడ.

శ్రీపా:—అతనికిని మీకును బరిచయ మెట్లు గలిగె? మీ రాతని సెచ్చటఁ గాంచి యుంటిరి.

విశ్వా:—హరిద్వారమహారాజుగారి యాస్థానమునం దొకానొకదినమున విద్వత్పరీక్షసభ చేరె. దానిలో నితం డొకసభ్యుఁడుగా నుండె. బాలకా! నే నేమి చెప్పుదు. ఎవ్వరెవ్వ రేయేవిద్యలలో దక్షులనవారలం గెలిచి యుండిరో వారినందఱి నాయావిద్యలయందు పరాభూతులం గావించి జయపతాకంబునుం బొంది సకలవిద్యాసార్వభౌముఁ డని మహాసభలో నభిషేకింపఁబడి గజారోహకుఁడై యాపట్టణమంతయు మంగళవాద్యములతో నుత్సవం బయ్యె. అతనివాగ్జృంభణయు నాపాండిత్య మాకవిత్వధోరణియు నాజ్యోతిషప్రభావము నాధనుర్విద్యాప్రౌఢిమయు నే

యేల? ఆతఁడెఱుంగనివిద్య యీ ప్రపంచమునందే లేదని యనుకొని యున్నవాఁడ నే నా రాజపౌరోహితుఁడ నగుటచే మాయింటనే యాతని కతిథిసత్కారము లొనర్ప మూరాజుగారాజ్ఞ యొసంగి యుండిరి. అప్పుడె యాతనికిని నాకును నెక్కువ పరిచయము గలిగి యుండెను. అప్పుడు దప్ప మఱల నే నాతనిఁ జూడ లేదు. ఈ పత్రికను నాతని కొసంగవలయును. అందుచేఁ జనుదెంచితి. నీ వింక నిందుండకుము. పురంబున కరుగుము. ఈ రాత్రి నిటనుండి యుదయముననే వెడలు మని యాతం డాశిలాతలంబుపై నిద్రించె. శ్రీపాదునకు నిద్ర రాక సుశీలయందే మనము నుంచుకొని యిట్లని వితర్కించె.

సీ. చెలి! మధురసధార లొలుకఁగా నొకమాట
బలుకవే నామనోజ్వలము గాఁగ
ఘనతరాపాంగవీక్షణముచే నొకమారు
జూడవే నామనఃపీడ వీడ
బాహువల్లరిలోడఁ బరిరంభణానంద
మయ్యఁ జేయవే మనోభయము దూఁగ
కనకకుంభోపమ స్తనయుగళంబులు
గ్రుమ్మవే మన్మథుదొమ్మి మాన్ప
గీ. హా లతాంతాంగి! హా చంద్రహాస! హా ప్ర
వాళ! యధరోష్ఠ! హా మనోజ్ఞానవాల!
హా ధనుర్భ్రూప్రదేశ! హా హా సుశీల!
రావె కరుణింపవే వేగ గా వదేల.

క. ఘనసూతనసంభవయా, వనమునఁ గడులజ్జచేత వగలెడిముగ్ధ
ప్రణయోక్తు లాడి నామన, మునఁ గల తాపంబు మాన్పు ముద్దులబాలా!

చ. కడచెనె నైదుమాసములు గానఁగరాదు లతాంతగంధి యే
యడవులలోనఁ జిక్కి మహాదార్తినిఁ దూలుచు నేడ్చుచున్నదో
విడిచెనొ ప్రాణవాయువులు వేసటనొంది ననుఁ దలంచెనో
తడఁబడెఁ జిత్త మిత్తఱిని దప్పి జనించె నిఁకేమి సేయుదున్.

అని తలంచుచు మైమఱచి నిద్రించె.

గు హా ప్ర క ర ణ ము. ౬.

రాత్రి మూఁడవయామము కృష్ణపక్ష మగుటచేఁ జంద్ర భగవానుఁ డప్పుడే యుదయించి తనచల్లనికిరణములచేఁ బ్రపంచమునకును జీవకోటికిని యాప్యాయమాన మొనరించుచుండె. మహాధావళ్యమైన యాకిరణములు బ్రహ్మాండమంతయు నిండుటచేఁ బిండి యారఁబోసిన ట్లుండె. అది యొక భయంకరారణ్యము. క్రూరమృగము లొకప్రక్క భయతరముగా గర్జించుచుండె. మఱియొకప్రక్క ఘూకారవములు మనమునకు భీతిఁ గొల్పుచుండె. అచ్చటనే తొల్లి కౌరవులు పాండవులు ప్రపంచప్రళయకర మగు యుద్ధ మొనర్చిరి. అందుచే నది ధర్మక్షేత్ర మయిన కురుక్షేత్ర మని ప్రసిద్ధి వహించి యున్నది. శ్రీమదాదినారాయణమూర్తియొక్క యాఱవయవతారం బగు పరశురామమూర్తి తన పితృహంతకులపైఁ గలిగిన క్రోధముచే క్షత్రియుల నిరువదియొకమాఱు వధించి వారిరక్తముచేఁ బితృతర్పణ మొనరించిన శమంతపంచక మను నైదుసరోవరము లందు గలవు. ఆసరోవర తీరమునం దొక విశాలశిలపై ముగ్గురు పురుషులు గూర్చుండి యీవిధముగా మాటలాడుచుండిరి. వారు మన భువనమోహినీ యుపహారకు లగు శకుంతవీర కౌశికులే.

వీరుఁడు:—కుమారులారా! తలవనితలంపుగాఁ జనుదెంచి తన ముష్టిప్రహారణములచే మనలం బడఁగొట్టి భువనమోహిని ప్రాణాపాయమునుండి తప్పించిన యాతం డెవఁడుగా నుండవచ్చు?

శకుం:—అబ్బా! ఆతని దలఁచుకొన్న నాదేహము వడఁకుచున్నది. ఎంతటి భుజబలము గలదో? ఒక్కపెట్టునకే నా సంధిబంధము లన్నియు వదలె. మఱి యొకపెట్టునకు నేలఁ బడి పైకి లేవలేక పోయితి.

కాశి:—నే నేమో తప్పించుకొని పఱువెత్తితిని. ఆతనిపెట్టు బడియుండిన నీవలెను నీయరణ్యముననే నా యంతమై యుండును.

శకుం:—తమ్ముఁడా! నీ వేమాత్రమో యనుకొంటిని. ఆ దేవాలయమున బ్రాహ్మణుని చెంబుపోటునకే మూర్ఛిల్లితివి. ఇఁక మహాభుజబలము గలవానిపోటున కెట్లు తాళుదువు? ఇఁక ముందు యుద్ధసమయముల నీవు వెనుక నుండవలసినదే; ముందునకు రావలదు.

కాశి:—అట్లనకుము. నేను బాలుఁడను. ఇదివఱకు నీట్టివి చూచి యుండలేదు. ఇఁక ముందు జరుగఁబోవు నా ప్రతాపమును దిలకించుచుండుము.

శకుం:—రాత్రి మా యిరువురను బంధించిన యమ్మహాపురుషుఁ డిప్పు డగుపడిన నేమి సేయుదువు?

కాశి:—అంతటి భాగ్యమా. ఈ ఖడ్గధార నాతని బలియొసంగి నా కసిఁ దీర్చుకొననా? నేను దప్పించుకొని వెళ్లకున్న మన

ముప్పురము కట్టుబడి విడిపించుకొనుట కుపాయము లేక నఘోరించు చుందుము. నేనుగదా మీకుఁ గట్లువిప్పినది.

వీరు:—ఉండనిమ్ము. భువనమోహిని మనచేతినుండి వదలె. ఆ నూతనపురుషుఁ డుండిన మనకే గాదు, ఆతని తేజంబుఁ గన్న దేవతలైనను జయించి భువనమోహినిం గైకొనుట యసాధ్యము? ఇందుల కేమి యుక్తిఁ బన్నవలయు ?

శకుం:—అతని నెట్లైనను మోసగించి సంహరించిననే గాని మనకార్య మనుకూలపడదు. ఆతనిని సమయించుట కేమి యుపాయమో యనుకొనవలయు.

కౌశి:—మన ముప్పుర మేకముఖముగా నాతనిం దొడరినం జావక నిలుచునే? అందులకు యోచించు టేమి ?

వీరు:—ఆహా! ఆపని సరికాదు. మనము ముప్పురమే యన వలదు; వేయిమంది యైన నాతని తేజస్సునకే నిలుచుట సాధ్యము కాదు. ఎదిరించువమాట లనుకొననేల ? మోస గించుట కేమియుక్తిఁ జేయవలెనో చెప్పుడు.

శకుం:—అప్పు డీచెల్లెలు మనలను బంధించి యుండెను గదా! తప్పించుకొన్న సంగతి యిదివఱ కాతనికిఁ దెలిసి యుండదు. ఎటులైనను మననిమిత్తమై యాతఁడు దప్పక వచ్చును. అప్పు డొంటిపాటవును. ఆవలసంగతి మీరే యోచింపవలయు ?

వీరు:—కుమారులారా! వేఱుయోచన నాకుఁ దోఁచలేదు గాని నీ వన్నమేర కాతఁడు జనుదెంచినంత నతఁడు చూచు నట్టుగా మనము పరుగెత్తవలయు. మన వెంటఁ దఱుముకొని

వచ్చిన చిక్కినట్టు నటించుచు నటునిటుఁ ద్రిప్పుచుఁ గేడించి కికురించుచుఁ దొల్లి మాయామృగరూపధారి యైన మారీచుఁ డెటువలె శ్రీరామచంద్రు నలయించి మోసగించెనో యటులనే యుత్తరముఖముగాఁ బఱువెత్తి యుందున్న సుప్తముఖిగుహలో మనమువ్వుర మేకముఖముగాఁ బ్రవేశించి మఱియొకమార్గముంబట్టి బయలు వెడలుదము. ఆ మార్గము నాకుఁదప్ప నితరుల కెవ్వరికిం దెలియదు. మనలఁ దఱుముకొని వచ్చి యతఁ డందుఁ బ్రవేశించును. ఆవల మన మారెండుద్వారములకు బలమైన గుండ్లు నడ్డు పెట్టవచ్చు. మన మతిత్వరగా ముందుగా నాతఁడు చూచు నట్టుగాఁ బ్రవేశింపవలయు. ముందు వెనుక లయినంత కార్యము చెడును. ఆ గుహలో దూరెనేని యంతటితో సరి. ఆతనియంత మందే కాఁగలదు. ఆవల మన కన్ని కార్యములు కరతలామలకము. ఇందులకు మీ రేమందురు? త్వరగాఁ జెప్పుము.

కాశి:—తండ్రీ! మీ రాగుహం గాంచి బహుకాలమై యుండవచ్చు. అం దిప్పుడు క్రూరమృగములో సర్పములో యావాసము గల్పించుకొని యుండవచ్చు. మనము మువ్వుర మొకసారి యందులోఁ బ్రవేశించితిమేని యతనికన్నను మునుపు మనము సొచ్చువార మగుటచే నాతనిం జంపఁబోయి మనమే యందులోఁ జావవలసి వచ్చును. అట్లు గాదు. తొలుదొల్త మీ రందుఁ బోయి గుహాద్వారములను గుహను పరిశోధించి రెండుద్వారములలోను సరాసరి దూరిపోవుట కేయాటంకము లే

కుండున ట్లొనర్చి గుహాద్వారములు మూయుటకు బల మైన శిలలఁ బొందుపఱచి యుంచిన యావల మే మిరువు రము జనుదెంచెద మనిన నిది సరియైన యోచన యని యా గుహామార్గమును తత్సంకేతముల నెఱింగించి వీరుఁడు ఖడ్గపాణియై వెడలె.

మన నూతనపురుషుఁ డపరాధులను బంధించిన వృక్ష సమీపమున కేతెంచి వా రగుపడమి యటునిటుఁ బరికించుచు దనమనమున ని ట్లనుకొనియె. ఈ యపరాధులు చోరులవలె నగపడ లేదు; వీ రేదియో కారణాంతరమున నీ కాంతను సంహ రింపవలె ననియే యుద్దేశము గలవారై వచ్చినరీతి నగపడు చున్నది; వీరే గాక యింకను వీరివా రచ్చటచ్చట నుండవల యు; అపరాధులలోనే యొకఁ డపుడే తప్పించుకొని వెడలె; నే నావిషయమును గమనించ నైతి; శుద్ధ వేదజడుఁ డగు విప్రుని వలె మును వెనుకల నరయక వారి నిచ్చట బంధించితి; తప్పించు కొన్న యతఁడో మఱియెవరో వీరిని బంధవిముక్తిఁ జేసి యుందురు; ఇట్లు తప్పించుకొని పోయినవా రింకే యెందో యుందురే గాని యూరక తమయునికిపట్టులకుం జనరు. ఈ కాంత నె ట్లయినను వారితల్లిదండ్రులచెంతఁ జేర్చి పోవల యునే గాని తుద కాబ్రాహ్మణులచేతికప్పగించి నేను వెడలి నను మఱల నాకాంత కపాయము తటస్థించుట సిద్ధము. వీ రెం దుండిన నుండనిమ్ము; ఆ కాంతను వారిపురము జేర్చుటకుఁ బ్రయత్నించవలయు ననుకొని దేవాలయాభి ముఖుఁడై కొంతదూర మరుగువఱకు భువనమోహినీ! భువనమోహినీ! యను సంబోధనారావము వినంబడియె.

మఱల . నిదియేమో మోసము జరిగి యున్న దనుకొని వడివడిగాఁ జనుదెంచు చుండ సుబ్రహ్మణ్యశర్మ సూర్యనారాయణశాస్త్రిగా రఱచుచుఁ బరువెత్తి వచ్చుచుండిరి. వారిం గాంచి భువనమోహినికి మఱల నేమివిపత్తు తటస్థించియున్నదని యడిగె. అయ్యో! మీ రరిగిన యనంతరము లోమకేశుఁడు మీకు సహాయ మొనరించెద నని చనుదెంచె. అంతలోఁ దెల్లవారె. మేము కాల్యకృత్యము లొనర్చుటకు జలాశయమున కరిగితిమి. దేవాలయములో భువనమోహిని యొక్క తెరచే యుండె. గొప్పధ్వని యొకటి గలిగె. మేము విని త్వరగా దేవాలయములోనికి వచ్చి చూడ భువనమోహిని లేకుండె. అందందు వెదకితిమి. కానరాదయ్యె. మీచెంత కరుదెంచి యున్న దేమో యని యరయుచు నఱచుచు వచ్చి యున్నవారమని చెప్పి దుఃఖించిరి. ఆ మాటలు విన్నంతనే యమ్మహాత్ముఁడు దిగ్భ్రమఁ జెందె. మఱియు నతనికడుపునఁ జెయిపెట్టి కలఁచిన ట్టయ్యె. శోకము రోషము ముప్పిరిగొనుచుండె. కొంత వఱకు స్తబ్ధుఁడై యుండి బ్రాహ్మణోత్తములారా! ఆదురాత్ములు రాత్రి నాచేబంధితులై యెట్లో తప్పించుకొని పోయి మన మొక్కరును లేనిసమయముఁ గనిపెట్టుకొని యుండి యాకాంతను మరల నపహరించి యుండవలయు. కార్యము మించినది. అయినదయినది. ఆకాంత జెరువరయఁ ద్వరగాఁ బ్రయత్నింపవలయు. ఇంక నాలస్య మొనరించిన మొదటికి మోసమువచ్చును. వారి పుడిపుడే గైకొనిపోయియుందురు. మీరా దక్షిణదిశయందుఁ గల గిరికంధరములు లోయలును, మఱియు మఱుఁ గగు స్థలములును జూడుఁడు. లోమకేశుఁడు మీ కగపడెనేని తూ

ర్పుదిశ నారయు మని చెప్పుదు; నే నిదె పశ్చిమోత్తరదిశగా వెదకుచుఁ జనియెద ననియె. ఆ బ్రాహ్మణు లిరువురు వెదకుచు నఱచుచు దక్షిణదిశగా వెడలిరి. మననూతనపురుషుఁ డుత్తరాభిముఖుఁడై చిడిముడిపాటుతో శోకరోషము లుఱ్ఱూఁత లూఁగ ధనుఃఖడ్గాదిసాధనములతోఁ గొంతదూరం బరుగ నటఁ జెట్లచాటునుండి యిరువురుమనుష్యు లుత్తరముఖముగా బఱువెత్తిరి. వారిం గాంచి వీరే యాదురాత్ములు. నాచే బంధితులై తప్పించుకొన్నవారు. వీరై యుండవలయు. మునుపు తొలుతనే తప్పించుకొన్నవాఁ డింకను వీరితోఁ గలిసియుండిన ట్లగపడ లేదు. వాఁ డెందో నణఁగియుండి యొంటిపాటు గనిపెట్టి మఱల నాకాంత నపహరించి యుండవలయు. వీరంద ఱొకచోఁ గలియుట కెందో యొకసంకేతస్థలము గలదు. అచ్చటికే నన్నుఁ గని పఱువెత్తుచున్నవారు, వీ రెందు పోయినను విడువక వెంటనే పోయి యాసంకేతస్థలమును గుర్తించిన నందే యాకాంతను సహా బంధించి సంహరించుట కుద్యుక్తులై యుందురు. ఆ సమయమున కొదిగి యాకాంతను మఱలఁ బ్రాణాపాయమునుండి తప్పింపవలయు ననుచు బహువేగముగాఁ బఱువెత్తుచుండె. ఆచోరు లొక గుహాముఖము చెంతకుం జని లోపలనుండి వచ్చు సంకేతధ్వని యాలకించి నిస్సందేహ మని యాగుహలోపలం బ్రవేశించిరి. అది గాంచి యాగుహయే వీరిసంకేతస్థలముండవలయు; ఆకాంత నీయెడనే బంధించి దాచియుందురు; వీరు లోపల కరిగినతోడనే తప్పక వధియింతురు; నేను త్వరగాఁ బోవలయు ననుకొని ఆయుధముఁ జక్కఁగా బంధించుకొని

యమ్మహాత్ముఁడాగుహాముఖమును బ్రవేశించి వడివడిగాఁ జనుచుండె. ఎంతదూర మఱిగినను వారి యునికియే గానరాదయ్యె. ఇంకను ముందున కరిగిన విశాలస్థల ముండవలయు నందందఱు గలిసి యుందు రనుకొనుచు గుహానుసరుఁడై కొంత దూరము వంగికొనియుఁ గొంతదూరము కూర్చుండియుఁ గొంతదూరము దోఁగియుఁ గొంతదూరము దేఁకియు నావల సాష్టాంగదండప్రణామములు చేయువానివలెఁ బోర్లబడి బరుకుచు నంధకారమున జిబ్బటీలములము నాసికాపుటములు భేదిల్లుచుండఁ బోయి యెందు గన్నను వెలుతురు గాని సరియైనమార్గము గాని యగుపడక బోర్లబడి బరుకుచుఁ జని ఱాతిసందులో నిఱికికొని కదలుటకు మెదలుటకు వీలుపడక ఓహో! ఆ దురాత్ములు నన్ను మోసగించి యుండుట నిశ్చయము. ఈగుహయందే నన్నంత మొనరించవలె నని యిందుఁ బ్రవేశపెట్టి వారేదియో యొకమార్గము దెలిసి యుండి వెడలి పోయి యున్నవారు. ఇంతటి ప్రయత్నము గలవా రూరక బోయి యుండరు. గుహాద్వారములకు బల మయిన శిలల నడ్డము ద్రోసియే పోయి యుందురు. ఎట్టిశిల లడ్డ మున్నను నాపాదఘాతమునకు నిలువవు గాని నే నిటనుండి మఱల గుహాముఖము చెంత కేరీతిఁ బోవలయు? చిక్కుకొని యున్నవాఁడ. అయినది మోసమయినది. ఇఁక బ్రతుకుట దుర్లభము. నాయాశ వదులుకొనవలసినదే! అయ్యో!

సీ. ముసలితనంబుచే మూర్గెడిమాత-
నను గాన కెంత సంతాపపడునొ

బహుళతపంబులచేత బడలినమాతండ్రి
నను గాన కెంత సంతాపపడునొ
పరమపతివ్రతాచరితయౌ యక్కాంత
నను గాన కెంత సంతాపపడునొ
తనకష్ట మీడేర్చు ననెడి బేలాళుంతు
నను గాన కెంతసంతాపపడునొ

గీ. కటకటా బరు లెందెందు జనెదరొక్కొ
ప్రతిన యేమయ్యెనొక్కొ నా బ్రతుకుదెరువు
లేదు లే దీమహాగుహ యేఁ దలంప
విధిని దాటంగ నౌనె యావిధికి నైన.

ఉ. పుట్టితి క్షత్రవంశమున భూసురదత్తసమస్తవిద్యలన్
మెట్టితి నార్యమధ్యమున మేదినిలోఁ బ్రకటప్రతాపతన్
దొట్టిత సుప్రసిద్ధకవిధూర్జటి నైతిని తెక్కతేర క్కీ
గుట్టలలోనఁ బ్రాణములు గోల్పడఁ గాంచితి నయ్యొ దైవమా!

ఉ. కానఁగ రాదు చీఁకటి వికాసము గల్లదు పాపిచీపరల్
వీనులఁ బ్రోఁగ బ్రోసెడిని వెల్గది యెచ్చట లేదు శ్రీహరి
ధ్యానము సేత మన్న మది దక్కదచంచలమార్గమందు హా
యేనరుఁ డెట్టివేళల న దేగతి బట్టునొ గాన రాదుగా.

మ. వ్రతదానార్చనయాత్రలం బడలి సుత్రామాదులు మెచ్చఁ గఁ
గ్రతు హోమాదు లొనర్చినన్ బడసి సౌఖ్యం బేమియున్ లేక దుః
స్థితులై వార్ధకమందు పుత్త్రిహతగా నీన్ జెందు నట్లాయె నా
పితరుల్ వారలఁ దేర్చువార లెవరో ప్రేమాతిరేకంబునన్.

మ. ఒకరిన్ ముప్పుననుండి గాచెడి మదీయోద్దండదోశ్శక్తి హా
వికలం బయ్యెను నిర్నిమిత్తముగ నావృత్తాంతమున్ జెప్ప వా
రొక రైనన్ గలరే యిఁ కేమిగతియో యుక్తంబు యోచింపలే
కిటా వచ్చితి నిందుఁ జొచ్చితి మహాహంకారుఁడై చచ్చితిన్.

శా. చండాంశుప్రకటప్రతాపతరవిశ్వస్తంభనద్వేషణో
ద్దండాఘోరకఠోరమంత్రశతవిద్యాప్రౌఢిమాడంబరా
ఖండోద్దీర్ణమహాప్రభావనృశిరఃఖండాట్టహాసోగ్రుఁ డౌ
ఖేండాభైరవు నెట్లు ద్రుంపుదు నిఁకన్ భీమాశ్రమాంతంబునన్.

ఉ. రెండుదినంబు లయ్యె నిట క్రూరగుహాంతరమందుఁ జిక్కి నో
రెండె నపానప్రాణములవృత్తులు దగ్గ దృఢత్వ మాగె బ్ర
హ్మాండము భగ్న మైనగతి యయ్యెను జిత్తము తత్తఱిల్లె నె
వ్వండొ పరాత్పరుం డతఁడు పాలన సేయఁగ రాఁడొ లేఁడొకో.

మ. అకటా! భారతభూనృపాలమకుటోద్యద్దివ్యమాణిక్యసం
చకితాసాధ్యపదాబ్జభాగుఁ డయి విశ్వప్రాజ్ఞతన్ మించుచున్
బ్రకటారాతిపతీమణీశుభదసూత్రద్రోహియై యొప్పు రా
జకుమారుం డయి నిట్టు లైతిని గదా సాధింప నానే విధిన్.

అక్కటా! విధి లేదు. రెండుదినము లయ్యె. ఆఁకలిచేఁ గడుపు దరికొను చున్నది. నో రెండె. ఇఁక నాయాత్మఘుడియలు సమీపించు చున్నవి. ఈ ప్రపంచభ్రాంతు లిఁక నను రక్షింపవు. జననమాదిగా నిరువదియైదవయేట నాకు మారకం బుండవలయు. లేకున్న నిట్టివిపత్తు తటస్థించునే? ఛీ! అసత్యవాది నైతి. నాప్రతిజ్ఞ వృథ యయ్యె. ఆకాంత కేమిగతి బట్టియున్నదో? ఆ బ్రాహ్మణు లేమయిరో? ఇం కెందుల కాయోచన? ఇట్టి మరణసమయమునందు శ్రీపరమేశ్వరధ్యానమే తారకము. సంసారసాగరోత్తారకము మహాపాతకవిదారకము. అనుకొని శ్రీపరమాత్మను దన హృదయకమలమునందు ధ్యానించుచు,

శ్లో. శ్రీమత్పయోనిధినికేతన చక్రపాణే
భోగీంద్రభోగమణిరాజిత పుణ్యమూర్తే,

యోగీశ శాశ్వతశరణ్యభవాబ్ధిపోత
లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్.

శ్లో. బ్రహ్మేంద్రరుద్రమరుదర్కకిరీటకోటి
సంఘట్టితాంఘ్రికమలామలకాంతికాంత,
లక్ష్మీలసత్కుచసరోరుహరాజహంస
లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్.

పరమపురుషా! నారాయణా! నీచిత్రచరిత్రముఁ బొగడ నాతరము గాదు. జగదంతర్బహిశ్చరుండవై సమస్త భూతకృత సుగుణదుర్గుణము లెఱింగి దుష్టశిక్షణ శిష్టరక్షణం బొనర్చు మహానుభావుండ వయిన నీవీగుహాంతరమునఁ జిక్కి దిక్కుదోఁచక ప్రాణంబులపై యాశ వదలి నీపాదాంబుజములే తారక మని యున్న నాకష్టము లెఱుంగవే? ఆపద్బాంధవా! కమలనాభా! రక్షింపుము రక్షింపుము. అని భగవంతుని స్తోత్రము గావించి యప్పరమాత్మను దనహృదయకుహరమున బ్రతిష్ఠించి మానసపూర్వకముగా షోడశోపచారము లర్పించి తదేకధ్యానపరుండై యున్న నమ్మహాత్మున కనేకకోటి తటిల్లతాతతులం బోలు తేజము హృదయాకాశమునందు ధగద్ధగాయమానంబై గాన్పించి మఱుఁగు పడియె. ఇది యేమివిశేషమని కన్నులు దెఱచిచూడ నాయంధకారముననే యతని కానుకొని యుత్తరదిశయందు సూక్ష్మరంధ్రములో వెలుతురగు పడియె. ఇది యొకగుహాంతర్ముఖంబై యుండవలయు. ఈద్వారమునకు బంధించిన శిలామధ్యంబునుండి బహిఃప్రకాశ మీకరణి నగపడు చుండవలయుఁ జూచెద నని యట్టె పోర్లబడి యుండి నిక్కి కుడిచేతితో నాశిలం ద్రోబ్బె. అతనిభుజబలముచేఁ గద

లినపై యాశిల దడదడశబ్దముచే దొర్లుచు నావలం బడి
యె. ఒకమనుజుఁడు వంగికొని పోవునంతటిమార్గమును వెలు
తురు నగపడియె. దానింగాంచినదే యాతని సంతోషమునకు
మేరలేకుండె. తా నాత్మాతిసందున నిఱికికొని యుండినను
మార్గ మగుపడినసంతోషమున ముందునకు నుగ్గుటచే నా
తని భుజబలమునకుఁ బర్వతోపమానములై యున్న యా
రెండుశిలలును స్వర్ణకారకుఁడు గ్రహణోపకరణం బగు సాధ
నముచే రజితమయ పాదభూషణమును ముఖస్థానంబునం దొ
త్తిన నెట్లొకటికొకటి విశాలమై పాదముల నిఱుకునుండి తప్పిం
చునో, యట్లాతని దేహ మిఱుకునుండి వదలి సుఖముగా నావల
వెడలిపోవునంతటి లాఘవం బేర్పడియె. మృత్యుముఖమునకు
గుఱి యగుచున్న యామ్మహాత్ముఁడు గుహాంతర్ముఖంబునుండి
బయలు వెడలె. చల్లనిగాలి వీతెంచె. కొంతసేపు పరమాన
దముచే సొయిఁ జెంది యటు నిటుఁ జూచుచుఁ బ్రపంచజ్ఞాన
యుఁడై మఱల నేదిశయందుఁ గన్నను మార్గము లేకుం
ల్గుచదరంబులు గల యిసుకతొట్టివలె నొకకోన యగు
అదియు నాగుహాంతర్ముఖమున కైదుగజములపాత
బావివలెనుండె.ఒక్కటేశిలనాల్గుదిశల నావరించు
న్నతం బై సెలయేఱులచేఁ బాచి కట్టి యున్న
టకు జారుడు గల్గి కడు నసాధ్యంబై యుండె.
చరియనుండి యొకగజతుండప్రమాణము
ముగా నీటికాలువ లోఁతులోఁ బ్రవహి
కొంతచరియలోనికిం జనుచుండె. అం
బంగారపు రాపాడివలె మినమిన

భగవచ్చిత్రమునుం గొనియాడి యాయిసుక లోఁడి చిన్న చలమొకటి కల్పించి యందు స్నాన మాచరించి సంధ్యావందనం బొనరించి యా నిర్మలోదకంబులం ద్రావి యిసుకపైఁ బరుండి నిద్రరాక తనప్రతిజ్ఞయుఁ దనయవస్థయుఁ దలంచుచుఁ దా నాగుహానుండి విముక్తిఁజెంద మార్గము గలిగినందుకు భగవంతుం గొనియాడుచు నున్న తన కకస్మాత్తుగా నంధకార బంధురం బై పట్టపగలె యదిరేయివలె నేదియుం దోఁపకుండునట్లయ్యె. దానిం గాంచి యేమీవిపరీత మని యోచించుచుండ,

శా. ఆ పెంజీకటిమధ్యమందు గల యుద్యచ్ఛుద్ధ కాంతిచ్ఛటల్
దోఁపన్ గ్రూరకఠోరదంష్ట్రిలు భువిద్యోభాగముల్ గ్రమ్మ దు
ర్వ్యాపారాధికభీమదేహధరణన్ వ్యక్తిద్వయం బబ్బురా
సోపాలంబకు లైన దానవు లనన్ జోద్యంబుగా దోఁపఁగన్.

ఆవ్యక్తులు రెండును వెల్లకిలఁ బరుండి యున్న నమ్మఱిచెంతకు మెల్ల మెల్లనఁ దలసాఁచిన కొకరును పాదము నొకరును జనుదెంచి కూర్చుండి తలయును పాదము నెత్తుట కుపక్రమింప నతం డమిత మైన తనబలము నుఁలచెంత నున్న నావ్యక్తివక్షముపై బిఱుగుల కాలితో నొక్క తన్ను దన్నె. ఆ పెట్టుబడి బాణ్ణిలునట్లును కొండలు ప్రతిధ్వనించునట్లు మూఁడుపోర్లు బొర్లి నోటియందును నాసికము గ్రక్కుచుఁ దన్నుకొనుచుండె. మఱియొకవ్యక్తిని జటలు పట్టుకొని లేవనెత్తి దక్షిణపాదముతోఁ

దన్ని నేలఁబడవైచి పడిన యాకళేబరమును మరల వామ
పాదముచేఁ దనబలముకొలఁది యొక తన్ను దన్నె. ఆ
పట్టుతో నాకళేబర మెగసి దక్షిణ దిశయందుగల పర్వత
సానువునకుం దగిలె. ఆయిరువురు నిశ్చేష్టితు లైనంతనే
యంధకార మొకటికిం బోయెనో! ఇరువదియారవ నాడిక
యందు సూర్యభగవానుఁడు ప్రయాణ మగుచుండుట విశద
మయ్యె. అంధకార విముక్తమై దిశ లెట్లు ప్రకాశము జెందు
చుండెనో, మననూతనపురుషుని మనం బట్లు వికాసము జెంది
దక్షిణదిశ కొండచరియ గాంచె. కళేబరముయొక్క తాపుచే
నాకొండచరియంతో పడద్రోసినా రన్న ట్టదికించియున్న యొక్క
బండ యొరగిలి లోపల నున్న గుహాద్వారము స్పష్ట
పఱచు చుండె. ఆబండను దనబలము కొలఁది పట్టి పెకల్చి తీసి
వైచె. గుహాముఖం బొకటి యగుపడియె. అదియును జతుర
శ్రమంబై నలుప్రక్కల బంగారు రేకుచేఁ గప్పఁబడి యనర్ఘ ర
త్నములచే నలంకరింపఁబడి యుండె. ఆ ద్వార మొకమను
జుఁడు సరాసరి ప్రయాణ మగునంతటి విస్తీర్ణోన్నతము
గలిగి యుండె. ఆశ్చర్యము ద్విగుణీకరించి యిది యొకవిశే
షము! ఇం దే మున్నదియో చూచెద నని గుహాయందుఁ బ్రవే
శించు చుండఁ దొలితాపుచే నేలంబడి పొరలు చున్న వ్యక్తికి
స్మృతి గలిగె. అటు నిటుఁ బొరలఁ దొడఁగె. ప్రాణముతో
నున్నవాఁడే; పాప మీతని శాపత్కాలము గదా! కొంత
సేద దీర్చెద నని కరుణచే నీరంబును దెచ్చి నోరు దడిపె.
దేహముపైఁ జిలికించె. అతని కప్పటప్పటికి గొంచెముకొంచెము
గా స్మృతి గలిగి కనులువిప్పి లేచి కూర్చుండి నలుప్రక్కలఁ

జూడ మూర్తీభవించిన నారాయణావతారమో యన్నట్లు తన యెదుట నున్న మహాపురుషుం జూచి చేతులు జోడించుకొని "పుణ్యాత్మా! కరుణాసముద్రా! భుజపరాక్రమోదీర్ణా! నీవంటి ప్రతాపవంతుని నే నిదివఱ కెందును జూడ లేదు. నీవంటి కరుణాసముద్రుని నే నెందును విన లేదు. ఇరువదియైదు సంవత్సరముల వయస్సు గలవాఁడ నయ్యును, బహుయుద్ధములం దారితేఱి పరాక్రమశాలుర నందఱిం బరాభూతులఁ గావించి జగంబునం దద్వితీయపరాక్రమవంతుఁడై కపాలభైరవుఁ డను పేరుచేఁ బ్రఖ్యాతి వహించి, ఛేండాభైరవునిసర్వసైన్యమునకు నధిపతినై యున్న న న్నీ విధి నొక తన్నునకే ప్రేతలోకము దర్శింపఁ బంపితివి. మహాత్మా! నేను నీకు దాసుఁడ న న్ననుగ్రహింపుము. చంపకుము. లోకమునం దెంతటివాఁ డైనను దనశత్రుఁ డగువాఁడు ప్రాణాపాయసమయమం దున్న మఱింత ప్రయత్నమొనర్చి చంప నుద్యమించునే గాని నీవలెఁ గరుణచే నుపచరించి రక్షించుటకుఁ బ్రయత్నించునే? కరుణానిధీ!" యని పొగడె. అంత వారిరువు రిట్లు ప్రసంగించిరి:—

నూతన:—కపాలభైరవా! ఇతఁ డెవరు? ఇతనిపే రెయ్యది?

కపాల:—ఛేండాభైరవుని రాజ్యంబున మంత్రిపదవియం దున్నవాఁడు. ఇతనిపేరు కఠోరభైరవుఁడు.

నూతన:—అట్లయిన మీ యిరువురు ఛేండాభైరవునిపోషణలో నుంటినారే గదా?

కపా:—దేవా! మే మిదివఱకు నాక్రూరకర్ముని దుర్మార్గమునకును, ప్రతాపమునకును వెఱచి యాతనిచెంతనుండి యనేక

క్రూర కార్యము లొనర్చుచుంటిమి. నీపాదహతిచే నీతఁడు ప్రేతపురి నలంకరించెను. నేనును జచ్చుచుంటి. ఆయుశ్శేషంబుండుటవలనను నీయుపచారంబుచేతను మరల జీవించితి. ఇఁక నేనాభైరవునిచెంత కరుగను. నీవెందున్న నందేయుండెద. నీవేది పంచిన నయ్యది యాచరించెద. తండ్రీ! నీప్రతాపాగ్నిముందట నేనొక శలభప్రాయుఁడనేగదా!

నూతన:—నీమాటలు నే విశ్వసించితిని గాని ఖేండాభైరవుని చెంత బహుకాలమునుండి సేవ యొనర్చుచుండి నేఁడు విధికృతముగా నీకుఁ బరాభవ మైనమాత్రముననే స్వామికార్యము విడిచి యొరులకు మన సియ్యవచ్చునా? ఇది భృత్యధర్మ మగునా? నావాఁడవని దృఢముగా నిన్నెట్లు విశ్వసింపవచ్చును? ఈ స్వల్పమునకే యపాయచలితమై యున్న సఖ్యత్వమును స్వామిభృత్యఋణానుబంధమును నింత శీఘ్రమున నశించిన వని చెప్పుచున్న నిన్నెట్లు నమ్మవచ్చును?

కపాల:—తండ్రీ! నీవు పిన్నవాఁడ వయ్యును గుణవృద్ధుఁడవు. నీతికోవిదుఁడవు. ప్రాణాపాయసమయమున రక్షించి యున్నవాఁడవు. నేను రాక్షసుఁడను గాను. భైరవుఁడను గాను. క్షత్రియవంశమునకుఁ జేరిన శూరుఁడను. ఈ ఖేండాభైరవునిదుర్వృత్తులకు సహింపక మనభారతభూపాలు రొక్కరొక్కరే సర్వసైన్యములతోఁ జనుదెంచి, యాతనితో యుద్ధమొనర్చి జయింపలేక సఖ్య మొనర్చి కొందఱు, పరువెత్తి యోడిపోయి కొందఱు, ప్రాణములుగోల్పోయి కొందఱు యిట్లనేక మంది యనేకవిధములుగాఁ బరాభవము

జెంది యిపుడు పదిసంవత్సరములనుండి యెవ్వరు గాని యీ భైరవునిపై యుద్ధమునకుఁ జనుదెంచువారు లేరు. ఆసమయములో నేనొక రాజసైన్యాధిపతినై వచ్చి భైరవానుచరులతో యుద్ధమొనర్చి బహుమంది కాపాలిక భైరవుల నంతమొందించి తుద కొకచో నలసి నిద్రించుసమయమునందు వారిచేఁ బట్టువడి భైరవవిగ్రహమునకు బలియగుటకుఁ దీసికొని పోఁబడితిని. ఆపుడు కరచరణములు బంధింపఁబడి యుండినను మోఁకాలితాఁకులచే మోఁచేతిపెట్టులచే శిరోజృంభణముచే వారలను నాచెంతకు రానియ్యక కలవరపాటు నొందించితి. అదిగాంచి భేండాభైరవుఁడు నాసాహసమునకు మెచ్చుకొని పలువిధముల నన్ను బ్రార్థించి తనసైన్యాధిపతిగా నుండునట్లు లొప్పించుకొనియె. నా కిష్టము లేకున్నను భారతభూమిపాలు రెవ్వ రింతటివారు లేరని విధిలేక నేనందే నిలిచితిని గాని, నాఁటినుండియు నెంతమంది స్త్రీలను బురుషులను భైరవదేవునకు బలి గొనసంగి యున్నవాఁడనో? ఎన్ని ఘోరకార్యములొనర్చి యున్నాఁడనో, ఈ నాపాపమును విచారించుటకు మఱియొక యమధర్మరాజును సృష్టి చేయుదురని నమ్మియున్నాను. ఇఁక నే నట్టిక్రూరకృత్యము లొనర్పనని దృఢముగాఁ బ్రతిజ్ఞఁజేసి చెప్పుచున్నాఁడ. నేఁడు నీపాదస్పర్శ యైనంతనే కఠోరహృదయమంతయు బహుళతరార్ద్రంబై మృదుత్వ మవలంబించు చున్నది. నీవు పుణ్యపురుషునివలెఁ దోఁచుచున్నావు. నీ తేజం బీ గహనం బంతయు నిండుకొన్నట్లగపడుచున్నది. తండ్రీ!

నన్ను నమ్ముము. నీవు నమ్మకున్నను నే నీక్షేండా భైరవుని చెంత కరుగను. అతఁ డెట్టి మంత్రములచే నన్నుఁ గట్టివేయునో, ఎట్టి యస్త్రములచే నన్ను సంహరించునో, అనుభవించి ప్రాణంబులనైనను విడిచెదఁ గాని నే నయ్యెడ కేఁగను. నీ కిష్టమైన నన్ను విశ్వసింపుము. లేకున్న నట్లనే యుండుము.

నూతన:—అతని చెంతకుఁ బోకున్న మంత్రములతోడను శస్త్రములతోడను జంపు నంటివే. యాతఁ డేమి మంత్రవేత్తయా?

కపాల:—అయ్యయో! అయ్యయ్యో! దేవా! నే నేమి చెప్పుదు? అధర్వణవేద మాతనికిఁ గరతలామలకము. వేయేల! బహువిధభూతనాథుఁడైన బేతాళుఁడే యాతనిమంత్రపాశబద్ధుఁడై యిపుడించుమించుగా మూఁడుమాసములనుండి గహనమం దఘోరించుచున్నవాఁడు. ఇంక నొక్కనెల దినములలో మారణహోమమై నామావశిష్టుఁ డగును. నే నేమాత్రమో యోచింపుఁడు.

నూతన:—నీ వాతని చెంతం జేరకమును పేరాజునొద్దనుంటివి. అపుడు నీపే రేమి?

కపాల:—నేను మారాజువెంట యుద్ధమునకు రాలేదు. ఆతని మంత్రియైన కాళీభద్రుని వెంట వచ్చి భైరవాశ్రమమునఁ బరాభూతుఁడనైతిని. మా మంత్రిగుణములకన్నను భైరవునిగుణములే యుత్తమమని నిశ్చయించి నేనచ్చటనే నిలుచుట కొప్పికొంటిని. అప్పటినాపేరు వీరసేనుఁడు.

నూతన:—నీ వే దేశమున సైన్యాధ్యక్షుఁడవియుంటివి? మంత్రివెంట వచ్చుట కా రాజు బాలుఁడా? ఉన్మత్తుఁడా? తపోవనగతుఁడా? ఏమయి యున్నవాఁడు?

వీర:—నాయనా! గోదావరీ నదీతీరమున మహేంద్రవర మను నగరమునందు నరేంద్రచంద్రుఁ డను రాజు గలఁడు. అతనియొద్ద సైన్యాధిపతినై యుంటిని. ఆ మహారాజు సంతానము లేక రాజ్యమును మంత్రియాధీన మొనర్చి తపోవనమున కరిగె. ఈ భేండాభైరవుని ప్రతాపము దుర్వృత్తులు దేశమంతయు గగ్గోలుపఱచుచుండె. అందుచే మంత్రి వెంట యుద్ధమునకు వెడలి నేఁ జెప్పినట్లు పరాభూతుల మైతిమి.

నూతన:—కొంచెము యోచించి వీరసేనా! మాయావిడంబమును వియద్గమనప్రభావమును నీ కెట్లు గలిగె?

వీర:—దివ్యజ్ఞానసభలయందుఁ జేరిన ప్రతిసభ్యున కొక్క సంజ్ఞాబింబ మేవిధ మెడలలో దూఁగాడుచుండునో యావిధి భైరవాశ్రమమునఁ జేరిన ప్రతిమనుజునకు భైరవనామధేయ మొసంగి స్వర్ణపతక మొకటి మెడలో వైచి యుందురు. ఆపతకమునం దొక్క యంత్రము భైరవునిచే నిర్మింపఁబడి యుండును. అది మెడలో నున్నంతసేపును వియద్గమనశక్తియు మాయావిడంబనమును గలుగుచుండును. ఆపతకమును ధరించుకొన్నవాఁడు ప్రపంచజ్ఞానము గలిగి యున్నప్పుడు సంకల్పించెనేని వియద్గమనాది ప్రభావములు జరుగుచుండును. అతఁడు మూర్ఛయో మరణమో నిద్రయో చెందునపుడు సంకల్పము లేకుండునుగాన మా

మాహాత్మ్యము లన్నియు నశించు చుండును. నాకు నొక్కప
తకము గల దిదె చూడుము.

నూతన:—మీ రరుదెంచి నాపాదము లొకరును శిర మొక
రును బట్టి యెత్తుట కుపక్రమించితిరే! న న్నేమి చేయఁ
దలఁచి యుంటిరి? మీ రిచ్చటి కెందులకు వచ్చితిరి? మీరు
గొప్పయధికారు లయ్యు నేదేనికార్య ముండినఁ జారుల
నంపక మీరే వచ్చునంతటికార్య మేమి?

వీర:—మంత్రపాశబద్ధుఁ డైన బేతాళుని విడిపించెద ననియు
ఘేండాభైరవుని సంహరించెద ననియు నొక్కపురుషుఁడు
ప్రతిజ్ఞ జేసి తత్కార్యాసక్తుఁడై బదరికారణ్యమున నరనా
రాయణాశ్రమమునకు వెడలినాఁడని మా భైరవేశ్వరు
నకుఁ దెలిసి యాతఁ డెవరో వెదకి తెచ్చి భైరవదేవునకు
బలియీయుఁడని యనేక చార్వాక కాపాలిక గణముల నం
దం దంపి మాయిరువుర నొక్కదిశకుఁ బంపుటచే మేము
వెదకుచు బహుప్రయాసపడి యెందు గనపడ కుండుటచే
మరలి పోవుచు నీ పర్వతాగ్రమార్గముగా వియద్గమన
మొనర్చుచు నిచ్చట నిన్ను గాంచి వృథాగా నెందుల కరు
గవలయు. భైరవదేవునిపో రొకదినమునకైనను దీరినది
తీరినదే గదా యని బలి యిచ్చుటకై నిన్నెత్తికొనిపోవఁ
బ్రయత్నించితిమి. నీప్రతాప భావములు గన్న నాప్రతి
జ్ఞాపురుషుఁడు నీవే యైయుందు వని యోచించు చున్న
వాఁడ నీవగుదువో కావో నాకుఁ దెలియదు. ఇది యే
మాప్రయాణకారణము. నీ వెవరు? నీ వెందుల కిట నున్న
వాఁడవు?

నూతన:—అయ్యా! నేనొక్క రాజకన్యకను జోరులబారినుండి తప్పించి వారిని సంహరించుటకై వెడలితి. అందొక పాడు దేవాలయంబునం దొంటిగా నున్నపు డాకాంతను మరల నపహరించి యున్నవారు. ఇందెందైన దాఁచియుందురేమో యని వెదకుచు వచ్చి యీగుహను గాంచి యిటకు వచ్చితి. ఇందెందు గన్నను వెలుపల కరుగుటకు మార్గము లేక కొంత విశ్రాంతిఁ జెందుటకై శయనించి యుంటి; ఆవల మీ రరుదెంచితిరి. ఇఁక నీవు వెడలి పొమ్ము. ఇది దేవసంచారయోగ్యస్థలము వలె నగపడుచున్నది. ఇందీ శవము నుండ నివ్వకుము. కైకొని యెచ్చటనైనం బాఱవైచి నీ యిచ్చకొలఁది జనుము.

వీర:—బాలకా! నేనప్పటినుండియు నిన్ను విడచిపోవ నని బతిమాలుచున్నను నన్ను విశ్వసింపక నీ యిచ్చకొలఁది పొమ్మనుచున్నాఁడవు. సత్యముగా నన్ను నమ్ముము. నీ కేవిధమయిన ద్రోహము దలపెట్టను. నీయాజ్ఞకు బద్ధుఁడై యుందును.

నూతన:—వీరసేనా! నీమాట లంతటి విశ్వసనీయములు కావు. బహుకాలమునుండి చండాభైరవాశ్రమసభ్యుఁడవై యుండి వారివలెనే క్రూరకార్యము లొనర్చుటయందు నీప్రకృతి కభ్యాసమై యున్నది. అభ్యాసముకొలఁది ప్రకృతి కార్యములొనర్చుచుండును. సృష్ట్యాదిగా యేతత్క్షణపర్యంతము దురభ్యాసమునకు లోనైన చతుర్వింశతి తత్త్వయుక్తుఁడైన జీవుఁడు బహుజన్మాభ్యస్త విషయములను వర్జింప శక్తుఁడు గాక మరల మరల జన్మించుచుండును. అభ్యాస

ము వదలలేని ప్రకృతియే కర్తకు గుఱి యగు చున్నది గాన కఠోరకృత్యములయం దభ్యాసము వహించిననీమన స్సు దుష్కృత్యము లొనర్చుటకే యింద్రియముల నీడ్చు చుండును. వానిని ద్రిప్పి స్వాధీనమం దుంచుకొనుశక్తి నీకుఁ జాలదు. అందుచేత నిన్ను విశ్వసించుటకు వలనుపడదు. నన్ను శరణుఁ జొచ్చినవాఁడ వగుటచేఁ జంపక రక్షిం చితిని పొమ్ము. ఈశవము నిట నుండనిమ్ముకుము.

వీర:—దేవా! అనాదికాలమునుండి జన్మ మెత్తుచుఁ గర్మకు లోనైనజీవుల కకస్మాత్తుగా సజ్జనదర్శన స్పర్శమాత్రము చేతనే బహుకాలానుసరణ దురభ్యాసమును విడిచి సన్మా ర్గప్రవర్తకులై జన్మకర్మములఁ బాఱఁదోలి మోక్షసా మ్రాజ్య మనుభవించి యుండ లేదా! సత్పురుషుఁడైన నీదర్శన మాత్రముననే నాయజ్ఞాన మెల్ల నుచ్చాటనమై యున్నది. జ్ఞానోదయ మైనది. నీపై భక్తి జనియించినది. ఇంక నేను క్రూరకార్యము లొనర్చుట లేదని ప్రతిజ్ఞాపూర్వ కముగా నిశ్చయముగాఁ జెప్పుచున్నాఁడను.

నూతన:—అట్లైన వియద్గమన మాయాప్రభావములు గల నీ రసబింబమును ద్రెంచి నాచేతి కొసఁగుము. నీవు కపటి వో నిశ్చయజ్ఞుఁడవో తెలియుచున్నది.

వీర:—అది యొక కార్యమా? ఇదె గైకొనుమని మెడయం దున్న స్వర్ణపతకముం ద్రెంచి యొసంగి యింకనైనను న న్ను నమ్మితివి గదా యని యడిగె.

నూతన:—ఇప్పటికిఁ గొంతమాత్రము నమ్మియున్నాను. మఱి కొన్ని సంగతులు విన్నడిగెద దాఁచక చెప్పెదవా?

వీర:— నిరభ్యంతరముగా నాకుఁ దెలిసియున్న విన్నవించెద.

నూతన:—నీ యేలిక యగు భేండాభైరవుని విడిచి నన్నాశ్రయించి నేనెంత నమ్మకున్నను నమ్మిక కలుగఁ జేసి నా చెంత నుండెద నని కంఠోక్తిగాఁ జెప్పుచున్నావే, నావలన నీ కేమి లాభము గలదు?

వీర:—నీవు ప్రతాపవంతుఁడవు; దేవేంద్రాదులతో నైనను మార్కొనునంతటి తేజో దుర్నిరీక్షుఁడవు; నీ యాజ్ఞకు లోనై యుండెద. ఆ దురాత్ముని క్రూరకర్ము భేండాభైరవుని నీ బాహుబలము తోడనో యస్త్రశస్త్రముల చేతనో సంహరించి లోకమునకు బాధ దీర్తు వనియుఁ, దత్కార్యము నందు నాచే నైనంత సహాయము నీ కొనర్పవలె ననియు నిన్నాశ్రయించి యున్నాను. నీ వాదురాత్ముని ద్రుంచుట నాకు లాభము గాక ప్రపంచమంతటికిని లాభము.

నూతన:—ఆభైరవుఁడు మహా మంత్రవేత్త యనియు, అథర్వణ వేదాభ్యాసి యనియుఁ జెప్పితివే, ఆతని నేవిధము గా సంహరింపవలయునో నీకుఁ దెలియునా?

వీర:—ఆధజ్యాశరాసనుఁడవు. ఆబద్ధగోధాంగుళీ తనుత్రాణుఁడవు. ఆయుక్త ఖడ్గఖేటాది పరికరుండ వై బాలభానుం దిరస్కరించు తేజముచే నున్న నిన్నుఁ గన్న నిక్క మా దేవేంద్రుఁడం డని చెప్పక చెప్పుచున్నది. నీవు ధనుర్వేద పారీణుండ వై యుందువు. నీయస్త్రశస్త్రముల చేత నారిని సంహ

రింపకున్న నింక నతనిం జయించువా రాప్రతిజ్ఞాపురుషుఁడు గాక మఱి యెవ్వరు గలరు ?

నూతన:— నాయస్త్రములకుఁ బ్రత్యస్త్రము లెఱుగున్న య ష్టియుద్ధ మొనర్చుటకాతఁ డతిదృఢాంగుఁడు. బహుయుద్ధములయం దారితేఱి తపఃప్రభావ సంపన్నుఁడై యున్న వాఁడు. మాయావిశారదుఁడు గాన నాతని సంహరించుట కుపాయ మేదేని దెలియఁజేయుము.

వీర:— నీ వాక్యములు నిశ్చయము. అతనిచెంత వేయిమంది చార్వాకరాక్షసులు, వెయిమంది కాపాలికరాక్షసులు, వేయిమంది భైరవానుచరులు, వేయిమంది యాశ్రమశిష్యులు, మూఁడువందల జవసత్వసంపన్నములైన గుఱ్ఱములు, ఆఱువదిరథములును, సింహాననములు గల్గి దీర్ఘకాయములై వ్యాఘ్రాదులనైన లెక్కగొనని కుర్కురము లోకనూఱుం గలవు. చార్వాకులు, కాపాలికులు వీరలు రాక్షసులు. భైరవానుచరులనువారు భేండాభైరవుని జ్ఞాతులు. ఆశ్రమ శిష్యులనువారు నావలె వారలకుఁ బట్టువడిన పరాక్రమ శాలులైన మానవులు. వీరంద ఱాభేండాసురుని తపఃప్రభావ మాయావిడంబములచేఁ బ్రతాపవంతులై యజేయులై యున్నవారు. వారలందఱిం జయించియే యావల భేండాభైరవుని సంహరింపవలయు. ఆ యాశ్రమములోఁ బ్రవేశించుటకు సర్వస్వాతంత్రాధికారముగల నాకే గుండె చెదరుచుండును. ఆ కుర్కురములతోఁ బోరి జయించిన నొక దేశమే జయించినట్టగును. శత్రువు లరుదెంచిరేని విజృంభించి శత్రువులలో దూరి చించి చెండాడునంతటి శౌర్యవం

తములైనవా జాగిలములు. ఆ భైరవాశ్రమముచుట్టు మహోన్నతమైన పర్వత పఙ్క్తి కలదు. భైరవ హింసాలయమున కానుకొని తూర్పుదిశగా బ్రహ్మపుత్రానది ప్రవహించుచుండు. ఆపర్వత పఙ్క్తి వెనుక రెండువేలమంది రాక్షససైన్యము లనేకాయుధపాణులై యనవరత మాశ్రమము రక్షించుచుందురు. ఆపర్వత పఙ్క్తికి లోపలివైపున వేయిమంది రాక్షసభటులు కాపుందురు. వీరే భేండాభైరవుని యంగరక్షకులు; మహాబలవంతులు. వీ రాహింసాలయమును, రాక్షసనివాస కుటీరములును, బలికొఱకై తెచ్చిన స్త్రీపురుషుల నారయుచుందురు. భైరవాలయముచుట్టు నయిదునూర్లమంది రక్షించుచు నాతని సమీపమునం దుందురు. మిగత నేనూఱుమందియు భూమండలమున సంచరించుచు భైరవదేవుని బలికొఱకు స్త్రీలను బురుషులను దెచ్చి యాతని కర్పించుచుందురు. పర్వతములకు లోపలవైపునఁగాపున్న యంగరక్షకభటుల చెంతనే మూఁడునూర్ల గుఱ్ఱములు సన్నద్ధమైయుండును. భైరవాలయమునొద్ద గాపున్నవారి చెంత రథములఱువదియుఁ గుర్కురములునూఱును ప్రకాశించుచుండును. ఆపర్వతపఙ్క్తులలోఁ దూర్పుదిశయం దొకమార్గమును బడమరదిశయం దొకమార్గమును గలవు. ఆ మార్గముల చెంతనే రాక్షసగణములు కాపాడుచుఁబర్వతాగ్రములపైయచ్చటచ్చటనాశ్రమముచుట్టు ఠాణాలుగల్పించుకొని యుందురు. ఉత్తర హిమాలయ పర్వతములోనుండి బ్రహ్మపుత్రానది ప్రవహించుచువచ్చి యాశ్రమము నొరయుచు దక్షిణముగా వెడలి గంగానదియం

దు గలియుచుండును. ఇట్టిమహావైభవముతోనున్న భేండా భైరవు నెట్లు జయించెదవో నీవే యోచింపుము. నాకేమియుం దోఁపకున్నది. నన్నేమిపనియొనర్పుమని సెలవొసంగెదవో యాపనియొనర్చుటకు సర్వసిద్ధుఁడనై యుందును. యుద్ధమొనర్పుమన్న నాశక్తికొలఁది నీకు సహాయమొనరించెద. ఆమీఁద నీయిష్టము. ఇంకొకటి పడమరదిశనుండి దండెత్తువారికి నాశ్రమములో బ్రహ్మపుత్రానది యడ్డగింపదు. తూర్పుదిశనుండి వచ్చువారికి మాత్ర మాబాధ గలదు.

నూతన:—నీవంటి యాశ్రమశిష్యులుగాక మిగత రాక్షసగణములకు సహాయారక్షాబింబములు గలవా?

వీర:—వారు సహజ రాక్షసులగుటచే వియద్గమన మాయాశక్తులు గలిగియుందురు. అందుచే వారికీ రక్షాబింబము లుండవు.

నూతన:—దేశదేశములనుండి బలవంతమునఁ దెచ్చిన పురుషులను స్త్రీలను దెచ్చిన యాక్షణమే బలియిత్తురా దానికొక వ్యవధిగలదా?

వీర:—ఆతని చెంత నొకపట్టికగలదు. తెచ్చిన పురుషులను స్త్రీలను గ్రమముగా నందు వ్రాయుచుండును. క్రమప్రకార మొకరివెనుక నొకరిని బ్రత్యహమును బురుషులను బలియిచ్చుచుందురు. స్త్రీలాశ్రమమునకు వచ్చినది మొదలైదవసోమవారమునాఁడు పట్టికాక్రమప్రకారము బలియిత్తురు. స్త్రీ

లు బొత్తిగా లేకున్నంతట యే సోమవారముగాని యున్న వారినే యుపయోగపఱతురు.

నూతన:—నాలుగైదు దినములలోపల నొకరాజకన్యకను మీయాశ్రమమునకుం దీసికొని రాఁబడినదా?

వీర:—తీసికొని రాఁబడినది. రాజకన్యక భువనమోహినీ యను పేరుగలది. ఆమెతండ్రిపేరు విభావసుమహారాజు. ఆమెయూరు పాంచాలదేశమున మణిస్యందనపట్టణము.

నూతన:—ఆహా! ఆసతికొఱకే నే నిందు వెదకుచున్నాను. ఈవఱకు బలియొసంగియుందురో యేమో! ఈయరణ్యములో గుహాలో కోనలోఁ దిరిగి ప్రయాసపడుచున్నాఁడను. మరల నాచోరులే యపహరించిరేమో యనుకొని యుంటిని. వీరసేనా! ఆకాంత నెట్లయినఁ దప్పించు నుపాయము యోచింపుము.

వీర:—తప్పించుట సాధ్యముగాని కార్యము. అయిదవ సోమవారము వఱకు నాకాంత నేమియొనర్పరు. ఆవల బలియిత్తురు. సుశీలయను నొకకాంతను దప్పించుటచేతనే బేతాళుఁడు కట్టువడి మారణహోమమునకు గుఱియై యున్నవాఁడు. బేతాళుని కట్లు విడిపించెద ననియు, ఛేండాభైరవుని సంహరించెద ననియుఁ బ్రతిజ్ఞ యొనర్చిన యమ్మహాపురుషుని వ్యవధి యింకఁ బదమూఁడు దినములే యున్నది. ఆలోగా నాతఁడుగాని నీవుగాని వచ్చి ఛేండాభైరవుని ద్రుంతురేని భువనమోహిని యొకతెయే గాదు; అచ్చట బలికొఱకై తీసికొని రాఁబడిన కాంతలందఱును బురుషు

లందఱును దప్పింపఁ బనుచురు. మీరెవ రాయాశ్రమ ముపై దాడివెడలినను నాచేనైనంత సహాయ మొనర్చెద. ఏవిధినైనను ఛేండాభైరవుని నింక భూమిపై నుండ నియ్యఁగూడదు. బహుహత్యలు జరుగుటచే యనావృష్టిదోషము గలిగియున్నది. యజ్ఞములొనర్చుటకేరాజును బ్రయత్నించలేదు. ఇఁక దేశము సుభిక్షముగా నుండవలె నన్న నెట్లుండును?

నూతన:—ఆప్రతిజ్ఞాపురుషుఁ డెవరో తెలియదయ్యె. అతనికి మన మేవిధముగా సహాయ మొనర్పవలెనో, ఛేండాభైరవుఁ డేరీతి సంహారమగునో స్ఫురింపకున్నది. కానిమ్ము మరల నీవా భైరవాశ్రమమునకే జనుము. ప్రతిజ్ఞాపురుషుఁ డరుదెంచినపుడు నీవు తగుసహాయ మొనర్పుము. అమ్మహాపురుషుఁ డెవరో యెఱింగి యాతని వెంట నేనును జనుదెంచెద. అంతవఱ కేవిధమయిన బలులు భైరవున కొసంగకుండు నటుల నేదోయుక్తిఁ గల్పింపుము.

వీర:—కల్పించుటేమి? ఈకపాలభైరవుఁ డాతని జ్ఞాతియేగదా! అతని నిర్యాణముచేఁ బదిదినము లశుచి యనుభవింపవలయును. ఆపదిరోజులలో నేపూజలు నేబలులు జరుగవు. పదునొకండవ దినముననే భైరవపూజయు బలియు జరుగును. ఆలోపల మరల నెవరయిన నాతని జ్ఞాతులు మరణమొందిరేని పదిదినము లశుచి ననుభవించుచుందురు. ఇదియే యుపాయము వేఱులేదు.

నూతన:—కానిమ్ము. అంతమాత్రము గలదుగదా! ఇంక నీ వరుగుము. ఈతని మరణ మాతఁడు నిశ్చయముగాఁ దెలిసి

కొని యఱచి నాచరించుచుండనీ. నీవీశవము నచటికే యెత్తికొనిపొమ్ము. ఆపదిదినములలో నాప్రతిజ్ఞాపురుషుఁ డెందుండునో తెలిసికొని నేనేవచ్చెద. ఇదె నీరక్షాబింబము మరలఁగొనుము. వియద్గమన మాయాశక్తులచేఁ ద్వరగాఁ జనుము. సత్యమునందు మనసుంచుము. నాతో నాడిన ప్రమాణోక్తులను మఱువకుము. క్రూరునిసన్నిధిలోఁ గ్రూరకృత్యములే యొనర్చుటకు మనస్సు పలుపోకలం బోవుచుండును. ఇంద్రియనిగ్రహాపురుషుఁ డాత్మోద్ధారణం బొనర్చును. ఆత్మనుద్ధరించుటయే మానవజన్మమునకు సార్థకము. మనుజేతర జన్మములం దాత్మోద్ధరణజ్ఞానం బుండదు. పొమ్ముపొమ్మని త్వరపెట్ట నాతఁడు రక్షాబింబ మెప్పటియట్ల ధరించి యమ్మహాత్మునికి నమస్కరించి కళేబరము నెత్తికొని వియన్మార్గమున కెగసి పోయివచ్చెద నని చెప్పుచు వెడలిపోయె. సనాతనపురుషుం డాగుహాముఖంబును గాంచె. అది యపూర్వ చిత్రితంబై యనేక మణిగణాకీర్ణంబై యానందమయంబై యొప్పారుచుండె. ఆద్వారమున కిరుప్రక్కలందును నొకచో గరుత్మంతుఁడమృతమును దెచ్చుచుండునట్లును నొకప్రక్క నాంజనేయుఁడు ద్రోణాద్రి దెచ్చుచుండునట్లును నొకటికొకటి యభిముఖముగా బంగారుచే రెండు విగ్రహములుదీర్చి పలువిధమూల్యరత్నములచే నలంకరింపఁబడియుండిరి. ఇదియొక మహాశ్చర్యము గదా! యని లోపలఁ బ్రవేశించె.

నలుప్రక్కలయందును సువర్ణపుటిటికలచే భిత్తికలెత్తఁబడి యిటికల సందులయందు బలువిధరత్నములచేఁ దీఁగ

వగుప లలంకరించి యుండుటఁగాంచి యామార్గముగాఁబోవఁ బోవ గుహాంతరము విశాలంబై పెద్దబయ లొక్కటి గానయ్యె. ఆ బయలునందు బహుదూరము దక్షిణాభిముఖముగాఁ బోయిపోయి యొకపట్టణమును గాంచె. ఆపట్టణ మెటుగన్నను బంగారుమయంబై యుండె. విద్రుమస్తంభములు రత్నఘటితస్థకవాటములు వైడూర్యమణులచేత నిర్మింపఁబడిన సౌధాగ్ర భాగములు హేమమయంబైన వేదికలు మరకత స్థగితమైన వాతాయనములు వజ్రములచేఁ దాపఁబడిన బంగారుగృహములు నాలుగైదంతస్తులు గలిగియుండె. ఈపట్టణ మమరావతియో! యలకావతియో! భోగవతియో! ఇందెందులకున్నదో యని యాశ్చర్యమువహించి యిట్టి పట్టణమున నొకమనుజుఁడైనను లేకుండుట కేమికారణమో యని యనుకొనుచు నప్పురమధ్యంబును గాంచుచుండ నచ్చట సహస్ర స్వర్ణ స్తంభ సంభృతంబగు నొకమంటప మగపడియె. ఆమంటపము బంగారు గోడలచే మౌక్తికతోరణములచే స్వర్ణగవాక్షములచే బహువిధచిత్రములచే భూభాగమంతయుఁ బులిచర్మముచే నలంకరింపఁబడి మనోహరంబై యుండె. ఇంక నేమివిశేషమున్నదో యని పరికింప నామంటపాంతరమున సప్తఫణామణి మండితంబై వలయాకార పీఠంబై రత్నస్థగితంబైన యాదిశేషపర్యంకం బగపడియె. తన్మధ్యంబునం దనేక మణిగణయుత స్వర్ణకిరీట హార కేయూర కంకణాది భూషణ భూషితంబును జతుర్భుజ భాగవిభాసిత శంఖ చక్ర గదా ఖడ్గాద్యాయుధవిభాసితంబును బ్రసన్నవదనంబును స్వర్ణపీతాంబరాలంకృతంబును నగు నొక లక్ష్మీనారాయణ విగ్రహంబు

విరాజిల్లుచుండె. ఆ విగ్రహమునకు వామభాగంబున స్వర్ణమయంబై బహువిధ భూషణాంబర పుష్పాలంకృతంబై హరిద్రాచూర్ణ కుంకుమాక్షతశోభితంబై చతుర్భుజవిలసితంబై పద్మాలంకృతకరయుతంబై మహాలక్ష్మీవిగ్రహంబు ప్రకాశించుచుండె. ఇరుప్రక్కల ఘృత పరిపూరితాఖండ పంచకం బఖండంబై ప్రకాశించుచుండె. అందెవ్వరును లేకుండిరి. అదిగాంచి మహాభక్తిపరవశుండై కరయుగళములు మోడ్చి ప్రదక్షిణనమస్కారము లొనర్చి యెదుట నిలువంబడి పురుషసూక్త శ్రీసూక్తములచే స్తుతించి తనివిసనక మరల నిట్లని స్తుతియించె.

శా. శ్రీమంతంబు సనాతనంబు శుభముఁ జిన్మాత్రముఁ సత్యముఁ
సామీప్యాదిచతుర్విమోక్షపదవీ స్థానంబు వేదాంతహృ
ద్వ్యోమాంతస్థ మఖండపూర్ణ మజరం బోంకార మైనట్టి శ్రీ
రామబ్రహ్మపదాంబుజంబులను నేఁ బ్రార్థింతు మోక్షార్థినై.

శా. విద్యుద్వహ్నినిభంబు కేవలము సద్విద్యాప్రపంచాద్యముఁ
సద్యోమోక్షకరంబు పాపహరముఁ సాక్షాత్ప్రకాశంబు సం
పద్యోగంబు మహాతప లము సత్ప్రిగ్విద్యమధ్యంబునుఁ
హృద్యంబౌ భవతారకంబు మది నూహింతుఁ రమానాయకా.

యని పొగడి మహాలక్ష్మీ విగ్రహంబునుం గాంచి.

శా. శ్రీలక్ష్మీశిత నీరజాభవదనే క్షీరాబ్ధిరాట్కన్యకే
లీలాలోక్యసమస్తకాండనికరే క్లీం హ్రీం సుబీజాక్షరే
నీలాంభోధరమేచకచ్ఛకరుచే నిత్యాన్నదానప్రియే
బాలేందుప్రతిభాసమాన నిటలే పద్మాలయే పాహిమాం.

పరమపురుషా! నారాయణా! జగజ్జనన హేతుభూతుండవు. జగద్రక్షణవిచక్షణుండవు. జగత్సంహారనిపుణుండవు.

సకల భూతాంతర్మధ్య తేజోమాత్ర చేతనాశక్తియుతుండవు. అనాద్యవిద్యామాయామయంబుచే జీవకోటుల కర్మానుగుణ్యాంబుగా సృజియింపుచుందువు. భక్తుల హృదయంబునందు బంధితుండవై మహానందముచే మెలంగుచుందువు. నిత్యానపాయినియైన శ్రీరమాదేవితోఁ గ్రీడయందున్నపుడైనను భక్త హృదయాంభోజంబునందున్నపు డనుభవించెడి యానంద మనుభవింపవు. అనాదికాలమునుండి వర్తమాన జన్మపర్యంతము నీమహత్త్వం బెఱుఁగక నహంకార మమకార క్రియాకలాపంబులచేఁ గప్పఁబడి బహుమాతృగర్భమునం దుద్భవిల్లియిడుములబడుచున్న నే నీజన్మముననే పూర్వపుణ్యఫలప్రభావమున నీవిట్టివాఁడగు టెఱింగితి. అదియు నీప్రసాదముననే లభించియున్నది. యుగయుగములందును ధర్మక్షీణమై యధర్మబాహుళ్యమైనపుడు భూమియం దవతరించి ధర్మస్థాపనం బొనర్చుచుందువు. అదినీప్రమాణవాక్యము. ఈకలియుగంబున నెందులకిట్లుదాసీనంబొనర్చితో తెలియదయ్యె. ఎచటఁగన్నను బరహింసాపరులే. యెటుగన్నను భైరవపూజాధురంధరులే. వామాచారమున కిక్కాల మనర్గళమై యున్నది. సత్యదయాశౌచంబులు క్షీణించుచున్నవి. యజ్ఞములన్నియు మనుజసంహారయజ్ఞములుగాఁ బరిణమించుచున్నవి. ఖండాభైరవుఁడను క్రూరుఁ డసంఖ్యాక ప్రాణుల సంహరించుచున్నవాఁడు. నీవాక్యముల నీవేయాచరింపకున్న నిఁక ధర్మస్థాపన మొనర్చువారెవరు? దేవదేవా! నీలీల లనంతము. నీప్రభావ మఖండము. నీప్రకాశ మఖిలాండమయము. నీ కనేక వందనములు.

శా. కృష్ణా! కుందరదా కుచేలభరణా కేకారవామోదితా!
కృష్ణా! రక్షణకుంభజన్మవినుతా! క్రూరాసురధ్వంసకా!
కృష్ణాంగాకురువంశదావదహనా! కీర్తిస్ఫురాకోమలా!
కృష్ణాగ్రాగరదసారథీవరద లక్ష్మీనాథ! నారాయణా!

అని స్తుతించుచున్నంతలో నెచ్చటనుండియో,

శ్లో. త్వమాదిదేవః పురుషః పురాణ స్త్వమస్య విశ్వస్య పరం నిధానం,
వేత్తాసి వేద్యంచ పరంచ ధామా త్వయాతతం విశ్వ మనన్తరూపా.

అని భగవద్గీతాశ్లోకము వినంబడియె. విని యేమిది! నిర్మానుష్యమైన యీపురమునం దీధ్వనిపుట్టుట కేమిహేతువో యని నలుదిక్కులం గాంచుచుండ మరల,

శ్లో. నమః పురస్తా దథ పృష్ఠతస్తే నమోస్తుతే సర్వతఏవసర్వ,
అనంతవీర్యామితవిక్రమ స్త్వం సర్వం సమాప్నోషి తతోసి సర్వః.

అని మరల వినుపించె. అతం డాశ్చర్యయుతుండై యేమిది భగవంతుఁడు నాయం దిట్టియధికారగుణములు గల్పించి నీవేయొనర్పు మని నన్నుద్బోధించుచున్నాఁడా కాదుకాదు. ఎవరో భగవద్భక్తులు భగవద్గీతయందు విశ్వరూపసందర్శన యోగాధ్యాయమును పారాయణమొనర్చుచు వచ్చుచున్నా రదెచప్పుడు వినఁబడుచున్న దని చూచుచుండ శల్యావశిష్టమై ముడతలుపడిన దేహముతో జడలుగట్టిన నెరసినవెండ్రుకలతో నారచీరలుధరియించి కృష్ణాజినము వక్షమున కడ్డమువైచికొని జపసరము కరమందు బట్టికొని యొడలెల్ల విభూతిచే నలంకరింపఁబడియుండ నపుడపుడు హరినామస్మరణం జేయుచుఁ బ్రపంచజ్ఞానమును వదలి తదేకధ్యాన మానసమై భగవద్గీతా పారాయణమొనర్చుచు నామంటపములోని కొక్క వృద్ధతరు

స్విని యేతెంచె. ఆపుణ్యాంగనం గన్న మనమాతనపురుషున కధికభక్తి జనియించి యీమెయిందెందుకున్నదియో యీమె పేరెయ్యదియో యీనగరమున కేమినామధేయమో యని యను కొనుచు శీఘ్రమున నాతపస్విని సన్నిధికిం బోయి, అవ్వా! వసుంధరుండను నమస్కరించుచున్నాఁడనని చెప్పుచు సాష్టాంగ నమస్కారములొనర్చి చేతులుజోడించుకొని లేచి నిలువంబడియె. ఆసాధ్వియుం జిఱునవ్వున నాయనా! నీవుపుణ్యపురుషుండవు. నీవృత్తాంత మేనెఱుంగుదును. పరోపకార పారీణుఁడవు. బాలుఁడవయ్యును కల్యాణగుణ భూయిష్ఠుండవై యున్నవాఁడవు. నీకు శుభ మగుఁగాతమని యాశీర్వదించె. ఆవల వారిరువు రీరీతి ముచ్చటించిరి.

వసుం:—అవ్వా! ఈపట్టణ మింతశృంగారముగా నున్నది ఎటుగన్నను బంగారు తాండవమాడుచున్నది. ఇం దెవ్వరు కాపురముండకుండుట కేమి కారణము? ఈపట్టణమునకు నామధేయ మేమి?

తప:—ఈప్రదేశమునందు దొల్లి కణ్వమునీంద్రుం డాశ్రమముం గల్పించుకొని యుండి తనకూఁతురు నిర్యాణముం జెందుటచే దుఃఖముం బట్టఁజాలక యీస్థలము నిర్మానుష్యమగునటుల శపించి తాను దక్షిణదిశగా వెడలి పాపఘ్నీబహుదానదుల మధ్యమునం దాశ్రమముం గల్పించుకొనియె. నాఁటినుండి యీస్థలమునిర్మానుష్యమయ్యె. మరల మయుఁడను దానవేంద్రుఁడు తపమున విధాతను మెప్పించి నిర్మాణశక్తి వడసి తన నిర్మాణవిచిత్రం బెట్లుండునో చూడవలెనని యీగుహాలోఁ దనకౌశలం బంతయుఁజూపి [illegible]

ము బంగారుమయముగు నట్లు సృజియించి దీనికి హేమపు
రంబని నామకరణం బొనర్చె. కణ్వమునిశాపముచే నేటి
కిని నిర్మానుష్యముగనే యున్నది.

వసుం:—ఇది హేమపురమా శ్రీమద్రామాయణమం దొ
కచో గుహాలో హేమపురమున్నదనియు, నిర్మానుష్యమని
యుఁ జదివియున్నాను. అదియేనా యిది

తప:—అవును. తొల్లి సీతాన్వేషణాపరులై యాంజనేయాదు
లిటకరుదెంచి మార్గమెఱుంగక కొన్ని దినము లిందే
యుండి నాచే నాతిథ్యము వడసి వెడలిపోయిరి. నాఁటనుం
డియు నిందెవ్వరు బ్రవేశింపరైరి. ఈనాఁడు నీవరుదెంచియు
న్నవాఁడవు.

వసుం:—తల్లీ! నీకు స్వయంప్రభయను పేరుకలదుగదా!

స్వయం:—అవును.

వసుం:—ఆహా! ఏమిభాగ్యము! అవ్వా! ఆంజనేయాదులు విం
ధ్యపర్వతమునందున్న బిలద్వారములోఁ బ్రవేశించి యీ
హేమపురంబుఁ జేరిరని కిష్కింధాకాండమునం దున్నదే!
నే నీహిమాలయారణ్యములో గుహాముఖంబునఁ బ్రవేశిం
చి బహుకష్టము లనుభవించి యిటకరుదెంచితినే యీ హే
మపుర మిదియా నా? కాదా? యని సందేహముగానున్నది.

స్వయం:—ఈపురమునకు రెండుమార్గములు గలవు. ఒకటి
వింధ్యపర్వతమున బిలద్వారమును, మఱియొకటి హిమా
లయ ప్రాంత్య కురుక్షేత్రమున సుప్తముఖ ద్వార
మును గలవు గాని సుప్తముఖద్వారమునునది యభేద్య

మైనది. ఈమార్గమునం దరుదెంచినవారు మార్గమధ్యమున
నిలిచికొని యన్నాహారములు లేక వసించి చత్తురు. నీవు
మానవమాత్రుఁడవుగావు. అందుచే నే యుపాయమునుఁ జెం
దక యిచటికి వచ్చియున్న వాఁడవు. నిన్నుగన్నందుకు నేను
ధన్యురాల నగుచున్నాను.

వసుం:—సర్వజ్ఞులై బహుకాలమునుండి తపఃప్రభావముచే
శరీరముధరించి సాక్షాత్పరమాత్మస్వరూపమైయున్న మీ
రెక్కడ? అఘోర సంసారసాగర తరంగాందోళితుఁడై
కర్మపాశబద్ధుఁడైయున్న నేనెక్కడ? బాలుఁడఁగాన తల్లీ!
నీపాదాభివందనముచే నీదర్శనముచే నాపాపములు పలా
యనంబయ్యె. ధన్యుండనైతి. మహానుభావులైన యాంజనే
యాదులం గాంచిన నినయనేంద్రియములతో నీవసుంధరుం
జూచితివి. కరుణాతరంగితేక్షణములు నాపై బ్రసరించితివి.
అమ్మహాత్ములు సంచరించియున్న యీపురిఁ నేను గాంచి
తి నని చెప్పి నేత్రంబులు ముకుళించి చేతులుజోడించి,

శ్లో. "మనోజవం మారుతతుల్యవేగం జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠం,
వాతాత్మజం వానరయూథముఖ్యం శ్రీరామదూతం శిరసా నమామి.

శ్లో. యత్ర యత్ర రఘునాథకీర్తనం తత్రతత్ర కృతమస్తకాంజలిం,
బాష్పవారిపరిపూర్ణలోచనం మారుతిం నమత రాక్షసాంతకం."

అని శ్రీమదాంజనేయుని ధ్యానించి నిలచియున్న వసుం
ధరుంగాంచి యాతని సద్గుణగణంబులకు సంతసించి స్వయం
ప్రభ హర్షితరాంతఃకరణయై తనకరంబున నాతనిశిరంబుఁ
దడవుచు "వత్సా! బహుకాలజీవి వయ్యెదవు. నిజయశస్సుధా

ధవళిత దశదిగంతరుండ వయ్యెదవు. భారతభూపాల కిరీటరత్నాలంకృత పాదతలుండవై సార్వభౌమపదవి నందెదవు. దుష్టనిగ్రహ శిష్టపరిపోషణాది సుగుణాభరణుండ వయ్యెదవు. సనాతన ధర్మప్రతిష్ఠాపితుండ వయ్యెదవు. తండ్రీ! నీవు ధనుర్విద్యయందభినవార్జునుండవు. భుజబలమునం దనిలాత్మజుండవు. ధర్మమార్గమునం దజాతశత్రుండవు" గమ్మని సురలమరల నాశీర్వాదము లొనర్చి "వసుంధరా! ఇది కలికాలము. ధర్మమార్గం బెంత యవలంబించిన నొక్కొక్క సమయమునందు బాషండధర్మములయందు బుద్ధి ప్రసరించుచుండును. నీవు ధారణాశక్తిగలవాఁడవై "సత్యంవద! ధర్మంచర" యను నుపనిషద్వాక్యమును గమనించుచుండుము. ఆర్యులయెడ నణఁకువ గలిగి వర్తింపుము. నేనట్టి విద్యాప్రభావవంతుఁడనుగదా! యని గర్వింపకుము. పలుమరు శౌర్యమునకుఁ గాలుద్రవ్వకుము. దిగ్జయానంతరము యజ్ఞంబు లొనరింపుము. నీవు మూర్ధాభిషిక్తుఁడ వైనప్పుడు ప్రజలను నీకన్నబిడ్డలవలెఁ గాపాడుము. వారు క్షామడామరంబులచే బాధపడునపుడు తగు చికిత్సలు చేయించి యన్నోదక వసతుల నేర్పఱచి కాపాడుము. నిర్నిమిత్తమైన పన్నులు నియమించి వారిని వేధింపకుము. లాభనష్టములు యోచింపక ప్రజోపయోగ కార్యము లొనర్చుచుండుము. నీచే నియమింపఁబడు దేశాధికారులకును బరగణాధికారులకును, మండపాధికారులకును అధికారానుసారము విచారించి స్వజాతీయులనక యితరవర్ణమువా రనక సర్వసమత్వముచే వేతనము లొసంగుచుండుము. పక్షపాతము లొనరింపకుము. ప్రజలద్రవ్యమును వారిసమ్మతిచే నీకు యుక్తమని తోఁచిన ప్రభు

జోపయోగ కార్యములకు వినియోగింపుము. వర్ణాశ్రమ ధర్మములు చక్కఁగా విచారింపుము చతురంగబలంబులకును నెలవేతనములు గడువుదప్పక యొసంగుచుండుము. ప్రతియూరునందును బంచాయతీ న్యాయస్థానముల స్థాపింపుము. నేను జక్రవర్తినిగదా! నాకేమికొదువ యని యొకచోఁ గూర్చుండి ప్రజల కష్టములు ప్రతినిధులపై వైచి వారలను విచారింపక ప్రతినిధుల వాక్యములే వేదవాక్యములవలె నమ్మి నీసౌఖ్యము నీవైభవము నీవినోదములయందే కాలముగడుపుచుండకుము. వేదబాహ్యులైనవారల దండింపుము. నిరంకుశముగా దినదినమున కొక్కశాసనము నిర్మించి యాశ్రేయులైన ప్రజల హక్కులకు బాధకము గల్పింపకుము. ప్రజోపకారమునకై పాటుబడక స్వలాభగౌరవములపై యాశగలుగు డంబాచారుల నాస్థానసభ్యులుగా నియమింపకుము దాక్షిణ్యమునకు విధిలేక ప్రజలాస్థానసభ్యునిగా నెన్నుకొన్నను అట్టివారిని గూఢమార్గముగాఁ బరీక్షించి యోగ్యులైనవారినే సభలోఁ జేర్చికొనుము. అయోగ్యులను బ్రజాసమ్మతి లేకున్నను స్వేచ్ఛగా వదలింపుము. సనాతన మతధర్మములయం దాసక్తులై వర్ణానుసారాచరణ ప్రవర్తకులైన వారల కితరమత ధర్మము లుద్బోధించి మతభ్రష్టులుగ నొనర్పకుము. క్షపణక కాపాలిక చార్వాకపాషండ మతస్థులయం దైనను బ్రజోపద్రవ ధర్మముల నాచరించువారినే శిక్షింపుము. విద్యాభివృద్ధికై యచ్చటచ్చటఁ బాఠశాలల నేర్పఱుపుము. వ్యాపారధర్మముగా రాజ్యమును బాలింపకుము. అతిథి అభ్యాగతుల నాదరింపుము. నీవు సర్వవిద్యావంతుఁడవై యుండినను నీచెంతకరుదెంచు విద్వాంసులఁ

బరీక్షించి వారి యోగ్యతానుసారము గౌరవింతువుగాని వాక్యార్థముచేఁ బరాభూతులుగా నొనర్పకుము. మరుభూములందుఁ బానీయశాలల నేర్పఱుపుము. దేవోత్సవాదులు త్రేతాయుగమునుండి జరుగుచున్నవిగాన వాని నాటంకపఱుపక పురోవృద్ధి నొనర్పుము. బ్రాహ్మణవృత్తుల నపహరింపకుము. స్వలాభపరుఁడవై ప్రజారక్షణమందుఁ బక్షపాత మొనర్చితివేని యనావృష్టిదోషము సంభవించును. పంటలుపండవు. అపుడు జీవనార్థమై ప్రజలు ఘోరకార్యము లొనర్పవలసి వచ్చును. ధర్మపరిపాలన లేనిదోషముచేఁ బ్రజలపాపమంతయు రాజునాక్రమించి ధ్వంస మొనర్చుటయేగాక యతనిపాపములనువిచారించుటకుఁ బదిమంది యమధర్మరాజులైనం జాలరు. నీవొనర్చు సత్కార్యము లన్నియుఁ బరమేశ్వరప్రీతి నొనర్చుచుండుము. ప్రపంచ రాజ్యభోగాదులన్నియు నశ్వరంబని వైరాగ్యము వహింపుము. పరమాత్మ తత్వనిరీక్షణాభ్యాసుండ వయ్యును రాజ్యపరిపాలనమునందు విరక్తివహింపకుము. గోహింస నొనర్చువారల వెదకివెదకి ఖండించి యగ్ని కాహుతి యొసంగుము. నాయనా! ఈధర్మము లన్నియు నీవెఱుంగనివి కావు. బాలుఁడవగుటచే మఱచియుందు వని జ్ఞాపక మొనర్చుచున్నదాన. నేఁ జెప్పినవియుఁ జెప్పక మఱచినవియు యోచించి సనాతనధర్మవిమర్శచేఁ బ్రజలను రక్షించుచుండుము."

వసుం:—ధర్మమూర్తివి సత్యస్వరూపిణివి జగన్మాతవు తల్లీ! నీ వాక్యము లమృతోపమానములై నామనం బానందమయంబొనర్చె. ఇంకను గొన్ని సందేహములు గలవు. నివృత్తి యొనర్పవలయు.

స్వయం:—అగత్యము కానిమ్ము. తెలిసియున్న భగవన్మతమునకు విరుద్ధముగాకున్న సందేహనివృత్తి యొనర్చెద.

వసుం:—భేండాభైరవుఁడను రాక్షసుని నీకుఁ దెలియునా?

స్వయం:—తెలియ కేమి? ఆదురాత్ముఁ డసాధ్యుఁడు. క్రూరుఁడు. మాయావి. మంత్రవేత్త. భైరవపూజాపరుఁడు. వాని పేరన్న దేవేంద్రాదులు భయపడుచుందురు. ఎంత మంది స్త్రీపురుషులను భైరవునకు బలియొసంగి యున్న వాఁడో లెక్కింప నసాధ్యము.

వసుం:—ఆదురాత్ముని సాధించుట కేమయిన నుపాయముగలదేని వివరింపుము.

స్వయం:—యోచించి తపంబునకుఁ బ్రొద్దయినది నేఁబోవలయు నీవు బదరికారణ్యమున కరుగుము. నరనారాయణాశ్రమమున విశదము కాఁగలదు.

వసుం:—అహ్హా! ఆదురాత్మునిసంహరించెద నని ప్రతిజ్ఞఁజేసి యున్నవాఁడను. ఆకార్యము నావలన సాధ్యమగునా?

స్వయం:—అదియును జెప్పుటకు నాకు వ్యవధిలేదు. అనాగతమును వక్కాణింపఁగూడదని భగవన్మతము. విధికృతముగా నేవిధిజరగవలయునో యట్లు జరుగుచుండును. నీప్రయత్నమును మానకుము.

వసుం:—ఈగుహ నిర్గమించుట కేదయినా సరియైన మార్గముగలదా?

స్వయం:—ఆంజనేయాదులును దొల్లి యీగుహానిర్గమ మార్గం బెఱుఁగ లేకుండిరి. నాతపఃప్రభావముచే బయలం జేర్చి

తి నీవు నల్లే కన్నులు మూసికొనుము బయలం జేర్చెద న
నిన పరమసంతోషముతో నామెకును లక్ష్మీనారాయణ
విగ్రహంబులకును బలుమారు నమస్కరించి స్వయంప్ర
భానుమతిచే గన్నులుమోడ్చి నిలువంబడియె. కొంతతడవ
రిగినంతనే యాతపస్విని యనుమతిచేఁ గన్నులు తెఱచున
ప్పటికి దానొక నదీతీరమునం దశ్వత్థవృక్షము చెంత నున్న
ట్టుదోఁచి యాతపస్వినికి నమస్కరించి అవ్వా! నన్ను బద
రికారణ్యమునకుం జనుమని సెలవొసంగితివిగదా ఈగ
హనమున నే నేమార్గముగాఁ బోవలయునో విమర్శింపవ
లయు నవిన "నాయనా!

క. అదిగో చూడుము కదళీ, బదరీతరుషండభరిత సాంద్రవనసం
పద పార్శ్వభాగమార్గము, తరనుసరుఁడవగుచుఁ జను ముదగ్దిశగాఁగన్.

క. అతిదుర్గమభూధరసం, తతిగల దానైన దేవతటినీతీరో
దితపథమునందు వడివడి, ధృతిమాలక జనుము ఘోరమృగనయము గుటన్.

చ. అటఁగల దబ్జభూకృతమహత్తరదివ్యసరోవరంబు త
త్తటతరుశాఖభాసితరుతత్పతగస్ఖలితాంబు బిందుచా
కృటితగుళుధ్వనిశ్రుతవిశుంఠితరమ్యవియచ్చరధ్వని
స్ఫుటతరచంచరీక పిబఫుల్లసరోజమరందగంధమై.

అదియే లోకపాలసరోవరము. ఆపరిసరమే బదరికార
ణ్యము. అటకరిగి బేతాళుఁ డాజ్ఞాపించినరీతి తపం బాచరింపు
ము. నీకుఁ గార్యసిద్ధియగునుగాక యని దీవించి యాతపస్విని
యంతర్హితయయ్యె. వసుంధరున కానందంబు పెచ్చుపెరిఁగి దే
హం బుప్పొంగె. మరలమరల నాతపస్వినివాక్యంబులు దలం
చుచు లక్ష్మీనారాయణ విగ్రహముల ధ్యానించుచు ధన్యుం

డనైతి ననుకొనుచు నుదగ్దిశాభిముఖుండై పోవుచుండ "అ
య్యో! నన్నీదురాత్ముఁ డెటకో గొనిపోవుచున్నాఁడు. ఎవ్వ
రయిన నన్నురక్షింపుఁ" డను నార్తారవం బాకాశమునుండి
విననయ్యె. వసుంధరుం డట్టె యాకాశంబును జూడ నొక రాక్ష
సుం డొక్క మానవు నెత్తికొని పోవుచుండ గని యోహో!
భేండాభైరవుని చారుఁడే యీతని నెత్తికొని పోవుచుండవల
యు ననుకొని మహాకోపముచే నిలునిలు మని యదల్చి ధను
వంది క్రూరనారాచము సంధించి యాకర్ణాంతముగాలాగి విడి
చె. అదియు రివ్వున నేగి యారాక్షసు నఱకాలియందు దూరి
నడుమున బయలు వెడలె. ఆ వేదన కోర్వలేక తా నెత్తికొనిపో
వుచున్న పురుషుని విడిచి మందగమనముతోఁ బోవుచున్న
మఱియొక బాణముచేఁ బెడతలం దాటించె. ఆ దెబ్బచే నతని
జవసత్వములుఁ దగ్గి దబ్బున నేలంబడుచున్న వారిరువురి నిరుక
రంబులంబట్టి నేలఁ బెట్టె రాక్షసునకు స్మృతిదప్పె. ఆ మనుజుఁడు
గడగడ వణఁకుచు నిలులేక గద్గదకంఠముతో గ్రుక్కిళ్లు
మ్రింగుచు "మహాత్మా! నీవెవరో నాపాలిటి యాపద్బాంధ
వుండవు. నీవు లేకున్న యీరాక్షసుఁడు నన్ను దినివేసియుండు
ను. రక్షించితివి నీవు శ్రేయంబుం బొందు" మని పొగడుచుం
డ నంతలో నారాక్షసుఁడు మూర్ఛదేరి పరువెత్త నుపక్రమిం
చె. వసుంధరుఁడు మఱియొక మార్గణముచేఁ బాదమునకువై
చె. ఆతండు వెనుదిరిగి యొకవృక్షశాఖమును విఱుచుకొని గిర
గిరం ద్రిప్పుచు వసుంధరునిపై నుఱికె. రెండమ్ములచే నావృ
క్షశాఖను ఖండించి మఱియొక బాణమున నాతని దక్షిణభుజ
మ్ముద్రుంచి యాతనిపైలంఘించి నేలంబడవైచి వక్షముపయిం

గూర్చుండి ఖడ్గముచే నాదురాత్ముని కంఠం బుత్తరించుటకుఁ బ్రయత్నించె. "మహానుభావా! శరణు! నీవుత్తమక్షత్రియుని వలె నగుపడుచున్నావు. నేను ప్రాణభీతిచే నుడివడుచున్నాను. అపరాధిని. క్షమింపుము. భేండాభైరవునాజ్ఞచే నావిధి నేను నెఱవేర్చుచుంటిని కాపాడు" మని యారాక్షసుఁడు ప్రార్థించె. దయామయుం డగుటచే నమ్మహాత్ముఁ డాతని విడిచి "దురాత్మా! ఇఁక నెన్నటికిట్టి క్రూరకార్యములొనర్పకు మీాతప్పిద మునకుఁ దగుశిక్ష యనుభవించి యున్నవాఁడవు పొమ్మ"నిచం పకాతనివిడిచిపెట్టె. ఆతఁడింతియ చాలు నని చేయిఁబోఁగొట్టు కొని రేఁకుచుఁ బలాయనంబయ్యె. భయపడుచుఁ దన్నునుతిం చుచున్న బ్రహ్మచారిఁగని "అయ్యా! నీవెవ్వర వీతని కెందు లకుఁ జిక్కితివి. నీకథ వివరింపు"మని వసుంధరుం డడిగె. అందు లకు బ్రాహ్మణుఁ డిట్లని చెప్పె. "ఆపద్బాంధవా! నాపేరు శ్రీ పాదశర్మ. మాది కాశీనగరము. సుశీలయను కాంత నన్వేషించు చు వచ్చుచున్నన న్నీదురాత్ముఁ డెత్తికొని పోవుచుండ నీవు రక్షించితి" వని తన కథనంతయు సమగ్రముగా వినుపించె. మరల వారిరువు రీరీతిఁ బ్రసంగించిరి.

వసుం:—అయ్యా! కాశీనగరమున భట్టపాదార్యులయొద్ద తర్కశాస్త్ర మభ్యసించుచుంటివిగదా!

శ్రీపా:—ఔను! నీకెట్లు తెలియును?

వసుం:—యాత్రార్థమై కాశీనగరమునకువచ్చియుంటివి. అపుడు నీతోఁ గొంతకాలము స్నేహితధర్మము నాచరించి యుండి యు గుర్తింపలేకపోయితిని. నీవు శ్రీపాదశర్మనని చెప్పి

నంతనే జ్ఞాపకమునకు వచ్చుచున్నది. భట్టపాదార్యులవారు క్షేమముగానున్నవారా? వారిచెంత నేనును గొంతవిద్యాభ్యాసము చేసియున్నవాఁడను.

శ్రీ:—నిన్ను నేఁజూచినట్టును జిరపరిచితమైనట్టు కంఠధ్వనియును జ్ఞాపకమున్నది. సమయమున కేతెంచి స్నేహితమును సార్థక మొనరించితివి. నీకుఁ బ్రత్యుపకారము చేయఁజాల. అనవరతము నీస్నేహిత మొనర్చెద నీపేరెయ్యది యెఱిఁగింపవలయు.

వసుం:—నన్ను వసుంధరుండని పిలుచుచున్నారు. నీవీ యరణ్యమున నొంటరిగా దిరుగకుము. ఆపాపాత్ములు మరల నీకపకార మొనర్తురు నావెంటనే యుండుము. సమయముచూచి తగుసహాయ మొసఁగి నిన్నుఁ గాశీపురము జేర్చెద.

శ్రీ:—మాసుశీల యగపడువఱకు నేనూరికిఁబోవను. ఇందే ప్రాణములైన విడిచెద. లేకున్న నీవెంటనే యుండెద. మాసుశీల యెందెందైన నున్నదేమో జూడవలయు.

వసుం:—శ్రీపాదా! మీసుశీలను నేను వెదకించి నీకొసంగెద నీవాచింతవిడువుము. ఊరక నావెంటరమ్ము.

శ్రీ:—నీవంతదృఢముగాఁ జెప్పుచున్నావే! ఎందైనఁ జూచి యున్నావా?

వసుం:—ఆవిషయ మడుగకుము. ఇరువది దినములలో సుశీలను నీసన్నిధిఁ జేర్చెద తొందరపడకుము.

శ్రీ:— అట్లయిన మాసుశీల జీవితురాలై యున్నదిగదా!

వసుం:—శ్రీపాదా! నీకుఁ బండితనామధేయమేగాని శుద్ధపా

మరుఁడవై యున్నవాఁడవు. నీ మొదలిగుణమంతయు మారి యున్నట్టున్నది. జ్యోతిశ్శాస్త్రజ్ఞుఁడవు కవీశ్వరుఁడవు గణిత శాస్త్రమెఱింగితివి తర్కమభ్యసించితివి వేదాభ్యాసము నర్చితివి. చూతుము! సుశీల జీవవంతురాలై యున్నదో లేదో సిద్ధాంత మొనర్చుఁడు.

శ్రీ:—నే నీవిద్యల నెఱుంగుదు నని నీ కెట్లు తెలియును?

వసుం:—తెలియకయే వచించితి ననుకొంటివా? నీవును నేనును భట్టపాదార్యులయొద్ద జ్యోతిషకవిత్వముల నభ్యసింపలేదా మఱచితివో

శ్రీ:—ఓహో! నీవేమి కళాభానుఁడవా?

వసుం:—నేను వచ్చిన యనంతరము వచ్చినవాఁడుగదా కళాభానుఁడు. నేను వసుంధరుండనువాఁడను.

శ్రీపా:—కళాభానుఁడుగాక మఱియొకరితో నేను విద్యాభ్యాసంగమొనర్చి యుండలేదే! నీవు క్రొత్తగాఁ జెప్పుచున్నవాఁడవు నాకు స్ఫురింపలేదు.

వసుం:—సుశీలా వియోగ సంతాప ధూమావృతుఁడవైయున్న నీ కీవిషయము జ్ఞాపకముండును. కళాభానుఁ డని కలవరించెద వదియేమి?

శ్రీపా:—ఆహా! ఆవిద్యాచక్రవర్తిని ఆశిలాసరతీమనోహరుని ఆగంభీరసాగరుని ఆశరణ్యపరేణ్యుని ఆసుహృత్పయోజభానుని ఆప్రతాపభానుని ఆమూఢజనాజ్ఞానతమోభానుని ఆపరిపంథిగర్వాంధకారభానుని కళాభానుని స్మరియింపకుందునే? నాప్రాణమిత్రుఁడే, ఆర్యజనాశీర్వచన

పాత్రుఁడే,సుచరిత్రుఁడే,పాపాటవీవీతిహోత్రుఁడే,నీవాతని జూచియుండ లేదు. మిత్రుఁడని యనృతము లాడుచున్నాఁడవు. అమ్మహాత్మునకొక సందేశపత్రిక లభించినది. ఇచ్చి గాఢాలింగనమాచరించి మిత్రత్వము సార్థకపఱచెద. నిను గన్నప్పటినుండియు నమ్మహానుభావుఁడు నాకు జ్ఞాపకము నకువచ్చుచున్నాఁడు. నీధ్వనియును విన్నట్టుజ్ఞాపకమున్నది. మనమిరువుర మేకకాలమందు భట్టపాదార్యులవద్ద విద్యాభ్యాస మొనర్చియు నీవన్నట్టు మోహాంధకార మగ్నుఁడై యున్నవాఁడ. నీకున్న జ్ఞాపకశక్తి యజ్ఞానలతాభేదునికి నీమిత్రభేదునికి నీమూఢగహ్వరానుమోదునికి నీశ్రీపాదునికి లేకున్నది. తండ్రీ! ఈసమయమునందకస్మాత్తుగనీవిచటనుండి యత్యాక్రూరభైరవానుచరుని బారినుండి తప్పించితివి.కృపారసంబు నాపైఁగుప్పించితివి.మిత్రుఁడైననామనమును మెప్పించితివి.ఆనురాత్ముని నొప్పించితివి. నీ కాయురారోగ్యైశ్వర్యపుత్రపౌత్రాభివృద్ధి యగునట్టు లాభగవంతుని బ్రార్థించుచుండెద.

వసుం:—నీవు సుకృతవరోరాశివి. నీపూర్వ పుణ్యావశమున నిన్నానీచుని బారినుండి భగవంతుఁడే తప్పించి యున్నవాఁడు. నిమిత్తమాత్రుఁడైన నన్నీరీతిఁ బొగడఁదగునే? మిత్రుఁడవు సహపాఠివి బ్రాహ్మణుఁడవైననీ వార్తుఁడవై యున్నప్పుడు చంద్రవంశోత్తమక్షత్రియుఁడనై జన్మించియుపేక్ష యొనర్పఁదగునే? కానిమ్ము! కళాభానునికి సందేశలేఖ లభించినదని చెప్పితివే, అందున నేమిపిశేషమున్న

దో రహస్యము గాకుండిన నేఁ జూడఁదగినదైనఁ జూచుట కామోదించుచున్నాఁడ.

శ్రీ:—ప్రాణరక్షకా! నీకెఱింగింపని రహస్యము గలదా? ఇదె పత్రికఁజూడు మని యొసంగె. అతం డాపత్రికవిప్పి మనముననే చదువుకొని తలయూఁచి పత్రికనుమడిచి మరల శ్రీపాదుని చేతికొసంగి నీకీ పత్రికలభించు టెట్లని యడిగె.

శ్రీ:—సుశీల నరయుచు నరణ్యములో నేను దిరుగాడుచుండ నచ్చటికి సుశీలామాతులుండైన విశ్వావసుశర్మ కళాభాను నరయుచు వచ్చి నాకథవిని యీపత్రిక నాకుఁ జూపించె. నీకెట్లు లభ్యమయ్యె నని యడిగితిని. తాను హారిద్వార రాజకొమారుని చిత్రపటముఁ దీసికొని మణిస్యందనమునకుం బోయి ప్రస్తావవశమునఁ గళాభానుని వృత్తాంత మా రాజకన్యకతో వచియించినప్పటినుండియు నా కాంత కళాభానునే వరించి యాతనికిఁ దనసందేశమును వ్రాసియిచ్చినదని చెప్పి నన్నరణ్యములో నుండవలదని బోధించి తాను కళాభాను నరయుచు వెడలిపోయె. నే నాతని నోడంబఱచి కాశీనగరమున కరుగక మరల సుశీల నన్వేషించుచు వచ్చుచుండ దారిలో నీపత్రిక పడియుండె. అదిగాంచి అయ్యో! అతఁడేమైయుండునో యని వగచి పత్రికం జేతఁబట్టికొని వచ్చుచుండ నీదురాత్ముఁ డొక్కపెట్టున వియన్మార్గమునుండి చనుదెంచి నన్నెత్తుకొని పోవుచుండి నీచేఁ బరాభూతుఁడై నన్ను విడచి చనియె. ఇదియే పత్రికా వృత్తాంత మనిన వసుంధరుఁ డిట్లని యోచించె.

ఆ బ్రాహ్మణుఁ డేమయ్యెనో పాపము! భైరవానుచరు లెత్తి కొని పోయియుందురో? క్రూరమృగముల కాహారమయ్యెనో కానిమ్ము. భైరవాశ్రమమునకే పోయియుండిన పట్టి కాప్రకారముగదా బలియిత్తురు. ఇప్పుడా యాశ్రమమున కరుచిసమయ మగుటచే నెట్టిహింసలును జరుగవు. పరమేశ్వరుఁ డున్నవాఁడు. బేతాళునిచే రక్షింపఁబడిన కన్యయే యాశ్రీపాదుని సుశీలయై యుండవలయు. ఆమె కాశీపురమునం దన్నపూర్ణాదేవాలయములో నున్నదని యితనికిఁ జెప్పితినా మరల నాకెఱింగింపకనే యొంటరిగా నచటికిం బోవఁ బ్రయత్నించును. అట్లుపోవునపుడు భైరవానుచరుల కంటఁబడెనా యీతనిపని యంతటితో సరియగును. అందుచే నామర్మ మెఱింగింపక నావెంటనుంచుకొని తగుసహాయ మబ్బినపు డీరహస్య మెఱిఁగించి పంపవలయు ననుకొని కొంచెముసేపు విశ్రమించి స్వయంప్రభోక్త మార్గానుసారియై శ్రీపాదుని వెంటఁగొని చనిచని గొప్పపర్వతము లెక్కుచుఁ గోన దిగుచు ముందు శ్రీపాదుండును వెనుక వసుంధరుండును బోవుచుండి బహుదుర్గమారణ్యములు నిర్గమించుటచే శ్రీపాదుఁ డాయాసమొంది మృగగర్జనలకు భయమంది "వసుంధరా!

చ. సిరిగల డేగపిట్టలును జీకురుపక్షులు గుడ్లగూబలుం
జిలుకలు లేడు లేనుఁగులు సింగములుం కరడుల్ శివంగులుం
గరుడునఁ గూయుచున్నవి విశాలికలై దిగులొందితయ్య యీ
పరపగు కీలికాన నిలఁ బోదము లూనగ లేను మిత్రమా.

ఉ. అమ్మలరీతిఁ బాదములయందున కంటకఘాతమయ్యె నీ
కెమ్మెయిఁ బోయెదో శ్రమ మదెట్టు సహింతువొ జాలుచాలు ని
క్కమ్ము మహాత్ముఁడీవు పటు కాపురుషుండను నేను దుఃఖభా
రమ్మున గ్రుగ్గినాఁడ నను రక్షణఁ జేయఁగఁ బూనుమా త్వరన్."

అని విలపించి యడుగిడలేక యందే కూర్చుండె. వసుంధరుం డాతనిం గాంచి "మిత్రమా! సింహ శరభ వ్యాఘ్ర భల్లూకాద్యనేక భయంకరారవనిబిడీకృతమౌ యరణ్యమునం దెట్లు సహించి సుశీల నన్వేషించుచుంటివి? కంటకపాషాణమయమై నిష్పానీయమై దుష్పథావృతమైన దుర్గములం దెట్లు సంచరించితివి? నాఁడు లేని యాయాసం బీనాఁడు గల్గినదే? సుశీల నన్వేషింప వలయునా వలదా? లెమ్ము. ఈగంగానదిని స్నానమాచరించి కొంతతడ విట విశ్రమించి వెళ్లుద" మని గంగానదియందు స్నానపానాదు లొనర్చి తత్తీర తరుచ్ఛాయలందు విశ్రమించి యుండినపు డా నదీమతల్లిం గాంచి శ్రీపాదుఁడు,

సీ. ఈదేవియేగదా యీశుశిరంబుపైఁ దాండవం బాడుచుఁ దనరుచుండు
నీనదియేగదా హిమవన్నగాగ్రంబు నందుండి భూమిపై నవతరించు
నీస్రవంతియెగదా హితమతిచే శౌరిపాదోద్భవాఖ్యచేఁ బరఁగుచుండు
నీమతల్లియెగదా యెల్లలోకంబులు తనవారిచేతఁ బావనముసేయు
గీ. నార! యీగంగ దివ్యవిహారరంగ
భక్తజనసంగ దుర్ఘోరపాపభంగ
చలబృహద్భంగ కమలాగ్రచరితభృంగ
పొగడఁ దరమౌనె మిత్రమా భువనమునను.

ఈనదియందు స్నానమాచరించిన మాత్రముననే యాప్యాయమానసమై మార్గాయాసమంతయు నంతరించిన దిఁక వెళ్లుదము

వసుం:—రమ్ము నీవు నడువఁజాలవు. నాభుజములపైఁ గూర్చుండుము.

శ్రీ:—వలదు కొంతదూర మరుదెంచెద. ఆవల చూచికొందము.

వసుం:—చాలును రమ్మనియెత్తి తనభుజముపై నెక్కించుకొని మహావేగముగా నడచుచుండె. బహుదూర మరిగినంత నచటి ధూమంబును వేదఘోషయును వినంబడియె. అట్లుపోవుచు నొకయాశ్రమంబు చెంత కరిగి దానింగాంచి శ్రీపాదుఁడు “వసుంధరా!

సీ. అదె! యాజ్యహోమధూమావృతాంగానసంజాతస్ఫులింగాభ్రచాల్యమగుచుఁ
దతయుదాత్తానుదాత్తప్రత్యయోద్గీయవేదమంత్రాభ్యాసనవఘనము:
బగచుస్రుక్స్రువపరిస్తరణేధ్మసంభృత[illegible]దాశసంభరిత మగుచు
నశ్వర్యహోతసభ్యప్రశస్తబ్రహ్మయాగ్నిధ్రమత్విక్ప్రియాత మగుచు
గీ. గీయతాశ్రావయేన్మంత్రహూయనిర్ఘ
రాగమనదీక్షుద్వృద్ధశాకాంతరుషిభి
రంభబిందుప్రపాతుకాగారంభ మగుచు
సవన మొప్పారుచున్న దాశ్రమముఁ గంటె.”

అని మఱియు నేదియో చెప్పుట కుపక్రమించుచుండ “శ్రీపాదా! ఇదియే బదరికారణ్యము. అదియే లోకపాలసరోవరము. ఇందే నేను తపమాచరింపవలయు” ననుచు భుజమునుండి యాతనిడించి సరోవరసమీపమున కిద్దఱుం జనిరి. ఆసరోవరమున కష్టదిక్కులయందు నస్మృతశిలా విరచితంబులగు మంటపంబు లెనిమిది వెలయుచుండె. ఆమంటపములలోఁ బరికింప భార్యాసహితమైన యింద్రాగ్ని యమ నైరుతి వరుణ

వాయు కుబేర యీశాన విగ్రహములఁ బూర్వాదిగా గ్రమంబునఁ బ్రతిష్ఠింపఁబడి యుండె. అదిగాంచి స్వాయంప్రభోక్త లోకపాల సరోవరం బిదియేయని నిశ్చయించి స్నానం బొనర్ప నుద్యుక్తుఁడైయున్న నాకాసార రామణీయత కచ్చెరువందె శ్రీపాదుఁడు,

చ. కుసుమలతాతతుల్ తటినిఁ గొమ్మలఁ గూడియు నీడులాడ వె
క్కసమగు నీటిపక్షులు పికస్వరసుస్వరతన్ ధ్వనింప సం
తసమున నబ్జమాధురిమతెంపునఁ ద్రావియుఁ దేఁటులాడఁగా
నిసుమునఁ గూడి యీసరసి యింపెసలాడెఁగదా వసుంధరా.

అని తత్తటంబుపైఁ జూచుచు నిలువంబడిన వసుంధరుఁడు స్నానోన్ముఖుండై "శ్రీపాదా! యిఁక నే స్నాన మాచరించి తపంబున కుపక్రమించెద. నీవు భయపడకుండుము. ఇందే భూసురులున్నవారు. ఆయాశ్రమమున నుండుము. లేకున్న నీమహోన్నతామృతశిలపై నుండుము. ఒకవేళ నీకేదేని భయము గల్గు విపత్తు తటస్థించెనేని నన్నుఁ బిలువుము నీకు భయము బాపెద. ఈపరిసర కందమూల ఫలములచేఁ దృప్తిఁజెందుచుండుము. రాత్రివేళల నమృతశిలపైననో ఆశ్రమవాసుల చెంతనో విశ్రమింపుము. పలుమారు బిలుచుచు నాతపంబున కంతరాయముఁ గల్పింపకు" మని చెప్పి యాసరోవరంబున స్నానమాచరించుట కుద్యుక్తుండై సోపానమార్గముగా దిగుచుండె. ఆ సరోవర తీరమునుండి "యష్టదిక్పాలక స్నాన యోగ్యంబగు నీసరోవరంబున స్నానం బాచరింపవలదు. సాహసమునఁ జేసితివేని నీకపాయము తటస్థించు"నను వాక్యములు వినంబడియె. ఎవ్వారిట్లు బలుకుచున్నారని వసుంధరుఁడు నలుప్రక్కలంగాం

చి యేమియుం గానక యేవిషయమో యని స్నానోన్ముఖుం డయ్యె. మరల నదేరీతి వినుపించె నదిగాంచి,

వసు:—అయ్యా స్నానమొనర్పఁ బోవుచున్న నన్ను వారించుచున్నావు. నీరూపం బగపడదు. నీవెవరు?

అధి:—నే నీ సరోవరాధిదేవతను.

వసు:—ఎందులకు నన్ను వారించెదవు?

అధి:—దీనిం బ్రవేశించిన నీకపాయము గలుగఁగల దందుచేత వారించుచున్నాను.

వసు:—దేవీ! ఇందు స్నాన మొనరింపవలసిన కార్యమొండుగలదు. అందుల కేమియుపాయముఁ జెప్పెదవు?

అధి:—గంగానదిగలదు. బిందుసరోవరముగలదు. గంగోత్తరిగలదు. వానియందు స్నానమొనరించినఁ గల్గు కార్యసిద్ధి యీసరోవరంబునం గల్గునే?

వసు:—అమ్మా! ఆర్యులేవిధి జెప్పియుందురో యారీతిఁ గార్యసిద్ధి నొందవలయు. అపాయము గల్గునని బెదరి వారి వాక్యోల్లంఘనఁ బొనర్చి కార్యభంగ మొనర్చికొని యపకీర్తి నొందుటకన్న నార్యవాక్యానుసార మొనర్చి యందుచే లభ్యమైన యాపత్తు ననుభవించుట మేలుగాదా? ఇందుఁ బ్రవేశించిన నాకేమి యపాయము తటస్థించును?

అధి:—ఈసరోవరమునఁ బాదంబద్దినమాత్రముననే పర్వతములంబోలు నెనిమిది గరుడపక్షు లరుదెంచి నిన్నెత్తికొనిపోయి తినివేయును.

వసుం:—గరుడపక్షుల బారినుండి తప్పించుకొనిన?

అధి:—ఈసరోవరములో నున్న నలువురు క్రూర రాక్షసులీడ్చి కొని పాతాళమునకుంబోయి నిన్ను దినివేయుదురు.

వసుం:—అష్టదిక్పాలకు లారాక్షసుల నేల శిక్షింపకున్నారు?

అధి:—వా రసాధ్యులు. బ్రహ్మవరానుభూతులు. అందుచే వారలతో మైత్రిఁ గల్పించుకొని సమయమును వేచియున్న వారు.

వసుం:—అంతటి యసాధ్యులైన రాక్షసులుండు నీసరోవరమున వారెట్లు స్త్రీలతో స్నానాదు లాచరింతురు? నీమాటల నేవిశ్వసింపఁజాల. అమ్మహాత్ముల కసాధ్యులైన రాక్షసు లీప్రపంచమందు గలరే? జగములు పుట్టింపను సమయింపను శక్తిగలవారల నిట్లాడఁదగునే? నన్ను భయపెట్టుటకు నిట్లు పలుకుచున్న దానవు. తల్లీ నమస్కరించి వేఁడువాఁడ నన్నాటంకపఱుపకుము. నాకార్యసిద్ధియగునట్లు నీయాశీర్వచనం బొసంగుము.

అధి:—నాయనా! అట్లనకుము. దేవతల కసాధ్యమైన నివాతకవచులను రాక్షసుల నర్జునుఁడు సంహరింపలేదా? దేవతల కసాధ్యులైన రాక్షసులను సూర్యవంశ మహీశులైన ముచికుంద ఖట్వాంగ దశరథులు సంహరింపలేదా? దేవతల కసాధ్యులగుటచే గదా వారలను సంహరించుటకు భగవంతుఁ డనేకావతారము లెత్తవలసివచ్చె. దేవతలైనమాత్రముననే యద్వితీయు లనుకొంటివే? అట్లనక నీయుద్యమము మానుము.

వసుం:—తల్లీ! నాపై ననుగ్రహించి శుభవాక్కులచే నన్నా శీర్వదింపుము. నేను స్నాన మొనరింపక మానను.

అధి:—నీయిష్టము. ఇఁక నేఁజెప్పఁజాల నీకు శుభమగుఁ గాక.

తల్లీ! వందనము. నాకిదియే కావలయు ననుచు ధనస్సు చేతనంది యొక వాఁడియమ్ముఁ దీసి సుదర్శన నామమంత్రం బభిమంత్రించి యష్టదిగ్బంధన సంకల్పంబుగాఁ బ్రయోగించె. అదియును ధనస్సునుండి వెడలి కాలచక్రంబురీతి గిర్రరం దిరుగుచుఁ జిటచిటధ్వనులతో విస్ఫులింగములు రాలుచు నాకాసారంబున కష్టదిశలయందును నొకచోట నున్నదని నిశ్చయించుటకు వలనుపడక ప్రజ్వలించుచుఁ దిరుగుచుండె. దానిం గాంచి శ్రీపాదుఁ డాశ్చర్యమగ్నుఁడై "భళీ! వసుంధరా! దివ్యాస్త్ర కోవిదుండైన నిన్నుఁ బొగడఁదరమే!" యని నుతియించె. అతండు కోదండం బెక్కిడించి యొక్క తరుమూలంబునం దుంచి సరోవరంబునం దిగి పాదప్రక్షాళనం బాచరించుచుండె. అంత భోరుమని శబ్దంబు గలిగె. ప్రళయమారుతంబు వీచె. పక్షవిక్షేపములచేఁ బరిసర వృక్షశాఖలు పెళపెళధ్వనులచే విరుగుచుండ శరవేగంబున నెనిమిది గరుడపక్షు లెనిమిది దిశల నుండియు నేతెంచి సరోవరములోనికిం దిగుట కసాధ్యమై వసుంధర ప్రయుక్త సుదర్శనాస్త్రాగ్ని కోర్వలేక పిండుగట్టి చదల వాడుచుండి వృక్షశాఖలపైఁ గూర్చుండె. వసుంధరుఁడు సరోవరమున స్నానమాచరించుచు నఘమర్షణమంత్రములం జెప్పికొనుచు సంకల్పించుచునుండె. సరోవరములోనుండి గుబగుబమని బుగ్గలెగసె. జలాంతర్గతామృతశిలా సోపానములపై నిలిచియున్న వసుంధరుని రెండుపాదములం బట్టికొని యిరువురు రా

క్షసు లీడ్చిరి. ఆప్రయత్నమున నుంకువాఁ డగుటచే నీటియం
దుఁ గూలఁబడి ధైర్యమును వదలక మహాసాహసమున వామ
పాదమును బట్టియున్న రాక్షసుని చేయి తనబాహువుచాచి యం
దుకొని లేచి నిలువంబడి ధట్టించుచు నాతనిం బయిటికీడ్చి య
శ్లేసోపానములపై ద్రొబ్బి రెండుచేతులంబట్టికొని లోపలనున్న
మఱి యొకపాదముచే నాతనిముఖముపైఁ దన్నె. ఆతాపుచే
బాధజనియించి పాదమును విడిచిపెట్టె. వసుంధరుఁడు సోపాన
ములపైకెక్కి చేతనున్న రాక్షసుని జిరజిరఁ ద్రిప్పి సోపానం
బులపై వైచె. అతం డాదెబ్బచే వేదనం బొందుచుండె. లోప
లనున్న రాక్షసుఁడు బయటి కరుదెంచి యార్చుచు వసుంధరు
నిపై దుముకె. తనపైఁబడుచున్న దనుజునివక్ష మధికత్వరచే ము
ష్టిచేఁ బొడిచె. అతం డాదెబ్బచేనొచ్చియుఁ గాసారతటమునం
దున్న వృక్షశాఖ విఱచుకొని వచ్చునంతలో నటబడియున్న
రాక్షసుఁడు సేదదేరి లేచి పటపట పండ్లుగొఱికి భుజము లప్ప
ళించుచు దక్షిణభుజం బెత్తికొని ముష్టిసారించి వసుంధరుని
వక్షముపైఁ బొడిచె. ఆతాపునకు దేహముగంపించె. కన్నులెఱ్ఱ
వాఱె. హుతవహునకు ఘృతంబిడునట్లు రౌద్రముచేఁ బ్రజ్వ
రిల్లి హుంకరించి పదఘట్టనలచేఁ గాసార సోపానంబు లుఱ్ఱూఁ
తలూఁగుచుండఁగా వడివడి నాతనిపైకి లంఘించి యారాక్ష
సుని నరచేతితోఁ దాటించె. ఆపెట్టుచే నాతనిశిరంబు వ్రయ్య
లై భూమిపయిం బడియె. వృక్షశాఖవిఱచుకొని వచ్చుచున్న
దనుజుఁ డాతనిపాటుఁగాంచి యార్భటించి మండలాకృతిం దిరు
గుచు వృక్షశాఖం ద్రిప్పుచు వసుంధరునిం గొట్టె. అతఁడా
పెట్టు దప్పించుకొని యతిలాఘవముచే నితరు లెఱుఁగవంతటి

లాఘవమున వృక్షమూలమునందున్న తనఖడ్గమునందికొ నుండి సరాన బెటికి నతిచిత్రగతులచే ఖడ్గముం ద్రిప్పుచు నారా క్షసుని కుడిచేయిపై గుటెనిడి వైచె. అదియు ధగద్ధగాయమా నముగా మిఱుమిట్లుగొల్పుచు రివ్వునఁబోయి యాతని భుజ మును ఖండించె. వృక్షశాఖయుక్తమగు నాహస్తము పిడుగు వంటిచప్పుడుతో భూమిపయిం బడియె. ఆదానవుని రౌద్రము నకు మేరయే లేదు. కోపంబు రూపంబైనవడువున వామభుజం బెత్తికొని పిడికిలి సవరించి వచ్చుచుండె. అతం డదిగాంచి యతి లాఘవముచే నాతనిభుజముపై కెగసి పాదముచే శిరముఁ దన్ని కేశపాశంబులం బట్టికొని యటనుండి భూమిపైదూకి యాతని తలవంచి వీపుపై గ్రుద్దె. ఆతనిపైఁబిడుగుపడినట్లయ్యె. ఆ రాక్ష సునికి జవసత్వములు తగ్గె. నోట రక్తము గ్రక్కె. స్మృతిదప్పి యట్టే నిలుచఁబడియుండె. అంత సరోవరములోనుండి మరల కలకలధ్వను లుప్పతిల్లె. ఇదియేమో యని జూచుచుండఁగా నిరువురు క్రూరరాక్షసు లంబరము వగుల నార్చుచు నీటనుండి వెడలివచ్చుచుండిరి. వసుంధరుఁ డతిశీఘ్రమున ధనస్సు కేలనంది యశనిపాతోపమంబులగు పదిబాణము లధికత్వరచే వారిపైఁ బ్రయోగించి నీటనుండి వెడలునంతలోపలనే శిరంబు నెగురఁ గొట్టె. వారిరక్తముచే సరోవరమంతయు నెఱ్ఱవాటి చూడ నస హ్యమైయుండె. ఆకళేబరములు నీటమునుంగక మునుపే వసుం ధరుఁ డందులో దుమికి యీడ్చి పాఱవైచె. స్మృతిదప్పియున్న యొకభుజరాక్షసుఁడు మూర్ఛదేరె వానింగాంచి "రాక్షసాధ మా! నీపైదయగలుగుచున్నది. నిన్ను వధించుటకు నాకిష్టములేకు న్నది. ఈసరోవరంబున నున్న మీవారందఱిం దోడ్కొనిరమ్ము.

వజ్రం గడపి నిష్కంటకం బొనర్చెద. దురాత్ములారా! హుదూరమునుండి ప్రయ ప్రయాసలకోర్చి పుణ్యక్షేత్ర పుణ్యతీర్థ యాత్రలకరుదెంచు పుణ్యాత్ము లీతీర్థములయందు స్నానమొనర్చుటకు మీవలన బాధ. క్షేత్రములలో విగ్రహదర్శన తీర్థప్రసాదముల స్వీకరించుట కర్చకులతో బాధ. మీరు ఘోరరాక్షసులు. వారు మానవరాక్షసులు. కలవారో లేనివారో యని యోచింపక పుణ్యక్షేత్ర గౌరవముతో బహుదూరము నుండి వచ్చియున్న వా రనెడి యభిమానమును వర్జించి తాము పుణ్యక్షేత్రేశ్వరార్చకులై యుండియు యాత్రీకులను బాధించఁగూడదను న్యాయము కడద్రోచి మధువునుఁగన్న పిపీలికాదులవలె బాధించుచుందురు. తాము విధించుకట్నము లిచ్చినగాని దైవదర్శనముఁ జేయింపరు. వారియందున్న రువ్వయో గవ్వయో గుంజుకొని వారు మరల స్వదేశమున కరుగుటకు భిక్షాటన మొనర్ప గుఱిచేయుచుందురు. ఇట్టి దురాత్ములను తిలలంత ఖండములగునట్టు నఱికినను బాపము రానేరదు. దురాత్మా! చావక బ్రదికియున్న మీవారలం దోడ్కొనిగమ్ము పో” మ్మనిన నాతం డేమియుఁ బలుకక తనసోదరులు గతించినందులకు దుఃఖించుచు నతఁడు బాలుఁడై యుండియుఁ బరాక్రమమున సింహకిశోరుఁడై యేమియు నొవ్వక యుండుటఁ జూచి నిరాశవహించి తన చేయిబోయినందులకు లజ్జించుచు నేనుండియు నేమిప్రయోజన మనుకొని పరువెత్తివచ్చి వసుంధరునియెద పైఁ దనకాలితో నొక తన్నుఁ దన్నె. అతాపు నతిలాఘవముగాఁ దప్పించుకొని ఖడ్గం బందుకొని యొక్క విసరుచే నాతనికంఠము తుత్తునియ లొనర్చె

యాకళేబరమును సరోవర తటమునుండి విసరివైచి తాను ధనుఃఖడ్గముల శుద్ధినొందించి కాసారతటంబుననుంచి "తల్లీ! జలాధిదేవతా! నీయాశీర్వచన ప్రభావముచే నాస్నానమున కాటంక మొనర్చువారల బాధలన్నియుఁ గడచియున్నవాఁడ. ఇంకనుజ్ఞ యొసంగుము. సుఖంబున స్నానమొనర్చెద" నని చేతులుజోడించి ప్రార్థించె. ఆతనిపై మందారపుష్పంబులు బడియె. అదిగాంచి దేవి యనుజ్ఞ యొసంగినదని నిశ్చయించి స్నానమొనర్చి సంధ్యావందనాదులం దీర్చి పరిశుభ్రమనముచేఁ దత్పశ్చిమతీరంబునఁ బూర్వాభిముఖముగా దర్భాస్తరణంబు నవరించి పత్రపుటికలచే జలంబు లుంచుకొని భస్మంబుచేఁ దిర్యక్పుండ్రంబు సవరించి భూశుద్ధి యొనర్చి విఘ్న నివారక మంత్రముల నుచ్చరించి నలుదిశలయందు మంత్రోదకంబునుం జల్లి సుదర్శనాస్త్రమును బునస్సంధానము గావించి రక్షోఘ్న హారణ మంత్రములచే నష్టదిగ్బంధనం బాచరించి యవధులు గల్పించి తపంబున కుద్యుక్తుండై భయపడకుండు మని శ్రీపా నచ్చరించి యాదిత్యున కంజలియొనర్చి విఘ్నేశ్వరు ధ్యానించి పూర్వాభిముఖుండై యూర్ధ్వబాహుండై నిజనాసాగ్రనిరీక్షణ మొనర్చుచు నచలభావముచే వసుంధరుఁడు నరనారాయణో ద్దేశముగాఁ దప మాచరించుచుండె. శ్రీపాదుఁడు కందమూల ములచేఁ దృప్తిఁజెందుచు వసుంధరోక్త ప్రకారము వర్తించు చుండె. నాఁడుగడచి మరునాఁ డరుణోదయం బయ్యె.

శా. ఆకాసారతటంబు పూర్వదిశ దివ్యంబైనరారాలపై
వైకారంబగు వాలుజూపులను సుబ్బైయున్న చక్రదోయిపై

వీకఁ జూపిడి కన్బొమల్ గులుక నావృత్తిఁ జెలుల్ గొల్వ న
ప్తోకానందము జెందుచుఁ మరునిరాతుఖాకారముఁ బోలుచుఁ.

ఉ. మోటులు పల్లవింపఁగను ముద్దులు గూర్పమూఁగ ను లౌనన్
గూటువయర్థముల్ దెలుపఁ గుల్కుచుఁ దంబురవట్టి గోటిచే
మీటుచు మంద్రమధ్యనభ మేరువులందు నటింప నంగుళుల్
బాటలు పాడుచుండె నొకపద్మదళాక్షి పికస్వరంబునన్.

క. ఆరోహణావరోహణ, దారుల్ లయమూర్ఛకళల దాటుస్వరముల్
తీరుల్ హాయిన్ గొల్పఁగ, సారసదళనేత్ర యొప్పె సంగీతముచే.

శ్రీపాదుఁ డమృతశిలాసీనుండై యాసంగీతం బాలకించి తదీయానందమునకు మైమఱచి "యౌరా! ఈసునాదం బెందుండి జనుదెంచుచున్నయది. ఇది దేవభూమి యగుటచే నేవిద్యాధరాంగనయో! ఏగంధర్వకామినియో! ఇటసంచరించుచుఁ దన యుల్లాసంబు బయల్పఱచుచున్నయది పోయిచూచి వచ్చెద" నని యమృతశిలావరోహణం బొనర్చి కొంతదూరం బరిగి యాసరోవర పూర్వతటంబునఁ జెంగావిపావడ కుచ్చెళ్లువార ధరియించి సరిగంచుచీనాంబరము వల్లెవాటువైచి ప్రత్యంగంబును దివ్యభూషణములచే నలంకరించి పదమంజీర ఝుళంఝుళ ధ్వనులమందానందంబుఁ గొల్ప గాంధర్వంబుచాలించి జంత్రంబా బండపైనిడి యటునిటు సంచరించుచున్న నొక్కదివ్యాంగనం గాంచి చిత్తంబు భ్రమించి మరల నిదానించి చూచి సుశీలయని నిశ్చయించి శ్రీపాదుఁ డానందాశ్చర్యములు పెనఁగొన మైమఱచి "ప్రాణేశ్వరీ! సుశీలా! నీవియోగ దుస్సహసంతాపముచే భయంకరారణ్యములం దిరిగితిరిగి యిటకరుదెంచి నా పూర్వపుణ్యవశముచే మరల నిన్నుం గాంచితి. ధన్యుండనైతి"

వని పల్కుచు నాకాంతసమీపమున కరుగుచుండ నాకాంత యు నొక్క లతానికుంజముల మాటునకుఁ జని పొదరిండ్ల చాటుననే చేలాంచలము వాయుచలితమై పటపటలాడ మెఱుపుఁ దీఁగెంబోలి వసుంధరుఁడు తపంబాచరించుచున్న కాసార పశ్చిమతటంబున కేతెంచుచుండె. శ్రీపాదుఁడు మైమఱచి "కాంతా! శోకము నీకై బహుబాధపడియున్నవాఁడ. ఇంక నన్నలయింపకు" మనుచుఁ బిలుచుచుఁ బోవుచుండె. ప్రాతస్సంధ్యా సమయంబగుటచే వసుంధరుఁడు సమాధిఁజాలించి స్నానార్థమై సరోవరాభిముఖుఁడై యుండి శ్రీపాదుని యుమ్మలికముఁ గాంచి మరల నిదియేమివెఱ్ఱి "శ్రీపాదా! నీవు కేవలపామరుండవై ధారణాశక్తిలేకున్నవాఁడవే? సర్వవిద్యాగరిష్ఠుండవయ్యు నిష్ప్రయోజకుఁడ"నియె. "వసుంధరా! ఇదే యీపొదరిండ్లచాటున మాసుశీల జనుచున్నది. నన్నుఁగాంచియుఁ బల్కరింపకున్న దదేమంజులధ్వనుల నాలకింపు" మని చేజాపి చూపుచుండ నాసుందరి మేఘంబునుండి బయల్పడు విద్యుల్లతయుంబోలె పొదలచాటునుండి బయల్పడియె. అపుడాకాంత సుశీలగాకుండె. శ్రీపాదునకు సిగ్గై తలవాంచి "వృథాభ్రమజెందితిని. వసుంధరా! క్షమింపు" మనియె. వసుంధరుండట్టె చూచుచుండ నాకాంతయు నొయ్యారముచే వసుంధరుఁడు జూచునట్టుగా,

సీ. కీల్గంటుఁ గీల్కొల్పి కేల్దోయి నిక్కించి గుబ్బల నుబ్బించుఁ గొంతదడవు
అద్దంబు చేఁబట్టి ముద్దుకస్తురిరేఖ కొద్దిగా సవరించుఁ గొంతదడవు
చిటిలనవ్వుఁ గాన్పించి సిగ్గునఁ దలవాంచి గోటిచే నిలఁ ద్రవ్వుఁ గొంతదడవు
మాటాడుమా కీరమా చూడుమా యింతకోపమా యనిపల్కుఁ గొంతదడవు

గీ. బొమలు ముడివైచుఁ బువ్వులపొదలఁ జేరు
తేఁటులను ద్రోలుఁ దనలోన మాటలాడు
నులుకు వలుకును బెళుకును గులుక మొలఁగు
మనవసుంధరుహృదయంబు మరులుగూర్ప.

శితసరోజమును గరమందు ధరించి పోవుచున్న నాకాంత నట్టే నిదానించి చూడఁ దనచే రక్షింపఁబడిన భువనమోహినివలె నగపడుటచే "నాహా! ఈలతాంగి యిటనుండుట కేమి కారణము! ఖేండాభైరవాశ్రమమందున్న దని కపాలభైరవుఁడు చెప్పె. అది యనృతమయియుండునా? లేక వీరసేనుఁ డటకేఁగి ఖేండునకుఁ దెల్పక అయినదికానీ చూతమని విడిచి పుచ్చియుండునా? కానిమ్ము! భువనమోహినియే నిక్కమని యెన్నఁదగల్గని యీసొగసులుగుల్కుచుఁ గన్నవారలు విరాళిజెందునంతటి నటనఁజూపుచు నిటు మెలంగునే!" యని యనుకొనుచున్నంతలో నాకాంత పొదలమాటునకరిగి మరల బయల్పడ నపుడు భువనమోహిని గాకుండె. వసుంధరుఁ డదిగాంచి "శ్రీపాదా! ఈసతిచాతురింగంటివే? తొలుత సుశీలవలె నీకును మరలభువనమోహినివలె నాకును నగపడినది. ఇదియుఁగాక యిప్పుడొక యప్సరాంగనవలె నగపడుచున్నది. తొల్లి యష్టావక్రుఁ డను మునిపుత్రుని బ్రహ్మచర్యంబుఁ బరీక్షించిన నుత్తరదిశాంగనయో, లేక మత్తుపో భంగంబొనర్పఁ జనుదెంచిన మోహినియో యైయుండవలయు. నీవు భ్రమింపకా యమృతశిలాతలంబుపై నుండుము. నేనిదే స్నానం బాచరించి చనుదెంచెద" నని చెప్పి కాసారముచెంతకుం బోవుచున్న నమ్మత్తకాశిని బెళుకుచూపులచేఁ జూచుచు వసుంధరునకు సమీపించె. అతండును వైరాగ్యనిరీక్షణంబులం

జూచి యేవికారముం జెందక సరోవరంబునఁ దిగుచున్న నాతనిం గాంచి మందహాసముచే "రాజకుమారా! సంపూర్ణ యౌవ్వన సుకుమార కోమల తనూవిరాజమానుండవై యున్న వాఁడవు. నూతన బాల్యాధిక యౌవ్వనాంగీపయోధర పరీరంభణానంద తరంగంబులం దేలియాడక సుధాధరీయధరమధుర పంబానక నిస్తులకస్తూరీ పత్రభంగ ముద్రాముద్రిత లక్ష్మీకర వక్షస్థలుండవు గాక దశవిధచుంబన కళామర్మస్థానోపరి నఖక్షత దంతక్షతాది రీతిఁ జర్య లొనర్పక నీరంధ్ర నిబిడీకృత ఘోరారణ్యమున జితేంద్రియుండవై నిరాహారుండవై కాయమును శుష్కింపఁజేసి తపం బొనర్చుచున్న వాఁడ వీ కాయక్లేశమున నీవొందెడి లాభమెయ్యది?"

వసు:—నీవెవరు? ఎందుల కీయరణ్యమున నొంటరివై సంచరించుచున్న దానవు?

కాంత:—పురుషవర్యా! నేనొక రాజకన్యకను మాతలిదండ్రులచే నిశ్చయింపబడిన పురుషులెవ్వరు నాకిష్టపడకుండుటచే వారలకుం దెలియనియక తగినవరు నరయుచుఁ జనుదెంచి యున్న దాన. నాపేరు ప్రత్యంగిర. నాయూరు ప్రాలేయపురము. నాతండ్రి యద్రిభూపుఁడు. నాతల్లి జలరసాదేవి.

వసు:—కానిమ్ము. నీవొనర్చిన యుపన్యాసమున కానందించి యున్న వాఁడఁగాని యది కేవల పామరులయొక్క మతము. పండితుల కీయుపన్యాసములు రుచింపవు. గాన నేను స్నానంబున కరిగెద. కోపగించుకొనకుము.

ప్రత్యం:—ఆర్యా! నావృత్తాంతము తొలుతనే వివరించితిని గదా నాకుఁదగినవరుఁడవు నీవని నిశ్చయించి యున్నాను. కరగ్రహణంబొనర్చి గాంధర్వమార్గం బవలంబింపుము.

వసుం:—అమ్మా! నీవెంత ప్రపంచ భ్రాంతులయం దుయ్యేల లూఁగుచున్న దానవు? తల్లిదండ్రుల విడచి యొంటరిగా గహనాంతర సంచారిణివై యిటు రాఁదగునా? ఇట్టిసాహసం బొనర్చువారిని వరించుటకు నుత్తములు సమ్మతింతురా! ఛీ! తగదు. మరల నీయూరికిం జనుము. మీతలిదండ్రుల సమ్మతిచే నీవు వివాహితవుగమ్ము. ఇట్టి జగజంతవగు నీయుపన్యాస మిఁక నెట్లు పరిణమించుచుండునో నీవే యోచింపుము. నాదారికడ్డము నిల్వకుము. స్నానవేళాతిక్రమణంబగుచున్నది నేఁబోవలయు.

ప్ర:—హృదయేశ్వరా! కఠినమాటలచే నాహృదయ మేటికి నొప్పించెదవు? ఋతుధర్మము యోచింపవలదా? తరువులు వసంత ఋతుకాల మరుదెంచినపుడు పుష్పించును. చిగురించును. ఫలించును. పలువిధములైన పులుఁగులు పల్లవాదులను మెసవి విహారం బొనర్చుచుండును. పుష్పమకరందముం గ్రోలి తుమ్మెదలు ఝుంకృతులు జేయుచుండును. ఇట్టి వసంతఋతు సమయమున హేమంతఋతు ధర్మము లలవడునా? అట్లే దేహమను నుద్యానవనమునకు యౌవనమను వసంతఋతుకాల మిపుడరుదెంచి యున్నది. ఇట్టినీవు వార్ధక్యమను హేమంతఋతు ధర్మము నాచరించుచున్నవాఁడవు. ఇదితగదు. ఏయే ఋతుకాలమున నాయాధర్మమాచరింపవలయు. నీవో జగన్మోహనానంద మంగళాకారుండవు.

నవయౌవన ప్రాదుర్భావ తనూవిలసనుండవు. నాబోఁటిమ దవతుల నొకవేయి మందినైనను దృష్టిఁ జెందించునంతటి శక్తిగలవాఁడవై యుండియు వైరాగ్యవృత్తిచేఁ బ్రపంచానంద మనుభవించు సమయమును నిష్ప్రయోజకంబొనర్చి వృద్ధునివలె వర్తించుచున్నవాఁడవు. ఇట్టియశక్తుఁడవనియును, షండుఁడవనియు నేననుకొనలేదు. తరుణవయస్కయగు నొకయువతి తనకుఁదానె వలచి ప్రార్థించి యొంటరినైయున్నపుడు విడచు పురుషుఁడు గలఁడే? నీశృంగారమునకుఁ దగిన పౌరుష మెందుబోయె? ఛీ!ఛీ!తగదు. నేనవివాహితనగుటచే పరసతినిగాను. క్షత్రియవంశంబునందు జన్మించుటచే నీచస్త్రీనిగాను. సర్వవిద్యా పారంగతురాలనగుటచే మూర్ఖురాలనుగాను. నీప్రయత్నము లేదు. అలభ్యయోగము ఎందులకీవిధ మోచింతువు లెమ్ము రమ్ము. అదే! చంపకసుమ సౌరభానంద పుష్పశయ్యాతలమునకో, రుద్రాక్షభూరుహాశ్రిత ద్రాక్షాలతామంటపముమాటునకో, పుష్పపరాగాకీర్ణ హరిద్రాచూర్ణ శంకాకళంకిత కమలగంధసహిత మలయపవన విహారమనోహర సికతాతలంబునకో, జలచర సంచార జనిత - విపులతర తరంగాందోళిత రాజహంసారవ హృదయంగమ కాసారతీరమునకో రమ్ము. చాలుఁజాలు నీనపుంసకాలాపములు విడుము. గతించిన యౌవనము మరలఁ జనుదెంచునే?

వసు:— స్త్రీలకు లజ్జావతులను నొకపేరుగలదు. నీయందు లజ్జయనునది యణుమాత్రమును గనుపింపదు. సమస్తవిద్యాప్రద్యోతమానురాలనగుటచే మూర్ఖురాలను కాని

నీవన్న దిందులకేనా? నీవిద్య నంతయు బహుసద్వినియోగపఱచుచున్న దానవే? స్త్రీ విద్యనభ్యసించి యిట్లు స్వేచ్ఛగా వర్తించి యావిద్యను దుర్వినియోగపఱచుటకన్నా విద్య నభ్యసింపక కేవల పూర్వాచార పరాయణురాలైను యుండుటచే గీర్తివంతురాలగును. పురుషుడుగాని స్త్రీలైన విద్యనభ్యసించుట జ్ఞానమార్గ మవలంబించుటకే గాని దేహమనియు నుద్యానవనమనియు, వసంతఋతువనియు, యౌవనమనియు నఖండపాండిత్యము చూపుటకొఱకుగాదు. నీవు విద్యావతివైయుండియు మూర్ఖులకన్నను గనిష్ఠదశయందున్న దానవు. దేశకాలములను యోచింపక సమయము గమనింపక యోగారూఢులైన మాబోటివారల మరులుగొల్పి వ్రతభంగము లొనర్చుట మీబోటియయోగ్యతగల స్త్రీలకు సహజగుణము. ఋతుసమయమైనమాత్రముననే పర్వ సంక్రమణ శ్రాద్ధాదులయందు మిథునవృత్తుల నాశ్రయింతురా? స్త్రీలకు స్వాతంత్ర్యము లేదని పెద్దలు చెప్పుచుందురు. నిన్ను నివిచ్చెదనని వాగ్దానమొసర్చినను నీవంటి కాముకపురుషుడే నిన్ను వరించును. అటులవరించిన వాడు నిందాపాత్రుడగును. కాననిపురుషులతోఁ గానని దేశములోఁ గఠినోక్తులు నవమానుషోక్తు లాడినమాత్రముననే నావ్రతతపములు బారద్రోలి పట్టువిడచి యధమపురుషులలోఁ జేరి యనృతాది దోషము లనుభవింతు ననుకొంటివే? ఇంద్రియముల ననుసరింతు ననుకొంటివే? నీవు రాజకన్యక నని చెప్పినమాత్రముననే నమ్మితి ననుకొంటివే? కాదు కాదు. నిక్కముగా రాజకన్యకవనుమాట యట్లుండని

మ్ము. మానవకన్యవే గాదు. నాతపమును భంగపఱచుటకై దేవతలచే నియమింపఁబడిన యప్సరసవో, అష్టావక్రునిఁ బరీక్షించిన యుత్తరదిశాంగనవో, భేండాభైరవప్రయుక్త మాయాశక్తివో యైయుండవలయు. నీసాహస మింకఁ జాలింపుము. నీపేరు ప్రత్యంగిరయని చెప్పితి వప్పుడే సంకోచించితి. ప్రత్యంగిరయనునది మంత్రశాస్త్రమం దొకమాయాశక్తి గదా! ఉండనిమ్ము. దేవతానామములిడుట మనహిందూదేశమున సహజమనుకొందము. తండ్రిపేరు యద్రిభూపుఁడు. తల్లి జలరస. ఊరు ప్రాలేయపురము. ఈమాటల యోచింపఁగా మీతండ్రి హిమవంతుఁడు. మీతల్లి యప్సరసయగు మేనక. మీయూరు హిమవత్తేదారమనుటచే నీవు పార్వతీదేవి యొక్క యపరావతారమని స్పష్టపడుచున్నది. తల్లీ నీవే నాతపోభంగ మొనర్పవలెనన్న నాయత్నమున్నదే. కల్యాణీ!

యనిపల్కుచు నాకాంతం జూడఁజూడ మేఘశ్యామల శరీరమును, లలాటమునఁ జంద్రరేఖయు, డమరుక త్రిశూలములు గలకరములు వెలయ నొక్కసింహంబుపైనెక్కి మందస్మిత కటాక్షవీక్షణములచే వసుంధరుం దిలకించి, "వత్సా! నీవు భద్రబుద్ధివి. నేను ప్రత్యంగిరానామక బ్రహ్మాస్త్రమును. భేండాభైరవ ప్రయుక్తనై నిన్ను సంహరించుటకు వచ్చి నీచే విధింపఁబడిన సుదర్శనాస్త్రధాటికి నోర్చి నిచెంతఁజేరుటకు శక్తిచాలక మాయారూపమువహించి తపోభంగ మొనర్చియైనం బోవలయు ననుకొని యిట్లొనర్చితి. నీవు సామాన్యపురుషుఁడవుకావు. నాపయి నాగ్రహము వహిం

పకుము. నీకు శుభమగుఁ గాక” యని దీవించి నామాయాశ క్తి యంతర్ధానంబయ్యె. వసుంధరుండును స్నానమాచరించి నిత్యకృత్యము లొనరించి మరలఁ దపం బొనరించుచుండె. ఇట్లు మూఁడుదినంబులయ్యె. నాల్గవ దినమునం దుదయమున నిత్యకృత్యములుదీర్చి శ్రీపాదుంజేరి “బ్రాహ్మణోత్తమా! నాతపస్సంకల్పత్రిరాత్రములు కడచినవి. నాయిష్టదైవములు సాక్షాత్కరింపరైరి. ఇఁక నాసంకల్పంబు సార్థకపఱుపవలయు. నాశరీరము నగ్నికాహారంబొసంగెద. నీవీయాశ్రమవాసులచెంతనుండి సమయమువేచి కాశీనగరంబున కరుగుము. అందన్నపూర్ణాదేవాలయంబున మా సుశీల గలదు. అయ్యెడ కరుగుము. నాపై దయయుంచుము. చితిఁజేర్చుకొనవలయు ననుజ్ఞ యిమ్ము.”

శ్రీ:—అయ్యో! వసుంధరా! ఇదియేమిసంకల్పము? ఇంతశీఘ్రమున దేవతలు ప్రత్యక్షంబగుదురే? నరనారాయణులంత సులభసాధ్యులే? త్వరపడనేల? ఇంకనొకటిరెండుదినములు తాళినంత తపస్సిద్ధిగాదే? సాక్షాత్ శ్రీమన్నారాయణాపరావతారంబగు నరనారాయణమూర్తులు దయావిహీనులౌదురే?

వసుం:—మిత్రమా! నీకుఁదెలియదు. నాప్రయత్న మతిశీఘ్ర తపస్సిద్ధిగలకార్యము. ఆవల నయిననుఁ గాకున్నను సరియే. అటుకాదు. నేఁజెప్పినట్లు జరిగియే తీరవలయు. మా సుశీలయున్న యునికిఁ దెల్పియున్నాను. ఈయాశ్రమవాసుల సాహాయ్యముచే నేఁజెప్పినట్లొనర్పుము. నాయుద్యమమున కంతరాయములు గల్పింపకుము.

శ్రీ:—ప్రాణరక్షకా! నీకన్న నా కాసుశీల యెక్కువ యనుకొంటివే? సుశీలకు నేనుగాకున్న మఱియొక్కభర్తయౌను. నీవంటిప్రాణమిత్రుఁడు లభ్యమగునే? నిక్కముగా నేనిన్ను విడువఁజాల నీవేరీతి నొనరింతువో నేనును హుతవహున కాహారంబయ్యెద నన్నాటంకపఱుపకుము,

వసుం:—శ్రీపాదా! శుద్ధపామరుఁడవైతివే! బ్రహ్మమూర్తిచే సకలశాస్త్రవేదివై మూర్ఖముబట్టిన నేనేమని వచింతు?

శ్రీపా:—నన్నేమి కృతఘ్నుఁడ ననుకొంటివే? పరమ తేజస్తపోవిద్యాగరిష్ఠుండగు ప్రాణమిత్రుఁడగు నిన్నుఁగోల్పోయి నేనెట్లు శరీరమును భూమిపై నిలుపుకొనియుందును? నీకన్న నాకిష్టులగువారలు గలరే? నీప్రయత్నమునకు నే నాటంకపఱుపను. నాయత్నమునకు నీయాటంక మక్కఱలేదు. అమ్మహాత్ములైన నరనారాయణమూర్తులకు దయగలిగెనేని మనమిరువురము సుఖంబుననే యుందుము. విధి యావిధి జెప్పలేదు. మనకిరువురి కొకేరీతి నంతముగలుగునట్లున్నది. అంగలకు యోచింపనేల?

వసుం:—శ్రీపాదా! నేను నీకు మిత్రుఁడగుట నిక్కువమే గదా?

శ్రీపా:—నిక్కము! నిశ్చయము! నిస్సంశయము! ఒకమారు గాదు వేయిమార్లు.

వసుం:—అట్లయిన నాకొకవరము దయచేయువలయు.

శ్రీపా:—ఈ విషయముతప్ప మఱియెయ్యదియైన నొసంగెద నీకాటంక మేమిగలదు?

వసుం:—నన్నుఁడఁబాయని ప్రేమానుబంధముచే నావలె నగ్ని ప్రవేశ మొనరించుటకు సిద్ధుఁడవై యున్నాఁడవు కానిమ్ము. తొలుత నే నగ్నిప్రవేశ మొనర్చెద. అవల నీ యిష్టమెట్లో యట్లు వర్తింపవలయు. నాయెదుట నీవీఘోరకృత్య మొనర్పఁగూడదు. నీశరీరవియోగము నేఁజూచి సహింపఁజాలను. ఇంతమాత్రము దయయుంచుము.

శ్రీపా:—ప్రాణరక్షకా! ధురంధరుఁడవైన నీశరీరవియోగమును నేఁగాంచి సహించునంతటి కఠినహృదయుండనే? మనమిరువుర మొకేతూరి యొకరిచేయి నొకరుబట్టికొని భగవంతుని బ్రార్థించుచు నగ్నికాహారమయ్యెదము. నేనపుడే చెప్పలేదా! ఈ విషయము తప్పయని.

వసుం:—అయ్యో! ఇంకేమి యొనర్పనగును? సుశీలా విషయమప్పుడే నీకుఁదెలియఁజేసి నిచ్చటినుండియే కాశీనగరమునకంపించియున్న నాకీప్రాణగొడ్డము లేకుండుఁ గదా? మించినది. అన్ని కార్యములు మునువెనుకలరయక యొనర్చుచుఁ జిక్కులఁబడుచున్నవాఁడ కానిమ్ము. నిన్నెందులకాటంక పఱుపవలయు. నీయిష్టము వచ్చినట్లొనర్పుము.

అని సమిధలం బ్రోదిచేసి చితిసమకూర్చి ఘర్షణశిలచే ననలంబు సంధించి యాకుదొప్పలయుందున్న జలము నాచితిపైఁ బ్రోక్షించి యనలం బాచితికిం దగిలించిన ధగద్ధగాయమానమై ప్రజ్వలించుచుండె. వసుంధరుండు నిర్మలచిత్తముచేఁ జేతులు జోడించుకొని "హవ్యవాహనా! సమస్తప్రాణికోటికి నాధారభూతుండవు. జఠరాగ్నిస్వరూపుఁడవు. త్రయస్త్రింశత్కోటి

దేవతామూర్తులకొసంగు హవ్యములనన్నియు నేకొదువయు లేక నీయం దర్పితమైయుండినను వారివారి భాగములు వారి వారికొసంగు నిరాశాపరుఁడవు. సత్యవాదివి. నాలుగుశృంగములు, మూఁడుపాదములు, రెండుశిరములు, నేడుహస్తములుగల తేజోమూర్తివై తోమరమును, శక్తియును, ఘృతపాత్రమును స్రుక్స్రువములు ధరియించి మేషవాహనంబుపై నెక్కి వామభాగమున స్వాహాదేవి యొప్పారుచుండ నాకుఁ బ్రసన్నుఁడవు గమ్ము.

శ్లో. నమస్తే గార్హపత్యాయ నమస్తే దక్షిణాగ్నయే,
నమ ఆహవనీయాయ మహావేద్యై నమోనమః."

అని ప్రార్థించుచుఁ బ్రథమ ప్రదక్షిణ నమస్కారంబొనర్చి, మరల నొకచో నిల్చి "వైశ్వానరా! పరోపకార మొనర్చినందుల కొక దుర్మార్గునిచే బద్ధుండైన నామిత్రుని బంధవిముక్తి నాచరించుటకై నిన్నర్థించుచున్నవాఁడ. నాతపోదేవతలగు నరనారాయణమూర్తులిదివఱకరుదెంచి నన్ను కటాక్షింపరైరి. నాసంకల్పప్రకారము మూఁడుదినములతిక్రమించె. ఇది నాల్గవదినము. ఇప్పుడైన నమ్మహాత్ములరుదెంచి నాకోరిన వరములొసంగిరేని సంతసించెద. లేకున్న నిదే నాశరీరమును నరనారాయణప్రీతిగా నీయందుఁ బడవైచెద. నీవును వారలు నెవరిభాగములు వారు గైకొని తృప్తిఁజెందుఁడు.

శ్లో. కాండద్వయోపాస్యాయ కర్మబ్రహ్మస్వరూపిణే,
స్వర్గాపవర్గరూపాయ యజ్ఞేశాయ నమోనమః."

అని ప్రార్థించుచు ద్వితీయప్రదక్షిణ నమస్కారం బాచరించి మరల నొకచో నిలువంబడి, "అగ్నిభట్టారకా! పరమ

పుణ్యాత్ముఁడైన ఈశ్రీపాదుఁడు నాముఖ్యమిత్రుఁడు. ఇతఁడు నావియోగమును సహింపక తనశరీరమును నీయందు బడ వైవ నుద్యుక్తుఁడై యున్నవాఁడు. నేనెంతవలదన్నను బ్రాణములపై నాశవదలి నిశ్చలచిత్తుఁడై పరమసంతోషముచే నెప్పు డెప్పుడని యెదురుచూచుచున్నాఁడు. ఇమ్మహాత్ముఁడు బ్రాహ్మణబ్రహ్మచారి. సత్యవంతుఁడు. కావున నితనిశరీరమును నీవుదహింపక సుఖముగా నాతనిరక్షింపుము.

వీతిహోత్రా! నేను పరోపకారార్థమై నిశ్చయమనంబుచే నాశరీరమును నీయందు బడవైవ నుద్యుక్తుఁడనైనది నిజమేని, భగవంతుఁడు ప్రపంచ మధర్మభూయిష్ఠమైనప్పు డవతరించి ధర్మపరిపాలనం బొనర్చుట నిక్కమేని, సత్యదయాశుభగుణంబులు గల మహనీయుఁ డవ్యయానందభద్రపదవి నొంది శాశ్వతసుఖం బనుభవించుట నిక్కమేని, నామిత్రుఁడైన శ్రీపాదుని శరీరమును భస్మం బొనరింపక సుఖముగా నతనిరక్షింపుము.

హవ్యవాహా! నాటకపుత్రవియోగ సంతాపముచే నిరంతమలఁ బడుచున్న మాతల్లిదండ్రుల రక్షింపుము. వారికి మరల నొకపుత్రునొసంగి పున్నామనరకమునుండి తరింపఁజేయుము. ప్రపంచోపద్రవకరుఁడైన భేండాభైరవుని సంహరించి యాతనిగణంబుల ధ్వంసంబుగావించి ప్రజలకు హాయిగొల్పుము. పరోపకారపారీణుఁడైన బేతాళుని బంధవిముక్తునింగావింపుము.

శ్లో. 'యజ్ఞేశాచ్యుత గోవింద మాధవానంత కేశవా,
కృష్ణవిష్ణుహృషీకేశ వాసుదేవ నమోస్తుతే.'

అని ప్రార్థించుచు మూఁడవప్రదక్షిణనమస్కారము లొనర్చుచుండ, శ్రీపాదుఁడు మహాభక్తిచేఁ గరపుటములు నిటలతటంబునందు జేర్చి యజ్ఞేశ్వరునకు వలగొని, "జాతవేదా! పరోపకారార్థమై ప్రాణములపై నాశవదలి యీ వసుంధరుఁడు తనశరీరమును నరనారాయణప్రీతిగా నీయందుఁ బడవేయుచున్నాఁడు. ఇదే నాప్రార్థన యాలకింపుము. నీవు కరుణామూర్తివి. నిర్నిమిత్తమీతనిప్రాణంబులు గొనుట సర్వజగద్రక్షకులగు మీకు ధర్మము గాదని నేఁజెప్పఁదగను. మాతల్లి పతివ్రతయై మాతండ్రి సత్యవంతుఁడైనది నిజమేని, నే ననవరత మగ్నికార్య మొనరించుచుండి భక్తుఁడైనది నిజమేని, యాస్తికులు వాదించునట్లు భగవంతుఁడనువాఁ డొకఁడుండి యాయన యాజ్ఞచే నీప్రపంచము సృష్టిస్థితిలయములగుచుండుట నిజమేని, వేదములు శాస్త్రములు పంచభూతములు బ్రహ్మాండము శ్రీమదాదినారాయణపరమాత్మ విరాట్స్వరూపంబగుట నిశ్చయమేని, అధర్మబాహుళ్యమై బహుజనసంతాపావృతమైన యీప్రపంచమునందు ధర్మస్థాపనమై పునరుద్ధారణమగుట నిజమేని యీవసుంధరుని తపోదైవతములు ప్రపన్నులై యాతనికోర్కె లొసంగుదురుగాక! ఇతనిశరీర మగ్నియందుఁ బడవైచినను నపాయముండక నూతన తేజోవిభవాతిశయుండై నీవలన వెలువడుఁగాక! ఈతనికిఁ బ్రాణాపాయము లేకుండుఁగాక!" యని ప్రార్థించి వసుంధరునిప్రక్కన నిలువంబడియె. వారిరువురు రాచితి కానుకొని యున్న శిలపై నెక్కి యచంచలమనస్కులై మరల నమస్కరించి వారిరువురు,

మత్తేభపాదం:—శ్రీ:—"నరనారాయణులార మీ చరణకంజంబుల్ మదిన్ గొల్చెదన్"

అని నమస్కరించి కన్నులు మూసికొని చేతులు జోడించుకొని కుప్పించి యా యగ్నికుండమునందు నుఱికిరి. చితాగ్నియందు వారిరువురు పడుటకుమునుపే యాకాశముననే నిరువురు మహర్షులు చనుదెంచి వారిరువురను జెరియొకరు దబ్బికొని యగ్నియందు బడనివ్వక చితాపరి పరిశుద్ధభూమిపై డించిరి. అదిగని వసుంధర శ్రీపాదులు కన్నులు దెఱచిచూచి నిర్విణ్ణులై యేమియుఁ దోఁపకుండి మరల ప్రజ్ఞావంతులై యామునీంద్రులకుఁ బ్రదక్షిణ నమస్కారంబు లొనర్చి లేవకున్న తమ బాహువులచే నాయిరువురి నెత్తి నిలువం బెట్టిరి. అపుడు నారాయణమహర్షి వసుంధరుం గాంచి "నాయనా! నీసాహసమునకును నీమనశ్శుద్ధికిని మెచ్చియున్నవారము. నీ వెయ్యది గోరి మమ్ముఁ జేరితివో నీతలంపేదో యెఱింగింపుము. నీచే నుపాసింపఁ బడుచున్న నరనారాయణఋషుల మరుదెంచి యున్నవార" మనిన వసుంధరుఁ డత్యంత సంతోషముచే మైమఱచి యానందబాష్పంబులు వెల్లిగురియ మరలమరల నమస్కరించుచు గద్గదకంఠముచే,

మ. "వరదుల్ పూర్ణతపోనిధుల్ శుభులు విద్వద్వర్యు లార్యుల్ గుణా
భరణుల్ శుద్ధులు శుభ్రు లిద్ధచరితుల్ బాలార్కతేజుల్ సదా
కరుణాసాగరు లప్రమేయులు జగత్కల్యాణసంధాయులౌ
నరనారాయణులార! మీ చరణకంజంబుల్ మదిన్ గొల్చెదన్.

మ. పరమంబైన విరాట్స్వరూపమున మున్ బాలించి విశ్వంబు న
ధ్వరవిధ్వంసకుఁడౌ సహస్రకవచధ్వంసంబుఁ గావింప ని

త్రైలింగుల్ మూర్తులు జెంది వర్ధిలితి రుద్దీప్తాగ్ని తేజస్కులౌ
నరనారాయణులార! మీ చరణకంజంబుల్ మదిన్ గొల్చెదన్.

మ. నరహింసాధ్యుఁ డనార్యుఁ డుగ్రుఁ డలపిన్ధ్వగ్రావగంభీరదు
ర్ధరకాయుండగు భేండభైరవు వధార్థంబై మిముఁ గోరితి
త్రైలింగుల్ వాని వధించుటెట్లో కృపచేఁ దెల్పందగున్ వేగ శ్రీ
నరనారాయణులార! మీ చరణకంజంబుల్ మదిన్ గొల్చెదన్.

ఏమహానియు లనవరతం బీభరతఖండంబును రక్షించుచుందురో, యేతపోధనులు ద్వాపరంబునఁ గృష్ణార్జునులై జనియించి యఖిల భూభారహరణంబు గావించిరో, యేమనోహరమూర్తులు నాహృదయ కుహరంబు వసించియుందురో, యేజగద్రక్షకులు కించిద్ఙ్ఞులైన నన్ననుగ్రహించి వరదానంబొసంగఁ బ్రత్యక్షంబై నాయెదుట నిలిచియున్నవారో యట్టి శ్రీనరనారాయణమహాత్ములకీ వసుంధరుఁడు నమస్కరించుచున్నాఁ" డని మరల సాష్టాంగనమస్కారం బొనర్చి లేచి నిలిచిన మాత్రముననే యాజానులంబితంబులగు తమ బాహువులచే వసుంధరుని గాఢాలింగనంబు గావించి శిరంబు మూర్కొనుచు నున్నవారలం గాంచి "దేవదేవులారా! పరమపునీతములై పంచోపనిషన్మయంబులైన మీశరీరస్పర్శమైనమాత్రముననే ప్రజ్ఞాప్రభావ ప్రతాపములధికంబులై యున్నట్లు దోఁచుచున్నది. నూతనంబుగ నొక యఖండశక్తి నాయందుఁ బ్రవేశించి యీబ్రహ్మాండంబంతయు నాపిడికిలిలోనికిఁ జాలదను గర్వంబు వొడముచున్నది. నేను మీ ప్రియశిష్యుండ. మీరు నాకు గురుమూర్తులైయున్నవారు భేండాభైరవుండను దురాత్ముఁ డసాధ్యబలుఁడు, మంత్రప్రభావపరుఁడు, నరహింసాధికారియై జగత్కంటకుఁ డగుటచే నాతని

వధియించి నిష్కంటకం బొనర్చెద నని ప్రతిజ్ఞ జేసియున్నవాఁడ. జగత్కల్యాణసంధాయకులైన మీరేది చెప్పిన నయ్యది యాచరించెద. జగదంతర్బహిర్మధ్యసంగతులగుటచే నామనోభీష్టములు మీ కెఱింగించుట చర్వితచర్వణంబుగాదే! కటాక్షింపుఁ” డనిన, “వత్సా! నీవు తొలినుండి మహర్షుల యాశ్రమముననే వర్ధిల్లి, వారివలననే సర్వవిద్యాపారంగతుఁడవైతివి. కలాప గ్రామంబునందున మూలకరాజర్షియొద్ద ధనుర్విద్య నభ్యసించితివి. ఆనందవనమున భట్టపాదార్యులయొద్ద కవిత్వ జ్యోతిష తత్వముల నెఱింగితివి. గంగాద్వారమున కాళీభక్తునియొద్ద మంత్రశాస్త్రంబభ్యసించితివి. స్వయంప్రభాతపస్వినివలన రాజనీతిఁ దెలిసికొంటివి. ఇప్పుడద్భుతతత్త్వశక్తిచే మమ్మ్మం గెలిచితివి. ఇట్టి నీ కెయ్యది యసాధ్యముగాదు. వినుము. భేండాభైరవుని ప్రతాప ప్రభావములంతయు వీరసేనునిచే గుహామధ్యంబునవిని యున్నవాఁడవు. అతఁడు సామాన్యుఁడు గాఁడు. ఎంత ప్రయాసపడి మేము సహస్రకవచుని వధించితిమో యంతటి ప్రయత్న ప్రయాసలుపడి భేండాభైరవుని సంహరింపవలయు. ఇదే నీకక్షయశరధులొసంగి యున్నవారము. ఎపుడు మమ్ము ధ్యానింతువో యపుడీశరధులు నీసమీపమునందుండు. సర్వాస్త్రశస్త్రములు ప్రబలతరమంత్ర ప్రయోగము లెడతెగక గుప్పించుచుండవలయు నేమఱకుము. ఇంకొకరహస్య మెఱింగించెద. విధి లేనప్పుడాయస్త్రమును బ్రయోగింపుము. నిర్నిమిత్తముగా బ్రయోగించితివేని జగత్సంహారం బొనర్చు”నని చేరఁదీసి యాతని చెవిలో నేదియో యుపదేశ మొనరించి “యవియన్నియుఁ బ్రయోగాస్త్రములే. అందులో నెనిమిదవయస్త్ర మప్పు డాపత్సమయము

నం దుపయోగించుము. వానిని విధిక్రమముగాఁ బ్రయోగోపసం
హారములయం దంగన్యాస కరన్యాసములను లోమవిలోమము
గా వినియోగించుచుండుము. ఆయెనిమిదవయస్త్రమే యష్ట
ముఖ గండభేరుండ జ్వాలా నారసింహము. అదియే తుదగలది.
ప్రబలముగ ముఖాముఖియుం దాతనితో యుద్ధమొనర్చునపుడు
నీప్రతాప ప్రభావము లన్నియు నడుగంటి నికృష్టమైన సమయ
మం దాపిసినముగా ఖండింపుము. ఇంతపైన నీమేధాశక్తివంత
యు వినియోగింపు"మని చెప్పుచుండ గుఱ్ఱములయొక్క హేషా
రవములును గాలిచప్పుడులును వినవచ్చె. అట్లుచూచుచుండ
రెండుగుఱ్ఱములను శిష్యులచేఁ బట్టించుకొని వామదేవమహర్షి
చనుదెంచుచుండె. అదిగాంచి "వసుంధరా! వామదేవమహర్షి
యరుదెంచుచున్నవాఁడు. ప్రత్యుత్థానాదులొనర్పు" మనినంత
నే యామహర్షి కెదురేగి సాష్టాంగదండప్రణామములొనర్చి
చేతులు జోడించుకొని నిలువంబడి "మునీంద్రా! నేను ధన్యా
త్ముఁడనైతి గృతకృత్యుండనైతి" నని స్తోత్రమొనర్ప నుపక్ర
మించినంతనే "నాయనా! నినుమిత్త మరుదెంచితిని. దుష్టనిగ్రహ
మహాశక్తిగలవాఁడవై శిష్టులరక్షింతువుగాక. ఆదిమునుల యను
గ్రహమునకుఁ బాత్రుఁడవైన నీకెయ్యదియు కొదవగల్గదు. ఇదే
నా చెంత నాలుగు వారువము లనాదిగా జరాయుజంబులు లే
కున్నవి. అందు రెండువారువములు నీకొఱకై తెచ్చియున్నాను.
వీనికి విశుద్ధమనశ్శక్తిగలదు. ఎవ్వరిచెంత నీమహాశ్వరత్నంబు లుం
డునో యాతని కైశ్వర్యము తరగక నిలిచియుండు. నీవు జగ
దుపకారార్థమై బహుబాధలనొంది తపంబాచరించిన ధృతిమం
తుఁడవు. వీనిని నీకొసంగితిని గైకొనుము. ఇందులకు నీవేయర్హుఁ

డవు. తొల్లి శిలుఁడను రాజు నావలన నీగుఱ్ఱముల మరల నిచ్చెద నని గైకొని జయమొంది గుఱ్ఱముల మరల నాకొసంగక నన్ను గారాగృహమున నుంచుట కుపక్రమించుటచే ఘుంకారమాత్రమున నాతని దగ్ధమొనర్చితిని. ఆతనిపుత్రుని స్తంభనం బొనర్చితిని గాని నీవు మరల నీ వాహనంబుల నాకొసంగఁ బనిలేదు. భేండాభైరవ సంహారోపాయములన్నియు నీవెఱింగిననే. మరలఁ జెప్ప నిష్ప్రయోజనము. అయినను నీవు భగీరథప్రయత్నము జేయవలయు. ఆతని వధానంతర మొకసిద్ధపురుషుఁ డిమ్మహాత్ముల ప్రేరణచే నీచెంత కరుదెంచి నీకింకను గొన్ని రహస్యములు తెలియఁజేయును. నీప్రతిజ్ఞావధి యింక మూఁడు దినములే యున్నది. ఈహయంబులం గైకొని జను" మనుచున్నంతనే శ్రీపాదుఁ డామహర్షుల ముగ్గురికి నమస్కారములొనర్చి,

శ్లో. "అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ"

అని కరములు ముకుళించి "మహామునులారా! ఈ మహాపురుషుఁడైన వసుంధరుని మిత్రత్వముచే నలభ్యయోగముగా మిమ్ము దర్శించితి. నాకర్మబంధములు తొలఁగె. నాపాపచయములు పలాయనమయ్యె. నాతపంబు ఫలియించె. నాజన్మము కడతేరె. ధన్యుండనైతి" నని పొగడుచున్న నాతనిం గాంచి, "శ్రీపాదా! నీవు మహోత్తమపురుషుఁడవు. ఈవసుంధరుం డగ్నిప్రవేశ మొనరించెద నన్నప్పుడు నీవు పడిన సంతాపమున కాచెంతనే యీతనియనురక్తిని బరీక్షించుచున్న మాకేజాలిగల్గె. మిత్రత్వమును సార్థక మొందించితివి. ఇంతటి దయామయుఁడ వగుటచేతనే నీకీమహాపురుషుని మిత్రత్వము తొలినుండి సమకూడినది. పుణ్యపురుషుండ వగుటచే మాదర్శనభాగ్యము లభించినది.

ఇప్పటినుండియు నిరువది నాలుగు తరములవఱకు నీవంశం బఖం
డంబుగా వృద్ధియై యావల నశించు. ఇరువదిమూఁడవపురుషుఁ
డు శ్రీహీరుఁడనియు నాతనిపుత్రుఁడై నీవలన నిరువది నాల్గవ
పురుషుఁడైన శ్రీహర్షుఁడు చింతామణీ మహామంత్రానుష్ఠాన
సంభవాఖండ కవిత్వప్రభావయుతుఁడై జగదుపకారార్థము
నైషధంబను మహాకావ్యము రచియించి నిస్సంతానుండై పర
మపదముం జెందును. నీవు వాక్యవైదికవృత్తులయం దఖండవేది
వగుటచే నీవసుంధరుని చేత నమాత్యశస్త్రము ధరించి యుందు
వు. నీవంటి మేధాశాలి యింకెవ్వరు నుండరు? ఈవసుంధరున
కుఁ దగుమంత్రివి నీవేయని దృఢముగాఁ జెప్పుచున్నాము. నా
యనా! సిద్ధప్రతిజ్ఞుఁడవై సత్యవాక్యపరిపాలనంబొనర్పుము. నీకా
యురారోగ్యైశ్వర్య సామ్రాజ్య పుత్ర పౌత్రాభివృద్ధి యగును
గాక" యని దీవించి యామువ్వురు మహర్షు లంతర్ధాన మొందిరి.
ప్రతిజ్ఞా పరిపాలనోద్దేశముచే వసుంధర శ్రీపాదు లమ్మహర్షు లం
తర్హితులైనదిశకు నమస్కరించుచు నాహయంబులపైఁ గూర్చుం
డి పూర్వదిశాభిముఖులై వెడలిపోయిరి.

విమర్శాప్రకరణము. ౭.

గంగానది యీమహానది శ్రీహరి త్రివిక్రమావతార
కాలమున విశ్వరూపముచే నభోమండలము నాక్రమించెడి
పాదవిజృంభణమున నగ్రాఘాతము బ్రహ్మాండావధిఁ బగుల్చు
టచే తదూర్ధ్వబ్రహ్మాండస్థిత మహాసముద్రాంతర జలము చిన్న
రంధ్రమునమార్గముగా శ్రీహరిపాదంబుగా దనుపుచు జనున
జారి బ్రహ్మనివాసమగు సత్యలోకమధ్యభాగమునఁ బడి

నాలుగుపాయలై నాలుగుదిశలకును నాలుగుభాగములయ్యె నొకభాగము బ్రహ్మపట్టణపు నుత్తరమహాద్వారమునుండి వెడలి వియన్మార్గముగాఁ జనుదెంచి భద్రానదీ యనుపేరుచే కుముదపర్వతమునఁ బడి నీలశ్వేతాదిపర్వతాగ్రములపైఁ బ్రవహించుచు శృంగనగరమను పట్టణప్రాంత్యమున భూమియందు బడి యుత్తరకురుభూముల (అమెరికా) లో నుత్తరముగా బ్రవహించుచు నుత్తరలవణసముద్రమునఁ బ్రవేశించు. మఱియొకశాఖ పరమేష్ఠినగరపూర్వద్వారమున నిర్గమించి మేరుపర్వత ముఖ్యశిఖరంబగు కేసరిశృంగమునఁ బడి యటనుండి శితనది యనుపేరున పూర్వదిశగాఁ గుముద కుకురాది పర్వతశిఖరంబులపైఁ బ్రవహించుచు గంధమాదనాద్రికిఁ జని అచ్చటనుండి భూమిఁ బడి భద్రాశ్వవర్షము (ఆసియా రుష్యాలో) తూర్పుగాఁ బాఱుచు పూర్వలవణసాగరములో గలియుచున్నది. మఱియొకభాగము నలువంకలు పడమటివాకిలి వెడలి చక్షునది యనుపేరుచే మాల్యవంతపర్వతముదాఁటి భూమిఁబడి కేతుమాలవర్షము (యూరోపు రుష్యా) లో బ్రవహించుచుఁ బడమటిసముద్రములో గలియుచున్నది. ఇంకొకశాఖ బ్రహ్మసదనదక్షిణద్వారమందు వెడలి అలకనందానది యనుపేరుచే మహోన్నతములును యతిదుర్గమములు నగు హేమకూటాదిపర్వతములు దాఁటి హిమవత్పర్వతమునఁ బ్రవహించి యటనుండి వసుధార యనుపేరుచే పంచగజాయితముగా బిందుసరోవరంబునఁ దుమికి గుప్తగామినియై గంగోత్తరియందు బయలువడి ప్రవహించుచు నేడుపాయలై దక్షిణాభిముఖముగాఁ బ్రవహించుచు బ్రహ్మకపాలసమీపమున నేడుపాయ

లుం గలసి యేకముఖముగా గంగాద్వారము (హరిద్వారము) చెంత జనావాసంబునం బడి మందాకిని యనుపేరుచే మహా వేగముగాఁ గర్మక్షేత్రంబగు భారతవర్షంబునం గలసి ఆర్యావ ర్తాంతర బ్రహ్మావర్త కుశావర్తంబులం దడుపుచు తూర్పుము ఖముగా జగన్నాథము (బంగాళా కలకత్తా) చెంత లవణసము ద్రము (బంగాళాఖాతము) నందు గలియుచున్నది. ఈమహాన దియందు సుస్నాతులైనవార లనేకజన్మార్జితపాపములనుండి విడువఁబడుదురు. ఈనదీమతల్లికి విష్ణుపాదమునుండి బయలువడు టచే విష్ణుపాదోద్భవయనియు, దేవలోకంబునం బ్రవహించు టచే సురనది, వియద్గంగ యనియు, ఇక్ష్వాకువంశోద్భవుఁడైన భగీరథమహారాజు తనతపోబలమున దేవలోకమునుండి భూలో కమునకుఁ దీసికొనివచ్చుటచే భాగీరథి యనియుఁ, బ్రవహించు నపుడు జహ్నుమహర్షి యాశ్రమమును ముంచుటచే నమ్ముని కోపమునం ద్రావి భగీరథప్రార్థితుఁడై విడుచుటచే జాహ్నవి యనియు నిట్లు ననేక కారణముల ననేకపేరులచేఁ బరఁగి గంగానది యను ప్రధానాఖ్యచేఁ ద్రిలోకముల వారిని దనవారిచేఁ బావనము సేయుచున్నది. ఈ గంగానదియందు స్నానం బాచ రించి తీరంబున నొకరాత్రి నివసించిన పుణ్యపురుషుఁడు వేయిమందిజీవుల కన్నదాన మాచరించిన నెంతపుణ్యము లభిం చునో యంతపుణ్య మనుభవించును. గంగానదికి నూరుయోజ నముల దూరమందున్నవాఁడైనను గంగానది గంగానది యని స్మరించినమాత్రముననే సమస్తపాపములనుండి విడువఁబడి శ్రీమహావిష్ణులోకమునం బ్రవేశించి పుణ్యముల ననుభవించు. కర్మసాక్షియైన సూర్యభగవానుఁడు మకరరాశిసంచారకాల

మునం దుషఃకాలముననే యీపావననదియందు స్నానమాచరించి తనశక్తికొలఁది భూతత్పాప్తి నేమహనీయుఁడొనర్చునో యతం డఖండమోక్షకాంతసంయోగానందలహరీపమగ్నుఁడగు. మూఁడుతరములకు మునుపు కపిలమహామునికోపాగ్నిచే దహింపఁబడిన భస్మరాసులపై భగీరథప్రార్థనచేఁ బ్రవహించి వారలఁ బుసీతుల నొనర్చినది యీగంగయే. పరమాత్మ తాను సప్రధానంబగు శ్రీరుద్రావతారమున తమ స్తవననివారణముగా జటాజూటమున నటించుచు శంకరున కాప్యాయమాన మొనర్చుచున్నదీ భాగీరథియేగదా! యమున సరస్వతి తపస గోమతి ఫల్గున సరయువు బ్రహ్మపుత్రాద్యనదీసమేత యీత్రిపథగయేగదా! మహాకవులు పురాణమునులు దేవేంద్రాదిసురలు త్రిమూర్తులు తమతమపాండిత్యముకొలఁది స్తుతియించినదీ మందాకినీమహానదీమతల్లినేగదా! ఆహా! యఘోరతరపాపభంగ చలచ్చాల్యమానబృహత్తరతరంగ నిజగర్భసంభవజలజాంతర మరందపానమదవదిందిందిరఝుంకారారవ ప్రశితానందసంగీతవిలాసతత్పాప్సరాంగనాట్యగంగ యగు గంగం బొగడదరమే. తత్తీరంబునందుఁగల పుణ్యపురములలోఁ గాశి యనుపట్టణం బన్నతయాత్రాస్థలంబై యలరారు. ఆపురీమాహాత్మ్యంబు వక్కాణింప పరమేష్ఠికైన నలవిగాదు. మహాపుణ్యరాశి కాశి. సమస్తపుణ్యజనావాసి కాశి. కుటిలజనవినాశి కాశి. ఈపురమునకు నుత్తరభాగమందు పడమరనుండి తూర్పునకు వరణానది ప్రవహించుచు గంగానదిఁ గలియును. దక్షిణమునం దసీనది పడమరనుండి తూర్పుముఖముగాఁ బ్రవేశించి గంగానదిం గలియును. తూర్పుదిశయందు దక్షిణమునుండి

యుత్తరముఖముగా మనగంగానది ప్రవహించుచుండును. అది వారుణానదీమధ్యమందుండుటచే యీపురమునకు (వారణాసి, వారాణసి) యను ప్రసిద్ధి. ఇచట బరమేశ్వరుడు విశ్వేశ్వరాఖ్యచే సృష్ట్యాదిగా వసించియున్నవాడు. జగన్మాతయగు సర్వమంగళాదేవి అన్నపూర్ణాఖ్యచే భర్తకు సహాయకారిణియై వసించియున్నది. ఈ పురమునందు మృతిచెందినవారల కీవిశ్వేశ్వరుడు రామతారకమునుపదేశించుటచే బునర్జన్మభీతిలేక మోక్షము నొందుచుందురు.

ఈపురిపరిమితి యైదుక్రోసులు తన్మధ్యంబునందుండుటచే పంచక్రోశమని మఱియొకపేరు గలదు. ఈపంచక్రోశమధ్యమున ననేకలక్షలశివలింగములు ప్రతిష్ఠ సేయఁబడియున్నవి. ఈపురిప్రభావమును ఏయేశివలింగము లెవ్వరెవ్వరిచే బ్రతిష్ఠ సేయఁబడినదియు, కాశీఖండమునందు విమర్శింపఁబడియున్నది. ముప్పదిమూఁడుకోట్ల దేవతలు సప్తర్షులు అష్టవసువులు నవగ్రహములు ఏకాదశరుద్రులు చతుర్దశమనువులు అష్టదిక్పాలకులు యీపురమున లింగప్రతిష్ఠ యొనర్చిన ప్రభావముచే మహోన్నతపదవి నందియున్నవారు. ఈపట్టణ మనాదియగుటచే యిందలి దేవాలయము గోపురములు చాలఁ బురాతనమై గాన్పించుచున్నవి. వీధులు విశాలములు లేవు. ఒక్కొక్కచో వీధుల కిరుప్రక్కలను గల గృహములు రెండవయంతస్తునుండి నొకటికొకటి యానుకొని సూర్యరశ్మియే ప్రసరించుటకు వీలులేకున్నది. ఒకవీథియందు శాక్తేయులు, యొకవీథియందు గాణాపత్యులు, యొకవీథియందు [illegible], యొకవీథియందు సనాతనమతధర్మశ్రేష్ఠులు. ఇట్లనేకమతములవారీపురమునందు వాసము

చేయుచున్నారు. యాత్రికు లెల్లపుడీ పుణ్యక్షేత్రమునకు వేనవే
లమంది వచ్చుచుందురు. ఇట్టి కాశీపట్టణమున అన్నపూర్ణాదేవి
దేవాలయమునం దొక్క సుందరి పదునైదుసం॥లు వయస్సుగల
ముద్దియ ధూళిధూసరాంగముతో సంస్కారహీనమై జడలు
గట్టిన శిరోజములతో ననవరత బాష్పధారలతో నేదో యాలో
చించుచు దేవికల్యాణమంటపమున నొకచో యుపవాసము
గల్పించుకొని సేవ నొనరించుచుండె. భాద్రపదమాసము
షోడశగౌరీవ్రతదినము మధ్యాహ్నసమయమందా దేవాలయ
మున యాత్రికులు పురజనులు గౌరీదేవిని ప్రతిష్ఠించి కల్పో
క్తప్రకారము వ్రతమొనర్చుచు వాయనదానములు చేయుచు
దక్షిణతాంబూలము లిచ్చుచుండ మనచిన్నది యాపుణ్యాం
గనల కుపచరించుచు వ్రతకలాపములకు సహాయపడుచు నటు
నిటు తిరుగుచుండె. వ్రతము నొనర్చుచున్నవారిలో నొక
పుణ్యాంగన దురంతచింతాభరముచే నున్నట్లు ముఖలక్షణము
లవలన దెలియుచుండె. అపుడపు డాయాససూచకదీర్ఘోచ్ఛ్వా
సములొనర్చుచు నేదోయొక్కరీతి వ్రతమును ముగించి తన
బీదతనమునకుం దగువాయనదానము గల్పించుకొని యుండు
టచే నచ్చట నందఱికి నుపచరించుచు విరక్తిభావముచే నున్న
మనచిన్నదానింగని నావంటిబీదరాలీపడుచు నాస్వల్ప
మూల్యవాయనం బీమెకొసంగెద నని యామెం బిలచి "అమ్మా
యి వాయనదాన మిచ్చెద స్వీకరింపు"మని సంకోచించుచు
నడిగె. "అమ్మా! నాకింకను వివాహము లేదు. నేను వాయనంబు
గొనుట కనర్హురాల"ననియె. వారిరువురీరీతిఁ బ్రసంగించిరి.

పుణ్యాంగన:—అమ్మణ్ణీ! కూర్చొనుము. మీరు యాత్రికులా? యేపురమునుండువారా?

చిన్నది:—ఉండ నునికియు వండ బడకయు లేనినాకొక యూరుగలదా తల్లీ! యీయున్న పూర్ణాదేవి యాలయమందే నా కాపురము.

పుణ్యా:—నీకు తల్లిదండ్రులు గలరా? యుండిన వారెందున్నారు?

చిన్నది:—(ఏడ్చుచు) నాకు తల్లిదండ్రులు గలరు. వారు ప్రయాగయందుండిరి. వారికిని నాకును పూర్వకర్మముచే వియోగము ప్రాప్తించినది. నావియోగముచే వారెందు కుందుచున్నారో వారికని నాకును నాసంగతి వారికిని తెలియకున్నది. లేక లేక మాతల్లికి నేను గర్భమునఁ బడినమాత్రముననే వారికి జీవనమునకు లోపమై స్థానభ్రష్టత్వము గలిగె. జన్మించినయనంతరం మిట్టియిక్కట్టులచే వారును నేనును బరితపించుచున్నారము.

అనుచు మాటాడఁగనే నాపుణ్యాంగనకు గద్గదస్వరమయ్యె. కన్నులయందు నీరు గారఁజొచ్చె. శరీరమెల్ల జుమ్మురమనియె. మాటలాడుటకే బహుప్రయత్నము గావలసివచ్చె. ఇట్లు పరితపించుచు నమ్మాయి నీకిదివఱకు వివాహముగానిదెందుకు?

చిన్నది:—ఆకథ యెందుకు? మాపితరులు నన్నొసంగ నిశ్చయించియున్న పరమపుణ్యాత్ముఁడు, విద్యానిధి, నవమన్మథుఁడు, బ్రాహ్మణబ్రహ్మచారి ననుగానమి వగచే నెందున్నవాఁడో యని, అయ్యో ప్రాణేశ్వరా! శ్రీపాదా! నిను

మరల గాంచుభాగ్యము నాకున్నదో లేదో యని యేడ్చె. శ్రీపాదా! యనినంతనే యాపుణ్యాంగన దుఃఖమునకు మేరయే లేదు. "అమ్మా! సుశీలా! కుమారీ! నీవింకను సజీవముతో నున్నావని యనుకొనలేదు. నీజనకుఁడు నిను వెదకుచున్నాఁడు. వెడలినవాఁ డీసరికి తిరిగి రాలేదు. పుత్రికవగు నిన్ను గాంచినప్పటినుండియు ననుమానించుచున్నా"నని దబ్బుకొని దుఃఖముపట్టలేమి భోరుమని యేడ్చె. నాచిన్నదియు దిక్కుఁదోఁచక "అమ్మ నీవేనేమే? మాతండ్రి నన్ను వెదకుచు నెందున్నవాఁడే నేను మహానిర్భాగ్యురాలను. నే జన్మించినదాదిగా మీకిట్టియిక్కట్టులే వచ్చుచున్నవి" యని యొకరినొకరు దబ్బుకొని యేడ్చిరి. అచ్చటనున్న పుణ్యాంగనలు వారలం గాంచి యేవిషయమును దెలియక గుంపులుగుంపులుగాఁ జేరి వారిం గాంచుచు నిలువఁబడిరి. "అమ్మా! ఆబ్రహ్మచారి శ్రీపాదశర్మ ప్రయాగయందే యున్నాఁడో; యీయూరికినచ్చి భట్టపాదార్యులయొద్ద విద్యనభ్యసించుచున్నాఁడో, లేక యెందైనా జనియున్నాఁడో చెప్పు"మనిన కుమారీ! ఆనాఁడు నీవంతర్హితవైనంతనే నీవియోగదుఃఖముచే మాకు దెలియక వెడలినవాఁ డీసరికి యతనిపోలుకునయే యగుపడలేదు. యెందున్నవాఁడో తెలియదనిన నాసుశీల హా శ్రీపాదా! యనినంతనే నచ్చట జనసమూహమునందున్న యొకబ్రాహ్మణుఁడు చనుదెంచి అమ్మాయి నీపేరు సుశీల యా నా యనియడిగె. నామెయు కన్నుల నీరునించుచు క్రిందఁ జూచు

చుండె. నామెచెంతనున్న యాపుణ్యాంగనను నిదానించి చూచి పూర్వమున్న పరిస్థితులు మారుటచే కొంతవఱకు నిదానించి తుదకు నిశ్చయించి యాబ్రాహ్మణుం డమ్మా! సునీతీ నీవిం దేయున్నావు నీస్థితిని గాంచి గుర్తింపలేకపోయితిని చెల్లెలివగు నిన్నే గుర్తింపలేని మందమతి నైతినని దుఃఖించె. ఆమెయుఁ దనయన్న విశ్వావసుఁడని దెలిసికొని కన్నుల నీరునించి, అన్నా! నాస్థితి యింతవఱకు పరిణమించె. నీకోడలే యీసుశీల. యీమెను మరలగాంచుట భూమియందిపుడు జన్మించినట్లైనది. మీభావగారీమెను వెదకుచుఁ జని యిరువాఱు నెలలైనది. ఈవఱకు వారిపోలుకువయే తెలియదు. నీ వెందుకిచటికి వచ్చియుంటివి? అందఱు నెమ్మదిగానున్నారా? భాస్కరుఁడు మీనాక్షి బాగుగానున్నారు గదా? మీనాక్షి కింకను వివాహము చేయవా యని పలుమాటలచే సంతోషమును బట్టఁజాలక క్షేమములు విచారించె. ఆమెప్రశ్నలకుఁ దగుజవాబులిచ్చి సునీతీ! మీయందఱివిషయములు మీబాధలు మీవియోగములు అన్నియు శ్రీపాదునిచే వింటి నందుచేతనే నీపేరు సుశీలగదా యని యీమెనడుగుట యనియె. నంతట వారందరీరీతి మాట్లాడుకొనిరి.

సుమతి:—అన్నా! ఆశ్రీపాదశర్మ నెచ్చటఁజూచితిరి? ఆతఁడేమివచించె?

విశ్వా:—నే నొకకార్యార్థినై యడవులలో సంచరించుచు వచ్చుచుంటి నచ్చట నీశ్రీపాదుఁడు దిరుగాడుచు సుశీలా

సుశీలా యని తదేకచిత్తుఁడై యున్మత్తునివలె నుండె. నాప్ర
యత్నముచేఁ గొంత యూఱటఁ జెంది తనకథయంతయుం
జెప్పి నా యాగత మడిగె. నాకథనంతయు వచించితి
సాయంకాలమయ్యె. మేమిరువురము సంధ్యాకార్యములు
నిర్వర్తించి యొక్క శిలాతలంబుపై శయనించితిమి. నారాత్రి
యంతయు నీసుశీలావియోగసంతాపముచే కలువరింపు
చుండె. నేను గొంతవఱకట్లనే యతనియవస్థ గాంచుచుండి
నిద్రించితి. ఉదయముననే లేచి శ్రీపాదా! నీవు బాలుఁడ
వు. నీతలిదండ్రు లెంతో దుఃఖించుచుందురు. మీసుశీల
నరయువార లనేకమంది గలరు. నీవొకఁడ విట్లరణ్యముల
పాలౌట పాడిగాదు కాశీనగరమునకు వెడలుము. సుశీలసం
గతి మీతలిదండ్రులకేమయినా తెలిసియున్నదో యేమో
పొమ్ము. నేనును యాకళాభానుని వెదకి యీసందేశము
వినుపించి మాపట్టణమునకు వెళ్లెద. మరల నీక్షేమమును
విచారించుకొనెద. నే జనుమార్గమందంతయు సుశీలను
విచారించుకొనెద. నాకు మేనగోడలుగాదా నీకేనా అంత
టిశ్రద్ధ. యీవిచారము వదలి నిశ్చింతగా నూరికి జనుమని
యెంతో బుజ్జగించి కాశీమార్గముగాఁ గొంతదూర మరుగు
వఱకు వెన్నంటి సాగనంపించి మరల నేను కళాభానుని
సుశీలను వెదకుచు నుత్తరదిశగా వెడలితి. యావల శ్రీపా
దుఁ డెందరిగనో తెలియదు. నేను నిన్నటియుదయమున
కీయూరు చేరితిని. వచ్చినప్పటినుండియు విచారించుచున్నా
ను. భట్టపాదార్యుల యాశ్రమమునకుం బోయి యుంటిని
యాతనిపొలుకువయే లేదు. అని చెప్పుచుండఁగా సువాసిని

జనమధ్యమునం దీకథ వినుచుండిన నొకవృద్ధాంగన సర్వమంగళవలె జనుదెంచి "అయ్యా బ్రాహ్మణోత్తమా! శ్రీపాదుఁడు ప్రాణముతో నున్నవాఁడా? మరల నేను జూడఁగలనా తండ్రీ? యతఁ డున్నచోటునకు నన్ను బిలుచుకొని పొండు. లేక లేక యొకకొడుకు గలిగియుండియు బిడ్డలు లేనివారిరీతిఁ బ్రలాపింపనైనది. భట్టపాదార్యులయొద్దఁ జదువుకొనుచున్నాఁడని యేమో వారాతని విచారించుకొనలేదు. ప్రయాగనుండి వచ్చిన కొంతమంది యాత్రికులు గంగాపుష్టమున వసుశీలకథయు, మా శ్రీపాదునివృత్తాంతము మాటలాడుచుండ నేను విని నాఁటినుండియు నిట్లు దుఃఖించుచున్నదాన. మావారు రాజకార్యార్థమై పాంచాలదేశమున మహిస్యందనమున కరిగినవారింకను రారైరి. మా శ్రీపాదునివృత్తాంతము వారి కింకను దెలిసియున్నదియో లేదో నే నేమి సేయుదు? నాపాలిటికి మీరు శ్రీవిశ్వేశ్వరునివలె నున్నారు. మా శ్రీపాదుని యునికిఁ జెప్పితిరి. మరల వాఁడెం దేగునో తెలియునా" యని యడిగె నంత సుశీల దుఃఖముచే తల్లీ! మీపుత్రునకింతటికష్టములు ప్రాప్తించుట ముమ్ములనుండియేగదా. వృద్ధాప్యమునందు మీకు సంకటములు తటస్థించినది. ఇదియంతయు పూర్వకృతము. దుఃఖింపక మనమందఱము మాయన్నగారివెంట శ్రీపాదశర్మ యున్నచోటికిం జని యాతనిఁ గోడ్కొని వత్తము. ఇఁక దుఃఖించిన లాభములేదని అన్నా! ముమ్ముల నాతఁడున్నస్థలమునకుఁ దోడ్కొని పోయి పుణ్యము గట్టుకొమ్ము. ఇంతమందికి మనస్సంతోషం బొనర్చిన పుణ్యము నీకు గల్గునని యె. విశ్వావసుఁడు

తన చెల్లెలిఁ గాంచి సునీతీ! మధ్యాహ్న మయినది. వ్రతమొనర్చుకొనియున్నారా. నాయనదానం బొసంగుము. ఈయన్న పూర్ణాదేవిసత్రమున భోజన మొనర్చుకొని యీవల నన్ని సంగతులు మాటలాడవచ్చుననిన, శ్రీదేవి వారలం గాంచి స్వామీ! మంచి వాక్యము సెలవిచ్చితిరి, నే నీయూర నే యుండియు పట్టపంముగనాఁడు అన్నపూర్ణాసత్రమునకు భోజనమునకు బోవలయునే భాగాయె. మాయింటికి మీ రందఱు దయచేయవలయునమ్మా. మీకోమార్తను బిలుచుకొనిరండు పోదాము పదండి. ఆవాయనము నాకిండు. అని చెప్పిన నట్లొనర్చి వ్రతము పూర్తియొనరించుకొని కథవిని యందఱు శ్రీపాదునిమందిరమునకుం బోయి భుజించి యనంతరమున శ్రీదేవి సునీతి సుశీలలం గూర్చుండఁబెట్టుకొని నాకథ వినుఁడు. ఆవల మీరెచటికి బిలుచుకొనిపొమ్మన్న నటకుఁ దోడ్కొనిపోయెద నట్లు శ్రీపాదుని కొంత దూరము కాశికిఁ బొమ్మని సాగనంపి నేను వెనుకకుం దిరిగి యుత్తరాభిముఖుఁడనై కళాభాను నరయుచుఁ బోవుచుండఁ గొంతదూరమునుండి అయ్యా బ్రాహ్మణా! నిలచి నాతోఁ మాట్లాడిపొమ్మను నొకధ్వని వినంబడియె. నలు ప్రక్కలం గాంచితి నాకెవ్వరగుపడరైరి. మరల నదేరీతి వినవచ్చె. నశ్వత్థవృక్షంబుపైఁ జూతుంగదా తాటిమట్టిమానిపొడవున వికారాకారముతో నొకబ్రహ్మరాక్షసి గూర్చొని యుండఁ జూచితి. నామొడలంతయు జడుపుపుట్టి నోట తడియారె. నడుగిడుటకే విధిలేకపోయె. ముందున కరుగుటకును వెనుకకు జరుగుటకును దిక్కుదోఁచక య

టైనిలువఁబడితి. బ్రాహ్మణా! భయపడవలదు నీవెవరికొఱకు వెదకుచున్నాఁడవు? నీవీయరణ్యమున నొంటిగా సంచరించుట కేమి కారణమనియె? నేనేమి చెప్పుటకు ధైర్యము లేక గ్రుక్కిళ్లు మ్రింగుచు గడగడవడఁకుచు నాతని జూచుచు నిలువంబడితి నంతలో నిరువదిమంది శబరార్భకు లాహారపదార్థమును సిగముచు గైకొని వచ్చిరి. నాకు కొంచెము ధైర్యముగలిగె. నాశబరులలో నిద్దఱు ధైర్యవంతు లాహారమును దీసికొని ఆయశ్వత్థవృక్షమెక్కి భూతమున కిచ్చిరి. మిగతవారు క్రిందనుండి యందిచ్చుచుండిరి. ఆభూతము భుజియించి సిగముం గ్రోలె. శబరార్భకులు మ్రానినుండి దిగి తమకుటీరములకుం జనుటకై వెడలిరి. నేనేమియుఁ జెప్పక నిదే సందనుకొని వారివెంటనే యతివేగముగా శబరులయిండ్లకుఁ బోవుచుండఁగా నాభూతము నన్నుగాంచి కరుణారసము లేనివాఁడవు. మనమును చిక్కఁబట్టుట కసమర్థుఁడవు. ధైర్యలక్ష్మిం గోల్పోయినవాఁడ విట్టిబ్రాహ్మణుఁడవు నీకు భయము లేదని నేను బిలచుచుచుండినను బోవుచున్నాఁడవు. నాకీబంధనములే లేకున్న నిన్నిపుడే యెత్తికొనిపోయి సముద్రములో ముంచుదును పొమ్ము బ్రతికికొనుమని యఱచుచుండె. నేను వెనుకకే చూడలేదు. నాపుణ్యవశమున నీకు బంధనములు గలిగినవి నేను బ్రతికితి నబ్బాయనుకొని శబరుల వెంట వారికుటీరములకుం బోయితి. వారివేషములు వారిభాషలు గాంచి నాకసహ్యమయ్యెను గాని నన్ను వారధికముగా గౌరవించుచు దమ మందిరములకుం దోడ్కొనిపోయి నాకథనంతయు విచా

రించిరి. నాకథ వివరించుచుఁ గళాభానునికొఱకు వచ్చియు
న్నానసినమాత్రముననే నన్ను దేవునివలెఁ జూచుచు ఫల
ములును దేనెయును నొసంగి మీసందేశము మేము మ
హాత్మునకొసంగుదుము. యాతఁడిప్పుడిచట లేఁడు. యిఁక
పదునైదుదినములలో జనుదెంచును. నీవిట నుండకుము.
అనేక సింహవ్యాఘ్రసంచారభయంకర మీయరణ్యము.
మీసందేశపత్రిక మాచే నొసంగి మీపురమునకుఁ జనుఁ
డు. మీయుపకారమున కమ్మహాసీయునిచే ప్రతిఫలముం
జెందెదరు పొండనిన మంచిదని సందేశపత్రిక వారిచే
నొసంగెదనని నాయంగవస్త్రము ముడివిప్పి చూడ నాప
త్రిక యెందో జాఱిపోయియుండె. భూతమును జూచి భయ
పడినప్పుడు యెచ్చటనో పడిపోయినది. అందుచే బోఁగొట్టు
కొన్నానని వారితోఁ జెప్పితిని. వారిభాషతో నొకరికొక
రు చెప్పుకొని నవ్వుకొని పోనిపొండు మేము చెప్పెదము.
మీరు వెళ్లుడని చెప్పి యిరువదిమంది. శబరార్భకులొకరు
మార్చి యొకరెత్తుకొని నన్ను కాశీపురముం జేర్చి వెడలిరి.
నేనిట కరుదెంచి రెండుదినములైనది శ్రీపాదుని విచారిం
చితి యాతనిసంగతి యొకరైనం జెప్పరైరి. అది మిగుల
భయంకరారణ్యము. క్రూరమృగములు గలవు. ఆభూతము
గలదు కానిమ్ము చూతము. ఆఁడువార లాయరణ్యమునం
దిరుగాడ సాధ్యమగునే నేఁడే రేపో రాఁగలఁడునే యోచింప
కుఁడని సుశీలం గాంచి, అమ్మాయీ! పరిశుద్ధస్నాతవై యిం
టికివచ్చుచున్నపు డదృశ్యవైతివని చెప్పెదరే! అప్పుడు నీవె
చ్చటికి పోయితివి? యిచ్చటనుండుట కేమి కారణము? నీకథ

నంతయుఁ జెప్పుమనిన సుశీల తనకథ జెప్పుట కుపక్రమించె.

సుశీల:—అమ్మా! నావిపత్తును దలఁచుకొన్న గుండె నీరవుచున్నది. మరల మిమ్ములను జూతు ననుకొనలేదు. అట్లాంతర్వా తనగుట మీకు దెలిసినవిషయమే గదా! నాకుఁ దెలిసి తేకుండె. మఱికొంత సేపటికి కన్నులు దెఱచి చూతును గదా నొక క్రూరాకారుని భుజముపై గూర్చొని యాకాశమార్గముగా నతివేగముగా బోవుచుంటిని, మఱికొంత దూరమరుగగ నొప్పపర్వతములమధ్య భయంకరమగు కోనలో యారణ్యమధ్యమున నొకవృక్షముచెంత నన్ను డించె. నచ్చట ననేకమంది వికారాకారము గలిగిన స్త్రీలుండిరి. వారిలోఁ గొందఱు దిగంబరులై సుర్మస్థానమునకు మాత్రము కౌపీనము ధరించి స్తనములు వ్రేలాడగ నవ్వాలు గాజుపూసలు చేత శరీరమెల్ల నలంకరింపఁబడి తలవెండ్రుకలు విరియఁబోసికొని యుండిరి. మఱికొందఱు తలలు జోడించుకొని గొప్పగొప్ప పండ్లు పెదవులు దాఁటి బైటికగుపడ నొకమలినచేలము స్తంభమునకుఁ జుట్టినరీతి దేహమెల్ల జుట్టుకొని గొప్ప త్రిశూలము చేతఁ బట్టుకొని పలుమారు నాలుకచే పెదవులు దడవుకొనుచుండిరి. మఱి కొందఱికి వీపున గూనె, ముఖముపైన నొకకన్ను దిగువ నొక కన్ను నేనుఁగు చెవులవంటి చెవులు, నల్లనిశరీరము, మూర్ఛనాయున్న తటస్థించినపుడు నొకొక పార్శ్వమున కొల్లబోవునో ఆపిగ ప్రకృతము కొరలంగున్న నోరు, భల్లూకమునకు వలె దేహమెల్ల వెండ్రుకలు, మూటకట్టలు వలె స్తనములు. కత్తిరింపఁబడి పైకి బొట్టిల్లుచుండుతల

వెండ్రుకలు గలిగియుండిరి. కొందఱు మనుజకపాలములలో నంజుడు వైచికొని నోటితో నాలుకతో నంజుకొనుచు నొకచేతితో యంకుశముఁ బట్టుకొని యొకరినొకరు సరసమాడుచు కల్లుకుండ లొకరిపై నొకరు చల్లుకొనుచు యెగురుచు దుముకుచు నుండిరి. ఇట్లనేకమంది వికారులను జూచి యిఁక నేను బ్రదుకుట లేదనుకొంటిని. వారందఱు నాచుట్టుముట్టుకొనిరి. నాకు దిక్కుదోఁచక యేడ్చితిని. వారందఱు అమ్మణీ! యేడువవద్దు. నీకిచ్చట బహుసౌఖ్యము జరుగును. బహుపుణ్యలోకములు కలుగును. మేమందఱము నీకు సేవచేసెదము. పూటపూటకు వేళ నతిక్రమింపకుండా భోజనములు నిర్వర్తింతుము. భయపడకుమని బుజ్జగించి తలదువ్వుచు యొడలెల్ల నిమురుచు ప్రేమఁజూపుచుండిరి. వారిచెంత నొకవిధమయిన దుర్గంధము కడుపునఁ జేయివెట్టి కలఁచినట్టుండె. యెటుగన్నను సురాభాండములే, యెటు జూచినను మాంసము వైచియున్న పాత్రలొట్లు, యెముకలు నెత్తురు నింపుకొని దుర్గంధమయమై యీఁగలు జుమ్మురమని ముసరుచుండె. కాకగృధ్రసృగాలములు తనివిదీర మాంసముం దిని మదించి భయమొందక నటునిటు దిరుగుచుండె. శునకములు చాలినన్ని గలవు. ప్రతికుక్కకు మెడకు నెఱ్ఱసిపుష్పహారము ముఖమున నెత్తురుబొట్టు పెట్టియుందురు మనము గరుడపక్షిని జూచినపుడంతయు నెట్లు నమస్కరించుచుందుమో, వారు కుక్కను జూచినపుడంతయు మ్రొక్కులు చెల్లించుచుందురు. యెచ్చటఁ జూచినను కోలాహలములే యెటుగన్నను యున్మత్తప్రలాపములే,

స్త్రీపురుషవిమర్శ చేయఁగనసాధ్యము, మఱికొంత సేపటికి అమ్మాయనియు, అప్పాయనియు, గూఁతురాయనియు, కుమారాయనియు ఘోరరూపమగు యేడుపుధ్వనులు వింటిని. వారెవ్వరో చూడవలెనను భ్రమ జనియించె నంతలో నొక వికారాంగి చనుదెంచి, అమ్మణ్ణ! నీ కేమి కావలెనని యడిగెను. నేను భయపడుచు నదే యేడ్పుధ్వని వినఁబడుచోటికిఁ బోవలెనని యడిగితిని. అమ్మణ్ణ! నీ వచ్చోటికిఁ బోవుట కింకను వ్యవధి లేదు. నీవిపుడేగదా వచ్చినది! నాలుగు సోమవారములిందే యుండవలయు. నైదవ సోమవారమునకు లోఁగా ఆస్థానమునకుఁ బోయి యచట సమస్తసుఖము లనుభవించవలెను. అంతవఱకు నిచ్చటికిఁ దీసుకొనిపోవుటకు మారాజాజ్ఞ లేదనిరి. మీరాజెవరని యడిగితిని. భేండాభైరవుఁడనిరి. అతఁడేమి చేయుచుండును? నన్నిచ్చటి కేమిటికిఁ దెచ్చితిరి? నావలన నుపయోగ మేమంటిని? నీయుపయోగ మిది మొదలైదవసోమవారము నాఁడు నీకే తెలియును. మారాజిపుడు సమాధియందున్నవాఁడు. చాలించినంతట నిన్నాతనిసముఖమునకుఁ దోడ్కొనిపోవుదుము. చూడు మాతనిమర్యాద, యాతనిని గర్వము, యాతనిభ్రమ. మావంశములో నట్టిమహానుభావుఁ డిఁక జన్మింపఁడు. మీపైన నేగాదు మాపైన నెంతయో భ్రమ. మాకొక్కకల్లుకడవయంతయుఁ బ్రతిదినము నిచ్చుచుండును. మనుజకపాలములు మాకేయొసంగును. స్త్రీవధమైన దినము మాత్రము తానేదియో వపయుట. దానిమాత్రము హోమగుండములో వేసి మరల దీసికొని అంటిసందులోఁ

బెట్టుకొని దిగ్రమింగును. అతఁడు కల్లుద్రాగఁడు. మాంసము దినఁడు. ఆహారము లేదు. మీరు మనుష్యులెట్లు ఆచారము చేయుదురో అట్లనె మా రాజుండును. బలియయినదినము మాత్రము కొంచెము రక్తపానమొనర్చును. (అదియుఁ దీర్థమువలె స్వీకరించును) అని చెప్పినప్పటికి నాకేమియుఁ దోఁపక భయమొంది అమ్మా బలులని చెప్పితిరే బలియిచ్చువారెవ్వరు? బలియొసంగు టెవ్వరిని యెవరికి బలియిచ్చెదరు? పురుషులబలి యెపుడు స్త్రీబలి యెపుడని యడిగితిని. వారేదియో చెప్పుచుండునంతలో భేరీనినాదము ఘంటానినాదము వినవచ్చె. అదే మారాజుగారు సమాధి జాలించియున్నవారు. అచ్చటికి బోవలయునని నన్ను దోడ్కొని యొకదేవాలయము చెంతకుఁ బోయిరి. అచ్చటఁ జూతును గదా పండ్రెండడుగుల యెత్తుగల నొకశిలావిగ్రహ మగపడియె. ఆవిగ్రహము దిగంబరముగా నుండి యెనిమిది భుజములుగలిగి ప్రతిచేతియందు నొక్కొక్క ఆయుధముగలదిగానుండె. మనుజకపాలములకు యెఱ్ఱనిరంగువైచి నాదేవాలయములో నలంకరించి యుండిరి. విగ్రహమునకు వెండికోఱలు వెండికన్నులు బెట్టియుండిరి. ఎముకలహారము వేసియుండిరి. ఆవిగ్రహముయొక్క పాదములచెంతనొక రాతితొట్టిగలదు. వారిమాటలవల్ల నది రక్తతీర్థస్థానమఁట. దానినిండుకు రక్తమేయుండె. ఆవిగ్రహముయొక్క సన్నిధిలో నెఱ్ఱనిశరీరము పొడుగైన వెండ్రుకలు రక్తవస్త్రధారణ చేతియనామికమునందు దర్భపవిత్రము క్రింద పులితోలు పైన గజశిరము గలిగి షడముటముఖముగా గూర్చొని నావిగ్రహ

కును బూజచేయుచు నొకపూజారియుండెను. ప్రక్కనున్న యొక స్తంభమునకు ముప్పదియేండ్లు సంవత్సరములుగల యొకమనుజుని బంధించియుండిరి. ఆమనుజుఁడు స్మృతిదప్పి యుండెను. ఈపూజారియే నా రాజని తత్పరిచారకులు నాకు దెలియునట్లు [illegible]రులర్పించి నన్ను గుపఱచిరి. నాపేరు [illegible] సూరాత్రిపేరు నొకపట్టికయందు వ్రాసికొని [illegible]! [illegible] దేవునకు బలికొఱకు నిన్ను దెచ్చియున్న వారు. ఇది మొదలు ఏడవసోమవారమునఱకు నీవు సమస్త సౌఖ్యము లనుభవించి యా నాఁడు బలికి సిద్ధురాలవై యుం డవలసిన మాత్రమునసే నా [illegible] పిచ్చిగుపడినట్లయ్యె. [illegible] వేసి [illegible]. [illegible] స్మృతిగలి [illegible] స్థలమం దయుండి [illegible] నా [illegible] రాంగన [illegible] ప్రేమచే నన్ను [illegible]చుచుండిరి గాని ప్రాణభీతిచే నాకే [illegible] సుఖ [illegible]య్యె. [illegible] మదవసోమవారము జనుదెంచె. [illegible] [illegible]నమునిని [illegible] ధరించిరి. నేను [illegible]. నా [illegible] బలవంతమున నా కార్య [illegible] యొ[illegible] వస్త్రము [illegible] [illegible]పూలు నా [illegible] వేసి [illegible]. [illegible]గంధము నా [illegible] [illegible] [illegible]. ఆదినమున [illegible] [illegible] నన్ను [illegible] [illegible] [illegible]ము [illegible] జనించె. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నిలిచి

చెరి యొక రెట్టబట్టుకొని బిరబిర నడుగిడుమని తొందర వెట్టుచు నాహింసాలయము చెంతకుఁ దోడ్కొనిపోవుచుండిరి. దేవాలయ మింక పదిగజములదూరముననుండె నంతలో భోరుమను నొకశబ్దము వినుపించె నటునిటు బరికింపుచుండ నొకదీర్ఘకాయుఁ డాకాశమునుండి రివ్వున జనుదెంచి నాయిరుప్రక్కలయందున్న రాక్షసాంగనల నిరువురిని చెరియొకప్రేటున కూలదన్ని నన్నెత్తికొని వియన్మార్గమున కెగరి మహావేగముతోఁ బుణ్యరాశియైననీకాశీపట్టణమున నన్ను పూర్ణాదేవి యాలయమందు డించి తా నంతర్హితుఁ డయ్యె. నాసంతసమునకు మేరయే లేదు. మరల ప్రజలంగంటిగదా యని యుల్లాసముతో నరుదెంచి యెటుఁ బోవుటకును దిక్కుదోఁచక యీదేవాలయముననే యునికి గల్పించుకొని అమ్మవారిసేవ చేయుచు నుంటిని. నాప్రాణదాన మొనర్చినయమ్మహాత్ముఁడు మనుజుఁడో గంధర్వుఁడో సిద్ధుఁడో యెవరో యతనికి వందనము లాచరించెద నాతని యభ్యుదయము గోరుచుండెదనని నమస్కరించి ఇదియే నాకథ. తక్కినసంగతి మీరెఱిఁగినదియేగదా" యని చెప్పినప్పటికి అచ్చటనున్నవారందఱు భయమొంది యాశ్చర్యమగ్నులైరి. శ్రీదేవియు, సుమతియు, విశ్వావసుండును మహాదుఃఖము చెంది యెంతకష్టపడి యున్నావమ్మాయని సుశీల నాలింగనము జేసికొనిరి. అంత సుమతిం గని చెల్లెలా! ప్రయాగవిడిచి నీవెపుడిచ్చటికివచ్చితివి? నీకథఁ జెప్పుమనిన "అన్నా! సుశీలను వెదకుటకై మావారు వెడలునపుడు నాయుదరపోషణ కేదియో కొంతపదారము గలిగియుండి

దానితో నెలదినములు జరిగె నొకరాత్రి చోరులా ధర్మశాలఁ బ్రవేశించి యున్న పదార్థమంతయు నపహరించిరి. ఉదయమున నుదరపోషణ కేయత్నము లేకపోయె. ఆఁకలిదుఃఖ మొకటి సుశీలాదుఃఖ మొకటి మావారు రానిదుఃఖ మొకటి యొకటికొకటి ప్రబలమయ్యె దిక్కుదోఁచలేదు. ధర్మశాలవిడిచి ప్రయాగ మాధవస్వామి దేవాలయము చెంతకుం బోయితి. అచ్చట భగవంతునకు ఫలములే నైవేద్యమొనర్తురు. ఆఫలములన్నియు మాఁబోటివిదేశీయులకే యొసంగుచుండుటచే నేనచ్చటనే నివసించి నివేదనమైన యనంతరము వారిచ్చు కదళీ ఖర్జూర నారికేళ ద్రాక్ష బదరీ పనస బహుబీజ నారింజాదిఫలముల భక్షించుచు రెండు మాసములు జరిపితి. మరల నామనస్సునకు విసుగుజనించె. భాద్రపదమాసము సమీపించె. షోడశగౌరీవ్రతమున కేమియు నాచెంత లేకున్నది. శ్రీపాదునియూరు కాశీపురముగదా అటకేగిన మాసుశీలసమాచారముఁ దెలిసికొన వచ్చును యంతేకున్న యీవ్రతము నెట్లైనను నెఱవేర్పంచుననుకొని కాశీపురమున కరుగుచున్న యాత్రికులవెంట మొన్నటిదినమిటకుఁ జనుదెంచితిగాని శ్రీపాదశర్మసంగతియో చెప్పువారు లేరైరి. సుశీలావృత్తాంతమన్న నదియుఁ జెప్పువారు లేక నేజనుదెంచినది వృథాయనుకొని పతియాజ్ఞలేక ప్రయాగవిడిచి కాశీపురమునకు వచ్చియున్నదానను. వారు మరల ప్రయాగకు జనుదెంచి నేగానరాకున్న నెంతయాందోళనపడుదురో పతిహితమొనర్పనిసతి నరక

కూపమునందు వసించును. ఏకాంత పతివ్రతయై యనుదిన
మును భర్తసేవఁ జేయుచుండునో, యేకాంత భర్త యూర
లేనప్పుడు శీలవృత్తిచే సుఖముగా భర్తయింటికిఁ జనుదేరవ
లెనని గౌరీపూజ సేయుచుఁ బ్రార్థించుచుండునో, యేసతి
పతికి సమ్మతమగు ధార్మ్యాగ్ని ననవరతము శ్రద్ధచే రక్షిం
చుచుండునో, యేసతి పతికి మాఱాడక నాతనియిష్టాను
వృత్తి బంధువుల నాదరించుచు భిక్షుకులఁ దృప్తిపఱచుచుఁ
బరపురుషులతోఁ బరిహాసోక్తులు అర్థాంతరోక్తులు నర్మగ
ర్భోక్తులు నాడక గంభీరహృదయయై యన్యగృహంబుల
కరుగక పిలువనిపేరంటమున కెదురుచూడక జనక సుతసో
దరులతోడనైనను మితభాషియై రహస్యగృహములందు
భాషింపక వారితో నేకశయ్యపైఁ గూర్చుండక సభలకేగి
యుపన్యాసము లియ్యక పతివ్రతలైన పుణ్యసతులతో
నవ్యోకాలములయందుఁ బతిహితచర్యలు శిశుపరిపోషణ
వృత్తులు వ్రతదానాది కృత్యములు పతివ్రతలచరితములు
వినుచు భగవంతునిపైఁ బాటలుపాడుచు వేళ యతిక్రమిం
పక నే భర్తకు భోజనపానము లమర్చుచుఁ బ్రతిదినమును
బ్రత్యూష కాలమందు పతికన్న మునుపే లేచి పరిశుద్ధజల
ముల సుస్నాతయై శుభ్రవస్త్రములు ధరించి హారిద్రాచూ
ర్ణకుంకుమాంకితలలంకరించుకొని పతిని మేల్కొల్పి యా
తనిపాదాభివందన మాచరించి స్నానసంధ్య దైవార్చా
గ్న్యుపాసనంబులకుఁ బూజాహోమద్రవ్యంబులందిచ్చుచు
సంసారవృత్తుల రట్టొనర్పక పతికన్న మునుపు భుజియింపక
యనృతంబులాడక చోరవృత్తివర్తించి పరుషోక్తులాడక

ప్రసన్నవదనయై ధారణాశక్తి గలిగి యేసతీమతల్లి వర్తించునో, సనాతనధర్మానుసారంబె సాధ్వీ గృహిణీధర్మములేమఱక గురుజనుల గౌరవించుచు సపత్నులపై ప్రేమఃజూపుచు కర్తవ్యములకు గాలుద్రవ్వక సద్గుణాలంకారశోభితయై యుండునో యాసతి పుట్టినింటికిని మెట్టినింటికిని గీర్తియు సద్గతియుఁ గలుగఁజేయును. పతి పతితుఁడైనను సతి సువ్రతసూనృతములచేఁ బతిని సద్గతినొందించును. నేనట్లు భర్తయాజ్ఞలేక యిటకరుదెంచితినిగదా యని దుఃఖించి మరల నన్నే నాశ్వాసించుకొని విధిలేక వచ్చియున్నదానను. గౌరీవ్రతమేదో యొకతిరున నిచ్చటనే జరుపుకొని మరల యాత్రికుల వెంట ప్రయాగకేగెద ననుకొని యాత్రికులొసంగు తాంబూలవాయనదక్షిణల సమకూర్చి వ్రతమునకు వలయుసామగ్రి సూక్ష్మముగా సవరించుకొని దేవీనిలయంబున నేఁడు వ్రతం బాచరించియున్నదాన. మీగతవృత్తాంతము మీరిందఱెఱిఁగినదే" యని చెప్పి యూరకుండె. శ్రీపాదునియందే మనసుంచుటంబట్టి సుశీలకు మోమున వికాసము పుట్టకుండె. శ్రీదేవియు నారాత్రి వారందఱికి దగుసత్కారము లొనర్చి శ్రీపాదునియునికి దెలియుటెట్లో యని వగచుచుండ నామె నూఱడించుచు నారాత్రిగడపి వేకువను లేచి గంగాభవానియందు స్నానాది నిత్యకృత్యములు దీర్చుకొని సునీతియు సుశీలయు విభావసుండును ప్రయాగకుం జనిరి.

సీ. మోమునఁ జిఱునవ్వు మొలక లెత్తెడివాఁడు
పలుకుల మధురసం బొలుకువాఁడు

వలరాజు నదలించు వలపు గుల్కెడివాఁడు
భుజబలంబున వడముడికి జోడు
సర్వంబుఁ దనవలె సమత గాంచెడివాఁడు
పరతత్త్వసాధనాభ్యాసపరుఁడు
నమరేజ్యసమమహోత్తమవిద్య గలవాఁడు
భువనమోహనకళాభూషణుండు

గీ. భూసురోద్దీయనిజయశఃపూరితాష్ట
కాష్టవిసరుండు సత్యసంకల్పపరుఁడు
భానునామకళాద్యుండు ప్రాణవిభుఁడు
నేఁడు రాఁడో ధరిత్రి నున్నాఁడొ లేఁడొ.

మ. అలనాఁడా నడురేయి ఘోరవనిచోరగ్రాహియై నాయెడ
న్నిల జన్మించినరీతి వచ్చి నను రక్షించెన్ మహాపూరుషుఁ డెం
దులవాఁడో యెటకేగెనో యతనికిం జోతల్ సమర్పించెదన్
కలకాలంబు మహోన్నతాధిక యశఃకామాయువుల్ వర్ధిలన్.

ఉ. ఈవర మెట్లుగోరెను మహీశ్వరుఁ డేగతి నీవొసంగితో
భావములోన నన్నధికబాధలు వెట్టఁ దలంచి క్రూరతన్
యీవిధిఁ బుట్టఁజేసితె మహీస్థలిలో నగచాట్లమారిగా
గోవులఁజంపి చెప్పులను గొమ్మని యిచ్చినయట్లు భారతీ.

సీ. ననుగానకను కాననములోన నడలూన
దిరుగాడి తండ్రి యేదిక్కుఁజనెనొ
కనరాక మనలేక తనశోక మెటుఁబోక
నడవఁగాఁ దల్లి యెంతడలుగనెనొ
తరులందు గిరులందు దరులందు జరియించి
మరులొంది చెలులెందు మడిసిరొక్కొ

అలనాఁడు బలువేడుకల చేడెలనుగూడి
క్రీడించు నాసౌఖ్య మేడఁజనెను

గీ. ఘోరఘూక శివారవాక్రాంతకాష్ఠ, దశభయంకరక్రవ్యాద దశనఘటన
పటుపటాత్కారహుంకారభరితభేండ, భైరవాశ్రమమంతమై పరఁగె నాకు.

అక్కటా! జననీజనకులారా! శుక్రవారమునాఁడు దేవీపూజకై మీచే ననుజ్ఞఁ గొనుటయే కడచూపులాయెఁగదా! తల్లి యనియుఁ దండ్రీ యనియు నిఁక మిముఁ బిలుచువారెవరు? బహుధర్మదీక్షాపరోపకారపారీణతగన్న మీకు వృద్ధదశ యందుఁ బుత్రికావియోగ మనుభవించి తుదకదే యార్తిచేఁ గడతేఱనాయెఁగదా! దేవీ భువనేశ్వరీ! మాపితరుల నెంతబాధలకు గురిచేసితివి? నాపురాకృతము నే ననుభవింపక తీరదు. అందములకు నివేమియైన ర్తువు? చెలులారా! ఇఁక మిమ్ముల నంజూచుభాగ్య మీనిర్భాగ్యురాలి కలవడునే? ఉద్యానవనలతలారా! యిఁక మిమ్ముఁ బోషించువారెవరు? అని పలువిధముల నెన్నుకొనుచు భేండాభైరవాశ్రమముం దొకకాంత చొచ్చుచుండ నొకవికారాంగన పులిచర్మమును గోపీనముగా ధరించినది. పిచండిలమైనకడుపు మర్మస్థానమున కడ్డగించి దిగఁబడియున్నది. లంబకుచచూచుకములు నాభిస్థానమును ముద్దుగొనుచు కుక్షిపై నాట్యములాడుచున్నవి. మోకాళ్లు లవఱకు పులిగోళ్లు చల్లడముగాఁ దొడిగియున్నది. పండ్లు పెదవులందాఁటి మూఁడువరుసలతో వెలుపలికి గనుపించుచుండె. కోరలు వ్యాఘ్రనఖములవలె వక్రములై కర్ణములకు సేవయొనర్చుచుండె. నంజుడుగల తలపుఱ్ఱెను వామకరమున ధరించి యప్పటికప్పటికి నాలుకచే నంజుకొనుచుండె. కుడి

చేతియందొక పెద్దత్రిశూలము ధరించి యుండె. తలవెండ్రుకలు ఖండింపఁబడి సూచీముఖాగ్రంబులై యూర్ధ్వలోకంబుపై నుండె. మధ్యపానమదోన్మత్తతచే దినుపదార్థముందుఁ బ్రజ్ఞలేమి సొంగలుగారుచుండె. నాకాంత చనుదెంచి "అమ్మణ్ణీ! భువనమోహినీ! నీవీయాశ్రమమునకుఁ దీసికొనిరాఁబడి మూఁడుసోమవారములైనను రేపుసోమవారమునకు మాభైరవదేవునకు బలియొసంగుటకుఁ బట్టికలో నెవ్వరుస్త్రీలు లేకుండుటచే నిన్నె బలియొసంగెదరనియు నీవు నీయిష్టదైవమును బ్రార్థించుకొని రేపటియుదయము బలికి సర్వసిద్ధురాలవై యుండవలెననియు మారాజుగారు నీకెఱుఁగింపుమనె. చెప్పియున్నాను. ఇఁక నీయిష్ట" మని చెప్పి యాదానవి వెడలిపోయె. నది రాత్రిసమయమగుటచేఁ దనవెంటనున్న రాక్షసస్త్రీలు కొందఱు నిదురించుచుండిరి కొందఱు మద్యపానమదోన్మత్తలై పొరలాడుచుండిరి. ఈసంగతి విన్నంతనే భువనమోహిని కపుడే ప్రాణములు పోయెనో యనునంతటి పరిమితిలేనిదుఃఖము భయము జనించె. తహతహలాడఁజొచ్చె నిలువున నీరైకరగినట్లయ్యెఁ గూలఁబడి చేతులు భూమి కానించి యేడ్చుచు,

క. ఇది భానువారమగుటం, గదిసె మదీయాంత్యకాలఘడియలు నాకె
యెయ్యది దోఁపదు మది చెదరెను, బదపదమని కాలభటులు బదరెద రదిరో.

చ. అడవిని జచ్చుచుంటి నపు డమ్మహనీయుఁడు రాకయుండినన్
విడువక దెచ్చి రిచ్చటికి వీరలయో కడతేర్తురింక నా
గడు విపు దేగుదెంచెడిని కాయము నిల్వదు ముల్లుదీసి కొ
ఱ్ఱడచినయట్టులయ్యె నకటా! మను టేగతియౌనో దైవమా!

చ. అతనునిబోలుసుందరులు నద్భుతశౌర్యపరాక్రమోదితుల్
చతురులు నీతికోవిదులు శాంతులు శుద్ధులు సుప్రసిద్ధులౌ
కుతలమునందు గల్గు నృపకోటితనూజుల నిందచేసి స్వ
స్తుతి నొనరించుదుర్మతికి దుర్మరణంబు లభింపకుండునే?

ఉ. గాసిలి బిడ్డలన్ వెదుకఁగాఁ జనుదెంచి మదీయ ప్రాగ్ధనం
గ్రోసి చనంగి లేక యాటు దుష్టులచేఁ బలుతాపులొంది యా
యాసముఁ జెంది కట్టువడి యమ్మహనీయునిచేత ముక్తులై
భూసురు లెందుఁబోయిరొకొ పొక్కుచు నంగన కార్తి దూలుచున్.

అయ్యో! నేనేమిటి కింక దుఃఖింపవలయు నాయంత్యకాలఘడియలు సమీపించునట్లు తెల్లవారుచున్నది. నే నేడ్చినం గాంచి కరుణించి రక్షింపువా రెవ్వరైనం గలరా? పూర్వజన్మకృతము లసాధ్యములగుటచే నెవ రేమిచేయఁగలరు? ఈపాపి భేండాభైరవునిచే నెంతమంది యబలలు కడతేఱియున్నవారో, యెంతమంది పితరు లేమిగతి బట్టియున్నవారో హా దురాత్మా! భేండాభైరవా! శీఘ్రమున నీవు ధ్వంసమగుదువుగాక! నీచే నర్చింపఁబడుచున్న భైరవవిగ్రహము సహస్రభిన్నములై పోవునుగాక! నీభటులందఱు వినాశముఁ జెందఁగా వారిపత్నులు విధవలై పలపింతురుగాక! నీయాశ్రమము ధూమధామమై భస్మమగుగాక!

పంచ. ధరన్ బతివ్రతాదిభూతి తథ్యమేని నేకళా
ధరున్ మనంబునందు నెప్డు దాల్తునేని శీఘ్రతన్
హరామరాదు లావరించి యాశ్రమంబుఁ బ్రోచినన్
త్వరన్ శ్మశానమై దహించు భైరవాశ్రమం బొగిన్.

పంచ. దిశల్ ప్రశాంతి గాంచునేని దివ్యధర్మసత్యముల్
విశాలమై చలించునేని విష్ణుగీతవాక్యముల్
ప్రసిద్ధిఁ జెందునేని ఖేండభైరవాశ్రమం బొగిన్
శ్మశానమై దహించుగాత ! సత్వరంబ భూస్థలిన్.

ఇట్లు శపించి ప్రాణంబులపై యాశవదలి ప్రపంచజ్ఞానమువిడిచి నిర్మలచిత్తయై భగవంతుని ధ్యానించుచుండె. తెల్లవాఱె భైరవాలయమున భేరీముఖభయంకరధ్వానములు బోరుకొనియె. భైరవవిగ్రహ మలంకరింపఁబడియె. నాఁడు సోమవారము కఠోరభైరవనిర్యాణాశుచిం బాపుకొని ఖేండాభైరవుఁడు భైరవాలయమున కేతెంచుచుండె. నొకప్రక్క రక్తఛత్రంబులు నొకప్రక్క చామరములు వీచుచుండిరి. కొందఱాతనిముందు కైవారములు చెప్పుచు నడచుచుండిరి. యతఁడు యేఁబదియైదుసం॥లు వయస్సుగలిగియుండె. పంచాననముఖము గొప్పచెవులు గుండ్రములై వెడల్పులయిన నేత్రములు కరుకుజుంజురువెండ్రుకలు నెఱ్ఱనిశరీరము పండ్రెండు అడుగులు పొడవు మేఘగంభీరకంఠధ్వని ఆజానులంబిత దీర్ఘబాహువులు ముఖమున విభూతిపట్టెపైన యెఱ్ఱగంధము మెడలో రుద్రాక్షమాలలు గలయాకారముతో బహుమనుజశిరఃఖండనపరాజితంబగు ఖడ్గంబు కేలనంది భైరవనామమును జపియించుచు నొకనూరుకుర్కురములు రక్తగంధాక్షతపుష్పమాలాలంకృతంబై భౌభౌయను భయంకరార్భటులచే నాతనిపార్శ్వంబుల నడచుచుండ భైరవాలయంబున కరుదెంచె. పరిచారకు లొదిగి వ్యాఘ్రాసనాదు లమర్చియుండిరి. ఖేండుఁడందుఁ గూర్చొని ప్రతాపభైరవ కాలభైరవ క్రూరభైరవ రురుభైరవ చండభైరవ లయ

భైరవ కపాలభైరవ సృగాలభైరవాదులం బిలచి "భైరవులా రా! మనకఘోరభైరవుఁడు నిర్యాణమైనందుకుఁ జింతిల్లుచున్నాను. కపాలభైరవుఁడు తప్పించుకొని వచ్చినందుకు సంతసించుచున్నాను. కాలభైరవునికి దక్షిణహస్తము ఖండింపఁబడినది. యీకార్యము లొనచ్చి నాకు ప్రబలశత్రువైన యాదురాత్ముని సంహరించుటకు నాచేఁ బంపఁబడిన ప్రత్యంగిరాశక్తి యాతని నేవిధముననైన సాధింపలేక యాతనిసుదర్శనాస్త్రాగ్నికి భయపడి పరాభవముఁ జెందివచ్చియున్నది. ఎన్నఁడుగాని నా ప్రయుక్తాస్త్రము లిట్లు వృథయగుట నేనెఱుంగ. నాతఁడు లోకపాలసరోవరంబునంగున్న నామాతులుఁడైన స్థూలజంఘాసురుని నాతనిమిత్రులను మువ్వురిని సంహరించి యాసరోవరంబున స్నానం బాచరించెనఁట. నిది మహాప్రభావశక్తులని మనప్రత్యంగిర వందిజనంబులవలె నాయధముని బొగడుచున్నది. కపాలభైరవా! నన్నుం జంపెదనని ప్రతిజ్ఞచేసినవాఁ డాబాలుఁడేనా" యనిన "దేవా! యాబాలుఁడు గాదని నాకుఁ దోఁచుచున్నది. ప్రత్యంగిరాశక్తికిఁ దెలియనిదేమున్నది? ఆమెయు నాప్రతిజ్ఞాపురుషుం డగుపడలేదనియుఁ గఘోరభైరవుని సంహరించినపగకై యాబాలునిపై దాము పంపితిరనియు నాప్రతిజ్ఞాపురుషుం డెందు నగపడలేదనియు మనవిచేసికొనుచున్నది" యనిన "కపాలభైరవా! పరుషములాడువాఁడు ప్రతాపవంతుఁడగునా? వాఁడెవఁడో వృథాలాపుఁడు కానిమ్ము. ఆమనుజుఁడేమని ప్రతిజ్ఞఁ జేసినాఁడో మరలఁ జెప్పు" మనిన చిత్తముని,

"శా. రుద్రుం డడ్డమునచ్చిన స్థలసరోరుడ్గర్భుఁ డేతెంచినన్
భూభ్రద్దష్మ్రముఖకాండమెల్లఁ బ్రళయాంభోరాశిలోఁ గ్రుంకినన్

సుద్రాఘిష్ఠకఠోరపాశముఖయత్నుద్రాస్త్రపాతంబునన్
నాద్రోహిన్ దల్లదెవ్వనేతు రణరంగంబందు భూతాధిపా.”

“ఓరీమానవద్రోహీ! భేండాభైరవా! నిన్ను నాబాణజ్వాలలచే నేఁటికి మూఁడవదినంబున నిదే యశ్వత్థవృక్షంబునకు బలియిచ్చెద. యిట్లొనర్పనైతినేని మాతృద్రోహిగతికిఁ బంచమహాపాతకంబు లొనర్చువారిగతికిఁ బోవువాఁడ. మఱియు నాయస్త్రశస్త్రంబులతోఁ జితిఁ జేర్చుకొని యగ్ని కాహారమయ్యెద” నని ప్రతిజ్ఞచేసియున్నవాఁడఁట” యని చెప్పినంతనే భేండాభైరవుఁ డట్టె లేచి హుంకరించి భుజాస్ఫాలన మాచరించి పటపటమని పండ్లుగీటి నేత్రగోళంబులం దగ్నికణంబులు వెలువడ “యోరీమానవాధమా! హిందూఖండాఖండలురంద ఱరుదెంచి నాప్రచండ కోదండవిముక్త కాండములకు ఖండీభూతులైరి. ఇఁక నీవొక్కఁడవా నాప్రతాపాగ్నికి శలభమవు? భైరవులారా! నా ప్రతిజ్ఞ వినుఁడు. ఈమానవాధముఁడుండనీ వీఁడా నాయెదుట నిలచువాఁడు.

శా. చండాంశుప్రముఖాదు లడ్డపడినన్ జక్రాంశుజాలంబు లు
ద్దండంబై హరి బంపినన్ యముఁడే తా స్తంభించినన్ విద్విష
త్కాండంబంతయు నాపయిన్ దొడరినన్ ఖండింపకున్నంత నన్
భేండాభైరవుఁ డంచు బిల్వకుఁడు మీభృత్యుండుగాఁ జూడుఁడీ.

భైరవులారా! యీనరాత్ముని ప్రతిజ్ఞావాక్యంబులిఁక మూఁడుదినంబులలోఁ జరగవలెఁగదా కానిమ్ము. నేఁడే గదా బేతాళుని నభిచారహోమమున మారణం బొందింపవలయు? కానిమ్ము. నేఁడు సోమవారముగదా స్త్రీబలిగావలయు. నేఁడు పద్మనైనుఘుడిమల కాభువనభూషణి యేమి? యని పట్టె,

విమర్శా ప్రకరణము ౭.

కంగాంచి భువనమోహిని యనుస్త్రీని బలియొసంగి యావల
బేతాళమారణహోమమున కుపక్రమించెద. కపాలభైరవా!
సర్వాయుధసమన్వితంబుగా మనసైన్యము నాయత్తపఱచి
వేయిమంది నాశ్రమోపరి పర్వతాగ్రంబులపై యేమఱకుం
డునట్లాజ్ఞనొసంగుము. చార్వాకులను గాపాలికులను ము
న్నూరశ్వములతో సర్వాయుధసన్నద్ధులై యాశ్రమంబుచు
ట్టుం గాపుండ నియమింపుము. మహారథికులైన భైరవుల వేయి
మంది సిద్ధేశాలయసమీపమందు రథంబు లఱువదియును గార్ద
భంబుల గట్టి ఘూకధ్వజంబు లెత్తించి మనుజకపాలము లలంక
రించి శవధూపమున ధూపము వేయించి రథములకు బైభాగ
మందు వరాహచర్మములచే నలంకరించి యాయత్తపఱచి
రథికులై రక్షించుచుండునట్లు నియమింపుము. షట్చక్రరథం
బున కావిధమే యలంకరించి సర్వాయుధసమన్వితమొనర్చి,
నాసమీపమున సారథిసమేతముగా నుంపుము. వేయిమంది
బలపరాక్రమసంపన్నులైన భైరవగణముల నాచుట్టునుండున
ట్లు తెలియఁజేయుము. మనకుక్కురములు నూటికిని, గొలు
సులూడ్చి స్వేచ్ఛగా చరించునట్లొనర్పుము. నీవును వీరోచిత
శిరస్త్రాణాదుల ధరించి సమస్తాయుధధారివై యొక్కరథంబునం
దారోహించి నాసమీపమందు నుండు మనిన "చిత్తము నేను
దము చెంతనుండెడి యీశ్రమాంతర్బహిస్సైన్యంబును న[illegible]
పువారెవ్వరు? మహారభైరవ్వుండ నోచనైతి" మనిన "
సేవితనుంపకుము. సైన్యంబుల నరయుచు న[illegible]
యుండుము [illegible]. ఆహారాత్ముఁ [illegible]
రించునో చూచెద" ననిన సర్వంబును సమకూర్చ

వుఁడు దివ్యరథంబునకు రెండశ్వంబులం గట్టి ముప్పదికోదండములు గదాఖడ్గముసలాదిసాధనము లనేకములును శరములు వేనవేలును రథమున బదిలపఱచుకొని సింహపతాకం బెత్తి పరిశుభ్రవస్త్రములు ధరించి కట్టాయితంబై యాశ్రమంబునకు లోపలనున్న యాశ్వికగణంబు చెంత నిలచియుండె. పణవనిస్సాణాదిరణోచిత భైరవారానంబులు చెలరేఁగ భేండాభైరవుండు భైరవదేవు నర్చించుచుండె. అంత ప్రళయభైరవారావంబునుం బోలు నొకశంఖారావం బేతెంచె. ధనుష్టంకారము శ్రవణపుటములు భేదిల్లినట్లయ్యె నది విని భేండాభైరవుఁడు పూజ చాలించి యీధ్వని బుట్టుట కేమిహేతువో యని యోచించుచుండ నొకచార్వాకభటుఁడు పరుగుపరుగున వచ్చి "దేవా! యెవ్వరో యిద్దఱుమానవులు రెండుగుఱ్ఱములపై నెక్కి యాశ్రమోపరిపర్వతాగ్రవాసులగు మనరాక్షసుల నదలించుచున్నారు. అందులో నొకఁడు తనదేహకాంతులు దిక్కులలనించుచున్నాఁడు. క్రోధనిరీక్షణములచే మనసైన్యమును భస్మముచేయులాగున గాన్పించుచున్నాఁడు. తమకెఱుఁగించుటకై జనుదెంచితి" ననిన, "భటాగ్రణీ! మనసైన్యమును నిర్భయముగాఁ బోరుచుండుమని చెప్పుము. సైన్యముల నారయుచుండునట్లు కపాలభైరవునితో నెచ్చరింపుము. ఇరువుర కింతగా వలయునా?
...ఁజెప్పవలయునా? పొండు. దేవతలకైనను భయంకరుల
...స్మశరాధముఁ డొకఁ డేమిచేయగలవాఁడు? పొమ్ము.
...భైరవారాధన మొనర్చి నేఁడు సోమవారముగు
... వచ్చెద. బేతాళుని మారణహోమము
...సంగి ... " మని వానిం బంపి బలి...
...గును మించినది

సంగుటకు మధ్యాహ్న కాలము నెదురుచూచుచుండె నట న
శ్వంబులపై చనుదెంచి యున్నవారు మనవసుంధర శ్రీపాదులే.
శ్రీపాదుఁ డొకగుఱ్ఱంబునం దారోహించి కృపాణపాణియై తా
నొకప్రక్క సన్నద్ధుండై నిలచిన వసుంధరుం డాతనిం గాంచి
"బ్రాహ్మణోత్తమా! నీవూరకుండుము. నన్ను జూచుచు నా
కాశీర్వచన మొసఁగుచుండుము. సవును సైన్యములోఁ బ్రవేశించి
తివేని నిన్ను రక్షించుట యొకపనియు, సైన్యముతోఁ బోరుట
మఱియొకపనియు గలిగి భరమైయుండు" నని చెప్పి యాతని
దూరమునం దొకచోఁ బం[illegible]బునందు దిరుగాడఁ జేసి తాను ధనుః
ఖడ్గాదుల సవరించుకొని బాణవేగమున హయంబు జనుదేర
ఆశ్రమోపరి పరిరక్షిత చార్వాకుల నుంచి లోపల దూరం
బ్రవేశించుచుండ శ్రీపాదున కందందు దిరుగాడ నిష్టము లేక
తానును సైంధవంబుతోడ వసుంధరుననుసరించె. చార్వాకు
లేనూటయుమంది యడ్డము నిలచి నిలునిలుఁడని యదల్చి యనే
కాస్త్రశస్త్రములు ప్రయోగించిరి. యవియన్నియుఁ జిత్రగతు
లచేఁ దప్పించుకొని శ్రీపాదు నొకకంట నరయుచు కరవాల
ముం ద్రిప్పుచు గుఱ్ఱము నటునిటుఁ దుమికించుచు శత్రుప్రయు
క్తబాణములు నివారించుచుండ నాసైన్యం బనర్గళప్రతాపము
చే నప్పటప్పటికి బాణములు వైచువారును ఖడ్గములచే విసరు
వారును శూలములచేఁ బొడుచువారును ముసలములచే మొ
త్తువారును నై విజృంభించి యొక్కమ్మడిం జుట్టుముట్టిరి. వసుం
ధరుఁ డాజ్యధారాప్రదీప్తహుతాశనునివలె చెలరేఁగి భయం
కరమగు శంఖారావముచే నభోభాగం బగలించి యురుతరము
లంగాను గరవాలం ద్రిప్పిత్రిప్పి హయంబులను గుప్పించి

సైన్యంబులలో దుమికించుచు శరంబులం దరిగి కరంబుల ఖండించి నడుములు సడలించి ప్రేవులం బయలుపఱచి ముసలముల భిందిపాలములల పరశువుల ముద్గరముల బాణములను జూర్ణంబునొందించె. ఈసంరంభమునకుఁ జెలరేఁగి మన శ్రీపాదుని హయము సకిలించుచు సైన్యంబునందు దుమికి పాదతాడనములతోడను బదఘట్టనలతోడను విజృంభించి యేఁబదిమంది భటులను జంపె. శ్రీపాదుఁడా వేగమునకుఁ దట్టుకొనలేకపోయె. గుఱ్ఱముపై నడ్డముగాఁ బరుండి "వసుంధరా! చచ్చితిఁ జచ్చితి" నని యఱచె. ఆధ్వనివిని యొక్కప్రవేమున శ్రీపాదుని చెంతకు వచ్చి భయపడవలదని యాయశ్వవేగమును నివారించి నాతని తన వెనుకప్రక్కఁ గూర్చుండ నియోగించి శ్రీపాదుఁ డపస్మించియుండిన గుఱ్ఱంబు మునుక వదలి సదయు సైన్యంబునందు [illegible] గుప్పించుచు విజృంభించుచు సైన్యంబును జంపుచుండె. వసుంధరుం డాగ్రహోదగ్రుండై సింహనాదం బొనరించి తనకర[illegible] మున్నాఁ బఱువడి చార్వాకరాజునల [illegible]తలకొత్తులం జేసి మరల [illegible]ంభారవం బాచరించి యాప్రదేశంబులోపలం బ్రవేశించుట కుపక్రమించునంతలో నేనూరుచార్వాకభటులును మున్నూరు కాపాలికు లశ్వంబులపై నెక్కియు నడగించిరి. అశ్వములపై [illegible] లంబరముం బగుల్చుచుండె. పదఘట్టనలచే భూమి [illegible] మార్గ మావరించి యకాలసంధ్యారాగముం దోఁపించుచుండె. ఖడ్గదీధితులు కన్నులకు మిఱుమిట్లు గొలుపుచుండె. వసుంధరునకు మూఁడు ప్రక్కలం జుట్టుముట్టి వచ్చుచుండిరి. శ్రీపాదుని గుఱ్ఱము వెనుకప్రక్కల సకిలించుచు [illegible] వచ్చుచుండె.

యుద్ధ ప్రకరణము ౧.

వసుంధరుండా సైన్యమును యాశ్వికగణముం గా౯
నేత్రంబుల నగ్నికణంబులు గ్రక్కుచుండ ఖడ్గంబుఁ
చుఁ దత్తస్త్రియోచితధ్వజాదుల సవరించియున్న రథంబు నె
క్కి పురుషుండు వసుంధరాశ్వము చెంతకుం జనుదెంచుచుం
డదిగాంచి వసుంధరుండాగ్రహోదగ్రుండై తనయశ్వం బాత
నిపై నుఱుకుట కుపక్రమింప నచ్చటనుండియే నారథికుండు చే
తులుజోడించుకొని "మహాపురుషా! నీనిమిత్త మీరథం బా
యత్తపఱచుకొని వచ్చియున్నవాఁడ. నేను వీరసేనుండ. మీకిదే
నమస్కరించుచున్నాఁడ కటాక్షింపుఁ" డనియె. అపుడు వసుం
ధరునకుగల్గిన సంతోషమున మేర యే లేదు. "ఔరా వీరసేనా!
నీవు సత్యవాదివిసుమీ రమ్ము. నీయశ్వంబుల విప్పు మిదే
నాయశ్వములు రెండును రథంబునకుం గట్టుము. నీవు సారథ్య
ము వహింతువా" యనిన "దేవా! నీకు రథసారథ్య మొనరిం
పవలయునని యేగదా నా ప్రార్థన" అనుచుండె. శ్రీపాదవ
సుంధరు లశ్వమునుండి దిగిరి. శ్రీపాదునకు పెదవులారి మా
టలాడుటకే యత్నము లేనిచందమున నుండె. వీరసేనుఁ డాగు
ఱ్ఱముల రెంటిని దనరథంబున బంధించి సారథ్యస్థాన మలం
కరించె. వసుంధరుండు శ్రీపాదుని దట్టుచు నింక నీబాధ
నాకుఁ దొలంగినది రమ్మని యాతనిఁ దొలుత రథమెక్కించి
తాను రథారోహణం బాచరించె. ధనుస్సు కేలనంది నరనా
రాయణులను ధ్యానించినమాత్రనే యక్షయశరధులు సన్నిహి
తములయ్యె. నా కవచంబుల వీఁపున బిగించుకొని కట్టాయితం
బై నిలిచి నారిసారించి మగల శంఖంబూదె. శ్రీపాదుని ధ్వజ
దండమునకు నురుగున కూర్చుండ నియోగింపఁబడియె.

కళాభాను విజయము

...డైన వసుంధరుఁడు బాలభానునివలెఁ బ్రకాశిం
చినదియంతయు నిమిషమాత్రమున జరిగె. వీరసేనుఁ
డుస్కరించి "మహాత్మా! పదునైదుఘడియలకులోఁగాం
రాశ్రమముఁ బ్రవేశించి భేండాభైరవునిఁ దొడరవలయు.
లేకున్న నేఁడు సోమవారమగుటచేఁ బదునైదుఘడియలకు
భువనమోహినిం బలియిత్తురు. ఆనల బేతాళమారణ
హోమమున కుపక్రమింతు రదే ప్రయత్నమునం భేండాభైర
వుఁ డున్నవాఁడు. త్వరపడవలయు నిపుడు పదిగడియలప్రా
ద్దయియున్నది. ఇఁక నైదుగడియలలో యీయాశ్వికగణం
బులం జయించి యాశ్రమములోఁ బ్రవేశించి యాశ్రమరక్షకు
లైన రాక్షసుల నలువదిమంది రథికులను దాఁటి భైరవా
లయముచెంత కరుగవలయు" ననినమాత్రముననే వసుంధరు
నకు రౌద్రంబు రోమకూపముల బాగ లెగసినట్లుండె. "వీర
సేనా! నీసారథ్యనైపుణ్యము నేఁడుగదా చూపవలయు" నని
యె. "దేవా! నీచెంతనున్న నాకేమియు భయములేదు. ప్ర
త్యంగిరాశక్తి నిప్రతాపమంతయు భేండాభైరవునిలోఁ దెల్పు
చుండ వినియున్నాను." అనుచున్నంతనే యీరథం బీతనికెం
దుండివచ్చెనని యాశ్వికసైన్యం బాశ్చర్యపడుచుండిరి. కపాల
భైరవుఁడు క్షత్రియోచితవీరసేనాకృతిచే సారథియై యున్నం
దున తమవాఁడని గమనింపలేకపోయిరి. వసుంధరుం డధిజ్యశ
రాసనుండై యుగాంతకాలరుద్రునిగతిఁ దేఁచూడరాకుండె.
వీరసేనుఁ డాతని మనోరథానువృత్తి రథము గడుపుచుండ
కోదండముక్తసాయకము లఖండంబై రివ్వురివ్వున భైరవసై
న్యంబుపైఁ బాఱుచుండె. నాయాశ్వికులును గాల్బలమును

చెలరేఁగి ఖడ్గములు విసరువారును శూలములు గ్రుచ్చువారు నునై వర్షధారలవలె వసుంధరునిపై ననేకాయుధంబులు ప్రయోగించి సింహనాద మొనర్చుచు నురువడించుచుండిరి. పటుతరబాణజ్వాలాభీలముచే వసుంధరుఁడు శత్రుప్రయుక్తాయుధముల తుత్తునియలొనర్చి యఖండచండకాండముల గుప్పించుచు కొన్ని గుఱ్ఱముల శిరము లెగురమీటె. గొన్ని హయముల మోకాళ్లు విఱుగఁగొట్టె. గొన్ని సైంధవముల నడుములం ద్రెంచె. యాశ్వికుల నడుములు విఱిచె శిరములు బగులఁగొట్టె. బాహువుల దహించె. చరణముల ఖండించె. యిట్లు హుంకరించి కోదండజ్యానినాదము నాగుహాంతరముల మ్రోయించుచును గల్పాంతకాలశూలిపోలిక మొనలం దూరుచుఁ బాయలొనర్చుచు, గుప్పసేయుచు నొకొక్కపరి సవ్యసాచివలె భయంకరంబుగా ధనుర్ధరుండై పోరాడుచు, నొకొక్కపరి గాంగేయునివడువున నద్రులనైనం దూటాడించునంతటి ముష్టిఁజూపుచు, నొకొక్కపరి శ్రీరామచంద్రునిభాతి దూరాపథప్రయోగం బొనర్చుచు, నొకొక్కపరి సౌమిత్రి తెఱంగున శరకరలాఘవము నొనర్చుచుఁ బ్రబలతరధనుర్విద్యాపాండిత్యంబు మెఱయ వేయిమంది చార్వాకకాపాలికుల నంతకాలయంబున కనిపి మండలీకృతకోదండుండై,

సు. పటుహుంకారకఠోరనాదపసరబ్రహ్మాండభాండాంతర
స్ఫుటబాణాగ్నిఘటావికుంఠిత సమిద్భూభాగదిక్కుడ్యుఁడై
చటులాశ్వికగణంబు ద్రుంచెను ధనుర్జ్యారావతల్లాఘవో
ద్ఘటనం బెన్నుచు నుండిరా సురవరుల్ కాబేరయానంబులన్.

ఇట్లాశ్వికకాల్బలంబులం దెగటార్చిన నాయరదంబున కడ్డుపడువారు లేకుండుటచే యాశ్రమములోనికిం బ్రవేశించె నపుడు పదుమూఁడవనాడికయందు మార్తాండరథంబు ప్రయాణ మాచరించుచుండె నదిగాంచి వసుంధరున కాతురత గలిగె. "వీరసేనా! త్వరపడుము. రథం బాభైరవాశ్రమము లోనికిం దోలు" మని యదలించుచుండ యాశ్రమరక్షకు లటువదిరథంబులవారును, యేనూఱు కాల్బలంబులు నడ్డగింప వసుంధరుఁడు వారితోఁ బోరుచుండె. నీవృత్తాంతము చారులచే దెలిసి భేండాభైరవుఁ డాగ్రహోదగ్రుఁడై పదునైదుఘడియలరాక కెదురుచూచుచు బ్రొద్దుగాంచుచు దేహమును విదళించుచు భువనమోహినిం దేతెమ్మని చారులనంపె. వారక్కాంతను రక్తపుష్పవస్త్రగంధాక్షతలతో నలంకరించి యీడ్చుకొని వచ్చుచుండిరి. భువనమోహినికి స్మృతిదప్పె. మరలమరల రాక్షసాంగన లుద్బోధింప స్మృతిగల్గుచు దిక్కులం గాంచుచు రణభేరీనినాదములు విని "యేమహాత్ములో యీ దురాత్ములపై యుద్ధమొనరింప వచ్చుచున్నారు. వీరిం జంపి నన్ను రక్షింపరాదా! అయ్యో! యింకొక్కఘడియకు నాయంత మగుచున్నదే దేవీ! భారతీ! నీవైనా వచ్చి రక్షింపరాదా! తండ్రీ! నీకేల దయగల్గదు? బ్రాహ్మణోత్తములారా! మీరైనఁ జనుదెంచి నన్నిటనుండి దప్పింపరాదా" యనుచు నేడ్చుచుఁ బ్రాణేశ్వరా యనుచుండ భైరవవిగ్రహముచెంత భేండాభైరవునిసమీపమున నిలువఁబెట్టిరి. యమధర్మరాజువలె నాభైరవుఁ డామెకుం దోఁచె. ప్రపంచభ్రాంతివదలె. ప్రాణముపై నిరాశఁజెందె. స్థాణువువలె స్మృతిలేక యచ్చ

టనే నిలువఁబడియుండెను. భేండాభైరవుఁడా కాలనిరీక్షణంబుఁ జేయుచుండెను. వసుంధరుం డాశ్రమరక్షక రాక్షసులతోఁ బోరాడి పోరాడి యాసైన్యము తరుగకుండుట కాశ్చర్యము వహించి పటపట పండ్లుగీటి శంఖంబొత్తి నారాయణాస్త్రము బ్రయోగించె నది యనర్గళవేగముచే జ్వాల లంబరమున కెగయ దిక్కుల నావరించుచు,

మ. శిరముల్ జెండె కరంబులం గెడపె విచ్ఛిన్నంబు గావించె బల్
చరణంబుల్ నరముల్ సడల్చె శరముల్ చక్కాడె ఖడ్గంబులన్
దరిగెన్ శూలములం బగిల్చెఁ దనువుల్ దప్పించెఁ బ్రాణాదులన్
శరఘోరాగ్నిపటుస్ఫులింగగణమన్ సైన్యంబు దైన్యంబునన్.

పదునాలుగడియలయ్యె. నలువదిరథంబులవా రురువడించి వసుంధరుపై దివ్యాస్త్రశస్త్రంబులు ప్రయోగించిరి. తెఱపి లేకుండెను. వసుంధరునియాతురత జెప్ప శక్యము కాదు. ముఖముపై క్రోధానలజ్వాలలు నిగుడుచుండెను. పరివేషయుక్త ప్రచండమార్తాండునిపగిది వలయాకారకోదండంబునంది యస్త్రంబులం బఱపుచు,

సీ. ఖరదూషణ క్షపాచరమదోద్రేక నిర్భగ్నోగ్రుఁడౌ రామభద్రురీతి
కాలకేయాది రాక్షసవంశనిర్మూలపటుభుజోద్దండుఁడౌ పార్థురీతి
తారకశూరపద్మప్రతాపధ్వంసభూషణుండైన షణ్ముఖునిరీతి
నక్షయాదికరాక్షసక్షయవాలాగ్ని భస్మితదశకంఠభవనురీతి
గీ. నొక్కఁడై భూతాగ్ని దిక్కుదిక్కు, లెక్క ప్రళయోగ్రరౌద్రఫాలేక్షణాధి
కారహుంకారుఁడై భేండభైరవాస్త్ర, మంబు విధ్వంస మొనరించె నద్భుతముగ.

పదునాలుగున్నరగడియ యయ్యె నలువది రథికులనంతంబు నొందించి తన్నడ్డగించువారు లేకలోపలం బోయిపోయి,

సీ. మనుజకపాల తోరణరాజియుక్తంబు తద్రక్తసిక్తవస్త్రధ్వజంబు
తద్వపాప్లీహాభుగ్ధ్వానవీహుంకార దంతఘర్షణదశాశాంతరంబు
తత్కీకసాంతరద్వారసూత్రాబద్ధహారభూషితఘోరభైరవంబు
తత్పలలాస్వాదదారుణారవగృధ్రకాకజంబుకమహోల్కాముఖంబు

గీ. ఖేండభైరవదుర్ఘోరమండలాగ్ర
ధారదర్పితతేజఃప్రధానగర్భ
మంటపాంతరవిగ్రహామర్త్యనిలయ
మైన హింసాలయము గాంచె నతఁడు వడిగ.

చూచి యసహ్యమైన రోషంబు దోలుకాడ లోపలం బ్రవేశించుచుండె. పదునైదుగడియ లగుచువచ్చె. ఖేండాభైరవుఁడు చెలరేఁగ "కాంతా! రమ్ము రమ్ము నిన్ను భైరవదేవునకు బలియొసఁగెద. నీవు పునరావృత్తిరహిత శాశ్వత భైరవలోకనివాసం బొందెదవు ర"మ్మని చేయిపట్టి యీడ్చె. నా కాంతయు హా యని కేక వేసి గట్టిగా నోరెత్తి,

గీ. అఖిలరిపుసమవర్తి వేదాంతవర్తి, నిజయశశ్వేతదిక్పూర్తి త్యాజమహోర్తి
భానువిస్ఫూర్తి శ్రీకళాభానుమూర్తి, రావె రక్షింపవే వేగ ప్రాణమీవె.

అని యఱచె. పదునైదుగడియలయ్యె. భైరవుఁడా కాంతను బట్టి లాగి "తరుణీ! నశ్వరంబైన యీప్రపంచసౌఖ్యముల నేమిప్రయోజనము? శాశ్వతలోకంబు నొందెద" వని చెప్పుచు భైరవవిగ్రహమున కెదుట నిలువఁబెట్టి వామకరముచే గొప్పు బట్టుకొని వంచి "శ్రీభైరవార్పణమస్తు." అని కత్తివేయ గమకించునంతలో యశనిపాతమో యనునంతటిదెబ్బ యాతనిదక్షిణభుజంబుపై బడియె. నాపెట్టుచే భుజంబు విఱిగ ననుశంకచే

భైరవుఁడు ఖడ్గమును జారవిడిచి నాతరుణికొప్పు వదలె. వసుంధరుఁ డాకాంతను తనచెంతకుం దీసి వామకరంబుచేఁ గౌఁగిలి నిఱుకించుకొనియె. భైరవుఁ డట్టి వెనుకలంజూచు మధ్యదినప్రచండకిరణప్రతప్త భూమండలుండగు మార్తాండునివలె దేఱిచూడరాక ప్రళయరుద్రాకారమున నున్న వసుంధరుం గాంచి ధైర్యం బవలంబించి "ఓరీబాలకా! నీవేనా నన్ను సంహరించెదనని బేతాళునితో వృథాశపథం బొనర్చిన నరాధముఁడవు విడువుము. ఈకాంతను విడువుము. భైరవదేవునకు బలియొసఁగుచున్న కాంతఁ దప్పించినందుకు నిఖలభూతాధీశ్వరుండైన బేతాళునిగతి యేమైయున్నదో తెలిసికొనియున్నావా? త్రిజగద్భయంకరుండగు ఖేండాభైరవుని కపకృతిఁ గావించినవా రెవ్వరైనను నాయస్త్రములచే నామంత్రప్రయోగములచే నామాయచే నాభుజబలంబుచే భూమిపయిం బ్రతికినవారు గలరా? బాలకా! యుక్తము యోచించి యీకాంతను విడచిపెట్టుము. విడువు" మని పిడికిలిచే వసుంధరునిఁ బొడిచి యాతనిగౌఁగిట నణఁగియున్న కాంతను రెట్టబట్టి లాగుటచే నావసుంధరునకు క్రోధమున బుజ్జలేక హుంకరించి విజృంభించి భైరవునివక్షంబుపై గ్రుద్ది యతని యాగమునకమునుండిదప్పించి దురాత్మా! యింకను నీపోగరణఁగదా"యని భైరవరూపకంబగుశిలావిగ్రహమునుబట్టి యూటాడించి పెకలించి యెత్తి గిర గిరంద్రిప్పి విసరి, యాఖేండాభైరవునివక్షంబుపై వైచె. నాదెబ్బచే నాతండు మూర్ఛిల్లె. విగ్రహశిల యాతనికఠినవక్షంబునుదగిలి నూఱుశకలంబులై ధరంబడియె. భైరవుఁడు మూర్ఛదేఱునంతలో భువనమోహిని నెత్తికొని యొక్కలాఘవంబున

వసుంధరుఁడు రథంబుపై కరిగి శ్రీపాదుని చెంతఁ గూర్చుండఁ బె ట్టినపు డాకాంతకు ప్రజ్ఞగలిగి కన్నులు దెఱచి యాతనిం గాం చినన్నా యరణ్యమునఁ జోరులబారినుండి తప్పించి రక్షించిన మహానుభావుఁడే యిచటి కరుదెంచి రక్షించియున్న వాఁడని మితిమీఱిన సంతోషముచే నాతనికి నమస్కరించుచు శ్రీపా దున కనతిదూరంబునం దుండె. వసుంధరుఁడు ధనువంది టం కారమొనర్చి గిరికంధరములు ఘూర్ణిల్లునట్లు శంఖారవం బొనర్చి నిలువంబడి "వీరసేనా! సమయంబున కేతెంచి సార థ్యమొనరించి సత్యవాక్యపరిపాలన మొనర్చిన నీసద్గుణముల కెంతయు సంతసించి నీసౌఖ్యయశంబులం గోరుచుండెద" ననియె.

వీర:—దేవా! జగదేకప్రతాపతేజోదార్శ్రిరీక్షుణుఁడవగు నీకు రథమెందులకు? సారథ్యమెందులకు? బాణములేల? నేఁ డునీకున్న రౌద్రాకృతిం గాంచిన దేవతలైనఁ బాఱిపోవ కుందురే! ఈదురాత్ముఁడు మూర్ఛదేఱి రథారోహణుఁడై యుద్ధమునకుఁ జనుదెంచును. కుర్కురంబులు నూఱును మీ రథసమునకే బర్వెత్తిపోయినవి. యిఁక నైదునూర్లమంది భైరవానుచరులున్న వారు వారి భేండాభైరవుని యంగరక్షు కులు. మహామాయోపాయములు గలవారు. వారును కయ్యమునకుఁ జనుదెంతురు. బహుమానవాహార శిలావి గ్రహమును నిపాతమొనర్చితిరి. చార్వాకుల కాపాలికుల భైరవానుచరుల యిరువదియైదునూఱుమందిని సంహరించి తిరి. మూఁడునూఱు లశ్వముల నిర్మూలంబొనర్చితిరి. ఱుఱు వదిరథముల ధ్వంసముఁ జేసితిరి. ఈ భైరవుఁడు బహుమం

త్రవేత్త. అనేకమాయోపాయములందు నేర్పరి గాన బహు జాగరూకతతో నాతనితో సంగరంబొనరింపవలయు నీతని ప్రతాపమును, అస్త్రవిద్యయును మీరేచూతురు లెండు.

వసుం:—వీరసేనా! యిఁక పదిదినములైనను యుద్ధమొనర్చెద. యీకాంతను వానిబారినుండి నీసహాయమువలన భగవంతుఁడు తప్పించియున్నవాఁడు నీవు యోచింపకుము. ఇతఁడు మాయావంతుఁడే కానిమ్ము. మంత్రవేత్తయే కానిమ్ము. ప్రతాపవంతుఁడే కానిమ్ము. నాఁడు బేతాళునిచెంతఁ జేసిన ప్రతిజ్ఞావాక్యములు మరల జెప్పుచున్నాను. వినుము.

శా. రుద్రుం డడ్డమువచ్చిన న్మతి సరోరుడ్గర్భుఁ డేతెంచినన్
భూద్రక్షోముఖకాండమెల్ల ప్రళయాంభోరాశిలో గ్రుంకినన్
సుద్రాఘిష్టకఠోరఖడ్గముఖయత్నుద్రాస్త్రిఘాతంబుచే
యీద్రోహిం దలద్రెంపకున్న నిపుడే హీనుం బలెన్ జూడుమా.

అని భుజాస్ఫాలన మాచరించుచున్న వసుంధరుం జూచి వీరసేనుఁడట్టె లేచి చేతులు జోడించుకొని "మహాపురుషా! నీవే నా యీదురాత్ముని సంహరించెదనని ప్రతిజ్ఞఁ జేసియున్నవాఁడవు. నాఁడు గుహాంతరమున నాకెఱింగింపక దాఁచితివే. తండ్రీ! నీవు గాకున్న నింతటియసాధ్యకార్యమొనర్పువారీ త్రికాలంబునం గలరే! జయా విజయీభవ. వసుంధరా! స్వస్తి" యని నమస్కరించి కూర్చొనియె. భేండాభైరవుండును మూర్ఛదేఱి చూడ భైరవవిగ్రహము శిథిలంబై పడియుండె. రథారోహకుండై యాశ్రమోపరితలంబున నిలచియున్న వసుంధరుం గాంచి యాఁడుగఱచి నిజపరికరములచేఁ దనరథంబుం దెప్పించి.

యుద్ధంబునకై ధట్టించి నిలచె. నాయిరువురును రథంబులెక్కి బయలు ప్రదేశములం దిరుగాడ నియమించుకొనిరి. ఇరువురు శంఖంబుల నొత్తిరి.

భేండా:—బాలకా! నీవంటినరాధము లెందఱో నాపై చనుదెంచి పలాయనులై యున్నవారు. నీవొకఁడవు. సైన్యములేనివాఁడవు. బాలుఁడ వేమినిల్తువు? వలదు నాతో వైరము వలదు. నా ప్రతాపము నీవెఱుంగవు, నాచే భైరవదేవునకు బలియొసంగుచున్న కాంతను మరల నిమ్ము. నన్ను శరణుచొరుము. నీప్రాణములను రక్షించెద.

వసుం:—మానవద్రోహీ! భేండాభైరవా! నీప్రతాపం బేనెఱుంగనుగాని నాప్రతాపము నీవెఱుంగవో? నీభైరవ రాజ్యామాత్యుఁడగు కఠోరభైరవునిగతి యెఱుంగవా? మా శ్రీపాదునెత్తుకొని వచ్చుచున్న మీకాలభైరవుని భుజవికారముఁ జూచితివా? నీచేఁ బంపఁబడిన ప్రత్యంగిరామాయాశక్తిపరాభవము దెలిసికొంటివా? నీచేఁ బరిపాలితులై యాశ్రమంబు రక్షించుచున్న చార్వాక కాపాలిక భైరవానుచరుల నాశనముం గంటివా? అవియుండనిమ్ము. నీచే బహుకాలారాధితంబై బహుస్త్రీపురుషాహారముఁగొన్న దుష్టభైరవశిల నీయెదుటనే యేమిగతిగా నున్నదో యెన్నిశకలములైనదో కూర్చొని లెక్కింపుము. నిన్ను వధియించి నీచే వధింపఁబడిన స్త్రీపురుషులయాత్మకు నీరక్తతర్పణముచే శాంతం బొనర్చెద. దురాత్మా! ద్రోహీ! నిన్ను త్వరగా సంహరింపఁగూడదు. నీకాలుచేతులు ఘన

పాశంబులం బంధించి మధ్యాహ్న మార్తాండమయూఖములచేఁ బరితప్తంబౌ విశాలశిలపై వెల్లకిల పరుండఁబెట్టి ప్రత్యంగం బొక్కొక్కదినంబున ఖండించి లవణంబును మిరియపుపొడుమును గూరి కశాఘాతంబు లొనరించుచు పదియైదుదినములు బాధించి యటమీఁదట ఖండింపఁబడిన యంగములపై ప్రజ్వలించుచున్న యనలంబుచేఁ గొంచెముకొంచెముగా గాల్చి నిన్ను దహింపఁ జేసెదను రా దురాత్మా! నీప్రతాపంబుఁ జెప్పి భయపెట్టెదవో చాలు యుద్ధమున కాయత్తపడుము.

భేం:—బాలుఁడవనియు యకృతాస్త్రుఁడవనియు నే నుపదేశించువాక్యములు రోగికి పథ్యము రుచింపదన్నట్లున్నది గదా!

యని పర్వతాస్త్రము బ్రయోగించెనదియు జ్వాలాముఖీరూపకంబులై పటపటధ్వనులతో శిల లుప్పతిల్లుచు పిడుగులువడు వడువున వసుంధరునిపై నచ్చుచుండె. నదిగాంచి కులిశాస్త్రము సమంత్రకముగాఁ బ్రయోగించె. నదియును యశనిపాతరూపకంబులై ధగద్ధగాయమానంబగు విద్యుద్వల్లులచే కన్నులు మిఱుమిట్లు గొల్పుచుండ నరిగి భైరవప్రయుక్తాస్త్రమును దహించె నంత భైరవుఁ డొక్కమ్మడి బాలాస్త్రంబును బగళాస్త్రంబును శీతలాస్త్రంబును వారాహినామకంబును ధూమ్రనామకంబును సమంత్రకసకీలకంబుగాఁ బ్రయోగించె నవియును,

చ. చిటచిటపావకధ్వనులచేఁ జెలరేఁగి నభోన్నతంబులై
నిటలతటంబులో నయననీరజముల్ జ్వలియింప దంతముల్

పటుపటు గీటికొంచు శరపట్టిసశూలకపాలపాణులై
వటుకముఖోగ్రశక్తులటు వర్ధిలివచ్చె నృపాలు ద్రుంపఁగన్.

ఆయస్త్రంబు లొకప్రక్క నగ్ని గురియుచుండె నొక ప్రక్క కాళరాత్రివలె నంధకారం బుప్పతిల్లఁ జేయుచుండె. నొకప్రక్క భూమ్యాకాశములు నిండఁ బొగ లెగయించుచుండె. నొకప్రక్క పాశాంకుశాద్యాయుధములు వీచుచు గిరికందరములవలె నోరుదెఱచి కోరలం జూపుచుఁ గ్రూరశక్తు లరుదెంచుచుండె. నవియన్నియు మహోద్దండముగాఁ జనుదెంచి వసుంధరుని రథంబావరించె. యెటుగన్నను మాయాశక్తులు వేనవే లగపడుచుండె. వసుంధరుఁడు నిర్వికారుఁడై,

మ. క్షతజాభేక్షణుఁడై భుజస్ఫుటితుఁడై జ్యానాదభిత్కారుఁడై
ప్రతతానర్గళభాసమానమగు క్రూరాస్త్రిం బరింబోసి శ్రీ
కృతవీర్యాత్మజుమంత్రముం జదివి ఫట్ ఖేం దేవదత్తాదులన్
జతగావించి తదస్త్రము న్వదలె సాక్షాత్కారరూపంబునన్.

కార్తవీర్యనామక సుదర్శనాస్త్రంబు వసుంధరుని చే విడువంబడి బహుచక్రాకారంబులై సహస్రకరంబులై ప్రచండమార్తాండమండలంబులై ఘుమఘుమధ్వానంబులై యాకాశంబున కెగసి మేఘాకారంబులై ఛటచ్ఛటవిస్ఫులింగములు గురియ జ్వాలనాకారంబులై భైరవప్రయుక్త మాయాశక్తిరూపకాస్త్రంబులపైఁ బాఱి యుపసంహారంబు గావించి తనివిసనక భైరవుని కేతనంబు దహించె. సారథిం జంపె. గార్దభంబుల ప్రాణంబులం గొనియె. నదిగాంచి భైరవుం డహంకారమున కోదండంబుఁ గైకొని భూమికి లంఘించి యనేకచండకాండము లాయస్త్రముపై వదలె. నవి నిష్ఫలమయ్యె. కుంతక్షురికా

దుల విసరె నవియు నిర్మూలంబు లయ్యె. ననేకక్షుద్రాస్త్రంబులు వదలె నవియును వృథయయ్యె. భైరవున కాగ్రహంబు ద్విగుణీకరించె. పరశురామనామక భార్గవాస్త్రంబుఁ బ్రయోగించె నదియు ననేక పరశువులై బ్రాహ్మణాకారములై సబగుబశబ్దంబుచే నెటుగన్నం దిరుగుచు దోఁకచుక్కలవలె బోరున జనుదెంచి కృతవీర్యాస్త్రసంభూతమహాశక్తులం గ్రుంచి వసుంధరునిపై నేతెంచుచుండ నమ్మహాత్ముండు శ్రీరామచంద్రుని ధ్యానించి యొక్కవాఁడిశరం బంది శ్రీరామబీజములం బొందుపఱచి ప్రయోగించి పరశురామాస్త్రంబు నుపసంహరించె. భైరవుఁడు యక్ష రాక్షస పైశాచికాస్త్రంబులు బ్రయోగించిన యవియన్నియు ఖండించి భైరవునిపై నేగుచున్న వసుంధరుండు శ్రీరామాస్త్ర ముపసంహరించె నపుడు భైరవుఁడు నిర్వీర్యుఁడై "ఆహా! యింక బ్రయోజనము లేదు. రావణాదిరాక్షసులను సంహరింప జనియించిన శ్రీరామాదులవలె నీమహాత్ముఁడు నన్ను వధించుటకే జనియించినట్లున్నది. ఈతని యస్త్రపాతముచేతను బ్రథమమునం దొనర్చిన భైరవవిగ్రహతాడనంబుచేతను నాసంధిబంధములు సడలి బలంబు క్షీణించుచున్నయది. నాయస్త్రంబులు నామాంత్రశక్తియు నిష్ఫలంబులై ప్రాణాపాయసమయంబై యున్నది. బేతాళునిపుడు గాకున్న బ్రాణంబులుండెనేని మఱియొక్కతూరి మారణహోమం బొనరించెద. నాతనిపై నుంచియున్న శరభసాళ్వాస్త్రం బాతనినుండి మరల్చి, యీతనిపైఁ బ్రయోగించెదనంతటితో నీతనిపీడ వీడుచున్నది. బేతాళునిబంధములు విడిచినమాత్రముననే యతఁడు శుద్ధముక్తుఁడగునా? యింక నెంత

యీ కావలయుఁగదా నంతవఱకు గాలుచేతులు లేనివానివలె నఘోరించుచు జీవావశిష్టుండై యుండవలసినదే. యీతని సంహరించి యీవల నభిచారపూర్వకంబుగా మారణహోమం బొనరించి బేతాళుని సంహరించెద" నని వీరశరభసాళ్వాస్త్రమును బేతాళునినుండి వదల్చి, వసుంధరునిపై సమంత్రసబీజపల్లవంబుగాఁ బ్రయోగించిన నాయస్త్రప్రభావముచే యంధకారము వొడమె. నాయంధకారమున నెటుగన్నను విద్యుచ్ఛక్తులు విజృంభించుచుండె. పిడుగులుపడునట్లు నిర్ఘోష ముప్పతిల్లె. నెటుగన్నను సింహాసనంబులు గజముఖంబులు యెనిమిది పాదంబులు పర్వతరూపకంబులగు శరభసాళ్వంబు లుప్పొంగి చనుదెంచుచుండె. ననేకబాణములు ముసలములు ఖడ్గములు పరశువులు శూలములు రివ్వురివ్వున నొకదిశనుండి చనుదెంచుచుండె. నొకదిశనుండి హుంకారము లొనర్చుచుఁ గపాలహారములతోఁ గోఱలతో వదనగహ్వరంబులం దెఱచుకొని ప్రమథగణాకారంబులై ప్రచండజ్వాలనాకారంబులై శివశక్తు లేతెంచుచుండె. నొకదిక్కున బెటబెటయనియు, నొకప్రక్కన ధణధణయనియు నేదిశగన్నను వికారాకారములై చనుదెంచి వసుంధరునిరథం బావరించుకొనియె. నదిగాంచి యేమియుం దోఁచక శ్రీపాదుఁడు భయంబంది యావికారంబును గనలేక కేరున కేకవైచి వసుంధరుం బట్టికొనియె. వీరసేనుఁడు సారథ్యం బొనరించుటకు దిక్కుదోఁచక నిర్విణ్ణుఁడై యుండె. భువనమోహినిహృదయము తటతటలాడ గడగడ వణఁకి చివాలున లేచి వసుంధరుపొంత కరుదెంచి నిలచె. వసుంధరుండదిగాంచి భయపడవలదని వారల బోధించి నరనారాయ

ణుల ధ్యానించి నమస్కరించి వారిచే యొసంగఁబడిన అష్టము ఖగండభేరుండనృసింహాస్త్రంబును ధ్యానించి యొకబాణంబునం దామంత్రం బనుసంధించి పరమభక్తియుతుండై బీజపల్లవయుతంబుగాఁ బ్రయోగించె. నదియును సింహంబులై శరభంబులై వ్యాఘ్రంబులై భల్లూకములై గండభేరుండములై విద్యుల్లతలై యశనిపాతంబులై శంఖచక్రగదాఖడ్గచతుర్భుజపీతాంబరాలంకృతంబులగు ననేకవిష్ణుస్వరూపంబులై కరాళదంష్ట్రలొప్పార యింద్రధ్వజోపమానంబులగు వాలంబులు దూఁగాడ రక్తముఖంబులై యనేక హనుమంతులు చెలరేఁగ కాలదండ కాలపాశ కాలమృత్యు కరాళ కఠోర గదాద్యాయుధములు ధరించి యనేకయమధర్ములు విజృంభింపఁ బ్రళయపటపటాత్కారములు గజబృంహితములు గండభేరుండభువనభయంకరార్భటులు సింహగర్జనములు భూభాగ నభోభాగంబులు గ్రమ్మ, హుతాశనజ్వాల లెటుగన్న నెగయుచుండ బ్రహ్మాండం బురలిపడునట్లు పాశ్వాస్త్రంబుపైఁ బడి తదస్త్రసంభూత సర్వమాయాంధకారశక్తిజ్వాలల భస్మీభూతంబొనరించి భేండాభైరవునిపయిం గవిసె. నాయుత్పాతము జూడ శక్తిచాలక భైరవుఁడు తనప్రాణంబులపై నిరాశపహించి కన్నులు మోడ్చె. వసుంధరుం డాయస్త్రరాజము నుపసంహరించె. నంత సూర్యుం డస్తమింపఁ బోవుచుండె. భైరవుండు వెలవెలబోయె. నోరెండె. ధృతిదూలె. నేమియుఁ దోఁచక యిట్లని దుఃఖించె.

“సీ. భైరవార్పితతపఃఫలసారసంభూతభయదప్రభావంబు భస్మమయ్యె
పద్వీపచ్ఛేదనోద్యద్వీరభుజబలోన్నిద్రప్రతాపంబు నీటఁ గలసె

బహుళమాయోద్రేకబ్రహ్మాండవిజిగీషుమంత్రప్రయోగముల్ మట్టువడియె
మహదస్త్రశస్త్రసంపద్ధనుఃపాండిత్యగర్వంబదెల్ల నేఁ డుర్విఁ గూలె
గీ. బాలుఁ డకృతాస్త్రుఁ డబలుఁ డేలీల గొలుచు
ననుచు నీతని నొకలెక్కఁ గొనక గర్వ
వార్ధిలోఁ గ్రుంకి చెడితి ప్రవాహరూప
కాలకర్మగతుల్ గాంచఁగలఁడె జగతి.

ఇంతటిలో భేండాభైరవుఁడు హతమయ్యె ననుకొని మరల ధైర్యం బవలంబించి "ఛీ యెందుకీలీల భ్రమజెందుచున్నాఁడ? వీరు లాపత్కాలముల ధైర్యము వదలనగునా? అస్త్రములు నిష్ఫలములయ్యెఁ గానిమ్ము. నాభుజబలధనుర్విద్యాలవిత్రముచే నీతని గర్వలతాప్రతానమును ఛేదించెద" నని హతశేషులగు భైరవానుచరులం బురికొల్పి తానొక్కరథం బాయత్తపఱచుకొని వచ్చుటకై వెడలె. నాచార్వాకు లంబరము పగుల నార్చుచు చెలరేఁగి వసుంధరునిపై నురువడించిన నమ్మహాత్ముఁ డనేకచండకాండములు, అర్ధచంద్రశిలీముఖములు, గజదండబాణములు, వత్సశృంగమార్గణములు, త్రిశూలశరములు ప్రయోగించి నాభైరవానుచర శిరఃకటిజానుజఘన కరచరణంబుల ఖండించి మున్నూటయేఁబది భైరవానుచరులం జంపి నిశ్శేషంబుగా సైన్యంబుం బరిసమాప్తి నొందించి విలాస భాసమాన వదనారవిందుఁడై యున్న వసుంధరునిపై రథం బాయత్తపఱచుకొని వచ్చి యనేకదివ్యబాణంబులు ప్రయోగించి యాతనిసర్వాంగంబులు జర్ఝరితంబొనర్చి పటుప్రదరములచే సారథిని నొప్పించి కేతనం బూటాడించి ధనుస్సును ఖండించిన భైరవుం గాంచి వసుంధరుండు

మఱియొకధనుస్సు కేలంబూనినం ద్రుంచె. కృతాంతునిరీతి మండిపడి వసుంధరుం డొండొక్కవిల్లుగొని యనేకశస్త్రంబు లాతనిముఖంబునను వక్షంబునను శిరంబున నేసి యాతని వజ్రకవచంబును జించి చెండాడి శరీరము దూఱఁగాడించె. భైరవుఁ డాగ్రహోన్మత్తుండై మరల నాతనిధనుస్సుం నుసిమె. మఱియొకవిల్లెత్తిన విదళించె. మఱియొకవిల్లందిన ఖండా భైరవుని రథ్యంబులం గూలనేసి సారథిని మూర్ఛనొందించి యాతని ఫాలభాగంబు రక్తమయంబగునట్లొనర్చిన నతం డతిశీఘ్రమున వాజుల సవరించె. సూతుండును మూర్ఛదేరె. నసేక బాణంబులచే వసుంధరునిశరీరంబు గాడించి కోదండంబు ఖండించె. మఱియొకచాపంబందిన ఖండించె. నిట్లుపదియొను కోదండములు తుంటంబానర్చుటచే వసుంధరుఁడు నార్శిరీక్షుఁడై కత్తిచేలము బిగించి భుజంబుల నప్పళించి తన రథంబునుండి భైరవునిరథంబుపైకిం గుప్పించి దుమికి యశనిపాతంబను తనముష్టిచే నాతనివక్షంబుపై గ్రుద్ది ధనుస్సు నతిలాఘవంబున లాగి త్రుంచివైచి మరల నాతనికపాల మఱచేతితో తాటించిన నాతాఁపున కోర్వలేక సోలుచున్న నాతనిం బట్టి యెత్తి రథంబునుండి భూమిపైంబడఁ గ్రుక్కి తాను నాతనివక్షోభాగంబుపై దుమికి వామపాదంబునం దన్ని దృఢపాశంబులచేఁ గట్టి యీడ్చుచు నఱచేతితాడనంబులచే నాతని గుల్ఫంబుల ముష్టిచే సారథినిం జంపి మహోగ్రభావమున నా భైరవు నీడ్చుకొనుచు వచ్చి తనరథంబుపై నిలచి ప్రజ్ఞాహీనుండై ప్రళయభైరవునివలెను వికారంబుగా నవ్వెను. భుజంబుల నప్పళించుచు రథంబునుండి కుప్పించి భూమికిం దుము

కును. మరల నెగయును. దోడలం దట్టును. మీసంబులం దీటును. దిశలు మారుమ్రోఁగునట్లు గర్జించును. ఇట్లున్న యమ్మహాపురుషుని చెంతనుండుటకు వీరసేన శ్రీపాదులకు ధైర్యంబానక రథంబునుండి భూమికి నుఱికి యొకచో నిలువంబడిరి. భువనమోహినీదేవి వసుంధరుని చెంతఁ జేరి "మహాత్మా! లోకద్రోహి నీచేతఁ జిక్కియున్నవాఁడు. నీవీరీతి నతిరౌద్రాకారుండవై మైమఱచియున్నందున శ్రీపాదవీరసేనులు భయపడుచున్నవారు. నీకోపం బుపసంహరింపుము. ఈయడవినుండి జనావాసంబునకుం బోవఁ బ్రయత్నింపుము. ఈయాశ్రమం బంతయు నిర్మూలంబైయున్నది. ఇది బహుళతదియ యగుటచే నింక జంద్రుఁ డుదయించు నిపు డంధకారబంధురంబై యున్నది. ఉదయమునుండి యుద్ధం బేనుగాంచి బెదరుచుండి యీయడవిలో యీచీఁకటిలో యీరాత్రివేళ యీఘూకధ్వానములకు యీశివారవములకుఁ జిత్తంబు తత్తఱిల్లుచుండు నాకు ధైర్యంబు జెప్పక నీవిట్లు వీరావేశంబుం బొందియున్నమమ్మాదార్చువారెవరు? ఇచ్చట శత్రునిర్మూలంబై యున్నది. ఇఁక నీపై జనుదెంచువారు లేరు. చార్వాకాంగనలు ప్రతిరాతు సకుటీరమందును, భర్తవియోగమునకును, సుతనిర్యాణమునకును, సోదరవినాశంబునకును నేడ్చుచున్నవారు. అదే రోదనధ్వాను లంబరంబును బగిలింపుచున్నది. యుపశాంతిం జెందు" మని ప్రార్థించుచున్నంత నాతం డుపశాంతుండై ప్రకృతిచూడ్కి కనుబఱచి శ్రీపాదా! యనియె. "బ్రతికితిమి బ్రతికితిమి. నీవింతమాత్రము బలుకరింతువనుకొనలేదు. మాకు నీభైరవ్రలగతియే వ్రాసియున్నదని భయపడియుంటిమి.

వసుంధరా! నీవీనాఁడు త్రిపురదహనమునాఁటి ఫాలనేత్రుఁడవో, మూలబలవిధ్వంసమునాఁటి శ్రీరామచంద్రుఁడవో, సైంధవవధనాఁటి యర్జునుఁడవో యనుకొనియుంటిమి. నీవింతటిభయంకరప్రతాపశూరుఁడవని మేమనుకొనలేక మిత్రమా! యింతమాత్రము ప్రక్కకుం జెంది మరల శ్రీపాదా యని పిలచితి విపుడు మావసుంధరుఁడవైతి వింక నీచెంత కరుదెంచెద" నని చెప్పుచు శ్రీపాదవీరసేనుఁడు మరల తేరెక్కి యాతనిసన్నిధిం జేరెను. వసుంధరుఁడు చిఱునవ్వుచే "వీరసేన శ్రీపాదులారా! మీరేల కింతభయపడి రథమునుండి దిగి దీనతం జూపుచున్నారు? నేను మీవసుంధరుఁడను. మీమిత్రుఁడను గానా? భయపడఁదగునా? క్షత్రియుల కిది యొకయెక్కువయా? చూడుఁడు. అబలయయ్యును నీకాంత భయపడకున్న" దని చిఱునవ్వుచే భువనమోహినిఁ గాంచె. నామెయు గంధర్వహృదయమునఁ జేతులు జోడించుకొని నిలువఁబడియుండె. శ్రీపాదుఁడు వసుంధరుఁ గాంచి "వసుంధరా! పరమేశ్వరుఁడెవ్వరెవ్వరికే యేరీతి దాంపత్య మొనఁగూర్పవలెనో యారీతి జతఁగూర్చియుంచును. ఈమె క్షత్రియాంగన నీచే వరింపఁబడెడికన్య. నీగుణానుసారిణియై యుండుట యొకయాశ్చర్యమా" యనెనంత భువనమోహినిముఖంబు వెలవెలబోయి శ్రీపాదుని చురచురంజూచి యేమియోమాటలాడనుంకించి యోర్చుకొని గ్రుక్కిళ్లుగ్రింగి నిరుత్తరయై యొకచోఁ గూర్చొనియె. అదిగాంచి శ్రీపాదుఁడు మిన్నకుండె. భేండాభైరవుఁడు మూర్ఛదేఱి లేచి విజృంభింపఁ బ్రయత్నించి బహుళవారుణపాశబంధనములలోఁ జిక్కి విడిపించుకొనలేక, "ఓరీ మా

నరాధమా! అధర్మపరాయణా! యుద్ధధర్మం బెఱుంగుదువే? మూర్ఛిల్లియున్న వారిని బంధించు క్షత్రియాపశదుల నేనెందును వినలేదు. విడువుము. నాతోడ యుద్ధం బొనర్చి నన్ను గెల్వుము. లేక నాచేఁ జావుము. విడువు" మనిన వసుంధరుఁడు నవ్వి "భూతద్రోహీ! భైరవా! నీకొక ధర్మముగలదటరా?

ప[illegible]తకై విడుము విడువుమని పాదములకు నమస్కరించు వారిని, ప్రార్థించువారిని, దల్లిదండ్రుల బంధువుల సుతుల సోదరులం దలంచి మొత్తుకొనువారిని నిదుష్టభైరవశిలకు బలియిచ్చునపు డీధర్మం బెందుబోయెరా దుర్మార్గా? ఆత్మసమత్వం బెఱుంగక భూతదయలేక తమదేహాభివర్ధనమే ముఖ్యమని తనయారోగ్యభాగ్యమే మహాభాగ్యమని యహంకారులై గోవులవధించు చండాలమ్లేచ్ఛులవలె సర్వభూతహింస నొనర్చు జగద్ద్రోహులవలెఁ జిన్నతనమునుండి తమబిడ్డలవలె రక్షించి చెంతకు రమ్మని చిటికవేసినంతనే పరువెత్తివచ్చు కుక్కుటములను ఛాగములను నిష్కరుణాపరులై కలుకలుకున కంఠము ద్రెంచి యామాంసముచే తమమాంసాభివృద్ధి నొనరించుకొను క్రూరనరకకూపవాసులవలెఁగాక యెవ్వరికిబాధలొనర్పక తరువులందు వసించి నదులయందు నీరుద్రావి తమ కులాయంబులనే సుఖమందుచున్న పక్షులను జంపు వంశనాశకులవలె పాశుధర్మ గృహస్థధర్మ అర్చనధర్మములయందు సహాయకారిణియై పయోదధిఘృతతక్రముల నొసంగు ధేనువుం బెంచి మదించియున్నపు డాధేనువునాలుకం దెగఁగోసి పలువిధ వ్యంజనములను సృజించి తిని దేహంబును బెంచుకొను అధఃపతితులవలె మద్యపానమదోన్మత్తులై ప్రజ్ఞలేమి. గురుల

ఘుధర్మంబు లెఱుంగక యిచ్ఛకొలఁది వర్తించి జారచోరతల
కు వెనుదీయక స్త్రీలను శిశువులను హింసించి తమయధర్మ
కార్యంబునకు నేయడ్డంబు లేక నిరాటంక మొనర్చుకొను సర్వ
లోకభ్రష్టులవలె వర్తించి ప్రాణులను హింసించి ప్రపంచమున
నెందఱిని గోడుగుడిపించితివో నీచా! చండాలా! క్రూరకర్మా!
నిన్నింతటితో సంహారింపను. బేతాళుఁడు బాధితుఁడైయున్న
యశ్వత్థవృక్షము చెంతకు నిన్నీడ్చుకొనిపోయి యచ్చట నిక్కి
పిప్పి బేతాళుఁడు చూచుచుండ మరల నీతో యుద్ధమొనర్చ
కొలుత నేనన్నట్లు పదునైదుదినములకుఁ జచ్చునట్లు బాధించి
నిన్ను గడతేర్చెదనురా పాపిష్ఠా! నీయందు నా కెంతమాత్ర
మును కరుణ జనియింపదు. యుద్ధధర్మోక్తుం బోరాడుటకు నీకు
నోరెట్లాడుచున్నదిరా సిగ్గులేదటరా" యని గర్జించి "వీరసే
నా! యిపుడర్ధరాత్రిసమయము కానున్నది. చంద్రభగవానుఁ
డు తనచల్లనికిరణములచే మనయుల్లములు రంజింపఁ జేయుచు
న్నాఁడు. మనరథం బిట్టే పశ్చిమాభిముఖముగా నీలోయం
దాఁటి యామిట్టపై నిల్పుము. నీవంటియాత్రాశ్రమశిష్యులైన మన
వారల వేయిమంది నొకచో నిల్పియున్నానని చెప్పితివే వారం
దఱిని సహాయముతో నీయీయాత్రాశ్రమకుటీరములలో బలికొఱకై
తెచ్చి బంధితులైయున్న స్త్రీలను బురుషులను విడిపించి వారి
వారియూళ్లకు వారిని బోవునట్లు నియమింపుము. చార్వాక
కాపాలిక భైరవానుచరాంగనలఁ బాశములచే బంధించి యీ
డ్చుకొనివచ్చి యీపరిసరవృక్షములకు గట్టివైచి యెండుకట్టె
యలం బ్రోదిచేసి యనలంబు సంధించి యీయాత్రాశ్రమకుటీర
ములను భైరవాలయమును హింసాలయమును గాల్చి భస్మ

మొనరించునట్లు మనవారలకు నాయానతిం దెలియఁజేయుము పొమ్ము. యీవల మనమందఱము బేతాళునిసమీపంబునకుం జని యీమహాత్ముని ఖండింత" మని గంభీరముగా నాజ్ఞ నొసంగె. నావాక్యములు భేండాభైరవుఁడు విని "యో కాపాలభైరవా! నాసర్వసైన్యాధికారివై యుండియు నీవే నా యీన రాధమునకు సహాయమొనర్చి నీవంటియాశ్రమశిష్యుల నందఱినొకచోఁ జేర్చి యుద్ధమున కెతనిపైన రానియ్యక సామిద్రోహివై యున్నవాఁడవు? కార్యాంతరాసక్తిచే యుద్ధసంరంభముచే నిన్ను గుర్తింపలేకపోయితి. నేఁడుదయమునుండి యీయాశ్రమశిష్యులలో నొకరైనా నాకంటఁబడరైరి. యుద్ధమొనరించుచున్నారనియే యున్నాను. నమ్మించి ద్రోహమొనర్చితివి. ఈయపరాధమునకుఁ దగుఫలమందెదవు పొ"మ్మనియె. "స్వామీ నర్చినప్రజాద్రోహములో నిదియొకమాత్రమైనను యనుభవించుటకు సిద్ధుఁడనై యున్నాను. ఊరక ప్రేలకు నీభైరవదేవుని వేడుకొనుచుండుము. ఇఁక నన్ను గపాలభైరవుఁ డనకుము. నీభైరవము నీకేయిచ్చియున్నవాఁడ. నీ కంత్యకాలఘడియలు సమీపించుచుండినను బౌరుషమును విడువకున్నావే చాలు నిఁక నోరుమూయు" మని నిరుత్తరునొనర్చి పశ్చిమాభిముఖముగా వెడలి లోయను దాఁటి మిట్టపై రథమునిల్పి వసుంధరునాజ్ఞానిర్వాహకంబునకై వీరసేనుఁడు వెడలి బంధితపురుషుల నేఁబదిమందిని ముక్తుల గావించె. స్త్రీకుటీరమున బంధితులెవ్వరు లేకుండిరి. కాపాలికాచార్యాంగనల రెండువేల మంది మొత్తుకొనుచుండ వారందఱిం దగుసహాయములతోఁ బాశములచే బంధించి యీడ్చుకొనివచ్చి వసుంధరుసమీపవ

మునం దున్నతతరుశాఖలకు బంధించి యన్యోన్యసహాయాభైర వాశ్రమమున కనలంబుఁ దగిల్చిన నదియును శోల్లి వాలానల జ్వాలలచే నాంజనేయుండు లంకాపురం బెట్లు కాల్చి భస్మ మొనరించెనో యట్లు భైరవాశ్రమంబు దగ్ధమయ్యె. నిర్ముక్త పురుషులేఁబదిమంది యరుదెంచి వసుంధరునకు నమస్కార మొనరించి "మహాత్మా! నీవు సత్యసంధుఁడవు. పరోపకారదీక్షా దక్షుఁడవు. ధర్మమూర్తివి. ఈదురాత్మునిబారినుండి మమ్ము దప్పించితివి. ఈయాశ్రమమును నిర్మూలం బొనర్చితివి. ఈభైం నుని బంధించి యితనియెదుటనే యీకార్యములన్నియు నొన ర్చుటచే సర్వవిధదుఃఖములు నీభైరవుఁడు కన్నులారఁజూచి యేడ్చి చచ్చుగాక!" యనుచు యాతనియనుమతిచే వారివారి దేశంబులకు వారు వెడలిపోయిరి. నాభైరవాంగనలు బంధి తులై వసుంధరునికి నమస్కరించి "మహాత్మా! మేము స్త్రీజ నులము. అస్వతంత్రులము. పురుషులాజ్ఞయొనర్చురీతి నుండు వారము. మేము స్వబుద్ధిచేఁ బ్రజోపద్రవము లొనర్చువారము కాము. మమ్మెందుకు బంధించియున్నాఁడవు? పాశములు వదలింపుము. నీయాజ్ఞాబద్ధులమై యుందుము. స్త్రీజనులకు బ్రాలించుట నివంటి సత్యమూర్తికి సహజసుస్వభావము గదా" యని వేడుకొన్నవారలఁగాంచి మీరు క్రూరదేవతలు. మీరిచ్చటనుండి వెడలి చేర కేరళ కొంకణ పాండ్యమండల ములయందున్న యడవులలో సంచరించుచు నెవ్వరికి నేయుప ద్రవములు సేయక యుండుఁడు. మీరేదియైనా బాధలు పెట్టినట్టు మాకు దెలిసెనేని వెదకివెదకి మిమ్ముం జంపింతు పొం"డని బంధములు వదల్చిన వారందఱు చెలరేఁగి యార్భటించుచు

వసుంధరునికి నమస్కరించుచు బొగడుచు దక్షిణాభిముఖులై వెడలిపోయిరి. వీరసేనాదులు భైరవాశ్రమమును దహించి వచ్చి విన్నవించిరి. ఆశ్రమశిష్యుల నందఱిని వారివారి దేశంబుల కరుగ నాజ్ఞాపించి బంధితుఁడైన ఛెండాభైరవునితో శ్రీపాదునితో భువనమోహినితో రథారోహకుండై వీరసేనుఁడు రథంబు గడుపుచుండ వసుంధరుఁడు పశ్చిమదిశానుగంతుఁడై వెడలె. గుఱ్ఱము లతివేగముగా రథము నీడ్చికొనుచు బేతాళబంధితాశ్వత్థవృక్షము చెంతకుం బోయి నిలచె. బేతాళుఁ డా ముందుదినమునుండి ప్రబలబంధనములనుండి వదలి యిటుయిటు తిరిగిచూచుటకు జేతులు పదము లాడించుటకు శక్తిగలిగి కొంచె మానందముఁ జెందుచు దిక్కులు చూచుచుండె. వసుంధరుఁడు రథమునుండి దిగి బేతాళుం గాంచె. వసుంధరుని గన్నంతనే బేతాళుని సంతోషమునకు మేరలేక "వచ్చితివా మహానుభావా!" యనియె. "బేతాళా! చూడు మీమానవద్రోహిని ఛెండాభైరవు" నని రథమునుండి క్రిందఁబడనట్టీడ్చి కట్లువిప్పి భైరవా! ఇటురమ్ము. యుద్ధమొనర్పుము. నీకేమి యాయుధము కావలెనో కోరికొను" మనిన ఖడ్గంబునుగోరె. యొసంగిన నిరువురు ఖడ్గధరులై యుద్ధమున కుపక్రమించిరి. వసుంధరుని ధర్మదయాళుత్వమునకు భైరవుఁ డాశ్చర్యమొందె. వీరసేనాదులకు భయము నాశ్చర్యము నిర్విణ్ణతయుఁ గలిగి చూచుచుండిరి. వారిరువురు చిత్రగతులచే ఖడ్గములం ద్రిప్పుచు ముందు వెనుకల పరుగులిడుచు హుంకరించుచు నొకచో లక్ష్యమీడి యొకచో మొత్తుచు మండలగతిగను సంచరించుచు ఛటఛటశబ్దములచే ఖడ్గములం దగిలించుచు నిట్లు ఘోరయుద్ధము

సేయుచున్న వసుంధరుఁడు చెలరేఁగి బాహుబలాఢ్యుఁడై తన ఖడ్గముచే భైరవుని ఖడ్గము విఱుఁగఁగొట్టి మరల హుంకరించి ఖడ్గముచే విసరె నదియు నాతనికంఠప్రదేశమునఁ దగిలి రక్తంబు గారఁజొచ్చె. వసుంధరుఁడు తనఖడ్గమును బాఱవైచి ముష్టియుద్ధమున కుపక్రమించి గ్రుద్దుచు లేచుచు దుముకుచు దప్పించుకొనుచు రొప్పుచు మెచ్చుకొనుచు దీర్ఘోచ్ఛ్వాసములు విడుచుచు నిలుచుచు దిరుగుచు నత్యంతభయానకముగాఁ బోరాడుచుండెఁ. భైరవుని ముష్టిఘట్టన లఘుకముగుటచే వసుంధరుఁడు నొచ్చియు యాశాఘనమున భైరవుని ఫాలము ముష్టిచేఁ దాకించె. నాతాఁపున కోర్వలేక నాతఁడు సొమ్మపోయి తెప్పిరిల్లునంతలో వక్షంబుపై మోఁది ధరణికిం బడవైచి ఖడ్గంబు గైకొని "కాళికా! యిదే చూడుము. సప్రత్యర్థి నిమాత్రమునకు బలియిచ్చుచున్నా"నని గంభీరముగాఁ జెప్పుచు "భైరవా! నీ విట్లనేగదా స్త్రీలను బురుషులను భైరవునకు బలియిచ్చుచుండిన" దని నొక్క వ్రేటువైచి కంఠంబు ఖండించె. నాతనికంఠరక్తమును దోసిలిచేఁబట్టి అశ్వత్థవృక్షముపైనున్న బేతాళుని పై జల్లుచుండె నంత యాకసమున ననేకఘంటలు ఘణఘణధ్వనులచే నిండినట్లుండె. నేమియోయని యాకాశమువంక దృష్టినిడి చూడ దేదీప్యమానమై యొక అసమానవిమానము వచ్చుచుండె. నావిమానమున కిరుప్రక్కల రెండురెక్కలు గలవు. సువర్ణమయంబై క్రిందపీఠమును పైన గోపురమునుంగలిగి చక్రవిహీనమైన తేరురీతిగా నొప్పారుచుండె సూర్యునివలెఁ బ్రకాశించుచు నతివేగముగాఁ జనుదెంచి యశ్వత్థవృక్షము చెంత నంతరాళమునందు నిలచె. భోండా భైరవునిశరీరమునుండె

యద్భుతమైన తేజము జ్యోతిరూపకంబుగా వెడలి విమానంబు నం బ్రవేశించె. నా వెంటనే దివ్యరత్నమయమయిన కిరీట మకరకుండలహారనూపురాది భూషణంబులు ధరియించి చతుర్భుజము లొప్పార అఖండతర తేజోమయమైన హిరణ్మయస్వరూపముఁ దాల్చి యొకయాకృతి విమానమునందుండి మేఘగంభీరరవముచే "వసుంధరా! నీవు పుణ్యపురుషుఁడవు. తేజోమయదివ్యమూర్తివి. నిన్నుండి నాకు సద్గతులు గలిగె. బహుజన్మములెత్తి వివిధకష్టముల ననుభవించి నేఁడు నీచే వధింపఁబడుటచే యూర్ధ్వగమనుండనైతి. నీకీర్తిప్రతాపములం బొగడుచు నేను స్వర్గలోకమునకుం బోయెద మహాత్మా" యని పోగడె. బేతాళ శ్రీపాద వీరసేనులు చిత్రప్రతిమలవలె జూచుచుండిరి. వసుంధరుఁ డాశ్చర్యముచే "పుణ్యపురుషా! నీవెవ్వరు? భేండాభైరవాకారమున నిట్టిక్రూరకార్యము లాచరించుచుండుట కేమి కారణము? నేఁడు నీవీ విమానంబున హిరణ్మయస్వరూపము ధరించుట కెన్నఁడు సత్కార్యము లొనర్చియుంటివి? నీవృత్తాంత మెఱింగింపు" మనిన, "దేవా! నేను తొల్లి రవివంశంబునం దయోధ్యాపట్టణంబున ఋతుపర్ణమహారాజునకు మనుమండనై సుదాసుఁడనుపేరుచే రాజ్యమేలుచుంటి. క్రూరమృగోపద్రవములచేఁ బ్రజలు బాధనొంద నన్ను బ్రార్థింప వేఁటకై యడవికిం జని మృగములను వధించుచుఁ బ్రజోపద్రవకారకుండైన యొకరాక్షసుని జంపితి వతనితమ్ముని జంపక విడచితి. తనయన్నను జంపితి ననుచలముచే నతఁడు వంటలవాని రూపముగా జనుదెంచి నాయింట వంటలు జేయుచుండె నది నే నెఱుంగనైతి. నొకానొకదినమున మాకులగురుండైన వసిష్ఠ

మహర్షికి పాకమొనర్చ నాతని కాజ్ఞనిడితి. ఆదానవుండును పూ
ర్వవైరమున మనుష్యమాంసముచే శాకపాకము లొనర్చి మ
హర్షికి బడ్డించె నది యెఱింగి నాయందు కోపించి "మనుష్య
మాంసంబు పెట్టించితి వందుచే రాక్షసుండ వగు" మని యను
మ్మును శపించె. నానిజస్థితిని దెలిసికొనక యాతురపడి నన్ను
శపించి యున్నవాడుగదా యని నేను ప్రతిశాపంబిచ్చుటకు
వార్చి జలములు కరపుటంబునందు దాల్చినంతలో నాముని
నానిరపరాధత దెలిసికొని "పండ్రెండుసంవత్సరములుమా
త్రము రాక్షసుండ వై యుండు" మని శాపము మరల సవ
రించె. నదియును నసహ్యతరమె యని నేను శపించుటకు గమకిం
పంగా నాభార్య చనుదెంచి గురువును శపించుట ధర్మము
కాదని వారించుటచేతను నాకు మిత్రసహుండను నామమొ
క్కపేరుండుటచేతను గోపము చాలించి శాపమొసంగక తజ్జ
లములు జల్లుటకెందు జూచినను జీవకోటిమయంబై యుండుట
చే నాపాదములపైననే జల్లికొంటి. నాజలము పడుటచే నాపాద
ములు నల్లగా కములుకొని పోయె. నప్పటినుండియు నాకు కల్మా
షపాదుండను నామాంతరము పేరు గలిగె. గురుశాపవశమున రా
క్షసాకారముతో రాక్షసభావంబును జనియించె. నాటనుండి
యరణ్యములలో సంచరించుచుంటి. కొంతకాల మరుగ నొకా
నొకదినమున నేనున్నచోటునకు సమీపమందున్న యరణ్య
మార్గముగా నొకపుణ్యాత్ముఁడైన బ్రాహ్మణుండును యతన్మ
హాసియుని భార్యయును మధ్యాహ్నసమయమై యున్నందున
ఆఁకలిచేఁ దపించుచు జనుదెంచుచుండిరి. నేనును యాఁకలిచే
బీడింపఁబడుచుంటిని. యావిప్రమిథునమును జూచినంతనే తటా

లునఁ జని యాబ్రాహ్మణుని బట్టుకొని తినుట కుపక్రమించితి నాతని భార్య మొత్తుకొనుచు యీవిధముగా నన్ను బ్రార్థించె.

శా. తండ్రీ మీరు దినేశవంశజులకున్ దైవంబగున్ బ్రాహ్మణుం
డండ్రామాటలు లేవె భూమిసుర గోహత్యాభిలాషంబు నై
కొండ్రే మీయటువంటిసాధువులు రక్షోభావమిట్లేల మీ
తండ్రిం దాతల బూర్వులం దలఁపవే ధర్మంబునం బోఁగదే.

శా. అన్నా చెల్లెలి నయ్యెదన్ విడువు నీకన్నంబు వెట్టింతు నా
హృన్నాథున్ ద్విజు సంగిపట్టి నకటా హింసింప నేలయ్య నీ
వెన్నం డింతులతోడఁ బుట్టవె నిజం బిట్లైన మున్ ముట్టు నా
పన్నున్ నన్ను శిరంబు ద్రుంచి మతి పత్ప్రాణేశు భక్షింపవే.

(భాగ. నవమస్కంధము)

అని కరుణఁబుట్టునట్లు బహువిధముగా నన్ను బ్రార్థించినను రాక్షసభావమున నున్నవాఁడ నగుటచేఁ గరుణలేక నా బ్రాహ్మణునిం బట్టి పులి పసువును దినురీతి భక్షించితి" ననిన (నారాయణ నారాయణ) యని వసుంధరాదులందఱు చెవులు మూసికొనిరి. మరల వినుఁడని నాదేవపురుషుఁ డిట్లనియె. "నాసాధ్వి భర్తమరణమునకు దుఃఖించి నన్నుఁగని "దురాత్మా! కామాతురనైన నాపెనిమిటిని భక్షించితివిగాన నీ వాఁడువారిం జేరి కూడినవేళయందు మరణం బొందుదువు. మఱియు నీవిప్రుని సంహరించినదోషమున నీకు ప్రబలతరమైన నరకంబు ప్రాప్తించుఁ. యానల క్రిమి కీటక పశు పక్షి మృగాదుల జన్మంబులెత్తి యిదేవిధముగా మరణించి మరల నొకానొక రాక్షసుండవై శంబరాసురుని వంశమున జన్మించి భైరవోపాస్తి చేయుచుఁ బ్రజోపద్రవకారణుండవై యుండి యొకపుణ్యపురు

షునిచే సంహరింపఁబడి యాతనిసమక్షమున నీవు ప్రాణములు విడచెద వంతుచే నీసమస్తకిల్బిషములు తొలంగి రాజవృత్తిచే నున్నప్పు డొనర్చిన దానధర్మపరోపకారపుణ్యప్రభావముచే నీవు పుణ్యలోకము లనుభవించెద” వని శపించి తన పతిశల్యములం గొని తా నగ్నిప్రవేశ మొనరించె. నే నాదేహము విడచి యమపురమునం దింతింతని చెప్పరాని నరక మనుభవించి యనేకయోనులయందుఁ బుట్టి బహుబాధలనొంది యీరీతి జన్మించి నీదేహస్పర్శచేతను, నీసమక్షముననే నీచేతనే వధింపఁబడుటచేతను సమస్తపాపములనుండి తొలంగి పుణ్యపురుషుండనై కడతేఱితి. మహానుభావా! నిన్ను పొగడుచు దివంబున కరిగెద. మరల నరనారాయణమహర్షుల ప్రేరేపణచే నొకసిద్ధపురుషుఁడు నీచెంత కరుదెంచి కొన్నివిషయములు నీకెఱుంగించు నపుడన్నియును విమర్శ్యయగును. నేనిదేపోయి వచ్చెద. నిపుడు నీచే ఖండింపఁబడిన నాభేండాభైరవశరీరమునందున్న హృదయమాంసము నీఖడ్గముచే బయలుపఱచి నృసింహమంత్రముచే బేతాళునిముఖమును నడుమును పాదములను దాఁకించినంతట యీబంధనములు వీడును. మరల వియన్నదియం దీతని గూర్చుండఁబెట్టి మూఁడుమార్లు రుద్రాభిషేకం బొనరించితివేని సర్వవిధములైన బాధములును వదలి తేజస్వియగును నేనిదే పోయివచ్చెద” నని యాప్సరోగణసేవితుండగుచు నాపుణ్యపురుషుఁడు దివంబున కరిగె. వసుంధరుండు తనఖడ్గముచే భేండాభైరవుని శరీరముం జించి సప్లీహముం తనఖడ్గాగ్రమున నద్ది బేతాళునిశిరమును నడుమును పాదములను దాఁకించినంతనే కట్లు వీడి మహాసంతోషముచే మ్రానినుండి

దబ్బున దుమికి వసుంధరునిచుట్టుదిరిగి ప్రదక్షిణనమస్కారం బాచరించి పలువిధముల స్తోత్రములొనర్చె. వసుంధరుఁడు "శ్రీపాదా! ఈదేవనదియందు బేతాళుని గూర్చుండఁబెట్టి మూఁడుమార్లు రుద్రంబుజెప్పుచు నభిషేకం బాచరింపు" మనిన శ్రీపాదుఁడు నదిలోపలం దిగి శుచిర్భూతుఁడై బేతాళుని గూర్చుండఁ బ్రార్థించి త్రివారరుద్రాభిషేకం బాచరించినమాత్రముననే పూర్వపురీతి మహాజనసత్త్వమాయాప్రభావశక్తి సమన్వితుండై "జయ వసుంధరానరేశా! తపఃప్రభావధురంధరా! భేండభైరవాంతకా! చార్వాకరాక్షసకులనిర్మూలనా! జయావిజయీభవ! దిగ్విజయీభవ!" యనుచు మరలమరల ప్రదక్షిణనమస్కారము లాచరించుచు చేతులు జోడించుకొని నిలువఁబడియుండె. వసుంధరుఁ డాతనికరములు బట్టుకొని "భూతాధీశ్వరా! నీవింతగా నన్ను ప్రశంసింపవలయునా? నీవలనగదా నేనొక్కమానవుండని గణుతింపఁబడితి. నేను మానవమాత్రుఁడను. నీవు దేవగణంబులలోనివాఁడవు. వందనీయుఁడవు. ప్రశంసార్హుఁడవు" అని చెప్పుచున్నంతనే హాహాహూహూరావములు నలుదిశలనుండి వినవయ్యె. భూత కూష్మాండ వైనాయక పిశాచ మారీచ బ్రహ్మరాక్షసగణంబులు నలుదిక్కులనుండి జనుదెంచి వసుంధర బేతాళులం గాంచి చుట్టుదిరిగి నమస్కరించి నిలువంబడి "మహాత్ములారా! మీకు భద్రమగుఁగాక! మీవలన మే మానీచునిదాస్యముక్తులై మరల మీచెంత కరుదెంచితిమి. మమ్ము జేకొనుఁ"డని విన్నవించిన బేతాళుఁడు వసుంధరుం గాంచి "మహాత్మా! వీరందఱు నీభృత్యులు. వీరిచే నేమికార్య మొనర్పింపవలెనో సెలవొసంగుఁ" డనిన

"బేతాళా! మీరందఱు దమతమస్థానముల నుండవచ్చు. ఆవశ్యకమైనపుడు మనస్సునందు దలంచినమాత్రముననే మన చెంత నుండునట్లాజ్ఞాపింపుము. వారికి సెలవొసంగియున్నవాఁడ" నని చెప్పుచు "భూతగణములారా! మీకు సెలవొసంగియున్నవాఁడ. మీయథాస్థానములకు బొం"డనిన వారు సహాజకహాకహాధ్వనులొనర్చుచు వసుంధరుం గీర్తించుచు దమయునికిపట్టులకుం బోయిరి. వాసుదేవదత్తగుఱ్ఱములం గాంచి "అశ్వరాజములారా! మీసహాయమువలన నేనసాధ్యకార్యము నెఱవేర్చి జగంబున గీర్తివహించితి. మరల నమ్మునీంద్రుని చెంతకుఁ జనుఁడు నేనెప్పుడమ్మునీంద్రుని ధ్యానింతునో అప్పుడు మీరు నా చెంతనుండుఁడు. పోయిరం"డని తిడి తట్టి ముద్దుగొని చిటుకి వేసిన మాత్రముననే నాహయరత్నములు మనోవేగవాయువేగములుగాఁ బర్వెత్తుచు నెందోచనియె. వీరసేనుం జూచి "నీవు మహేంద్రవరమునకుం బోయి నరేంద్రచంద్రమహారాజుగారి చెంత మరల సైన్యాధికారము స్వీకరించి సుఖమున నుండుము. నేను రమ్మనినపుడంతయు వచ్చి నేనొనర్చు కార్యములయందు సహాయమొనరించుచుండుము. బహుమంచిసమయమునందు నాకు సహాయమొనర్చి సత్యమును సాధించితివి. నీమేలు మఱువనుసుమీ!" యని యాతని చేతులుబట్టి యదుముకొని సమ్మతింబఱచె. నతండును వసుంధరుని గీర్తించుచు నటనుండి యాంధ్రదేశమార్గముగా రథంబునందు గూర్చొని వెడలిపోయె.

"బేతాళా! కురుక్షేత్రమునందుఁగల దేవాలయము చెంత నిరువురు బ్రాహ్మణులీభువనమోహినీ వియోగచింతాభరముచే నిడుమలు బడుచుందురు. నీవిక్కాంత నెత్తికొని యాబ్రాహ్మ

ణులవద్దనుంచి రక్షించుచుందుము. నేనును శ్రీపాదుండును నా ప్రియమిత్రులగు శబరార్భకులం గాంచి దేవాలయము చెంత కరుదెంతుము. ఆవల యీకాంతను వానితలిదండ్రులయొద్దఁ జేర్చెదము పొమ్మనిన మహాప్రసాదమని వసుంధరునకు నమస్కరించి భువనమోహినీదేవి నెత్తికొని రెక్కలుగలపర్వతమాకాశమున కెగురుచందమునను, యమృతకలశముం దెచ్చు గరుత్మంతునివిధమునను బేతాళుఁడు వెడలిపోయె. శ్రీపాదవసుంధరులు శబరార్భకావలోకనాపేక్షచే నెందో చనిరి.

షతన ప్రకరణము. ౯.

ధర్మక్షేత్రమైన కురుక్షేత్రమం దొకవిభీతకవృక్షము తాండ్రచెట్టుచే నావరించుకొని ఘోరఘూకముల కావాసమై చూచుటకు భయంకరమై శోభించుచుండె. నాచెట్టుక్రింద నొక పురుషవిగ్రహము దనపరితాపము వెలికిఁబుచ్చునట్లు నతిదీర్ఘోచ్ఛ్వాసములు సల్పుచు కాలుగాలినపిల్లివలె నొకచోనుండక అటునిటు దిరుగాడుచు తనయుడుపులు భూషణములు దీసి పాఱవైచుచు మరల ధరియించుకొనుచు "అబ్బా! యింకేమి గతియో" యనుచుండె. నతఁడెనిమిదడుగులు పొడుగుగల్గి బండికందెనవంటి ఛాయగలశరీరముతో నుండె. చంద్రనిప్పులవలె నాతనికన్నులార్ద్రానక్షత్రయుక్తుఁడైన యంగారకగ్రహమువలె దేజరిల్లుచుండె. నల్లనిముఖమునందు పండ్లు చంద్రకాంతపుమణులవలెఁ బ్రకాశించుచుండె. ధగద్ధగాయమానంబై దివ్యమణినిర్మితములగు తారహారము లురంబున దాండవిల్లుచుండె. పుష్యరాగఖచితంబులగు కర్ణకుండలములు భాసిల్లుచుండె. స్వర్ణ

మయంబైన చిరుఘంట లేఁబడి యాతనినడుమునఁ బ్రకాశించుచు ఘణఘణాధ్వాను లీనుచుండె. ముప్పదియబ్దములు వయసుగలవానివలె నగపడుచుండె. నతఁడు తనయారాట మిట్లు తలపోయఁదొడఁగె. "హాతండ్రీ! నన్నెందుకు పుట్టించితివి? పుట్టించితివిపో నాకీ యధికార మెందుల కొసంగితివి? ఒసంగితివిపో నిరంకుశము లేక నేనన్న బహుజనములకు కంటగింపై యేవగించుకొని నన్నడుగంటఁ జేయఁ బ్రయత్నము లొనర్చుచుందురే? నాసహస్రోతల కెక్కువకాల మొసంగియున్నను వారు నిరభ్యంతరముగా దమయధికారము నెఱవేర్చుకొని యిష్టగోష్ఠిచే నుందురు. నాకొసంగియున్న కాల మతిస్వల్పము. దానికెన్నియో అడ్డుపులు తప్పులు దిద్దుబాటులు బ్రహ్మకములు. ఆహా! నాయధికారకాల మరుదెంచినప్పుడంతయు నీపాపిబ్రాహ్మణులు నన్ను భ్రష్టుచేట్టింపుటకై యధికప్రయత్నము లాచరించుచుండెరు. రాకరాక యిప్పుడు నాకాలము వచ్చెగదాయని మహోల్లాసముచే తులదూగుచుండ పరీక్షిత్తుఁడను చంద్రవంశపురాజు చనుదెంచి నాపేరన్న సహింపక నాకెందును యునికి గల్పింపక గొన్ని నీచస్థానము లొసంగె. నట్టిమహాత్ములెంతకాలముందురు? ఇట్టివారి నెందఱినో జూచియున్నాను నశించిపోయిరి. అప్పటినుండియు నాకెవరు లేక ప్రతాపమంతయుఁ జూపితి. కసియంతయుదీర్చుకొంటి. ఇప్పుడుమరలనుత్పాతము లనేకములు పుట్టుచున్నవి. అదిగో మందమారుతములు వీచుచున్నవి. సముద్రుఁడు చెలరేఁగి మంగళతరతరంగములచే దనయందుగలరత్నముల నొక్కటొక్కటే గడ్డకు వైచుచున్నాఁడు. దివ్యపరిమళమిళితసుగంధబంధురం బెల్లయెడల గుబాళిం

చుచున్నది. దిక్కులన్నియు యావిరిబాసి స్వచ్ఛతరమై ప్రకాశించుచున్నవి. ఇట్టియపశకునము లింక ననేకములు బుట్టుచున్నవి. నేనెవరితో జెప్పికొందు"నని తపించుచుండ నొకచామనచాయఁగల దేహముగలవాఁడు, నెఱ్ఱవారిన నేత్రములు గలవాఁడు, తామ్రములై జడలుగట్టియున్న శిరోజములు గలవాఁడు, కనుబొమలు ముడివైచుకొన్నవాఁడు, భయంకరమైన త్రిశూలమును ధరియించుకొన్నవాఁడు, మోకాలివఱకు నెఱ్ఱనివస్త్రమును జుట్టుకొన్నవాఁ డొకపురుషవిగ్రహము చనుదెంచుచుండెఁ. నతనిఁ బరికించి "ద్వాపరా! నేఁడేల నింతయాలస్యమొనర్చితివి? వారిరువు రిటకు రాలేదుగదా" యనియె.

ద్వా:—కలీ! నాకిప్పు డేమిపనియును లేదు. వచ్చునపు డేదియో నాపట్టాభిషేకమునాఁటి ముచ్చటలు దలఁచుకొంటూ మైమఱచియుండుటచే నాలస్యమైనది కాని నీవేలమిగుల సంతాప మొందుచున్నట్లు గనఁబడుచున్నావు?

కలి:—ద్వాపరా! మీరు రాజ్యమేలు కాలమున నేవిపత్తులును లేక నిరంకుశముగాఁ బరిపాలన మొనర్చుచుందురు. నేను బరిపాలించు కాలమునం దెన్నియాటంకములో యెన్ని విపత్తులో తటస్థించుచుండును. నేనెందుకీపట్టాధికారినై యుండవలయు నూరకె మునులవలె నడవులందో గుహలయందో తపం బాచరించుకొనుచుండుట మేలని దోఁచుచున్నది.

ద్వా:—ఇపుడేమివిపత్తులు తటస్థించి నీపరిపాలన కాటంకములు జరుగుచున్నవి.

కలి:—నే నేమని చెప్పుదును? నాపట్టాభిషేకమైననాఁగోలుదోలు తనే ప్రథమచుంబనమున దంతభగ్నమన్నట్లు పరీక్షిత్తుఁడను రాజుచేఁ జిక్కువడి మూర్ధాభిషిక్తుఁడనై యుండి యుండనుసికియుఁ బండఁబడకయు లేక నఘోరించి యిపుడిపు డేదియో పుటపుటమని యొకవిధముగ నారాజ్య మేనేలుకొనుచుంటిని. మరల నంతకన్న నెక్కువమైనవిపత్తు మూఁడనున్నది. అందునకు నిదర్శనముగా ననశకునములు వేనవేలు వొడముచున్నవి.

ద్వా:—కలిరాజా! అప్పుడు పరీక్షిన్మహారాజుండె నతఁడు నీచేఁతలు కొనసాగించియుండఁ డనుకొంద మిప్పుడట్టివాఁ డెవఁడు గలఁడు?

కలి:—చెప్పుటకే భయమగుచున్నది. వసుంధరుఁడను నొక బాలుఁడు నాముఖ్యమిత్రుఁడై నారాజ్యపరిపాలనయం దత్యంతసహాయకారియైయున్న భేండాభైరవుని సంహరించె. కాపాలిక చార్వాకులగర్వ మణంచె. నీక క్షపణక పాషండాది నాపరిగణముల నన్నిటిని మట్టుబెట్టి నన్ను మగంటఁ జేయఁ బ్రయత్నించుచున్నాఁడే నేనేరితోఁ జెప్పుకొందును?

ద్వా:—ఏమీ! భేండాభైరవుఁడు సంహరింపఁబడెనా? అంతటియసాధ్యబలుని గడతేర్చిన పరాక్రమవంతుఁ డింకెంతటి ప్రభావవంతుఁడై యుండునో నీవు చూచియున్నావా?

కలి:—చూడవలయునని నాఁడే ప్రయత్నించితిగాని భయమగుచున్నది.

ద్వాప:—కలీ! అట్లయిన కాలమొక్కరీతి గనుఁగొనవలయు నను

మాంసవాక్కులు వినవే? అట్టిమహాపురుషుని పై ద్వేషించి నీప్రతిభ నేల పోఁగొట్టుకొంటి యెదవు? ఆతురపడిన నేమిలాభము? తొల్లి నలచక్రవర్తి నగచాట్లుముంచి యాతనిచే నతని భార్యచే శపింపఁబడియుంటివి. వేనుఁడను రాజు కాలమున నాతని నీముఖ్యమిత్రునిగాఁ గైకొని యతనిచే భూమ్యాకాశములు నిండునట్లుగా "యష్టవ్య మదాతవ్య మహోతవ్యం విప్రా" యనుచు డపీణగొట్టించి ప్రపంచ మధర్మమయము గావింప మహర్షులచేఁ బరాభవముఁ జెందితివి. యిపుడిపుడే పరీక్షిత్తుచే శాసింపఁబడితివి. ఇంకెందుకు నీకాటంకము లేనప్పుడు నీప్రతాపముఁ జూపుచుండుము. అట్లుకలిగినా యేదోయొకరీతి కాలమును గడుపుచుండుము.

కలి:—కాని యీవసుంధరుఁడేమి బ్రహ్మకల్పముపర్యంతము బ్రతికియుండునా? అందున నిప్పటివారు పూర్వికులవలె లక్షలకొలఁది వేలకొలఁది యేండ్లు జీవింతురా? యితఁడును నేఁబదియో అఱువదియో వర్షములు జీవించును. దేహముక్తుఁడగును నంతవఱకు తాళియుండి మరల నాప్రతాపముఁ జూపించెద చూడుము.

ద్వా:—మిత్రమా! వసుంధరనిర్యాణానంతర మేవిధముగా నీవు రాజ్యమేలెదవో చెప్పుము?

కలి:—అదియంతయు నిపుడెందుకనుకొనవలయు? ఏమో కాని నీవడుగుచున్నాఁడవు నామనమునఁగలది చెప్పెద. ప్రపంచమునకు మణిప్రాయమైన యీహిందూదేశమును మొట్ట

మొదట నగచాట్లయందు ముంచెద. నావల నితరదేశము లు సర్వసాధారణము. వారలెప్పుడును నాకింకరులే నా యాజ్ఞాపరిపాలితులే,

ద్వా:—ఛీ. కలీ! మనమాతృభూమిపైననే తొలుత నీదాడి జూపించెదవా అదియేల?

కలి:—ద్వాపరా! యింటగెలిచిగదా రచ్చగెలువవలయు? నీహిందూదేశమునం దేదేశములోలేని వర్ణాశ్రమధర్మము లు వేదచోదితమై యున్నవి. అందుల కగ్రేసరులు బ్రాహ్మ ణులు. ఆపాపిబ్రాహ్మణులె నా రాజ్యమును బొత్తిగా నిరం కుశముగా సాగనియ్యరు. వారల నెన్నిచిక్కులు పెట్టినను దిన నన్నమును గట్ట బట్టయును లేక మలమలమాడ్చినను వారినియమమును వారు వర్జింపరు. నామార్గమునకు రా రు. ఏవిధముననైనను యాదురాత్ములను నాకింకరులఁగా నొనర్చికొంటినా యావల మిగతవర్ణములవారి నొక్కక్షణ మాత్రముననే నామార్గము బట్టించెద.

ద్వా:—అట్లయిన నీకసాధ్యులగు బ్రాహ్మణుల నేవిధముగా దాసులుగా నొనర్చుకొనియెదవు?

కలి:-అదియే దోఁచకుండెను యోచించితి నొకయూహ పొడ మినది. వర్ణాశ్రమాచారములు లేక నొకటేమత మనాది కాలమునుండి వర్తించుచున్న యితరదేశవాసుల నీదేశం బునఁ బ్రవేశపెట్టుట కేదియో యొకవిధముగాఁ బురికొల్పె ద. తొల్లి నలునిపై వెడలునపుడు పుష్కరునికి దేవలుఁడ నువానిరూపకముగా నెట్లు బలమొసంగితినో యట్లు నా

కుఁగల సర్వశక్తులను వారిస్వాధీనమందుంచెద. నపుడు వారరుదెంచి యీదేశవర్ణాశ్రమములపైన దాడిజూపఁజేసి నిర్బంధపూర్వకముగా చాతుర్వర్ణములవారిని యొకేమతమున గలియునట్లు కట్టుదిట్టంబు లొనర్చి యవిధేయులయిన వారలకు శిరచ్ఛేదనం బొనర్పించెద. ఏయేవర్ణములవారికేయేవిధముగా జీవనవృత్తులున్నవో యవి నిర్బంధమునఁ దప్పించెద. అందువలన భయపడి కొంతమట్టుకు సాధ్యమగును. ఆవల మఱియొక దేశీయులను మఱల మఱియొక్క జాతీయులను నీదేశములోఁ జేర్చి తొలుత బ్రాహ్మణజీవనోపాయములను దప్పించి వారినియమములు జరుపుకొనుటకవధ లేనట్లొనరించి యుదరపోషణకేమిమార్గ మనేచింతయందే యీపాపిబ్రాహ్మణులను ముంచెద. వివిధములయిన సమాజముల నేర్పఱచి యొకరిసమ్మతి నొకరనుసరింపకుండ నొనర్చి వారికీవాదు బ్రాహ్మణులనే యగ్రపీఠ మధిష్ఠింపఁజేసి యచ్చటినుండి ద్రొబ్బి స్నానసంధ్యాదులను మఱపించెద. పితృకార్యముల నడుగంటించెద. దైవార్చనలు పూర్వపువారికే యొప్పించున ట్లొనరించెద. ఇతరదేశాచారములందును, యితరభాషావిశేషములందును యొక్క వరుస గల్పించి స్వమత స్వభాష దైవభాషలన్న నొకరించులాగు నొనర్చెద. కూటసాక్ష్యములకుఁ బ్రేరేపించెద. నిట్లాహితాగ్ని కర్మనిష్ఠాగరిష్ఠులను భ్రష్టుబట్టించి యధికారములఁ గూర్చుండఁబెట్టితినేని బ్రాహ్మణులును దదాచారములును నామావశిష్టములగును. ఆవల తక్కినవర్ణమువారిని బ్రాహ్మణపీఠమునఁ గూర్చుండఁబెట్టి బ్రాహ్మణద్వేషముఁ

గల్పించి సర్వవర్ణములు సమానమగుటకు గ్రొత్తక్రొత్తగా
సమాజములు సంఘములు గల్పించి దర్శనస్పర్శనయోగ్య
లుగాని చండాలపుల్కసాదులకు గ్రొత్తపేరులువెట్టి పూ
ర్వపుపేరు లనుడిగించి నవీనమత మొకటి యనుసరింపఁజేసి
తక్కినవర్ణములవారితోఁ గలసిమెలసి భోజనపానాదుల జరి
పించి విపరీతజ్ఞానము బుట్టించి వారిలో మతభేదములు
గల్పించి దేవుఁడే లేఁడు ప్రపంచము తనంతట దాను బుట్టఁ
బోవుచున్న దను కలువారు బ్రహ్మజ్ఞానమును ద్వేషపఱచి
కొందఱును, క్షుద్రదైవతముల నర్చించుచు భూతబలి నొ
సంగి జీవహింస నొనర్చువారిగాఁ గొందఱను, విష్ణుఁడే
దైవమనువారుగాఁ గొందఱును, శివుఁడే దైవమనువారుగాఁ
గొందఱను, కోటచాడేశ్వరియే దైవమనువారుగాఁ గొంద
ఱను బ్రేరేపించి, వారికిని వీరికిని కలహములు పెట్టి యొకరిపై
నొకరికి యీర్ష్యాసూయాద్వేషములను గల్పించి గోవధ
జీవహింసయే దైవప్రీతి యను భేదబుద్ధి గల్పించి యజ్ఞ
యాగాదులను మరపించి యనావృష్టిదోషములచే బాధ
ల్లఁజేసి సంకర మొనర్చి యింక నెంత కావలయునో యంత
యొనర్చి నారాజ్యము పూజ్యముగాఁ బరిపాలించెద. ద్వా
పరా! నీవడ్డగోడమీఁదిపిల్లివలె నుండువాఁడవుసుమా!
నీకన్నియు సమానములే. నామాటలు కొన్ని రుచించును
గొన్ని రుచింపకుండును. అందుచే నాచేయఁబోవు కార్యము
ల నితరులతోఁ ననకుము. ఇదియే నాయోచన.

ద్వా:—కలిరాజా! యేమేమియో చెప్పితివిగాని ప్రధానాం
శమును మఱచియున్నావే, అందులకేమి యొనర్తువు?

కలి:—యేమియంశమో నాకు స్ఫురింపకున్నది. నీవెఱిం గింపుము.

ద్వాప:—ఈభరతఖండమునయున్న సతీమతల్లులు నీవుగాదు నీయట్టివారు వేనవేలుమంది తమప్రతాపప్రభావములు చూపించి మోసగించినను దమసాధుత్వమును వదలువారు కారు. వారిసత్యవ్రతములు గొనసాగుచునుండెనేని పురుషులవృత్తు లెట్లు పరిగణించినను క్షణమాత్రమున సనాతన మార్గములకు దీసి నిన్నడుగంటఁజేసెదరే.

కలి:—ఆహా! ద్వాపరమా! యిందుకుగదా స్నేహితు లుండవలయుననుట. మంచిసమాచారము జ్ఞాపకమగునట్లు చేసితివి కాని యీభారతయువతులను శీలాచారపాతివ్రత్య సత్యవ్రతాదులనుండి తొలఁగించుటకు సాధ్యముకాదు. భారతాంగనలన్న దేవేంద్రాదులుసహాభయ మొందివరము లిచ్చుచుందురు. ఇఁక నేనెంతటివాఁడ? నాకెయ్యదిదోఁప కున్నది. వారల నేగతి నామార్గము ద్రొక్కింపవలయునో నీకు దోఁచియున్న నాకెఱింగింపుము.

ద్వా:—ఈవిద్యయందు నీకున్న మేధాశక్తి నాకులేదు. మిత్రమా! కోపగించుకొనక నీవే యాలోచింపుము. అంశములు మఱువకుండునట్టు జ్ఞాపక మొనర్చుచుండెద.

కలి:—ద్వాపరమా! యిపుడు నాకొకటి దోఁచుచున్నది. అదియు పెద్దవారు చేసిచూపించి నేర్పించినవిద్యయే. అందుచే భారతయువతుల నందఱిని నామార్గములోఁ జేర్చునంతటిశక్తి చాలదు. వారు చేరరు. అంతసులభసాధ్యులు కారు

గాని కొంచఅనుమాత్రము నావలలో వేసికొనియెదనని నమ్ముచున్నాను.

ద్వా:—నీయోచనయేమియో నాకు నెఱింగింపుము. ఆయోచన పెద్దవారెవరు చేసియుండిరో యదియుఁ జెప్పుము.

కలి:—తొల్లి చంద్రవంశోద్భవుండైన దివోదాసుండనురాజు కాశీదేశం బతిధర్మంబుగాఁ బరిపాలించుచుండె. సతనిధర్మప్రవర్తనచేఁ బ్రజలు దేవతల నర్చింప నగత్యమే లేకుండె. కాశీక్షేత్రమందనవరత మావాసము గల్పించుకొనియున్న విశ్వేశ్వరాదిసమస్తదేవతలు తమ్మర్చించువారు నర్చించువారును లేక దేవతలు స్వర్గలోకమునకు విశ్వేశ్వరుఁడు మందేహారుణద్వీపమునందున్న దధిమండపర్వతంబునకుంజనియె. మఱి వారందఱొక-చో సభ చేరి యీదివోదాసునెట్లయిన రాజ్యమును వదలింపఁ జేయవలయునని యెన్ని యో ప్రయత్నము లాచరించిరి. కొనసాగదయ్యె. నావల శ్రీమహావిష్ణువును మహాలక్ష్మియు బౌద్ధవేషములతోఁజనుదెంచి పురుషులకు విష్ణువును స్త్రీలకు లక్ష్మిదేవియు నధర్మోక్తులు బోధించిరి. అందున స్త్రీలతిసత్యవ్రతలై యుండుటచే లక్ష్మిదేవి సిద్ధురాలనియు, జోగురాలనియు ననేకపేర్లచేఁ బ్రతిస్త్రీచెంతను నిలిచి బోధించి పాతివ్రత్యధర్మములను వర్జింపఁజేసి యధర్మపరాయణలఁగా నొనర్చె. గణపతి దైవజ్ఞుఁడై యారాజు చెంతఁజేరి యీయుత్పాతములు బోధించి యుద్వాసనము గావించె. దివోదాసోద్వాసనమైన యనంతరము ప్రజ లధర్మపరులై తమకోర్కెలు నెఱవే

అనున్న దేవతల నాశింపవలసివచ్చె. నపుడు విశ్వేశ్వరాదులు కాశీపురిఁ జేరి తమయర్చనాదుల యథాస్థితిఁ గావించుకొనిరి. నేనును మాజ్యేష్ఠాదేవిని బహువిధావతారములు ధరించున ట్లాజ్ఞాపించెద. నట్లు ధరించి ప్రతిభారతాంగనచెంతను నట్లే సిద్ధురాలనియు జోగురాలనియుఁ బేర్లచేఁ బ్రవేశించి వార్లచేత నాస్తికమతబోధ సేయించెద. పతిభక్తి దప్పించెద. అన్యపురుషులస్నేహంబొనరింపఁ జేసెద. యితరదేశాంగనాధర్మములలోఁ బ్రవేశపెట్టి తమదేశధర్మములను వర్జింపఁ జేసెద. నితరదేశభాషలచేఁ బరపురుషులసభలలో నుపన్యాసము లొనరించులాగు నొనర్చెద. లజ్జావతులను మాట నిర్లజ్జావతులనిపించెద. తనకిష్టమైన యేసుందరుఁడగపడునో నతనితో కరగ్రహణాదు లొనర్చుటయే పాతివ్రత్యలక్షణంబని బోధించి వారిశీలాచారములు పాడొనరించి కంచుకోత్సవములనియు, శిష్యాంగనారతోత్సవములనియు, గురురేతఃపానోత్సవములనియు సుహారోత్సవములు గల్పించి వామాచారములందు బ్రేరేపించి మద్యమాంసాహారముల నొనర్చులాగునఁ జేసి భ్రష్టుబట్టించి నామతములో నారాజ్యములోఁ జేర్చుకొని యానందోన్మత్తుఁడనై తలనాడించుచుండెద. నేనెన్నియుపాయము లొనర్చినను యీహిందూదేశమునబ్రాహ్మణులనుసర్వవర్ణముల యువతీజనంబులను నామార్గములోఁ జేర్చుకొనుట దుస్తరము. నాసలనగాను ఫాలాక్షుఁడే తెంచినను జరగనిపని యందులోఁ గొందఱిని నేనన్నట్లొనర్చి యేదోయొకరీతిని భరతఖండము నాస్వాధీనంబునందున్నదనిపించుకొనెద. మిగతదేశములవారి నొక్కక్షణా

మాత్రముగా నామార్గమునందు జేర్చికొనియెద. నాకవి యొకలెక్కగాదు. ఇది విక్రమార్కశకాంతముగదా యీశక శాలివాహనశక మేతెంచునది యేగదా నాప్రాణ పతకము. ఆశకమేగదా నాకు కన్నతల్లివలె నుండునుగాని యిపుడేదో యొకరీతి కాలము ద్రొబ్బెద.

అని పాషండాలాపములచేఁ గలిద్వాపరములు మాట్లాడుచుండ నాచెట్లసందుననుండి యొక తేజం బఖండంబై వారికి మెఱుపువలె గోచరంబయ్యెనది యేమోయని చూచుచుండ ధగధగాయమానంబైన ఖడ్గమును ధరించి యొక మంగళాకారము గానవయ్యె. ఆయాకృతి మనవసుంధరబింబంబైయుండెఁ. నతండీప్రసంగము లోలినుండి వినుచుండుటచేఁ గ్రోధమున హుంకరించి "దురాత్ములారా! యధర్మమార్గావలంబనులగు మిమ్ము ఖండించివైచెద" నని యొక్కవ్రేటున వారిచెంతకు లంఘించినమాత్రముననే కలిద్వాపరములు దిక్కుదోఁచక యట్టెనిలువంబడి చేతులు జోడించుకొని "నిన్నుగన్న ప్రచండమార్తాండునివలె నగపడుచున్నావు. భండాభైరవాదిక్రూరుల నంతంబొందించిన వసుంధరమూర్తిం బోలియున్నవాఁడవు. మమ్ము రక్షింపుము. మాధర్మమెట్లో యట్లు మే మాచరింపవలయునుగదా! అది భగవన్మతము. అందులకు మమ్ము శాసించిన మేమేమి యొనర్తు" మని ప్రార్థించిరి. "ఎవ్వరిమతమైననేమి ధర్మమతమే సర్వసమ్మతము. పాషండమతము శిక్షాపాత్రమైనదే మీరు పాషండమతోద్ఘాటకులై యధర్మాలాపము లొనర్చుచున్నవారు మిమ్ములను ఖండించివైచెద. యధర్మాచరణుల నంతంబొనర్చెద నని నేను ప్రతిజ్ఞఁజేసియున్నవాఁడ" ననిన వారిరువు

రేమియు వచింపలేక శక్తిచాలక నాతనిదివ్యతేజంబునకు శల
భప్రాయులై చేతులుజోడించుకొని వెలవెలఁబోవుచున్నం గాం
చి "పాండు మిమ్మిప్పుడు రక్షించియున్నవాఁడ. మీరాయునికిపట్టు
ల విడిచి నిరంకుశముగాఁ బ్రవర్తింపకుఁడు. అట్లు ప్రవర్తించితి
రేని శిక్షింతు" ననిచెప్పె. చిత్తమని కలిద్వాపరు లంతర్హి
తులైరి. వసుంధరుం డటనుండి దక్షిణాభిముఖుఁడై వచ్చుచుండ
నాతని కెదురుగా మహావేగముగా గత్తిఁబట్టుకొని ప్రజ్ఞలేక యొ
కవ్యక్తి పరువెత్తివచ్చుచుండె. సమీపమునకుం జనుదెంచె.
పరికింపఁగా నీరునితాపులకోర్వలేక పరువెత్తిపోయిన మనలో
మకేశస్వామివారే వచ్చి వసుంధరునిం గాంచె.

వసుం:—ఓహో! లోమకేశరాజా! నీవెందుకిట్లు పర్వెత్తిపో
వుచున్నావు? బ్రాహ్మణులు భువనమోహిని దేవాలయం
బునం దున్నవారా? మఱల వారలకేమియు విపత్తు తటస్థిం
చలేదుగదా?

లో:—అయ్యా వారందఱు క్షేమముగా నేయుండిరి. యీచోరు
లరుదెంచి భువనమోహిని నెత్తికొనిపోవుట కుపక్రమించు
చుండ నదాటున నే నచటికరుదెంచితిని. వారలకునో
నాకును గొంతసుట్టుకు సమరమయ్యె నొకని మూర్ఛనుం
దించితి. మిగతయిరువురు నాదెబ్బలకోర్వలేక పరువెత్తి
పోవుచున్నారు వారిం దరుముకొని వచ్చుచున్నాఁడ.

వసు:—ఎట్లుపర్వెత్తిరి? యేదిశగాఁ బోవుచున్నారు?

లో:—ఇదో యీపశ్చిమోత్తర దిశయందుగల పెద్దపర్వత
పఙ్క్తిలో డాఁగికొనుటకై పోవుచున్నారు. శీఘ్రముగా

నేను బోవలయు నిపుడు మాటలాడుట కవకాశము లేదని పర్వెత్తుచుండె.

వసుం:—అట్లయిన వారిర్వురు నీవొకఁడవు. వారిచేఁజిక్కిన నీకేమివిపత్తు తటస్థించునో యిదో నేనును జనుదెంచెద.

అని యాతనివెంట ధనుఃఖడ్గాదులు సవరించుకొనుచుఁ బర్వెత్తుచుండ నాతఁ డడుగిడినపుడంతయు భూమి గడగడవడఁకుచుండె. మార్గమునందుగల సన్న సన్న పాషాణములన్నియుఁ జూర్ణములై పోవుచుండె. నాతనియూరువేగముచేఁ బార్శ్వమునందు గల వృక్షములు పెళపెళధ్వనులచే విఱుగుచుండె. నాధ్వని కపుడపుడు వెనుకంజూచి దిగులొందుచు నాపర్వతములలోనికిఁ బ్రవేశించె. వసుంధరుఁ డాతని వెన్నంటి పరుగిడుచు "నాకాంతను దేవాలయము చెంతనునిచి నీవు రక్షించుచుండుమని బేతాళుని కనుజ్ఞనిచితినిగదా యతం డేమఱియుండునా? లేకున్న మరల నిట్టివిపత్తు తటస్థించుట కేమియాస్పదముగలదు? ఎంతమిత్రత్వముండినను దేవతలు రాజసముగల వారు. పూర్తిగాఁ గంఠగతముగువఱకు వారు రక్షించుటకుఁ బ్రయత్నింపరు. అది యొక దుర్గుణము వారియందు గలదు. కానిమ్ము. నా యాజ్ఞోల్లంఘన మొనర్చియున్న బేతాళుఁ డెట్లు నా ప్రశ్నలకు జవాబొసంగునో చూచెద. నమ్రతకలిగి యపరాధము నొప్పుకొని క్షమాపణ వేడుకున్న సరి. లేనంతట భేండాభైరవనిర్ఘ్మాలనాభీలం బగుశర మిదే నీ కెదురుచూచుచున్నదని చెప్పెద. వాఁడెవఁడైననేమి" యనుచు రోష మంతకంతకు నను గొనలం దోఁపించుచుండ పెట్టియెత్తిని వానివలె నాతని వెను

కం బర్విడుచుండ లోమకేశుఁడు పర్వెత్తుచు యదే యటఁబోవుచున్నారని మఱల నొకసన్నగుట్ట నెక్కి చూచి యిదే యీలోయలోనికి దిగుట కుపక్రమించుచున్నారని మఱియొక ప్రక్క దారిదీసి వడివడిగాఁ బోవుచుండె. మనవసుంధరుఁ డాతని వెంటఁబర్విడుచుండెనుగాని చోరు లెందుఁబోవుచున్నది పరికింపలేదు. అతం డామార్గముగాఁ బర్వెత్తి పర్వెత్తి,

మ. పటునీరంధ్రకుజావిజృంభితము బిభ్యత్తూష్ణీకృతవ్యాళము౯
యటవీసంచరితాట్టహాసగజఘీంకారారవాకీర్ణము౯
కిటిసంఘోద్భటఘుర్ఘురధ్వనిఘటాక్రూరంబును౯ వానరీ
పటలీసంవృతఘోరకంటకయుతం బౌ గహ్వరంబుం గనె౯.

“అదే చూడుము మహాత్మా! లోయలో దిగుచున్న వారు యీశిలారోహణ మొనర్చినఁ జక్కగా నగపడుదురని తా నాశిల నెక్కి చూడుము చూడుము త్వరపడుము. నీబాణజ్వాలలచేఁ జూర్ణంబు గావింపు” మని త్వరపెట్టిన నమ్మహాత్మునకు వారగపడకున్న నామహోన్నతశిల నధిష్ఠించె. లోమకేశుం “డదే యాచెట్లచాటున నున్నవారు చూడు మిదే యీపొదరింటిదాపున కిపుడు బోవుచున్నారు చూడు మిపు డొకబండపైనఁ గూర్చున్నారు చూడు” మని చెప్పుచుండ వసుంధరుం డామహోన్నతశిలనుండి తొంగితొంగి చూచుచుండె. లోమకేశుం డొక్కయేటున రెండుచేతులం బట్టి యాభయంకరమైన జరతలోని కమ్మహాపురుషునిం ద్రొబ్బె. “హా! పరమపురుషా!” యని లోయలోనం బడియె.

“స్వామ్ము చావుము. పీడవిడిన దిఁక భువనమోహిని నాకుఁ గరతలామలకముగదా? యీతఁ డుండెనేని భువనమోహిని

యొప్పకుండినను బలవంతముననైనను నితఁడు సంగ్రహించి యుండును. నాకు నిశ్చింతయైన" దని తన్నప్పుడు బ్రదికినవానిగాఁ దలంచి మహానందముచే నాసుకేశుం డాపర్వతమునుండి దిగి శరవేగమున దేవాలయమార్గముగా వచ్చుచు దివ్యకుసుమలతావిసరంబుల నొకసుందరారామమునుం గాంచె. తన్మధ్యంబునం దొకసౌధరిల్లగపడియె. నాసౌధరింటిమాటున వాయుచలితంబై యొకదివ్యస్త్రీ చేలచెఱంగు పటపటధ్వనులచే నొప్పువలెఁ గనుపించె. నిందెవ్వరో సుందరి గలదనుకొనుచుఁ సౌధరింటిసమీపంబునకుం జని యచట,

సీ. కులుకుచును చిలుకకలపలుకు లెలమిగ గఱపి
ఫలములందిచ్చుచు మెలఁగు దాని
కనుగొనలఁ గనుచుఁ దనమనమునను ముద మొదవ
శితలతాంతంబులఁ జిదుము దాని
సరిగెవలె బిగి సడల చనుగవలు వెలి దెలియ
కుందగుచ్ఛంబుల నందుదాని
వకులపతసురభిళము వలపు లొలుకగ నడల
రాయంచ నదలించు రతులదాని
గీ. నఖశిఖావధిస్వర్ణశృంగారసరణి, జఘనతలనాట్యవేణికంజాతపాణి [గ.
మృదులరానందభాషిణీ మెలతలమణి, భువనమోహినిఁ గాంచె నబ్బురముగాఁ

చూచి ఔరా! యీకాంత చోరులచేఁ బట్టుపడి దేవాలయప్రాంత్యమునందున్న దీవనంబున కెందుకుఁ జనుదెంచెనో యనుకొనుచు సమీపించి "కాంతా! నీవిప్పుడు చోరులచేఁ బట్టువడి దేవాలయముచెంత శోకమే రూపముగానుంటివే నీకీవిలాసమెందుండి గలిగె? ఈసుఖం బెచ్చట లభించె? ఇ

చ్చటి కెపుడు వచ్చితివి? భూసురులను విడనాడి యొంటరివై యున్న దానవే. రమణీ! స్వప్నమున భర్తగా వరించితినని నీవన్న రీతి నిపు డొంటరివై యీవనదేవతాసమక్షమున గాంధర్వ విధిగా నన్ను వరింపుము. మందహాసవదనముచేఁ బ్రసన్నదృష్టిం గాంచి మృదుమధురసుధారసలోలుక నొకపలుకు పలుకుము. ఎన్నిదినములనుండియో నీయాలింగనసౌఖ్యం బభిలషింపుచున్న నన్నుఁ గరుణింపరాదా? దేవీ! నీచరణసేవకుఁడనై యుండెద. నీమధురాధరసుధారసంబిమ్ము. నీ సనమధ్యవిరాజితంబగు పత్రభంగరేఖలు నావక్షముపై ముద్రింపుము." అని విభ్రాంతుఁడై పలుకుచున్న యతనిం గని "దేవా! యిదివఱకు నీపైనున్న దంతయుఁ బ్రణయకోపమేగాని యత్యాగ్రహముగాదు. యీనూతనపురుషుఁడై నవసుంధరుని వరియింపవలెనని యుంటి నది యుక్తముగాఁ దోఁచలేదు. కళాభానుఁడు నామావశిష్టుఁ డయ్యె. నిన్న దేవాలయములో నేఁజెప్పినరీతి నాస్వప్నములో నిన్ను వరించియుంటి నది నిక్కమైనవిధి. స్వప్నమునం దొనర్చుకొన్న యాయలంకారము లిపుడు నాయందు గనఁబడుచున్నవి. యోచింపఁగా మనకిద్దఱకుఁ బ్రేమానుబంధరూపమగు నీ త్రాడు ద్రెంచినను దెగకయున్నది. కానఁ బ్రేమలతాబంధనముచే నిన్నుఁ గట్టివైచెద. అనంగకదనమున నిన్ను హతము గావించెద. మోహాశాకరాళవదనముచే నిన్నుఁ గబళించెద. గాంధర్వరూపకముననో పైశాచికరూపకముననో నీ దేహగ్రహణంబాచరించెద. ఈయరణ్యము నూతనవధూవరులు సంచరింప యోగ్యమైనది కాదు. మనము త్వరగా నిందుండి వెడలుద మిపుడే. నీవొకపిశాచమువలె నాకంటఁ గనిపడుచున్నవాఁడవు. నాకొఱ

కింతటియవస్థపడుచున్నాఁడనని నీనిమిత్తమే యాబ్రాహ్మణుల మొఱఁగించి నెయింటికై యేడుచుచూచుచున్నాను. ఇంకుండిన నింక విశేషము లేమితటస్థింపనో" యనిన లోమకేశునకు సంతోషము మించి దేహముపైఁ బ్రజ్ఞలేక "దేవీ! నీకీనాఁటికి నాపైన దయగలిగెగదా" యని మరల భువనమోహినిం గాంచె. తలపాగా సరిగె ముఱలముఱల సవరించె ఖడ్గమును జేతినుండి వదల్చి వరలోనుంచుకొనియె. మెల్లమెల్లన రాగింబులు దీయఁదొడఁగె. నిరుకరములచే రెండుతొడలపై మృదంగధ్వనులం దాటించె. నిట్లువికారపుచేష్టలు చేయుచున్న లోమకేశుంగని "ప్రాణేశ్వరా! యిఁక నెల్లద మహావృక్షశాఖయందొక పరిపక్వఫలముగలదు. చిలుక కొఱకని మొసంగవలయుఁ దెచ్చియి"మ్మనిన నది యొతపని యని లోమకేశుఁడాచెట్టునెక్కి పండుపెఱికి "యిదిగో ఫలము దిగువఁబడిన నలఁగిపోవును. పడఁబట్టుము నైచెద" ననియె. "నాథా! పడియుండునవలదు నోరుదెఱచెద. నోటఁబడవ్రేకవేయుము. నిలక్ష్యపుద్ధి కనుగొంచ" మని నోరుదెఱచి కరాళదంష్ట్రలతో భయంకరజ్వాలలతో నఘోరవదనముతో నొకపెద్దపిశాచమురీతిఁ గాన్పించె. నదిగని "అయ్యో! భూతము భూత"మని యఱచుచు నాతఁడదరి మానినుండి దబ్బున దిగువఁబడియె. నంతటచే నాతనిసంధిబంధములన్నియు సడలె. నది గాంచి "ప్రాణేశ్వరా! యెందుకింతటిభయమొంది కేక వేసితిరి. నే నిందే యుండఁగా మీకేమి భయము? అయ్యో! యిది పాడరణ్యము. ఇచ్చోటువిడిచి పోవక పాపి నామిడిపంపునకై మీకింత ప్రయాస గలిగించితి. ప్రాణేశ్వరా! అయ్యో! నే నెందున్నను దుఃఖమే తటస్థించుచున్నదే" యని దేహము విడిచె.

ముండ్లతో నిమిరినందున లోను కేసునికి స్మృతిగలిగి "కాంతా! అతికోమలమృణాళసదృశమగు నీపాణిపల్లవ మేలకో కఠోర కంటకసదృశముగా నున్న"దనిన "ప్రాణేశ్వరా! నన్ను గాంధర్వవిధిగా వరింతువు లె"మ్మని రెట్టఁబట్టి లేవనెత్తియతనియెదుట నిలిచి తలయూఁచి కండ్లుద్రిప్పి నోరుదెఱచి నాలుకల్లాడించి హుంకార మొనరించె. "అయ్యో! చచ్చితిఁ జచ్చితి"నని యఱచుచు నతఁడు నేలఁబడియె. నదిగాంచి "నాథా! యిపుడే యింతకలవరపాటైన నిఁక ముందెట్లుజరుగఁగలయు? ప్రాణేశా! యెమ్ము లె"న్నని తలపై నొక్కపోటు పొడిచి యాతని సన్నటెముకలు విఱుగునట్లు కాలిచేఁ దన్ని పాదములు రెండును బంధించి యొకవృక్షశాఖకుఁ దలక్రిందుగా ద్రేలఁదీసి భువనమోహిని కనఁబడక నెచ్చటికో పోయె.

హోమప్రకరణము. ౧౦.

సీ. కానరికానలో గానరాకున్నావు కలవొకో లేవొకో గాసియయ్యె
చోరులో క్రూరులో ఘోరమృగంబులో నఱకిరో మెసవెనో వెఱపుగల్గె
అఱచితో వెఱచితో చఱచువేళ కఠోరతరవారకరవాలధార చెదరి
ప్రోచిరో యెవరైనఁ జూచిరో యావేళఁ జూడలేదేమొ నీజాడలేదె

గీ. అకట పుత్రిక నింకెందు నరయువాఁడ
నుండుదారి నెఱుంగ నోరెండె నాళ
దీర తాపంబు మీఱెను దృష్టము జారె
భువనమోహిని యింకెందుబోదునమ్మ.

క. నెలపై పదిదినములు చనె, నలసితి నడుకాన నరసితమ్మా యిటు నీ
పొలకువయే దెలియదుగా, కలగని మేల్కొన్నరీతి గాన్పించె నయో.

మన్మథమోహినీ దేవతలం బోలు నాదేవేరు లిరువురు పుత్రికావియోగంబుచే శోకదేవతలంబలె గాన్పించుచుండిరి. వారిదివఱ కేమిగతి బట్టియున్నవారో వెదకుటకై చనిన దుశ్శీలాదులు రాక తడసిరి. ఎందుగన్న నగపడలేదని సైన్యాధిపతి వచ్చెను. పదిదినములనుండియు వెదకివెదకి వృథాప్రయాసం జెందుచున్నాను యేమిసేయుదునని యేడ్చుచు నొకపురుషుం డొక్కగుట్టముపై నధిష్ఠించి కత్తిఁబట్టుకొని హిమాలయారణ్యములలో నచ్చుచుండ నాతనికేదియో ధ్వని వినుపించె. వెనుకం దిరిగిచూడ నొకపురుషుం డరుదెంచుచుండె. నతనికి నలుబదియైదుసం॥లు వయస్సు మీఱియుండె. గనుబొమ లెపుడును ముడివైచుకొని యుండుటచే నతఁడు సహజక్రూరస్వభావుఁడని చెప్పక చెప్పుచుండును. అతఁడు గొప్పయింటితనముగలవాఁడని దుస్తులవలనను ముఖలక్షణముల వలనను యాభరణములవలనను దెలియుచుండె. ఆతని నేత్రము లెఱ్ఱవారియుండుటచేతను నడచునపు డటుయిటు నూగాడుటచేతను మద్యపానమదోన్మత్తుఁడని దోఁచుచుండు నాపురుషునిఁ జూచినంతనే మన యశ్వారోహకుఁడు గుఱ్ఱమునుండి దబ్బున దుమికి "తమ్ముఁడా దుశ్శీలా! నియన్వేషణయు వృథయేనా? లేక యెందైనను నాపుత్రిక యగపడెనో చెప్పుమని యడిగె.

దుశ్శీ:—రాజేంద్రా! నాఁడు మీతో విన్నవించుకొని భువనమోహినిని వెదయుటకై వెడలినదిమొదలు నీవఱకు నెన్నియోపర్వతములఁజూచితి. నదులు పరికించితి. సరోవరములు గాంచితి. గుహలు పరిశీలించితి. లతాగృహములఁ బరీక్షించితి వృథయయ్యె. ఆమె భూమియందున్నదను

మాట వదలవలసినదే. నేను నిరాశ చేసికొన్నాను. మీమ
నం బెట్టున్నదోనేఁ జెప్పఁజాల.

విభా:—తమ్ముఁడా! నే నూరు వెడలునప్పుడమోఘమైన శుభ
సూచకములగపడియె. నింకను నాకూఁతురు జీవంతురా
లై యున్నదనుకొన్నాను. వెదకవలయు. నింతటితో చా
లించుకొనుట తగనిపని. శంబరవర్మయులూఁక సేను లెందెం
దు వెదకుచున్నారో పాపము.

దుశ్శీ:—లేదు లేదు. వారు నిన్న సాయంతనమున నుత్తరదిశ
నుండి చనుదెంచిరి. ఏమియు నగపడలేదని చెప్పి యిం
దేదియో యొక పాడుదేవాలయము గలదనియు చూచివ
చ్చెదమనియు పోయియున్నవారీవఱకు రాలేదు.

విభా:—ఇంతటిక్రూరకార్యమొనర్చిన దురాత్ము లెవ్వరో
వారెందఱిగిరో తెలియు లేదుగదా?

దుశ్శీ:— ఈయడవిలో ముప్వురుపురుషు లప్పుడపు డొకొ
క్కచోట గూర్చొనుచుండుటయు మేము గన్నప్పుడు మరు
గుపడుటయు తటస్థించుచున్నది. ఆదురాత్ములీకార్య
మొనర్చియుందురని సంశయించుచున్నాను.

విభ:—చోరులామె నెత్తుకొనివచ్చి యేమియొనర్చి యుందురు?

దు:—చంపి సొత్తులు గైకొనియుందురు.

విభా:—జగన్మోహనావతారము చేనున్న నాపుత్రికను జంపు
ట కెంతటికఠినుఁడైనను బ్రయత్నింపఁడు. సొత్తులపై నూ
శగలవారు సొత్తులపహరించి యామె నెందైనా విడిచి
పోయియుందురు.

దు:—ఆశ బలీయమైయున్నప్పుడు సౌందర్యమును బాంధవ్యమును లెక్కింతురా? చంపియే యుందురు. చంపకుండిరేని ప్రపంచమున నున్నప్పుడెప్పుడైనను గుర్తించి తగుశిక్షలకు గురియొనర్తురని దుష్కార్యములు చేసియేయుందురు.

విభా:—నీకుమారులు నిన్నసాయంతనమునందు ఇందేదియో దేవాలయమున్నది చూచివచ్చెదమని పోయినారని చెప్పితివే, అచ్చటికి మనమును వెళ్లి చూచివత్తము రమ్ము.

దు:—మాబిడ్డలను గోల్పోయినవారివలె నీయడపిల్లో వెదకి వెదకి విసుకుజనియించినది. మన అదృష్టవశమున భువనమోహిని యగపడెనేని నీకోర్కెప్రకారము మా భువనమోహిని లోమకేసునకొసంగి యర్ధరాజ్యమొసంగుదుము. నీకు బుత్రులు లేరు. నీకెన్ని సారులు చెప్పినను మనసుకు రాకున్నది. పుత్రులు లేనివారికి పున్నామనరకమును దరియించుటకుపీలుండదు. నారెండవకొమారుని దత్తు తీసుకొనుము. మిగతఅర్ధరాజ్యమతనికొసంగుము. వంశానుగతమైన మనరాజ్యము నితరులపాలొనర్చుట ధర్మమగునే యోచింపుము.

విశ్వా:—దుశ్శీలా! నాకేమియు దోషము. నాపూర్వపుణ్యఫలవిశేషముచే నాకూతురగపడెనేని నీసుతుని దత్తుతీసికొనినను దీసికొనకున్నను అర్ధరాజ్యము నీకొసంగుదును. మీరుమాత్రము రాజ్యార్హులుగారా?

అని మాటలాడుచు దేవాలయసమీపమునకుం జని రంత రాజు భువనమోహినీ యని యఱచె. లోపలనున్న బ్రాహ్మణులును భువనమోహినియు పరువెత్తుకొనివచ్చిరి. యామెను గన్నమాత్రముననే విభావసుఁడుగుఱ్ఱమునటువదలి "అమ్మాయీ నాతల్లీ! ప్రాణములతోనున్న దానవా" యనిదబ్బుకొని యేడ్చె. "తండ్రీ! మిమ్ముఁ గనుభాగ్యము గంటిని. మాతల్లి యెంతదుఃఖించుచున్నదో" యని భువనమోహినియు దుఃఖించె. నంత దుర్శీలుఁ డామెనుగాంచి "కూఁతురా! మాపుణ్యవశమున నిన్ను గనుభాగ్యము గంటిమి. చోరులచేఁ జిక్కినదిమొదలీవఱకు నీనిమిత్తమే నేనును మాశంబరవర్మయు నులూకసేనుఁడును దిరిగితిరిగి యవస్థపడుచున్నవారము. నేఁటికి మాయవస్థలన్నియుఁ గట్టెక్కిన"వనిన "పిన్నప్పా! నానిమిత్తమై మీరెంతకష్టపడితిరో మాయన్నగా రెందెందు వెదకుచున్నారో మీరొనర్చినసహాయమునకు మీకు మేలుచేయవలెనని భగవంతునిగోరుచుండెద. మాయన్నగా రెందుబోయినది తెలియదుగదా?

దు:—నిన్న సాయంత్రముననే వారీదేవాలయముచెంత నెవరోగలరు చూచి వచ్చెదమని యిటకు వచ్చిరి. మఱల వారీ వఱకు నాచెంతకు రాలేదు.

భు:—నిన్న సాయంతనమున నిచ్చటికి మాయన్నగారు రాలేదు. ఆచోరులు ముప్పురరు దెంచి యుండిరి లోకకేశుఁడు వారిం దరుముకొని యొకని మూర్ఛనొందించె. మఱియొకనితాపులకోర్వలేక పరువెత్తె. నీబ్రాహ్మణులు నేనును నన్ను బట్టుకొనియున్న మఱియొకచోరుని లోకకేశు

నిచే మూర్ఛనొందినవానినిబట్టి కాలుచేతులు బంధించి పాడుగుంతలలో ద్రొబ్బి వచ్చియున్నవారము.

విభావ:—వారున్న చోటు యిచటికెంతదూరముగలదు? యిపుడేపోయి చూచిరావలయు ననిన వారందఱు సమ్మతించి యచ్చటికిం బోయి చూడ నచ్చట నెవ్వరును లేకుండిరి. అందుల కాబ్రాహ్మణులు యోచించి సరిసరి లోమకేశుం డరుగుచుఁబోయినమఱియొకచోరుఁడే వీరికట్లువిప్పి తప్పించుకొని పోయియుండుననిరి అందులకు దుశ్శీలాదులు నిక్క మట్లే జరిగియుండునని యనుకొనిరి. దేవాలయము చెంతకరుదెంచి యొకచో నుపవిష్టులై వారందఱీరీతి ప్రసంగము గావించిరి.

దుశ్శీ:—అన్నా! మన మనుకొన్నరీతి భువనమోహిని లభించినది యిది సంతోషకాలము. మన భువనమోహినీవివాహమును మీదత్తపుత్రుని రాజ్యాభిషేకము నొనర్చుటకు మీయభిప్రాయమేమి?

విభా:—దుశ్శీలా! తొందరపడియెద వేల? మఱిస్యందనమునకుం జని మీవదినెగారికీభువనమోహిని నొసఁగి వారిమనస్సు సమ్మతియొనర్చి యావల శుభముహూర్తము పొందుపఱచి రెండుకార్యములొకటేసారి యొనర్పవలయు నింతకు మనయులూకసేనుఁడు రాలేదు. లోమకేశుఁడెచటికో పాఱిపోయియున్నాఁడు.

భువ:—అప్పా! మాపినతండ్రిగారు నానిమిత్తమై బహుప్రయాసపడియున్నవారు. మాయన్నగారు. నట్లే యాయరణ్య

ములో దిరిగితిరిగి తుదకు దమయిష్టము నెఱవేఱక ప్రయాసపడుచున్నవారు. ఇపుడు వారందఱియిష్టము సఫలమగునట్లు నేను లభించియున్నాను. వారలం బిలిపించి యులూకసేనుని మీరు దత్తుతీసికొని మీవాక్యానుసారం బర్ధరాజ్యము పట్టాభిషేక మొనర్పుఁడు. మిగతయర్ధరాజ్యము మాకుండినం జాలు. వారియిష్టమునకు వేఱుగా యోచింపఁగూడదు.

విభా:— మీయందఱియిష్ట మట్లుండునపుడు నాకును సమ్మతమే యనునంతలో శంబరవర్మ యులూకసేనుతో తెంచిరి. వారిం గాంచి "నాయనలారా! నానిమిత్తమై మీరెంతయో బాధపడియున్నారు. మీచెల్లెలీనాఁడు తటస్థించినది. యిదో చూడుఁడు మీచెల్లెలి" ననియె.

ఆమాటవిన్నంతనే వారు సంతోషముచే "చెల్లెలా భువనమోహినీ! నీనిమిత్త మెంతప్రయాసపడి యున్నారమో నీవీనాఁడు లభించుట మాకు మరలోకాధిపత్యము లభించినట్లున్నది. తల్లీ! మాకష్టములన్నియు నెఱవేఱె" ననిరి. విభానసు రాజబ్రాహ్మణులం గాంచి "రాజ్యాభిషేకమునకును దత్తస్వీకారపుత్రహోమంబులకును వివాహమునకును దగుశుభముహూర్తము నిర్ణయింపుఁడు. మాభువనమోహిని లభించినసంతోషకాలమగుటచే నీయరణ్యముననే యీవనదేవతాసమక్షముననే అగ్నిసాక్షిగా నన్నికార్యము లొనరించి యానల గృహమునకుం బోవలయు" ననిన నాబ్రాహ్మణుల కేమియుఁదోఁపక యోచించి "యిది యాశ్వీజమాసముగదా రాజ్యాభిషేకాదు

లీశుద్ధదశమియందు శుభప్రదమగుటచే నిశ్చయింపుఁడు. వల
యుపదార్థము లాశ్రమయాగవిధానప్రకారము సేకరింపుఁ"డని
విమర్శచేసిరి. దుశ్శీలుఁ డాపదార్థములు సమకూర్చుటకు
సమ్మతించె. "నేఁడు నవమిగదా రేపు తెల్లవారి సర్వసామగ్రు
లతో నందఱు నీదేవాలయము చెంతఁ జేరవలయు" నని యను
కొనిరి. దుశ్శీలుఁడు సామగ్రి సమకూర్చుటకై వెడలె. నపుడు
సుబ్రహ్మణ్యశర్మ సూర్యనారాయణశాస్త్రిగారు భువనమో
హిని సంతోషమున కాశ్చర్యము నభినయించి రాజుతోఁ బ్రసం
గించిరి

సుబ్ర:—రాజేంద్రా! పురమునకుం బోయి దేవేరులకు మన
స్సంతోషపఱచు మీయిష్టప్రకారము శుభకార్యము లొ
నర్పఁగూడదా యింతలో నంతయాతుర మేమి?

రాజు:—మాభువనమోహిని లభించె నాకదియే సంతోష
ము. అర్ధరాజ్యమేగాదు నాప్రాణములిమ్మన్నను నొసంగెద
నింకేమడిగిన నిచ్చెద. ఎచ్చటనయిననేమి మాభువనమో
హిని యిష్టపడియున్నది. ఆమె మనస్సంతోషముగా నుం
డుటయే నాకు గావలయు.

సూర్య:—చోరులచేనపహరింపఁబడినపుడును భేండాభైరవుని
చే వధింపఁబడుచున్నప్పుడును రక్షించిన యమ్మహాపురు
షుఁడు రావలదా? మీకిష్టమువచ్చినవారికొసంగుఁడు. అం
దులకు మాయాక్షేపణ యేమియు లేదు. అమ్మహాత్ముఁడు
రక్షించుటవలనఁగదా మీకూఁతురు మీకు లభ్యమగుట?
లేకున్న మీరింతటిసంతోష మనుభవించుచుంటిరా?

రాజు:—ఆపత్కాలమందు రక్షించుట ప్రపంచమునందు జన్మించినవారందఱికి సహజధర్మమేగదా? అదియొకమెక్కువయని యుద్ఘాటించి జరిగెడి కార్యములను వారికొఱకై నిలిపివేయుటకు సాధ్యమగునా? ఆమహనీయుఁడు నాసుతను రక్షించినందులకు నేనును బుత్రికయుఁ గృతజ్ఞులై యుందుము. "శుభస్య శీఘ్రము" మందురుగాన యనుకొన్న కార్యము లతిత్వరలో జరుగవలసినవే.

సుబ్ర:—అమ్మాయి! యిందులకు నీవును సమ్మతించితివా? లోమకేశునే వరియింపవలెనని నిశ్చయించుకొంటివా?

భువ:—నేను స్వప్నములో వరించియున్నానని యిదివఱకే విన్నవించుకొన్నాను. మాపితరులయిష్ట మట్లనేయున్నది. నే నన్యథా యోచించుట తగనిపని. మాతండ్రిగారి కేది సమ్మతమో నేను నదియే సమ్మతించుచున్నాను.

సూ:—నీవైన నమ్మహాత్ముఁ డరుదెంచువఱకు నిదానించుట మంచిదనకపోయితి వింతశీఘ్రమున నాతని మఱచిపోవుట తగదని మేమనుకొన్నాము.

భు:—ఆవసుంధరుం డరుదెంచిన మాచే గౌరవింపఁబడును. నావివాహమున కాతఁడుండియే తీరవలయు ననునంతటినిర్బంధ మేమి?

సు:—ఆనాఁడు లోమకేశు నంతగా దిరస్కరించి యింతశీఘ్రముగా మఱల నాతనినే వరియించితివి. నీబుద్ధి శుద్ధబాల్య చాపల్యంబున నున్నదని దృఢపఱచుచున్నది.

భు:—స్వామీ మీరిట్లు నన్నధిక్షేపింపఁగూడదు. సూక్ష్మ

మెఱంగి యూరకుండవలయు. స్త్రీలతిచపలులనుమాట మీరు వినినదేగదా! ఆనాఁడావిధముగా మనసుండెను. నేఁడీవిధముగా మాఱియున్నది. మనసు నడ్డుపెట్టువా రెవ్వరు? జ్ఞానము కలుగవలయు. నట్టిజ్ఞానధారణాశక్తి నాకు జాల దండుచే మాతండ్రిగారియిష్టమునే నెఱవేర్పవలయు ననుకొని యున్నదాన నిఁక మాటలాడకుఁడు మాతండ్రిగారికి కోపమువచ్చును.

సు:—నీయిష్టము మాకెందు కాభ్రమత? మీసుశీలా శ్రీపాదులగతి యేమయ్యెనో యని యనుకొనుచున్నంతలో వెలుపలనుండి,

“క. శీలాచారసుశీలా, బాలా బాలేందుఫాల పలుక విదేలా
యేలాగైతివో గద నా, మాలిమి వీడకను జూచి మయిలలలలనా.”

అనివినుపించె. బ్రాహ్మణు లిరువురు తటాలున లేచి బైటకరుదెంచి చూడ మన శ్రీపాదుఁడును, విశ్వావసుండు నగపడిరి. వారలం గన్నమాత్రముననే సంతోషపరవశులై మైమఱచి “నాయనా! శ్రీపాదా! ప్రాణములతో నున్నవాఁడనా నాతండ్రీ! నేఁడు నాపూర్వపుణ్యావశమున నిన్నుమరలఁ గనుగొంటిని” అని యాలింగనము చేసుకొని యానందబాష్పములు రాలుచుండ స్తబ్ధుఁడై కొంతెదడ పట్లనే సూర్యనారాయణశాస్త్రి నిలచియుండెను. శ్రీపాదుఁడు విశ్వావసుఁడును బ్రహ్మణ్యశర్మకు నమస్కరించి నిలచిరి. “నాయనా శ్రీపాదా! నా కూఁతురు సుశీల నీకగపడలేదా? ఆమెసంగతి నీవేమైనఁ దెలిసికొనియున్నావా? నీవృత్తాంతమేమి? విశ్వావసుం డరుదెంచి

యున్నవాఁడు నాగతియీవిధమైనది.” “బావా! నీవెందుండి చనుదెంచితివి? నీమేనగోడలిసమాచారము నీకేమైనఁ దెలిసెనా? తుదకు మాగతి యిట్లయ్యె” నని సుబ్రహ్మణ్యశర్మ యేడ్చె. బావమఱఁదు లిరువురు నొకరినొకరు దబ్బుకొని యేడ్చి రంత శ్రీపాదుసింగాంచి “నాయనా! నీకథనంతయు భువనమోహినీదేవివలన వింటిని. సుశీలవృత్తాంత మేమైనఁ దెలిసియుండినఁ జెప్పు” మనియె. నంత విభావసుఁడు “బావా! మనసుశీల కాశీనగరమునందుండె. నేనె దొడ్కొనివచ్చి ప్రయాగయందు మాయక్కగారియొద్ద విడిచితి నామె సుఖముగానుండె. మూఁడవదినమున నందఱు నిద్రించుచుండఁగా మఱల కనఁబడకున్న దది యేమిమాయయో యావృత్తాంతమెఱింగి యీ శ్రీపాదుఁడు ప్రయాగకరుదెంచె. నామె కనబడ లేదని మేము యోచించుచుండి యీతనికిం దెలియఁజేసితి మపుడే యీదేవాలయము చెంత కరుగవలయునని ప్రయాణమయ్యె. నొంటిగా వెడలుట బాగు లేదని నేను నీతని వెంటంజనుదెంచితి. నిదియే మాకథ” యనిన సుబ్రహ్మణ్యశర్మ దుఃఖ మధికమైన భువనమోహినీదేవి యాతనిం గాంచి “స్వామీ! దుఃఖింపకుఁడు. ఆదురాత్ముఁడైన ఛేండాభైరవుఁడు నిర్యాణమైయున్నవాఁ డింక నట్టిక్రూరకార్యము లొనర్చువా రెవ్వరునుండరు? ఆమె యెందుండినను సుఖపడుచుండును. గష్టకాలము కడచనినది. కాఁగలకార్యములు కాకమానవు. మీరు విద్వాంసులై యుండియు నిట్లు చింతించిన లాభముండదు. అన్నియు భగవంతుని యాజ్ఞానుసారమే జరుగును యూరకుండుఁ” డని యూరడఁబలుకచుండఁగాఁ దెల్లవారె. జగద్బాంధవుఁ డఖండతేజఃప్రభాపటలి

చే బ్రహ్మాండమంతయు నిండుకొనిన యంధకారము నడఁగఁటఁ జేయుచుండె. యాజ్ఞికమునకు వలయుసంభారములు సమకూర్చుకొని సుశీల శంబరవర్మ యులూకసేనాధులు లోమకేశుం దోడ్కొని వచ్చుచుండిరి రాజు వారలం గాంచె. లోమకేశుండు ఖిన్నుఁడై తలవాంచియుండె కారణం బెయ్యది యని విచారింప సుశీలుఁ డిట్లనియె.

“రాజేంద్రా! మేమీ సామగ్రి సవరించుకొని వచ్చుచుండ నీతం డొక మ్రానికొమ్మను వ్రేలఁదీయఁబడి యేడ్చుచునుండె మేమీతనింగాంచి కట్లువిప్పి కొమ్మనుండి దించుకొని యితనికథ నంతవిచారించినను చెప్పఁడయ్యె. మీచెంతకు దోడ్కొని వచ్చియున్నాము. విచారింపవలయు” ననిన మాతని దీనదశం గాంచి రాజు పరితాపముచే “లోమకేశా! యెందుకిట్టి ఖిన్నుఁడవై యున్నాఁడవు? నిన్నిట్లు వ్రేలఁదీసిన వారెవ”రనిన రాజునకు నమస్కరించి తననిజస్థితిని జెప్పుటకు నేమేమియో యోచించి “మామా! మనభువనమోహినీసుపకాంకులగు చోరులు నిన్న సాయంతనమునందగపడుటచే వారితో గయ్యమొనర్చి వీరందఱిమొనాటనే యొకనిని మూర్ఛ నొందించితి. మఱియొకనితాపుల కోర్వలేక పరువెత్తితి. నతండు నన్ను దరిమిపట్టుకొనియె. యోపినంతపోరాడి తుదకు వానిచేఁ జిక్కితి నన్ను కాలుచేతులు బంధించి మ్రానికొమ్మను వ్రేలఁదీసి వెడలిపోయె నప్పటినుండియు బాధనొంది తుదకు ప్రాణనాళములలోని రక్తమంతయు కంఠగతమై యూపిరివిడుచుటకు సిద్ధుఁడనైయుంటి నిపుడు వీరరుదెంచి నన్ను బాధవిముక్తుని జేసి మీాకు వచ్చినారని చెప్పిరి. నేనిట కరుదెంచితి”

ననియె. నప్పుడు రాజు దుఃఖించి "అయ్యో! నాకూఁతురు కొఱకై మీరందఱెంతబాధనొంది యున్నవా"రని పశ్చాత్తాపములోఁ గొంతదడవుండెను. హోమమునకు నలువురు బ్రాహ్మణులొకచోఁ జేరినందులకు దుశ్శీలాదులు పరమసంతోషమందిరి. హోమకుండంబు త్రవ్వబడియె. సమిధేధ్మదర్భాజ్యాక్షతస్రుక్స్రువకలశవస్త్రపరిస్తరణపాత్రలాజమధుదధిక్షీరద్రాక్షాగుడశర్కరఖర్జూరాదిద్రవ్యంబులు హోమకుండంబుచుట్టు నలంకరించిరి. విభావసునాతని లోమకేశాదులు మంగళస్నానం బొనరించిరి. శ్రీపాద సుబ్రహ్మణ్యశర్మ సూర్యనారాయణశాస్త్రి విశ్వావసు శర్మాదులు ఋత్విక్కరణంబులు గైకొనిరి. అపుడు రాజు లోమకేశుంగాంచి "నాయనా! నాకొమార్త భువనమోహిని నొసంగి నీకర్ధరాజ్యమిచ్చెద. దుశ్శీలుని రెండవకొమారుఁడైనయులూకసేనుని దత్తు గైకొని మిగతయర్ధరాజ్య మతనికొసంగెద. నిందులకు మీరందఱు సమ్మతింపవలయు" ననిన లోమకేశుఁడు మంగళస్నాతయై యలంకరించుకొనుచున్న భువనమోహినింగాంచె. నామెయు మందహాసముచే నోరగంట నాతనిం గాంచుచుండె నదిగాంచి లోమకేశునకు నాయాసమంతయు నెచటికోపోయి దేహ ముప్పొంగి "రాజేంద్రా! నావివాహమునకు మాచిన్నయత్తగారు వచ్చియుండిన బాగుండు" ననియె. దుశ్శీలుఁడే తెంచి "యీపుత్రిస్వీకారమునకు మాపెద్దవదినెగారు వచ్చియుఁడిన సర్వసమ్మతముగా నుండు" ననియె. రాజు యోచించి "అమ్మా భువనమోహినీ! నీవివాహమునకు మీతల్లిగారు రావలెనో వలదో చెప్పుము. నీయిష్టానుసార

మాచరించెద" నని యె. భువనమోహినియు దలవంచి కనుబొమలు ముడివైచి కోపమునం దలఁద్రిప్పుచుండె. చెప్పుము చెప్పుమని యందఱు భాషించిరి. ఆ-ఁటిబలవంతమునకుఁ దట్టుకొనలేక "జరుగుకార్యములకు యొకరేల రావలయు? రాకున్న నిలచునే? కార్యానంతర మచ్చటికిఁ బోఁగూడదో వారుసంతోషింపరో అన్ని కార్యములకు నాలస్యమేల? వారేను యీమహోత్సవమునకు రావలసిన యగత్యము లేదు. ప్రపంచమున వివాహములు నత్తస్వీకారములు జరుగుట యపరూపమా? లగ్నముసమీపమగుచున్న దేవోమాటలచేఁ గాలహరణమేల? జరుగవచ్చు"నని యూరక నేలఁజూచుచు నిలచియుండె. మరల రాజామెంగాంచి "తల్లీ! లోమకేశుని పెండ్లియాడుట నీకు సమ్మతమేనా" యని యడిగిన నిలువగప్రత్తో సిగ్గునం దలవాంచి వచ్చియురానిస్వరమున ఊఁయని యూకొట్టె. అపుడందఱు "శుభమస్తు యిఁక లగ్నము సమీపించుచున్నది రం"డని విభావసు నలూంసేన దుశ్శీలుర నొకప్రక్కను భువనమోహిని లోమకేశుల నొకప్రక్కను గూర్చుండ నియమించి భూసురులు వేదమంత్రములు జదువుచు నాందీ స్వస్తివాచనములాచరించి తొలుత దత్తహోమము జరగవలెనని సుత్రున్నవములచే నాజ్యహోమం బాచరించుటకై బ్రాహ్మణు "లగ్నయే స్వాహా అగ్నయయిదం నమమ" అని చెప్పుచుండ రాజు వారలం గాంచి "బ్రాహ్మణోత్తములారా! ఇట్టిసమయములంపు జరుగుమాపద్ధతులు మాపౌరోహితులకే తెలియును. యితరులకుం దెలియదు. మాపురోహితులు రాలేదు. నాకనుభవముగల దామంత్రములు నేనే జెప్పి నేనే యాహుతు లొసంగెద"

నని చెప్పి "అగ్న యే స్వాహా! అగ్న య ఇదం నమమ" అని యగ్ని లో నాజ్యాహుతి వేసి తన ప్రక్కన గూర్చొనియున్న యులూక సేనుని చేయిఁబట్టి లేవఁదీసి యాతని కేశములం బట్టుకొని మూఁడు గ్రుద్దులు గ్రుద్ది "యులూకసేనాయ స్వాహా" అని యెత్తి నోటిలో వేసికొని పటపటమని కపాలముబగుల నమలి చప్పరించి "శంబరవర్మా యేదం" అని శంబరవర్మను వామపాదముచేఁదన్ని అగ్ని కుండములో ద్రొబ్బి త్రేచె. నది గాంచి భువనమోహిని చివాలున లేచి "లోమకేశాయ స్వాహా" యని భయంకరముగా నోరు దెఱచి లోమకేశుని దలకొట్టికి నమలి దేహము నగ్ని కుండములోకి ద్రొబ్బె. నది గాంచి అయ్యో! అయ్యో! యని యఱచుచు దుశ్శీలుఁడు పరువెత్తుచున్నఁ దరిమి పట్టుకొని "దుశ్శీలాయేదన్నమమ" యని భయంకర త్రిశూలమున నాతనిం గ్రుచ్చి కేళీకరాళభయతరదంష్ట్రాజ్వాలలతో కాళికాశక్తివలె నున్న గాంచి బ్రాహ్మణు లదర "ఖడ్గహే ఛిందీ భిందీ హాం దీ ఫట్" యను వేదమంత్రముల నుచ్చరించుచు భయపడియున్న వారలం గాంచి "బ్రాహ్మణోత్తములారా! మీరు భయపడకుఁ"డని చెప్పుచు వికారముగా నవ్వి యరణ్యము ప్రతిధ్వనులిచ్చునట్లు ఆర్భటించి తన చేతనున్న ఖడ్గము ఝుళిపించుటచే గొప్ప మెఱుపు గలిగినట్లయ్యె. శ్రీపాదులు దిగ్భ్రమనొందికన్నులు మోడ్చిరి. అందఱు అదృశ్యులైరి. ఆస్థలము బయలయ్యె.

వరాహప్రకరణము. ౧౧.

పరమపురుషా! యని పర్వతాగ్రమునుండి వసుంధరుఁడు జరతలోనికిం బడియె నపుడా తని కెరిదో చేయూత గలిగినట్లును

తన్ను బట్టుకొని మెల్లన నిసుక దిబ్బపైఁబరుండఁబెట్టినట్టును దోఁచె నందుచే నాశ్చర్యమును సంతోషమును భక్తియు విశేషించి భగవంతుని ధ్యానించి "యీనాఁడు. గుహాయందు రక్షించిన పరమేశ్వరుఁ డీనాఁడును రక్షించి యున్నవాఁడు లేకున్న యగాధమైన జరతంబడి యేమాత్రమును బాధలేకుండుటకుఁ గారణమేమి? హాపరమపురుషా!" యని తూర్పుదిశగా నిలువంబడి చేతులు జోడించుకొని,

"శ్లో. శాంతాకారం భుజగశయనం పద్మనాభం సురేశం
విశ్వాకారం గగనసదృశం మేఘవర్ణం శుభాంగం,
లక్ష్మీకాంతం కమలనయనం యోగిహృద్ధ్యానగమ్యం
వందేవిష్ణుం భవభయహరం సర్వలోకైకనాథం"

అని నమస్కరించి మరల "ఆహా! యీలోమకేశునికేమిదుర్బుద్ధియో నేనుండిన భువనమోహిని దన్ను వరింపదనియు నన్ను సంహరించినఁ దనకు నిరభ్యంతరమనియు నీమోసకృత్య మొనరించి యున్నవాఁడు. అయ్యోపాపాసురుఁడా! యింతటిఘోరకార్య మొనర్పవలయునా? నాకు వలదని యాకాంతను దనకే యిప్పించుటకు బ్రయత్న మొనర్తునే కానిమ్ము విధికృతమును దప్పించువారెవరున్నారు? ఆనాఁడా దురాత్ములైనచోరులు తమప్రయత్నమునకు విఫలముగా నకాంతం దప్పించితినని కోపముచే నన్ను సంహరింప నుద్యమించి మోసముచేసి యాభయంకరగుహాలో (అబ్బా ఆగుహాయన్న నా గుండెలు నీరగుచున్నది) ప్రవేశింపఁజేసి కోపగించిరి. అన్నియు దైవకృత్యములే. తప్పించినదియు దైవకృత్యమే. అస్వతంత్రుఁడగు దేహధారి యత్న మేమిజరగు" ననుకొనుచు నలుప్రక్క

లం గాంచినను వెడలుటకు దారియే యగపడదయ్యె. చుట్టు మహోన్నతపర్వతములే యగపడుచున్నవి. యెందుఁగన్నను ఘూకధ్వానములు చెలరేఁగుచుండె. వరాహములు ఘుర్ఘురధ్వనుల సేయుచుండె. మత్తేభములు బృంహితములొనర్చుచుండె. సింహములు గర్జించుచుండె. ఏదారిగాంచినను శిగిపొదలు, శరికికంపలు, రేణిముండ్లు ప్రబలుకొని యొకటిపైనొకటి విజృంభించియుండె నపుడు వసుంధరున కేమియుందోఁపక "మహావిపత్తులయందు రక్షించిన పరమేశ్వరుఁ డిపుడుమాత్రము రక్షింపఁడో కాసిమ్ము. ఈవెన్నెలయం దేదియో యొకసందు గల్పించుకొని పోయెద" ననుకొని యారాత్రివేళలోనే పూర్వాభిముఖుఁడై చెట్లక్రింద దూరుచు శిగిపొదలం దప్పించుకొనుచుఁ బోవుచుండ పర్వతమునందు గలబండసరికెలనుండి నీటికాలువవచ్చి లోయలోనికి దుముకుచుండ నాప్రవాహముచెంతఁజేరి తనయుడుపులుదీసి యొకబండపైఁ బెట్టి పరిశుద్ధజలములం దాయాసపరిశ్రాంతి యగునట్లు స్నానంబొనర్చి నిర్మలోదకంబులం గ్రోలి "యీరాత్రి యీబండపైననే పరుండి యుదయమున వెళ్లెద" ననుకొని యచ్చటనే శయనించి ప్రత్యూషంబున లేచి కాల్యకృత్యములఁ దీర్చికొని యలంకరించుకొని ధనుఃఖడ్గతూణీరములు సవరించి యానీటికాల్వ కానుకొని దక్షిణదిశయందు గల మిట్టప్రదేశముపై మార్గము కల్పించుకొని "యీజరత యెంతవఱకున్నదో దీనిననుసరించియే పోయెద" ననుకొని పోయిపోయి యచ్చట నొకమున్యాశ్రమంబుఁ గనియె. నాయాశ్రమమున పలువిధపుష్పమకరందముం ద్రావి ఝుంకృతు లొనరించుచున్న తుమ్మెదలచేతను, రసాలకిసలయాం

బుల మెసవి కుహూకారమొనర్చు కోకిలలచేతను, బరిపక్వఫలరసముం గ్రోలి మనోహరంబుగఁ బలుకుచిలుకలచేతను, నవతృణాపురోడాశాకులం దిప శృంగములు తరుమూలములకు రాయుచు రింగురింగున నెగసి దుముకుచున్న మృగములచేతను, సహజవైరంబుగల మార్జాలమూషకములును గజకేసరంబులును నకులపన్నగంబులును శ్యేనకపోతంబులును నతిమైత్రి మెలఁగుచు నొకటితో నొకటి క్రీడసల్పునంతటి శాంతప్రధానంబగు తపఃప్రభావంబుచేతను బ్రకాశించుచుండె. కొందఱు శిష్యులు సమిధలు దర్భలు పుష్పములు గోయుచుండిరి. కొందఱు తైత్తిరీయంబున నారాయణంబు వల్లె వేయుచుండిరి. కొందఱు మహాన్యాసంబును, కొంద ఱారుణమహాసౌరంబులును పఠించుచుండిరి. ఇట్టిపరమపావనమైన మున్యాశ్రమముం బ్రవేశించి చూడ తన్మధ్యంబునం దఖండబ్రహ్మతేజోనిధియై పరమనిష్ఠాగరిష్ఠుండై సమీలితనేత్రుండై పూర్వాభిముఖుండై కుశదర్భాస్తరణుండై దండకమండలము లొప్పార రుద్రాక్షమాల లురమునందు మెఱయ భూతిపూఁతచే దేహంబంతయు బ్రాలేయావృతహేమకూటపర్వతంబురీతి నుండ నచలమనంబుతో సాక్షాచ్ఛంకరునింబోలి తపమాచరించుచున్న యొక్కమునిసింహముం గనియె. నమ్మునీంద్రుఁడు సమాధియం దచలుండై యుండుటచే మాటలాడింపక చేతులు జోడించుకొని ప్రదక్షిణనమస్కారం బొనర్చి యాశ్రమశిష్యులొసఁగు కందమూలాదులు భక్షించి తృప్తిఁజెంది సమాధియందున్నవాని మేల్కొల్పరాదనుకొనుచు నాయాశ్రమంబు వాసి పూర్వాభిముఖముగా నట్లనే జనుచుండ కదళికారణ్యం బొకటి గానవయ్యె. తన్మధ్యం

బునం దమృతసరోవరంబులు రెండు ప్రకాశించుచుండె నది గాంచి కదళీఫలములు భక్షించి సరోవరంబున నీరుద్రావి కొంతయాయాస మపనయించుకొని యాయరంటితోఁపును దాఁటి కొంతదూరం బరుగ నచ్చట పలువిధమణులచేఁ దాపింపఁబడిన బంగారుగోడలచేతను జంద్రకాంతసోపానములచేతను నింద్రనీలమణిపరికల్పిత ద్వారములతోడను స్ఫటికశిలలచే నొనర్పఁబడిన గవాక్షద్వారములతోడను బగడపుదూలములతోడను బ్రకాశించుచున్న యొక్క దివ్యభవనంబును గాంచె. ఆసౌధమునకు నలుదిశలయందును గదళీతరువులే యొప్పారుచుండె. నాకదళీవనమునకు దక్షిణదిశయం దొకయుద్యానవనము విలసిల్లుచుండె. నందు కేళాకూళులును బూవుటీరములును జలయంత్రములును వట్టివేళ్లచప్పరములును గృతకాచలంబులును గలవు. అచ్చటచ్చట వరుసవరుసలుగా యూరకూటపాత్రంబులయం దనేకవిధపుష్పలతలును విదేశీయతరువులును నెలకొల్పియుండిరి. ఒక్కొక్కచో జలయంత్రములకుఁ జుట్టు మనోభిరామంబుగా వర్తులాకారముగా సాలగ్రామశిలలఁ బొందుపఱచి తన్మధ్యంబునం దేడాకులరంటిచెట్టులఁ బోషించియుండిరి. మఱికొన్నిచోట్ల చంద్రకాంతశిలలచేఁ జతుష్కోణాష్టకోణంబులం దీర్చి యందు ననేకములైన పూలచెట్లనాటియుండిరి. కొన్నిచోట్ల యవధులు గల్పించి యందుల కొకద్వారంబు నేర్పఱచి యాద్వారములకు బుష్పలతల నల్లించి యుండిరి. కమలపరిమళపలసిత నిర్మలోదకంబులగు కాసారంబులు గలవు. కొన్ని పెద్దపెద్దవృక్షములు గలవు. కొన్నిచోట్ల కేతకీపుష్పవిరాజితంబై యుండె. కొన్నిచోట్ల సంపంగితరువులు ప్రకాశించుచుం

డె. కొన్నిచోట్ల పొన్నలు పొగడలు గలవు. రుద్రాక్షతరులక ల్లించిపందిళ్లువైచిన ద్రాక్షతీఁగె లల్లిబిల్లిగొని మేలకితీఁగెలతోఁ బెనఁగి హృదయంగమంబై గన్పట్టుచుండె. గుజ్జుమామిడులు కపిత్థవృక్షములు జంబీరమహీరుహములు బహుబీజద్రుమము లు నారింజలు తాడులు నారికేళములు గొల్లలుగానిండి యింద్రు నినందనమో గుబేరుని చైత్రరథమో శ్రీకృష్ణునిబృందావనమో యనఁ బ్రకాశించుచుండె. మనవసుంధరున కాసౌధముకన్న ను ద్యానవనమేకడురమ్యమై తోఁచి చూడ నభిలాషవొడమి వనం బునం బ్రవేశించి పుష్పసౌరభముల కానందమొందె. ఫలవిశే షములకుఁ దృప్తివహించె. పక్షుల కలకలధ్వనులకు విరాళిచేఁ దహతహపడియె. మందమారుత మల్లనల్లన వీఁచె, "ఆహా! యి ట్టివనంబులందు విహరించుట కొక్క కాంతయుండవలదా? మా నవజన్మసౌఖ్యం బనుభవింపవలెనన్న తరుణియేగదా స్వర్గసో పానము. భార్యయేగదా సమస్తకష్టలతాలవిత్రము. పొలఁతియే గదా వంశాభివృద్ధికి మూలము. సతియేగదా మోక్షగతులకు ఘంటాపథము. నఖిలవిద్య నభ్యసించితి. ధనుర్విద్యయందసమా నుండనైతి. మహర్షులదయకుఁ బాత్రుండనైతి. నిదివఱకు బా ల్యావస్థయందు వర్తిల్లితి. పరమపావనమైన శరీరంబను యు ద్యానసహకారవృక్షమునకు యౌవనంబను వసంతఋతుధ ర్మం బావహిల్లియున్నది. ఈరామణీయకంబును యీసౌఖ్యంబు ననుభవించుట కంగనాసమేతులయిన పుణ్యపురుషులకు స్వర్గ మేల? జీవహింసాపరాయణములగు యజ్ఞాను లొనరించి దేహాంతమందు రంభాద్యప్సరసాసంగమం బాశించుటేల? సర్వ లక్షణసమన్వితయుఁ బతివ్రతాశిరోమణియు దానధర్మపరో

పకారదయాదాక్షిణ్యాది సద్గుణపట్టభద్రయు నిరవధికయౌవ
నారంభసంరంభతనూవిలాసయు నగు నొక్క కాంతాకరగ్రహ
ణానందలహరీనిమగ్నుండై గృహస్థాశ్రమం బవలంబించినఘనుం
డే నరకద్వారబంధితుండు. గృహమేధియే స్వర్గమోక్షద్వారవి
పాటితుండు. అట్టివానిదే జన్మము. వాఁడే కృతార్థుండు. గృహస్థా
శ్రమంబునకు సమమైన యాశ్రమముగలదా? అతిథుల నభ్యాగ
తుల నాదరింపవచ్చు. సర్వఋణములం దీర్పవచ్చు. షోడశమహా
దానంబు లొనరింపవచ్చు. భార్యతో సమస్తేంద్రియసుఖంబు
లనుభవింపవచ్చు. పరమాత్మతత్త్వం బెఱుంగవచ్చు. నిట్టివర్ణనీ
యమైనదగుటచే శ్రీకృష్ణభగవానుఁడు "ఆశ్రమాణాం గృహ
స్థోఽస్మి" అని చెప్పియున్నాఁడు. నేనీ బ్రహ్మచర్యంబున నవివా
హితుండనై దిరుగాడిన నాయౌవనమును నాసౌందర్యము
ను వృథయేగదా? సర్వవిధముల నాచే రక్షితమైన భువనమో
హినిం గాంచ నుఱ్ఱూతలూఁగుచు నాదేవాలయమున కరుగు
చుండ నీదురాత్ముండిట్టిమోసం బొనరించి యున్నవాఁడు. హా
భువనమోహినీ! నీకరగ్రహణభాగ్యము నాకుఁ గలదా? మరుఁ
డురువడించి విరిశరముల నాయురమునఁ గురిఁ జేయుచున్నవాఁ"
డనుకొనుచు నొక్కలతాభవనమున జంత్రకాంత వేదికయందు
గూర్చొని మనశ్చాపల్యమానుండై యీయమరావతీసన్నిభ
రామణీయకంబగు సౌధం బెవ్వరిదియో యిందుండువా రెవరో
యీయుద్యానవనం బేదేవేంద్ర విహారయోగ్యమో యీసౌ
ధంబునం దెవ్వరుగలరో పరికింపక యీయారామసౌరభ్యము
లకానందమొంది చూచుటకై చనుదెంచితి నసివిరహజ్వాలము
లగు యోచన లేమేమియో సేయుచుండ నెచ్చటనుండియో,

క. వలనై కుంకుమగంధో, జ్జ్వలమై హారిద్రచూర్ణసౌరభ్యంబై
పలువిధగంధావిలమై, మలయానిలుఁ డపుడు వీచె మనమటు దూలన్.

ఆసుగంధమున కానందమొంది పచ్చకర్పూరకస్తూరీపుష్పాదులతావు లీవనంబునం గుంభనవియే హారిద్రాచూర్ణకుంకుమగంధం బేతెంచుచున్న దిందులకు కారణం బెయ్యదియో యిం దెవ్వరయినా దివ్యాంగనలో కిన్నరమానవతులో యక్షకామినులో మానుజభామినులో యుండవలయు. లేకున్న నీసర్వగంధసంకీర్ణంబగు హారిద్రాచూర్ణకుంకుమగంధం బేతెంచుటకు కారణం బుండదని యోచించుచుండ మదవతు లిరువు రాయారామంబున మాటలాడుచున్నట్టు దోఁచె. "సారా! నేననుకొన్నట్టులే యిందెవ్వరో సుందరు లున్నవారు చూడనభిలాష వొడముచున్నది. ఇపుడు మనంబును జిక్కబట్ట నసాధ్యంబై యున్నది. పోయిచూచిన నేమి? చూచివచ్చెద"నని నట్టులేచి చంద్రకాంతశిలయందు ప్రతిఫలించుచున్న తనమూర్తిం బరికించి యుత్తరీయాదులు సవరించి యాభరణములఁ బొందుపఱచి వడివడిగా దక్షిణాభిముఖుండై యావనంబుననే పోయిపోయి, యొక్కసరోవరపూర్వకూలంబున గొజ్జంగిమావులనీడయం దింద్రనీలమణిచితానంబుపై నల్లిబిల్లిగొన్న లతామంటపాంతరంబునం దాసీనలైయున్న తరుణుల సర్వాంగం గాంచి "యాహా! యీకాంత లసితపక్షంబునం దంబరం విడిచి ధరణింజరియించు నీరజాక్షికలో. జగజ్జగీషేచ్ఛ చేబుఁ జికిలిచేసి విలాసార్థం బిందుంచియున్న పుష్పబాణుసాయకములో, కలకాలం బంబుదంబులదండ నుండ వేసటమై ధరణిని మెఱయుచున్న విద్యుల్లతలో యీతనూవిలాసంబుల నెన్నదర

మే” యని యుద్వేల్లూరం జని లతాగృహపార్శ్వంబునందు నిలచి వీరేమిసంభాషించెదరో వీరెవ్వరో వీరిమాటలవలన నెఱుంగవలయు నేసిందే మొరుగునందుండి వినుచుండెద నను కొని తరులతాచ్ఛాదితుండై యందు నిలచియుండె. నాతరుణ లీరీతి సంభాషించుచుండిరి.

౧:—అయితే నావలెనే నీవును పాపి భేండాభైరవునివాతఁబడి యున్నావే?

౨:— నీవా హింసాలయములోనికిం బోకనే తప్పింపఁబడితివి. నాగతి యట్లుగాదు. నాకొప్పుబట్టుకొని నంచి కత్తిపై కెత్తి నఱుకుచున్నప్పుడమ్మహానుభావుఁడు వచ్చినన్ను రక్షించె. నాకు దేహముపై బ్రజ్ఞయే లేకుండె. అట్టివేళలో రక్షించిన మహాత్మునకభ్యుదయము గల్గవలెనని భగవంతుని బ్రార్థించుచున్నదాన.

౧:—మావారినిసహా రక్షించెనని చెప్పితివిగదా యావసుంధరభూపాలుఁ డెందఱిప్రాణసంరక్షణ చేసియున్నాఁడు?

౨:—అప్రతాపము ఆదయారసము యాతేజస్సు చెప్పనలవియైనది కాదు. రెండవకళాభానుఁ డనుపించుచుండె.

౧:—నన్ను రక్షించినందుకు బేతాళునిబంధించిన యాదురాత్ముఁ డెంతసాహసపరుఁడో యెట్లుసంహరించెనో అబ్బా యేమిఆవసుంధరుని ప్రతాపము.

౨:—సుశీలా! ఆభేండాభైరవునిం బట్టి కట్టునపు డాతనిం గాంచిన యెంతటివారికైనను గుండె నీరగుచుండును. ప్రళయకాలము నాఁటిరుద్రుఁడేమైనా యుందు జనుదెంచెనా యను

కొంటిని. మాయజమానుఁడు, వీరసేనుఁడు దిగులుపడి రథమునుండి దూఁకి యాతనిచెంతనుండుటకు భయపడి పర్వెత్తిరి. నేనుమాత్రము ప్రాణములఁ జిక్కఁబట్టికొని చెంతనే నిలచియుంటిని.

సు:శీ:—భువనమోహిని దేవీ! నీవు చెప్పినట్లు నాతండ్రి యింకను ఆదేవాలయములోనే యుండునో లేక మాయూరికిఁ బోయియుండునో నీకు దెలియదా?

భువ:—తొలుత నేను దొంగలచే జిక్కినపుడుమాత్ర మందే యుండిరి. బేతాళునిబంధవిము క్తయైనపుడు మరల దేవాలయముచెంతకు నన్ను దెచ్చియుండిరిగాని అపుడు నేను వారిని జూడలేదు.

సుశీల:—మాతల్లి నెందెందు వెదకుచున్నారో మనగతి యెప్పుడు నీలాగు సుఖించవలసినదిగా వ్రాసియున్నది. ఇచ్చటనుండి మనవారిచెంత కెప్పుడుపోదుమో సంతోషమునెప్పు డనుభవింతుమో యిచ్చటికి మనలఁ దెచ్చినవారెవరో యిది యేలోకమో నాకేమియుఁ దోఁచకున్నది.

అని యొకరికొకరు తలపోసికొనుచుండ మఱుఁగుననున్న మనవసుంధరునకు మనసు నిల్వకపోయె. దానను కొన్న భువనమోహిని యిందెందుకు జనుదెంచెనో యీమె నాశ్రీపాదుని సుశీలయై యుయుండవలయు. ఎన్నఁడును లేని విరహతాపము నాకీజనమందు గలుగుటేమి? దేవాలయముచెంతకుఁ బోవుచున్న నన్ను మోసపుచ్చి లోమకేశుఁడు జరతలోఁ బడద్రోయడమేమి? నాకేమియు బాధగలుగకుండునట్లు పరమేశ్వరుఁడు రక్షించుటేమి? యీదివ్యోద్యానమునం దీభువనమోహినిం

గాంచుటయో? ఆహా! అఘటనాఘటనచాతుర్యశక్తిగల పరమేశ్వరుని నే నెంతని కొనియాడుదుగా? నిఁక మనము స్థిరపెట్టఁజాలఁ బోయి చూచెద ననుకొని వారున్న లతాగృహద్వారకోష్ఠంబునందు నిలువంబడియె. వారును నాతనిం జూచి తటాలున లేచి నిలువంబడిరి. యొకకాంత వెనుకకు లకొదిగి నిలచె. మఱియొకకాంత మహాదాశ్చర్యపరవశురాలై చేతులు జోడించుకొని యాతని చెంతకు రెండడుగు లిడి "మహాపురుషపుంగవా! ఆర్తరక్షణపరాయణా!

సీ. అలనాడు ఘోరచోరగ్రాహిణినై యున్న నన్ను బ్రోచిన నరనాథుఁడీవె
క్రూరరాక్షసభేండభైరవాక్రమమునందు ఖండింపనీయని ఘనుఁడవీవె
చండభేండాసురోద్దండంబు ఖండించి బేతాళు రక్షించు వీరుఁడీవె
మనుజహింసాపరాయణులైన చార్వాకవ్రతుల ద్రుంచిన విభుఁడవీవె
గీ. ఆర్తులను దీర్చు సద్గుణమూర్తివీవె, బహుమహాబలసామ్రాజ్యభర్తవీవె
దైవతాంశప్రభూతసద్భావుఁడీవె, శ్రీవసుంధరాదివ్యమూర్తీ నమస్తే."

యని నమస్కరించి నిలువంబడియె. [illegible] నిం గాంచి వసుంధరున కేమియుఁ దో[illegible] నకు మేర లేక యానందమును బట్టఁజాలక [illegible] "తరుణీ! పరిమితిలేని మోహోన్మాదంబున [illegible] సాయనంబై తోఁచి నిం దగపడుచున్నదానవు. [illegible] మునుమున్ను టవి యందు దేవాలయంబున [illegible] నోహరోద్యానవనంబున కెటుచనుదెంచితి? [illegible] నానసౌధంబు చెంతనుండుటకుఁ గతంబెయ్యది? [illegible] తావతంసంబును గన్న సోదరీభా[illegible] బుఱ్ఱా[illegible] లరాంగుచున్నది. ఈ సతీమతల్లి నామాతురంబు లెయ్యది? మీ కిరువురకు సంతోషం

బు గలుగుటెట్లు? నిక్కముగా నీవు భువనమోహినివో లేక నామనఃపద్మసంచరితమోహినీదేవతవో. నేను నిక్కముగా వసుంధరుఁడనో కానో యిది భూలోకమో పాతాళలోకమో తెలియకున్నవాఁడ నీకథ వివరింపుము.”

భు:—పురుషోత్తమా! బేతాళబంధమోక్షణానంతరము నన్నుఁ గొని దేవాలయంబునం దుంచుమనట్లు తమచే నియమింపఁబడిన బేతాళుఁడు నన్నా దేవాలయము చెంతకుఁ గొని చని యందునిల్పి యావల తానెందో చనియె. అందెవ్వరును లేకుండిరి. భూసురులగపడలేదు. కొంతదడ వున్నంత నాకు నిద్రవచ్చె. మేల్కాంచుసరి కిందున్నదాన. యిది యేలోకమో నన్నిచటికిం దెచ్చినవారెవ్వరో యెటువచ్చితినో నేనీమేడయందు మేల్కాంచిచూడ యీభూసురాంగన దుఃఖించుచు నొకశయ్యాతలంబుపైఁ గూర్చొనియుండె. నీమెను విచారించితి మనసుబ్రహ్మణ్యశర్మగారికూఁతురు సుశీల యీమెయేనఁట. మనశ్రీపాదబ్రహ్మచారి యీమెకొఱకు యుద్యమలంబడి మీచే రక్షింపఁబడి యున్నవాఁడు. నేనును యీసాధ్వియుఁ బాపి భేండాభైరవునిబారింబడి మీవంటిమహానుభావులచే రక్షింపనైతిమి. ఇదియే నాసమాచారము.

అనిన, వసుంధరుఁడు యోచించి “యారా లోమకేశా! నీయుద్దేశ్యము పూర్తిగా నన్ను సంహరింపవలెనని నేవచ్చుమార్గమునఁ గనిపెట్టియుండి యుక్తిపన్ని యట్లొనర్చియున్నవాఁడవు కానిమ్ము. దైవయోగము దప్పింప నెవరితర” ము

నుకొనియున్న రూతనింగాంచి "దేవా! యెన్ని దినము లిట్లు మాతలిదండ్రులం జూడకుండవలయు ? యీయరణ్యమునందే నాజన్మకాలంబంతయు గడుపవలసియున్న దే? యికనన్ను మా తలిదండ్రులకడంజేర్చి కీర్తిఁబొందుదురని ప్రార్థించుచున్న దాన" ననిన వసుంధరుఁడు సుశీలంగాంచి"సోదరీ!నీవిచటి కెట్లువచ్చితి" వనిన, "న న్నానాఁడు భైరవాశ్రమమునుండి తప్పించి కొనివచ్చిన యమ్మహాత్ముఁడు కాశీలో నన్నపూర్ణాదేవాలయంబు నందుంఁడి తా నెచటికో చనియె. కొన్ని నెలలు జరిగినయనంతరము మాతల్లి వెంటఁ బ్రయాగ కేతెంచియుంటిని. నాలుదినముల పుడు మాతల్లి చెంగట పరుండి నిద్రించి మేల్కాంచుసరికిసౌధమునందుంటి నిందెవ్వరును లేరు. నేఁజనుదెంచిన కొంతడవునకు నీభువనమోహినీదేవి నాకగపడియె. నిదియే నారాకకుఁ గారణము. మహాత్మా! నన్ను మఱల నాతలిదండ్రులచెంతఁ జేర్పుము. శ్రీపాదులవా రెన్నియిడుమలకో పాల్పడి నానిమిత్తమగచాట్లయందు మునిఁగియుండి యూర్థరక్షోపరాయణులైన మీవలన రక్షింపఁబడియున్నవారని యీమెవలన నంతయు వింటిని. నాకదియే కావలయుఁ బరమపుణ్యాత్ముండవైన నీ వాయురారోగ్యపుత్రపౌత్త్రైశ్వర్యాదులచే వర్ధిల్లునట్లు గోరుచు భగవంతుని బ్రార్థించుచుండెద" ననుడు వసుంధరుఁడు భువనమోహినిని మోహదృష్టులచేఁ జూచుచుండుటయు నామెతల వాంచి చేతులు జోడించుకొని నిలువఁబడియుండుటయుఁ గాంచి, సుశీల యేదియో యొకనెపముగా నాలతామంటపంబు దాఁటి యమృతసరోవరంబుచెంతకుం జనియె నామెయుంటిపాటున వసుంధరునకు మనంబు తత్తరిల్లె. "రమణీ! పరమభక్తిచే

వైరాగ్యవీక్షణంబుల నిరీక్షించుచున్న దానవు. సంపూర్ణ యావనావసరమునం దిట్టివైరాగ్యము నీ కెందుండి యలవడియె.

భువ:—మహాత్మా! నూతనవైరాగ్య మలవడియుండలేదు. సహజస్వభావమే యట్లుగలదు.

వసుం:—అటుగాదు. తరుణీ! మన్మథవికారసూచకంబులగు కడగంటిచూపుల నెచట మఱచితివి? ప్రణయకలహాంకురంబులగు భ్రూభంగముల నెందు డాచితివి? యానందరసనిమగ్నంబులగు నఱగంటిచూపుల నెక్కడ వైచితివి? భర్త్రాగమనోత్సవసంభూతములగు ప్రసన్నదృష్టుల నేమియొనర్చితి వవియన్నియు వదలి తురీయునివలె వైరాగ్యవీక్షణంబు లగపఱచెదవు. నీయపాంగదృష్టిచే నిరీక్షింపుము. అతనునితూపుల చేతను దాపం బధికమించి విభ్రమమొందుచున్న వాఁడ మాటలాడక యూరక భూమిం జూచుచుండుట ధర్మమగునే?

భువ:—పురుషశ్రేష్ఠా! నీవాక్యంబులుగన్న కాముకీ కాముకుల మార్గముఁ దెల్పుచున్నది. నే నబల నమాయిక ననన్యగతికురాల. నిట్టినే నొంటరినైనందున సర్వధర్మవిచారణదక్షులైనమీరు కామవికారములగు వాక్యములచే నాహృదయమును నొప్పించుట న్యాయము కాదని విన్నవించుచున్నాను.

వసుం:—మనకిరువురకిదినఱకు వివాహము లేదు. ఉత్తమక్షత్రియవంశోద్భవులము. తరుణవయస్కుల మిట్టిమన మొకరి నొకరు ప్రేమించుట సహజధర్మమైయుండియు నన్ను నాదరణ చేయుచున్న దాన వేల?

భు:—నే నవివాహితనగుట సత్యమేగాని నామనమునం దఖిల సతీజనకామాంధకార భానుండగు కళాభానుండను రాజకుమారుని వరించియున్నదాన నందుచే బరసతినై యున్నదాన నఖిలధర్మశాస్త్రకళాకలాపుండవై యిట్లు ప్రాకృతునివలెఁ బరేంగితంబెఱుంగక నింద్రియానుసరుండవగుట న్యాయముగాదని నమస్కరించి వేడుకొనుదాన.

వసుం:—మానవతీ! యుక్తాయుక్తవివేచనలేని బాల్యంబునందు జాపల్యవశమున ననేకయూహలలవడినమాత్రమున నే యవివాహితయుఁ గట్టుబాటుగా నుండవగునా? కళాభానుండను రాజపుత్రుఁడు ప్రపంచమునం దున్నవాఁడో లేఁడో నీ వెఱుంగుదువా? చూడనివాని నీ వెట్లు వరియించితివి? చూచియు నీవొప్పకయున్న లోకము కేసుని వరియించెదనంటివో వరియింపుము. నామనంబును నామోహపాశంబులను వెనుకకు లాగి యుపచారంబవి ప్రాయశ్చిత్తార్హుఁడనయ్యెద.

భు:—దేవా! ఆకళాభానుభూవరుఁడు భూమియందే జనియింపకున్నఁ బ్రపంచమంతయు డవిణగొట్టినలాగున నాతని ప్రతాపప్రభావములు వర్ణింపఁబడుచుండు టేల? లోకులు పనిలేక బొగడుచుండిరా? యావిశ్వావసుండను భూసురునకేనేమి యపరాధ మొనర్చియున్నదాన? పుడమియందు లేనివాని కేదియో యొక కళాభానుసంజ్ఞ నొసంగి నాచేత నాతని తేజఃప్రతాపదయాధర్మంబు లుగ్గడించి నామనం బాతనిపైఁ ద్రిప్పఁజేసి నాచే సందేశలేఖ గైకొని పోయియున్నవాఁడా? ఉండనీ మీమాటయే నమ్మి యమ్మహానుభా

వ్వఁడే లేదనుకొందును. శోభానుఁడు చంద్రుఁడనుకొని నామనంబును ఆరోగ్యమును మాన్చికొని భగవంతుండైన యీయుష్మత్కళను ధ్యానించుచు దేహావసానపర్యంతము బ్రహ్మచర్యం బాచరించుచుండెద. వేయేల? నిక్కమాకశోభానుభూషణుఁడే నాప్రాణనాథుఁడు. అమ్మహానీయునకే నేను భార్యనగుదు. ఈ కామపిశాచోక్తులచే నన్నేల వేధించెదవు? ఆ గాత్రి చోరులబారిఁబడిన నన్ను దప్పించి భేండాభైరవుని ఖడ్గధారనుండి గుఱిగాకుండునట్లు రక్షించితివి. మహోపకారము నొనర్చిన నిన్ను మఱచి కృతఘ్నురాలనై యుండను శ్రీరామకృష్ణాదులవలె నిన్నొకయవతారపురుషునిగా దైవముగా భావించి యర్చించుకొందును. నీకాయురారోగ్యైశ్వర్యపుత్రపౌత్రాభివృద్ధి గలుగునట్లుగా భగవంతుని బ్రార్థించుచుందును. మహాత్మా! అపుడట్లు ప్రాణరక్షణం బొనర్చిన దిపు డిట్లు బాధపెట్టుటకా? నీకోరిక వృథాయొనర్చితినని కోపమున్న అదియే నీఖడ్గము. ఇదియే నామస్తకము. నియిచ్ఛవచ్చిన ట్లొనర్పుము. వలదనుదానను గాను.

వసు:—రమణీ! సకలవిద్యాపారంగతురాలవయ్యును శుద్ధముగ్ధాలాపములాడెదవు. పట్టినపట్టు వదలననుమాట గట్టిగాఁ బట్టుకొని షోడశకళాపరిపూర్ణమైన చంద్రబింబమువోలె నతిసంపూర్ణవిరాజితంబైయున్న నీయౌవనము వృథాయొనర్ప నూహించుచున్నదానవు. మకరకేతుని దిరస్కరించి యున్నదానవు ఆశోభానుఁ డెందెందు వెదకినను గానరాక నామావశిష్టుఁడై యున్నవాఁడని. నీసందేశలేఖఁ గొని

వచ్చిన భూసురుఁడు చెప్పినని శ్రీపాదుఁడు నాతోఁ జెప్పి యున్నవాఁడు. వృథాగా మూర్ఖపుపట్టేల? అందుచే జరుగనిసంకల్పమేల? అందుచే ఆజన్మబ్రహ్మచర్యమేల? కళాభానుఁడె భూమియందుండుట నిక్కమునుకొందము. చోరుల బారినుండి రక్షింపుమనియు, భైరవునిచే బలి గాకుండ రక్షింపుమనియు యార్తవై నోరెత్తి బిలచితివే వచ్చి రక్షించెనో యాకళాభానుఁడు. నేనుగదా వచ్చి రక్షించినది. అదియైనను దలంపరాదా? తరుణీ! వేయి మాటలేల?

ఉ. ఆనడురేయి నీకరము నంటితి నప్పుడె సింహ మార్వగాఁ
బూని కవుంగలించితివి పొక్కుచునుండెడినిన్ను ద్రుంపఁగాఁ
బూనిన భైరవుం దరిమి పొందిక నక్కునఁ జేర్చికొంటి నీ
పూనికలన్నియుక్ వదలి పొమ్మన న్యాయమె నీకు మానినీ.

చాలుచాలు నీమూర్ఖము చాలింపుము. లెమ్ము.

సీ. అదె చూతమా చూతబదరీఫలగ్రాసకీరదాంపత్యవిహార మతివ
యిదె గాంత మాకాంతమదిరారసోన్మత్తశబరీధురాలాపసౌహృదంబు
అటుబోవుదమె సుమాత్యంతసౌరభ్యానుషంగమనోజ్ఞాధిరంగమునకు
యిటనుందుదమె లతాగృహామధ్యశిశికాంత పాషాణవేదికాపటలియందు
గీ. కేళికాస్థానమునకో మృగీమదార్ద్రి, సిక్తసైకతశీమకో శింశుపాది
శాఖముల నీడకో బోవజాలి తబల, కేళికాసక్తమనముచే బాళి చెపుమ"

అనుచున్నవసుంధరునకు భువనమోహిని యేదియో ప్రత్యుత్తరం బొసంగ నుంకించుచున్న నాసమయముననే నైరృతిమూలనుండి "హా ప్రాణేశ్వరా! నన్ని వ్యాఘ్రము దఱుముకొని వచ్చుచున్నది. సమాధియందుండకున్న వచ్చి రక్షిం

పుము రక్షింపు"మను స్త్రీయార్తారావంబు వినవయ్యె. వసుంధరుం డాదిశఁగాంచి యేదో స్త్రీయార్తారావంబు వినఁబడుచున్నదని వరనున్న ఖడ్గమును దూసి నాదిశంబట్టి చనుచుండ యిది యేమో చూడవలయు ననుయాశచే భువనమోహినియును గాసారతీరంబునందున్న సుశీలయు నాతని వెన్నంటిరి. వసుంధరుం డొక్కదాఁటున కాస్థలముచెంతకు లంఘించి తరుముకొని వచ్చుచున్న వ్యాఘ్రము నొక్కవ్రేటున ఖండించి యామెవైపుఁ జూడ మూర్తీభవించిన పాతివ్రత్యదేవతంబోలె నొక్కవృద్ధతపస్విని యదరుచు పదములు తడఁబడ నిలచియుండె. ఆమె నారచీరలు గట్టికొని ఫాలమున కుంకుమరేఖయు భ్రూమధ్యంబునం దక్షతలు నొప్పార నలుబదియైదుసం॥లు వయస్సుగలిగి తలవెండ్రుకలు జడలుకట్టియుండ ప్రసన్నవదనముతో సమిధలును దర్భయును బూవులును గైకొని యుత్తరాభిముఖయై యున్న యామెనుగాంచి "తల్లీ! యీభయదారణ్యమున నొంటిగానుండుట కేమికారణము? యీపుష్పఫలంబులెందుకు? "సమాధియందుండకున్న వచ్చి యీక్రూరవ్యాఘ్రమునుండి తప్పింపుము ప్రాణేశ్వరా" యని యఱచితివే తల్లీ! నీవెంత సాధ్వీతిలకంబవో నీప్రాణముకన్నను భర్తతపంబే ముఖ్యమని భావించితివో? యిట్టిసాధ్వీతిలకంబు లీపృథివియందుండుటం బట్టియే సృష్టిస్థితిలయంబుల కాస్పదంబైన కాలధర్మములు జరుగుచున్నవి. మీవృత్తాంతం బెఱింగింపవలయు" నన్న "నాయనా! నీవు పుణ్యపురుషుండవు. ఆయాశ్రమమున నాభర్తయైన ఋషీంద్రుండున్నవాఁడు. మాకథనంతయు నతఁడు సమగ్రముముగా వివరింపఁగలఁడు తండ్రీ! నీవు బాలుండవయ్యును గుణవృద్ధుం

డవు. నీ వరుదెంచుటం బట్టి నేను బ్రదికితిని. నా ప్రాణసంరక్షణం బొనరించితివి. ఆకాంత లెవరో వారును నీవును మాయాశ్రమం బీసమీపమునందే గల దచటికి రావలయు” నని యామె ముందును వీరందఱు వెనుకలను యాశ్రమంబుఁ బ్రవేశించి చూడఁగాఁ దా నంతకు మునుపు మార్గవశంబునందున్న యాశ్రమమేననియు నపుడు సమాధియందున్న దీబుషీంద్రుఁడేననియు వసుంధరుండు యోచించుచు సమాధిఁజాలించి దర్భాస్తరణంబుపైఁ గూర్చొని శంకరుం బోలియున్న యాతనికి నమస్కరించె. సుశీలా భువనమోహినులిరువురు నావృద్ధదంపతులకు నమస్కరించి యొకచో నిలువంబడిరి. వసుంధరుం డమ్ముసీంద్రునిచే దీవనలంది యాతని నియమానుసారముగా నొక్కచోఁ గూర్చుండె. నాతరుణు లిరువు రొక్కచో విధేయతం జూపుచు నుపవిష్టలైరి. వృద్ధాంగన ఋషీంద్రుం గాంచి “ప్రాణేశ్వరా! తమయానతి దేవపూజాద్రవ్యంబులం గొనివచ్చుచుండ నన్నొకక్రూరవ్యాఘ్రము దఱిమిన నపు డార్తనై మిమ్ముఁ బిలిచితి నీకుమారుండు చనుదెంచి వ్యాఘ్రమును సంహరించి నన్ను రక్షించి మనవృత్తాంతం బడిగె. మీచెంతకుం బిలుచుకొని వచ్చితి నితనియభ్యుదయంబు గోరి మీ రాశీర్వదింపుఁ” డని చెప్పుచు నాసాధ్వి భర్తచెంగట నొకచోఁ గూర్చుండె. ఋషీంద్రుఁడు వసుంధరుంజూచి “నాయనా! నీ తేజంబుగన్న బాలభానుం బురుడించుచున్నది. సర్వసర్వంసహాభారధౌరంధర ధైర్యలక్షణములు నీయందు గానఁబడుచున్నది. ఇంతచిఱుతప్రాయముననే సుగుణములకుఁ బట్టభద్రుఁడవై యున్నవాఁడవు మావృత్తాంతము వినుము. ఈభరతఖండముననే గోదా

వరీతీరమున మహేంద్రవరంబను నగరము గలదు. అందు నరేం
ద్రచంద్రుఁడను రాజుగలఁ డాతనిచెంత వీరసేనుం డనువాఁడు
సైన్యాధిపతియును గాంభీభద్రుఁడనువాఁడు మంత్రియును గలరు.
ఆతనియొద్ద సుబ్రహ్మణ్యశర్మయను బౌరోహితుఁడు గలఁడు.
యామహారాజుభార్య శ్యామలాదేవి యనుపేరుచేఁ బరమసా
ధ్వియై యుండ నతండు ధర్మముదప్పక ప్రజలఁ దనబిడ్డలవలెఁ
జూచుచుండె. నతనికి సంతానము లేదు. అందుచే రాజ్యాది
భోగములపై విసుగు జనియించి దేవతాప్రసాదము వడసి సం
తానభాగ్యం బొందవలయునని తానును దనభార్యయును దప
మునకై వెడలుచు రాజ్యమును మంత్రియాధీనమొనర్చి నైమి
శారణ్యమునకు వెడలి రచ్చట మహర్షులయనుగ్రహంబుపొంది
వారి యనుమతిచే సత్యనారాయణవ్రత మతినియమముచే
నొకసంత్సరం బొనర్చినంత నాతనిభార్య గర్భవతియయ్యె.
నవమాసములు నిండె. వసంతఋతువునఁ జతుర్గ్రహోచ్చ వృష
భలగ్నమునం దొక్కకుమారుం డుద్భవించె. యావల జాతకర్మ
నామకరణాది శాంతులొనర్చి తలిదండ్రులు వసుంధరుండని పే
రిడిరి. యాశిశువుయొక్క కళాప్రకాశము లరణ్యంబంతయుఁ
దేజరిల్లుచుండ మునులు సంతసిల్లి కళాభానుండని మఱియొక
పేరు పెట్టిరి. అప్పటినుండియు ఋషులిడిన పేరే వ్యవహరింపఁబడు
చుండె. పాలనలాలనాదులయందు భ్రాంతిగలిగి తలిదండ్రులర
ణ్యముననే ఋషులచెంత నిలిచియుండిరి. విద్యాభ్యాసము నుప
నయన మాఋషులే మహాప్రీతితోఁ నొనర్చిరి. కళాభానుం డను
పేరుతోడనే విద్యయందు మిక్కిలి ప్రసిద్ధి వహించె. ఉపనయ
నానంతర మధ్యయనము నేర్పుచుండిరి. బాలు నచ్చటనే నిలిపి

రాజేంద్రుఁడు మహేంద్రవరమునకుం బోయె" నను చుండఁగా నాచెంతఁ గూర్చొని వినుచున్న భువనమోహినీదేవికి మనంబున నొకవిధ మగుభయమును మోహంబును గగుర్పాటును సంతోషమును బొడమ వసుంధరుని మోము మఱి చూచుచు సిగ్గునఁ దలవాంచుచుఁ దహతహపడుచుండె. నాకును వసుంధరునిపై మోహం బంకురించె. నంత నాఋషీంద్రుం డిట్లని చెప్పఁదొడఁగె. "ఆరాజు మరల తనరాజ్యమున కేగునఱకు బహుకాలమయినందున రాజ్యప్రకృతి మారియుండె. మంత్రి కారాగృహమునుండి తప్పించుకొని పోయియున్నాఁడని ప్రజ లనుకొనుచుండిరి. విజయనగరాధీశ్వరుల ధ్వజము నెలకొల్పఁబడియుండె. నాతఁ డాపురంబునం దిరువదిదినంబు లుండినను రాజభయముచేతనో లేక జ్ఞాపకము లేకనో తన్ను మాటలాడించువారు లేక తహతహపడి తనప్రీతిపాత్రుఁ డైన సుబ్రహ్మణ్యశర్మ మంత్రిదౌర్జన్యముచే పలాయనం బై యున్న వాఁడని విని కారణము లచ్చటచ్చట విచారించె. సైన్యాధిపతియైన వీరసేనుఁడు భేండా భైరవుఁడను రాక్షసునిచేఁ జెఱఁజిక్కి భైరవునకు బలియయ్యెనని యనుకొనుచుండిరి. పూర్వరాజగౌరవమున కొంతమంది భూసురులా రాజును దమమందిరంబులందు నిల్పుకొని గౌరవముతోఁ గాపాడుచు "రాజేంద్రా! మీరిటనుండి సంతానార్థమై తపంబున కరుగుచు రాజ్యమంతయు మంత్రికరగతం బొనర్చి వెళ్లిపోయితిరి. ఆమంత్రి తాము వెడలిన కొన్నిదినములకే మహాక్రూరత్వమును వహించి స్వలాభపరుఁడై ప్రజలకు దండధరుఁడై బహుహింసల నొనర్చుచుఁ దమప్రీతిపాత్రుఁడైన సుబ్రహ్మణ్యశర్మయొక్క సర్వస్వము నపహరించి కట్టుబట్టలతో

భార్యతో నిల్లువిడిచి దేశాంతరములకుఁ బలాయనం బొలాగు చేసె. నతం డిపుడు ప్రయాగయందున్న వాఁడని వినుచున్నా మని చెప్పిరని యతఁడనుచున్నంతలో నచ్చట వినుచున్న సుశీలాదేవి కేమియో యూహలు జనించి లేచి నిలిచి మాటలాడఁ బోయి మఱల సిగ్గుచేఁ దలవంచి యూరక కూర్చొనియె. అంత నాఋషీంద్రుఁడో బాలకా! ఇట్లు భూసురు లమ్మహారాజునకుం జెప్పి మఱియు నిట్లని చెప్పఁదొడఁగిరి. “రాజా! ఈరీతిని బహు క్రూరదండనలచేఁ బ్రజలను బాధించుచున్న మంత్రిపై విసిగి ప్రజలందఱు నాతనిఁ బట్టి కట్టవలయునని యత్నించుచుండఁగా భేండాభైరవుఁడను రాక్షసునిదాడి విపరీతమై దేశదేశములవారు తమబిడ్డలను సోదరులను జెల్లెండ్రను దండ్రులను గానక పోఁగొట్టుకొని కొంతమంది రాజు లేకమై యాతనిపై యుద్ధమున కరుగుచు నీమంత్రిగారినిసహా సహాయము రమ్మనుటచే సర్వసైన్యసమేతుఁడై వీరసేనసహాయముతో వెడలిపోయె. నాసమయము గనిపెట్టి ప్రజలు తమనిమిత్తమై యెందెందో వెదకి గానక విజయనగరాధీశ్వరులచెంత కరిగి వారిం బ్రార్థించి దోడ్కొనివచ్చి రాజ్యంబొసంగి యున్నవారు. అటయుద్ధమున కరిగినవారందఱు నాభైరవుని ప్రతాపాగ్నికి శలభప్రాయులై చచ్చియుఁ బర్వెత్తియుఁ జిక్కియు నానావిధములై యొకరిగతి యొకరికిఁ దెలియక యథాయథలై యున్నవారు. మన మంత్రి తప్పించుకొని కొన్నిదినముల కీయూరు సేరఁగా రాజున కెఱింగించి ప్రజాసమ్మతిచే నాతనిబట్టి కారాగారంబునందుంచి తనమందిరంబునందున్న ద్రవ్యమంతయు రాజభండారమునం జేర్చి రాతం డిపు డొక నెలదినములపు డేదియో యుపాయ

ముచేఁ జెఱసాలనుండి తప్పించుకొని పోయియున్నవాఁడు. యు
ద్ధమునకుఁ బోయినపుడు వీరసేనుఁ డందే పట్టుబడి బలియై యు
న్నవాఁడని కింవదంతి. యీరాజులుసహా తొలుదొల్త యిష్ట
ములేక యీదేశములోఁ బ్రవేశించి యిపుడిపుడు దురాశకుఁ
లోనై యున్నవారని చెప్పి రపు డారాజేంద్రున కేమియుం
దోఁచక యెవ్వరెవ్వరియోగ మెంతెంతకాలము జరుగ వలె
నో యటుజరుగకతీర దనుకొని మఱల భార్యాయుతుఁడై నై
మిశారణ్యమునకు జనుదెంచె. నచట ఋషులుగాని తనకొ
మారుఁడు కళాభానుఁడుగాని లేకుండుటచే వెదకి వెదకి వేసరి
ల్లి సర్వవిధములైన కష్టములకు లోనై దుఃఖించి యిడుములు
పడుచు నిఁక ప్రపంచవిషయములయందు మమత వీడి తపం
బొనరించి భగవత్సాయుజ్యముఁ జెందవలయునని యీగహనం
బున నం దాశ్రమము గల్పించుకొని తపం బొనర్చుచున్నవాఁడు.
ఆనరేంద్రచంద్రుఁడే నేను. ఆతనిభార్యయే నీచే రక్షింపఁబ
డిన యీవృద్ధాంగన" యనువఱకు వసుంధరుఁ డట్టె నిర్విణ్ణుఁ
డై కన్నుల నీరిడి "మహానుభావా! మీకొమారునికొఱ కెం
తకష్టము లనుభవించియున్నవారు? తుదకు రాజ్యమే గోల్పో
యి ఘోరారణ్యముల మునివృత్తి నుండవలసివచ్చెగదా? పు
త్రులు గలుగవలెనని దుఃఖించుటలెందులకు? పుత్రులుగలవారి
కెపుడును గష్టములే ప్రాప్తించుచుండును. తల్లిదండ్రుల
గష్టముల నరయక వారిసౌఖ్యంబును గోరక వారి స్థితిగతులు
విచారింపకున్నఁ బుత్రుఁడు వంశలతాలవిత్రుఁడేగాని పుత్రుఁ
డగునే? మహాత్మా! మీపుత్రుని నే వెదకించెద. మీరాజ్య
మును సాధించి మఱల నాంధ్రరాజ్యసింహాసనంబుపై

మిమ్మధిష్ఠింపఁజేసెద. మీపుత్రుఁడు తెలియునటుకు నేను మీపుత్రుఁడనై యుండెద. నంతవఱకు మీ రీయాశ్రమమందే నిర్భయులై యుండుఁడు. మీకు వలయు సమిత్కుశాహారాదులు నేఁదెచ్చియిచ్చెద నిఁక మీరు దుఃఖింపకుఁడు. మీపుత్రుఁడు మీ చెంతనే యున్నవాఁ డనుకొనుఁడు నే నీప్రాంత్యమునఁగల సౌధంబునందుండి మీకష్టసుఖములు ప్రతిదినము విచారించుచుండెద” నని చెప్పి వారికి సాష్టాంగనమస్కారము లొనర్చి యాశ్రమంబు వెడలి తనమనంబున పశ్చాత్తాపపడుచుఁ బోవుచుండె నాకాంత లిర్వురు వృద్ధదంపతులకు నమస్కరించి వారియానతి నాతని వెంటం జనిరి.

ఆజ్ఞాప్రకరణము. ౧౨.

హిమాచలద్రోణులయందుఁగల కపాలపురమునం దొకానొకదినంబున బేతాళమహారాజు కొలువుండె. భూతములు ఛత్రములు బట్టియుండిరి. శాకినులు చామరములు వీఁచుచుండి కూశ్మాండములు జయజయధ్వనులు బల్కుచుండిరి. వైనాయకాదులు కైవారంబు లొనర్చుచుండిరి. గుహ్యకులును బ్రహ్మరాక్షసులును మంత్రస్థానంబునందుండి మంతనము లాడుచుండిరి. పిశాచములు సభామంటపముచుట్టును ఖడ్గపాణులై కాఁపుండిరి. మారీచులు సేవకావృత్తిచే నాతనియాజ్ఞలు నెఱవేర్చుచుండిరి. అపు డందఱింగాంచి“భూతగణములారా! చతుర్దశభువనంబులందు నాయట్టిప్రతాపవంతుఁడును నావంటిసర్వవిద్యాగరిష్ఠుండును మాయాప్రవీణుండును ధనుర్విద్యాధికుండును గలఁడే? మిమ్ముల నందఱిని రక్షించుటకుగదా పరమే

శ్వరుఁడు నన్ను సృష్టియొనర్చి నాకీయధికారమును నట్టిప్ర
తాపమును నొసంగియున్నాఁడు. ఇట్టి జగజ్జేగీయమానుండనైన
నాగర్వం బణంచి తనప్రతాపముచే కట్టివైచి యైదుమాసము
లధికపరితాప మొందునట్టి గోడు గుడుపించిన భేండాభైర
వాసురుఁ డింకెంతటి ప్రభావవంతుఁడో నిర్ణయించుటకు సాధ్య
ముగాకున్నది. అట్టిప్రతాపవంతుని భైరవానుచరుల వేయి
మందిని జార్వకుల వేయిమందిని గాపాలికుల వేయిమందిని
నఱువదిరథంబులవారిని మూఁడువంద లాశ్వికుల నైదుఘడియ
లలోఁ దానొక్కఁడే సంహరించి భైరవునకు బలియొసఁగుచున్న
పురుషులను స్త్రీలను బ్రదికించి భైరవశిల నూరుశకలంబులొ
నర్చి యాయాశ్రమంబుఁ గాల్చి భస్మంబొనర్చి నన్ను బంధవి
ముక్తునిగా నొనర్చి నాకొఱకై ప్రాణాపాయకరమైన యవస్థలం
జెంది మహోపకారం బొనరించిన యాకళాభానువసుంధరున
కేనేమి ప్రత్యుపకారం బొనర్చినను బ్రచండాతపమధ్యనిక్షిప్త
కర్పూరదీపకళికం బోలియుండునేగాని వేఱుగాదు. అందుచే
నమ్మహాత్ముఁ డీభూలోకంబునం దెంతకాలముండునో యంతవ
ఱకు నే నాతని భృత్యుఁడనై యుండెద. నాభృత్యులైన మీఱం
దఱమ్మహాత్మునిదాసులై యాతఁ డేదిపంచిన నయ్యది యొనర్చు
చుండుఁడు. మనపురమున కొక్కయోజన దూరమం దిదే
కోనయం దొకమున్యాశ్రమంబు గల దందొకమహర్షియుఁ
దపస్వినియు నున్నవారు. వారలకుఁ బ్రతిదినమును గందమూ
లములు సమిధలు దర్భలు పుష్పములు గైకొని పోయి శబరా
ర్భకులవలె నొసంగుచుండుఁడు. వారి కేవిధమయిన క్రూరమృ
గోపద్రవములు లేకుండున ట్టిరువదిమంది యహర్నిశలయం

దును ఖడ్గపాణులై కాపాడుచుండుఁడు. రెండులక్షలభూతములు యీభరతఖండంబునం గలయేబదినాలుగుదేశములలో పాంచాల ఆంధ్రదేశములుతప్ప మిగత యేఁబదిరెండు దేశాధీశ్వరులచెంతకు మానవాకారముచే ననేకాయుధధరులై పోయి పట్టణములు ముట్టడించి తొలుత నీయాజ్ఞాపత్రికం జదివి వినుపింపుఁడు. ఇదే యాజ్ఞాపత్రికం జదివెద వినుఁడు:—"భూపతులారా! కళాభానుసార్వభౌముఁడు మీకందఱకును దెలియఁ జేయుమన్న యాజ్ఞయేమనఁగా ఇదే మాసైన్యమును మీదేశములపై దిగ్జయార్థమై పంపియున్నవాఁడ. మీకు యిష్టమున్న యుద్ధమొనర్పుఁడు. లేక దాసోహ మనియు, జితోఽస్మి యనియుఁ జెప్పి కానుకలు సమర్పింపుఁడు. యిప్పటినుండియు,

శా. దానజ్ఞాన జపక్షమా శమ దమ ధ్యానాది శుద్ధాత్ముఁడుఁ
దీనాధారుఁడు ఘోరభైరవ హాగోద్దీప్తుండు భూతేశస్వ
స్థానస్థాప్యుఁ డజేయుఁ డద్భుతమహాత్వప్రాజ్ఞుఁడౌ శ్రీకళా
భానుం డీభరతాఖ్యఖండవిభుఁడౌ భద్రంబు సత్యం బిఁకన్.

శ్రీపాదశర్మ,
ప్రధానామాత్య శస్త్రిధారి.

వారొప్పుకొని కానుక లర్పించిన సరి లేకున్న యుద్ధమొనరించి జయించి యారాజులను బంధించి తీసికొనిరండు. ఇరువదియైదువేల భూతములు మానవాకారములతో సమస్తాయుధసమేతులై యాంధ్రదేశమున గోదావరీనదీతీరమునం దున్న మహేంద్రవరము చెంతకుఁ జని యాపట్టణమును ముట్టడించి యారాజేంద్రునిసభలో నీయాజ్ఞాపత్రికంజదువుఁడు—

"విజయనగరేశా! అరాజక సమయంబునం దాంధ్రదేశము ప్రజాసమ్మతిచే మీకైవసంబుగొని నాఁడాదిగాఁ బరిపాలించు చుండి ప్రజోపకార మొనర్చితి రందులకు సంతసించితి. నిప్పుడాన రేంద్రచంద్రభూపాలుఁ డరుదెంచి మఱలఁ దనరాజ్యమొసంగవలసినదని సందేశ మంపియుండినను దిరస్కారభావము సూచింపుచు దురాశాపిశాచగ్రస్తులై మదోద్రేకముననున్నవారసియు నారాజేంద్రుఁడు తనపుత్రు నరయుచు మఱల హిమాలయారణ్యముల కరిగియున్నవాఁడనియుఁ దెలియుచున్నది. మీరీక్షణమందే సమస్తరాజ్యపాలనాసాధనంబులు విడిచి కట్టుబట్టలతోఁ మీవిజయనగరంబునకుం జనుఁడు. అటుకాదేని వినుఁడు. జగద్భయంకర భేండాభైరవ చార్వాక భైరవాను చరకంఠనాళనిర్మూల నాభీలం బగుకరవాల మిదే మీకంఠనాళములపైఁ గ్రీడింప నుంకించుచున్నది. అట్లొనర్ప నాకు సమ్మతిలేమి నీసామవాక్యముల మీకు సందేశ మంపియున్నవాఁడఁ దిరస్కరించితిరేని యీమహేంద్రవరమునుండి యుద్వాసమగుటయేగాక మీవంశానుగతంబగు విజయనగరంబునుం గోల్పోవుదు రిదియే మదీయాజ్ఞ." కళాభానువసుంధర,

భారతవర్షసార్వభౌమ.

వారొప్పి విడిచి చనిరేని సరి యటులేకున్న నారాజును విజయనగరంబునందున్న యాతనిప్రతినిధిని జయించి పట్టి యాపట్టణములు రక్షించుట కిరువదివేలమంది నిలచి తక్కినయైదువేలమంది వారిని బంధించి గైకొని రండు. రెండుకోట్ల భూతములు యీమదాజ్ఞాపత్రికలం గొని చని ప్రతియూరునందును బ్రతిపట్టణమందును బ్రతిపల్లెయందును బహి

రంగమందుంచి భేరీధ్వానముతో నందఱికి దెలియునటుల యుచ్చైస్స్వరమునం జదివి వినిపించి రండు. ఇదే యాజ్ఞాపత్రికం జదివెద వినుఁడు—"సర్వవర్ణాశ్రమాచారధర్మనిపుణులగు ప్రజోత్తములారా! మీకు నుపదేశపూర్వకముగా నొక యాజ్ఞ నొనర్చెద మీరిటుల వర్తింతురేని యిహమందుఁ గీర్తియును బరమందు సద్గతియును జెందుదురు. ఇప్పటినుండియు నేను మీపాలికనై మీకు దగువసతుల నేర్పఱచి సత్యమార్గముగా మిమ్ములను బరిపాలించెద నాయాజ్ఞ వినుఁడు. సర్వజన్మములలో నుత్తమమైనది మానవజన్మము. ఈజన్మమందే పునరావృత్తిరహితమహాపదము నొందుమార్గ మెఱుంగవలయును. తదితరజన్మములయం దామార్గ మెఱుంగుట దుర్లభము. మీరు మీదేహావసానపర్యంతమం దెప్పుడైనను నబద్ధంబు లాడకుఁడు. సత్యమే పల్కుచుండుఁడు. జీవహింస యొనర్పకుఁడు. సర్వభూతములందును సమభావంబుంచుఁడు. మీమనమునందు గామక్రోధాదులకుఁ జోటియ్యకుఁడు. దీనజనులయందుఁ గరుణ వహింపుఁడు. పరస్త్రీలను దల్లులపలెఁ జూడుఁడు. పరద్రవ్యములపై నాశ వదలి మీకృషివాణిజ్యాదులచేఁ బరమేశ్వరుఁడు మీకెంతమాత్రము లాభ మొసంగునో యంతటితోఁ దృప్తిఁజెందుఁడు. అనవరతము ధర్మకార్యములయందే మీమనము లుంచుఁడు. పరుషముగాఁ బరులహృదయము నొచ్చునటుల మాటలాడకుఁడు. నిర్నిమిత్తముగా నొకరిసొత్తునకై వాదులాడి కయ్యములకుఁ గాలుద్రవ్వి, వ్యవహారముల నొనర్చి యపరాధిస్థానములందు నిలచి న్యాయవాదుల కెక్కువద్రవ్యమొసంగి తుదకు విఫలప్రయత్నులై నష్టద్రవ్యులై భ్రష్టు

బట్టి దుఃఖింపకుండు. ప్రతియూరునందును సమ స్తసద్గుణసార్వ భౌముండగు నొకయార్యుని బెద్దగా నియమించుకొని యాతని వాక్యానుసారము వర్తిల్లుచుండుండు. పరులకున్న సంపదలం జూచి యసూయపడకుండు. పూర్వజన్మమునం దొనర్చిన సుకృతమునకు ఫలితముగా వారైశ్వర్యవంతులై యుందు రందుచే మీరు దుఃఖించినంత మీకాపదవి లభింపదు. మీదేశాచారము లెవ్వియో మీదేశీయులు ధరించు దుస్తులెవ్వియో యవియే ప్రాధాన్యముగా నెంచుకొని యనుభవింపుండు. పరదేశ వస్తువిశేషము లెంతటిస్వల్పమూల్యమున కబ్బిన నుపయోగింపకుండు. చండాల కిరాత నిషాద బురుడ కాది నిమ్నజాతీయుల యందు బహుదయార సంబుంచి వారికి జీవనోపాయముల నేర్పఱచి కాపాడుండు. మద్యపాన మొనరింపకుండు. మాంసాహారమును విడిచిపెట్టుండు. పెద్దలను గన్నపుడు వినయముం జూపుండు. బ్రాహ్మణజాతీయులై, బ్రాహ్మణాచారపరాయణులై వేదాధ్యయనసంపన్నులై సత్యవాక్యనిష్ఠాగరిష్ఠులై వ్రతదాన జ్ఞానదైవోపాసనాపరులై యున్న యగ్రజన్ములకు బ్రత్యహంబును వందనం బొనరింపుండు. వారియాశీర్వచనములం బొందుచుండుండు. తల్లిదండ్రులకన్నను వేఱుదైవములు లేరు గాన వారిమనములు రంజింపఁ జేయుచు బహుభక్తిఁ జూపుచుండుండు. మీమీయోగ్యతానుసారము మీ కెట్టియధికారము లభించి యుండినను న్యాయపరిపాలన మొనరింతురుగాని లంచములు గొని న్యాయాన్యాయములను విచారింపక పక్షపాతముగా నాజ్ఞ చేయకుండు. బ్రాహ్మణుండై యుండియుఁ దనధర్మములు తా నాచరింపక న్యాయాన్యాయములు యోచింపక తల్లి

దండ్రుల నర్చింపక సహధర్మచారిణియగు భార్య నాదరింపక పితృకార్యములు విడిచి దైవోపాసన విడనాడి శూద్రప్రాయులై యితరవర్ణములవారితోఁ గలసి భోజనపానాదు లొనర్చుచుఁ గర్మభ్రష్టులై దుష్కృత్యములకు లోనై, స్వధర్మబాధకధర్మానుసారులైన బ్రాహ్మణబ్రువులం జూచి గౌరవింపకుఁడు. దర్శనస్పర్శములకు యోగ్యతలేని చండాలునికన్నను హీనునిగాఁ జూచుచుండుఁడు. ఎట్టిశ్వపచునకైనను నన్నదానం బొనర్పుఁడు. జాతిని చండాలురై యితరమతములవారి బోధనలకు లోనై పుట్టిన పదియుపనాఁడు ప్రత్యక్షదైవతములగు తల్లిదండ్రు లిడినపేరులు విసర్జించి క్రొత్తపేరుల నుంచుకొని తాము మతభ్రష్టులై తమకున్నది పోక లేనిది రాక దరిద్రము వీడక యైశ్వర్యము లభింపక దేవుఁ డగపడక త్రాగుట మానక యుభయభ్రష్టులైన వారిని మీచెంతఁ జేర్పకుఁడు. వారి పూర్వజన్మకృత దుష్కర్మానుసారము వారి కానీచజన్మము భగవన్నియామకమై లభించియుండు నందుచే మీరు విపరీతజ్ఞానములు కుదుర్చుకొని వారితోఁ గలసిమెలసి భ్రష్టుబట్టకుఁడు. కేవల ధర్మమార్గమున యితరులకుఁ బ్రాణాపాయమయ్యెడి కాలములందు ధర్మసూక్ష్మ మనుసరింపుఁడు. జారచోరవృత్తుల మానుఁడు. మీభార్యలపై లేనిపోని యపరాధములను స్థాపించి మీలోపములను గమనింపక వారిని భ్రష్టుబట్టింపకుఁడు. భగవంతునిపై భక్తి వదలకుఁడు. ఇంద్రియములను జయింపుఁడు. స్వామికార్యములయం దప్రమత్తులై యుండుఁడు. బ్రాహ్మణులై పూర్వాపరక్రియలయందు ద్రవ్యలోభంబని మంత్రక్రియాలోపము లొనర్చి కర్మను నశింపఁజేయకుఁడు.

దానవ్రత యాత్రాది పుణ్యకార్యము లొనర్చి తత్ఫలము భగవత్ప్రీతిఁ జేయుచుండుఁడు. అహంకారమున భేదబుద్ధి గలిగి పునర్జన్మమునకు విత్తనము నాటకుఁడు. సర్వజంతు గణముల కాశ్రితభూతమైనది మానవజన్మముగాన వానిపరి పాలనయం దుదాసీనతవహింపకుఁడు. పాపములేదు. పుణ్యములేదు. జన్మములేదు. కర్మలేదు. అను నాస్తికమతములను విశ్వసింపకుఁడు. వేదచోదితధర్మములను వేదవాక్యములను ప్రమాణముగా నెఱుంగుఁడు. కృత్రిమాధర్మోక్తుల ననుసరింపకుఁడు. మనోనిశ్చయము గలిగి యుండుఁడు. భారతయోషాము తల్లులారా! మీకొక విజ్ఞప్తి.

శా. పాతివ్రత్య సమగ్రవైభవలు నిష్పాపాత్మలున్ రుక్మిణీ
సీతారుంధతి గౌరి భైమిసతి శ్రీసీమంతినీ సన్నిభల్
మాతోశ్రీలగు మీ రెఱుంగని స్వధర్మం బెద్దియైనన్ భవ
చ్చేతంబుల్ శ్రుతిధర్మసంగతిని సుశ్రీలొందఁగాఁ జేయరే.

ఇట్లొనర్పక యెవ్వరేని మదీయాజ్ఞాతిక్రమణం బొనర్చితిరేని మిమ్ములను శిక్షించుటకు శిక్షాదండ నీతిమనుస్మృతులు చాలవు. ఇంకను అధికమగు దండనలు విధియించెద. ప్రజలు రాజాజ్ఞానుసారులు రాజులు ప్రజసౌకర్యదాయకులు. రాజును ప్రజయును జీవదేహన్యాయముగా వర్తించుట విధి. రాజు రక్షించవలయు. ప్రజలు రాజునర్చించవలయు. పక్షపాత మొనర్చి స్వలాభపరుఁడై ప్రజోపయోగకార్యములకై లాభనష్టములను యోచించుచు వ్యాపారవిధిగాఁ బరపాలించు భూపాలుఁడు నికృష్టముగా మహీపాలుఁడౌనే? ప్రజలపాలిటి లయకాలుఁడు, మహాపాతకలతాలవాలుఁడు, ప్రబలతరచండాలుఁడు.

అట్టిమురాత్ముని స్మరణ మేటికి? నింతటితో విరమించెద. మహాజనులారా! యిదే వందనము లర్పించెద."

కళాభానువసుంధర,

భరతఖండసార్వభౌమ.

ఇదియే యాజ్ఞాపత్రికయని యొసంగిన భూతగణములు మానవాకారముతో ననేకాయుధసమన్వితులై యార్భటించుచు వారివారికార్యములకై వారు చనిరి. బేతాళుఁడు సభ చాలించె.

పట్టాభిషేక ప్రకరణము. ౧౩.

నరేంద్రచంద్రాశ్రమము విడిచి వసుంధరుఁడు యుద్యానాభిముఖుఁడై పోవుచుండ సుశీలాభువనమోహినులు లాతని వెంటఁ గొంతదూరం బరిగి యావల సౌధంబులోని కరిగి వారి వారియునికిపట్టుల వారు నివసించిరి. భువనమోహినీదేవికి తనుతాప మధికమయ్యె. భయమును దొట్రుపాటును బొడమె. విరహ మతిక్రమించి "యక్కటా! నేనెంతటియవివేకురాలనో యుక్తాయుక్తము విచారింప కమ్మహాత్ముఁడే కళాభానుఁడై యుండియుఁ దెలిసికొనక బాల్యచాపల్యంబున నేమేమియో మాటలాడితి. ప్రాణరక్షాపరాయణుండైన యమ్మహాత్ముని మనసు నొంప్పించితి. నతఁడే కళాభానుభూవిభుఁడు గాకున్న నీ మహోద్దండప్రతాపమును నీ యసహాయత యును నీ సుకరాంకసౌందర్యమును నీ ధర్మగుణంబును నీ తేజం బుండునే? అతఁ డధర్మచారియౌనే? తాను కళాభానువిభుండను ధైర్యముననే నేను తన్ను వరియించియున్న

దాన నని నాలేఖవలన నామనోభావం బెఱింగినవాఁ డగుట చేతనే నే నెంత వేడికొన్నను నవి లెక్కింపక నాకళాస్థానముల యందే చూడ్కియు మోహాతిక్రమణాలాపములను విచ్చలవిడి యొనర్చె. ననేకజన్మములయం దాతని దాస్యవృత్తి యొనర్చి నను ఋణము తీర్చుకొనలేను. అట్టి ప్రాణరక్షాపరాయణుని కుత్సాహభంగ మగునటుల మాటలాడితి నక్కటా! యమ్మహాత్మునకే నెటుల మోము గాన్పింతు. నెటులఁ బల్కరింతు. నామమత నేగతి వెల్వరింతు నతం డేక నన్ను బల్కరింపఁడు. నామోమైనం గాంచఁడు. అతులితనవయౌవన ప్రాదుర్భావమై యుండియు నతిసమీపవంతులమై యుండియు నపచారదోషమున నిట్టి వికలత జెందగల్గె నైననేమి? యమ్మహాత్ముని యందు నాకధికస్వాతంత్ర్యముగల దాయుద్యానమునకుం జనియెద" నని యువ్విళ్లూరుచుఁ బోయిన యాదరింపఁడో యని జంకుచు కానీ చూతమని యూహించుచున్న సమయమున సోపానమార్గమున టపటపమని కాలిచప్పుడు విననయ్యె. నట్టేచూచుచుండ ఘనవసుంధరమూర్తి లోనం బ్రవేశించె. నక్కాంత దిగ్గున లేచి పదములు తొట్రిల్ల మనమున దిగులు బొడమ మోమున జెమటలు గ్రమ్మ, చేతులు జోడించుకొని నిలువంబడియె. వసుంధరుఁ డామెం జూడక నాయంతఃపుర వైచిత్ర్యమునుం గాంచుచు అటునిటు బోవుచుండె. తన్ను పలుకరించునేమోయని భువనమోహిని యువ్విళ్లూరుచుండె. ధీరమానసుండగుటచేతను సౌధవిశేషంబులు దిలకించు గమనంబుచేతను మాటాడక మౌనం బవలంబించె. నారాజపుత్రిక యతనినిం గావించి "మహాత్మా! నాయపరాధమేమి

పలుకరింపకటునిటు బరికించుచున్న వాఁడవే”యని భయసంభ్రమముల విన్నవించుకొనియె. ప్రత్యుత్తరము లేదు. రాజకుమారా యనియె. జబాబు లేదు. ప్రాణరక్షాపరాయణా! యనియె. మాటాడలేదు. ఆర్తజనరక్షా దీక్షాధురంధరా! సహస్రాంశుసమ తేజోదుర్నిరీక్షణా! జగద్గర్హిత భేండాభైరవాది యాతుధానవ్రాతశార్దూలనా! పలుకవేల? యని పలుమరు నాతనివెంట మంజీరఝుళంఝుళధ్వను లుప్పతిల్ల మందగమనంబునఁ జనుచు పలుకరింపఁదొడఁగె. వసుంధరుఁడామెను జూడకయే పరపురుషులతోఁ బరాంగనలు విచ్చలవిడి పలుమారు పలుకరించుట న్యాయమగునే? బాలా! నీవే యోచింపుమనియె. నంత వారిరువు రీరీతి సంభాషణం బొనర్చిరి.

భువ:—ప్రాణరక్షాపరాయణులై సర్వధర్మజ్ఞులగు మీవంటి సత్పురుషులు పరులైనను స్వకీయులైనను బలుకరించుటనే న్యాయవిరుద్ధముగాదని పలుకరించితి నిం దపరాధ మొండు గలదేని మన్నింప వేఁడుకొనియెను.

వసుం:—సహజసాధ్వీ ధర్మపాండిత్యంబుగల నీవే పలుమరు బల్కరించుచు యీసౌధశృంగారం బారయ చనుదెంచిన నాయుద్యమమున కేటికింతరాయము గల్పించెద? వింతలోననే నీశీలత్వం బెందుచనినది?

భువ:—పరపురుషులతోఁ బలుకరింపకుండుట గదా మీకు సమ్మతి యిచ్చుట పరపురుషు లెవరున్నవారు?

వసుం:—ఏల నేను బరపురుషుఁడను గానా? నీమనోధవుఁ

డైన కళాభానుఁడుగాక మిగతవారందఱు పరపురుషులే నని నే వివరింపవలెనా?

భువ:—నామనోధవునితోడనే నేను బలుకరించుచున్న దాన నందుచే నేవిధమైనశీలముం గోల్పోవుట లేదని నిక్క ముగా నమ్మియున్న దాన.

వసుం:—అందుకే స్త్రీ లతిచపలలనుమాట స్థిరపడియుండుట. యింతకుమునుపు నీవన్న దియే గదా యింతలో నింత మార్పు గలుగుట కేమికారణము? ఇచ్చట నీమనోవిభుఁ డెందున్న వాఁడు?

భువ:—దేవా! యీరాజర్షీంద్రుని స్వీయచరిత్రవిమర్శనలో నీవే కళాభానువిభుఁడని గ్రహించియున్న దాన. లేకున్న నీయసహాయప్రతాపము నీయమేయసౌందర్యము నీ యద్భుతకరుణారసము నీయఖండతేజం బితరులయందు గలుగునే మహాత్మా?

వసుం:—కలుపోకలం బోకుము. ఆఋషీంద్రుఁడు తనకథయుఁ దనపుత్రుని కథయుఁ జెప్పెఁగానియోఁగాని నేను దనపుత్రుఁ డైన కళాభానుఁడని వివరించెనా? యింతలో దొందరపడి పరపురుషుండైన నన్ను మనఃప్రియుం డనుకొనుటచే నిక్కముగా శీలము గోల్పోయెదవని నమ్మియున్న వాఁడ.

భువ:—మహాత్మా! ఇఁకెంత మొఱుగుపెట్టినను బ్రయోజన ముండదు. నామనఃప్రీతికరుండవు, నాప్రాణరక్షకుండవు నిక్కముగా సత్యముగా కళాభానుభూవిభుఁడు నీవేనని యున్నాను. నన్ను మన్నింపుము.

వసుం:—తరుణీ! రమణీయ సరోజమకరందపానానందమత్త దిందిందిర ఝుంకారాలంకృతసరోవరతీరలతా మంటపాంతరంబునం దనంగమార్గణపరికంపితుండనై నీచెంతకుఁ జనుదెంచి వేఁడికొంటి నన్నన్యుంగా నెఱింగితివి. తిరస్కరించితివి. వైరాగ్యము వహించితివి వింక నాజోలి నీకేల?

చ. అవివాహాంగన రాజపుత్రిక ప్రపంచాతీత సౌందర్యకా
నువశైకాతురచిత్తచిత్తధవసంపత్కాంక్షకై యుండుటన్
నవకామాతురతన్ స్వతంత్రగరిమన్ బద్మాక్షునిన్ వేఁడఁగా
నవివేకం బలె త్రోసివైచితివి నీ వారీతి యోచింపకన్.

నీకిష్టమగువరు వరసికొనుము. నా చెంత త్రిభువనమోహనాకారంబునకుఁ దగుసుందరం బుండవలదా? నీసమస్తవిద్యాపాండిత్యమునకుఁ దగురసజ్ఞత నా చెంతనుండవలదా? ఉత్తమ క్షత్రియాంగనవగు నీక్షాత్రంబునకుఁ దగుతేజంబు నా చెంతనుండవలదా? వలదు వల దూరకుండుము. నీసౌధంబుగాంచి వెడలిపోయెద. నీయాజ్ఞ లేక యీసౌధంబునం బ్రవేశించుటచే నపచారం బొనర్చినవాఁడ నైతినేని మన్నింపు మిప్పుడే వెడలిపోయెద.

ఉ. "భారతదేశకామినులపద్ధతులన్ వ్రతముల్ తపంబులన్
మీరలెఱుంగరో హృదయమే సకలంబను టెంచరో సదా
కోరినవాని కీడి మఱి గోల్పడి యన్యులు మేలుచేసినం
మానఁగఁ జెంది యొప్పికొన యుక్తమె తెల్పుము ప్రాణరక్షకా."

అని పలువిధముల సమాధానంబులు చెప్పినను కేవల వైరాగ్యభావముచే నుండుట గనుంగొని భీతిల్లి దిక్కుతోఁచక

వదనము వెలవెలబార గద్గదకంఠయై చేతులు ముకుళించి,

ఉ. "పేరుమోయంగ పెట్టుకొని పెక్కుతెఱంగుల నిందచేసి నా
నేరము లుగ్గడించి మదినిర్మలతత్త్వ మెఱుంగ కిట్లు బల్
వైరము బూనినాఁడ విదె వందనమంది నిజంబెఱింగి నన్
బారఁగఁ ద్రోయఁబూనకుము ప్రాణధవా యనియేడ్చె దీనయై."

ఆకాంతపరితాపంబు గని కళాభానునకు మనంబు చిక్కఁబట్టుట కసాధ్యమయ్యె. కఠినమానసం బార్ద్రత వహించె. మోహం బంకురించె. తమకం బతిశయించె. చిఱునవ్వు నవ్వుచు "ప్రాణేశ్వరీ! దుఃఖింపకుము. దుఃఖింపకు" మని యతివేగముగా నాసతిసమీపమున కరిగి గాఢాలింగన మాచరించి తనయంగవస్త్రముచే గన్నుల నీరుం దుడిచి మోహావేశమున గళాస్థానములంటుచు ముద్దుపెట్టుకొని "కామినీ! నీపాతివ్రత్యంబునకును నీమనశ్శుద్ధికిని సంతసించితి" నని చెప్పుచు దదీయాలింగనసౌఖ్యమున కదియే బ్రహ్మానందమువలె మైమఱచి కొంతదడ వట్లే నిలువంబడియుండ భువనమోహినీదేవికి పరితాపంబుడిగె. సిగ్గు వొడమె. నాతని కౌఁగిలియందే తలవ్రాల్చి యొరఁగియుండె. వారిరువురిపై నొక్కపుష్పహారము వడియె. నిది యెందుండెనని మీఁదఁదిల కింప నాసౌధంబునం దలంకరింపఁబడియున్న పుష్పమాలలు వాయుచలితంబై తమపైఁబడియున్నట్లు గ్రహించి యిదియొక పరమేశ్వరలీల యనుకొని వారిరువు రొక్కచో నాసీనులైయున్నంతలో నొకశబ్దము విననయ్యె. నదియేమియో యని యాల కింపఁగా,

సీ. "యమునానదీతీరరమణీయసైకతస్థలియందు నర్మముల్ పలికినాఁడ
ధర్మశాలాంతరద్వారంబునందున్న మరులుప్పతిల్ల మైయొరసినాఁడ
తలిదండ్రులటుబోవ చెలరేఁగి నిన్ జేరి ముద్దిడి తిలకంబు దిద్దినాఁడ
నొంటిమై కురులార్చుచుంటు గనుంగొని యంగుళిచే కుచం బంటినాఁడ
గీ. నట్టివేళల బొమముడివెట్టి నూచి
యూరకుండుఁడు మీరు మా వారు చూతు
రనుచు చిఱునవ్వు నవ్వి నాయాత్మగొన్న
కాంత నింకెందుగందు వనాంతమందు."

అని వినుపించె. "ఆహా! అదే మన శ్రీపాదునిధ్వని వినఁబడుచున్నది. నీవు సుశీలం దోడ్కొని యుద్యానారామము చెంత కరుగు మతండు చూచునట్లుగా మీరిరువురు నటునిటు సంచరించుచుండుఁడు. వారిరువు రొకరినొకరు గుర్తించినయనంతరము నీవీసౌధమునకే తేరుము. నేనిదే మాజననీజనకులకు తగు పరిచర్య లొనర్చి ఫలపుష్పములు సమకూర్చి చనుదెంచెద" నని కళాభానుం డనియె. భువనమోహినియు నవ్వుచు నిప్పుడైనను మాజననీజనకులని యమ్మహాసీయులను సన్నుతించితిరిగదా? వా రండపుత్రవియోగముచే దుఃఖించుచుండుట ప్రత్యక్షముగాఁ గాంచియు నేనే మీపుత్రుఁడనని చెప్పి వారిదుఃఖోపశమనం బొనరింపకుంటి రందున కేమి కారణమో వివరింపవలెనని విన్నవించుదాన.

కళా:—దేవీ! యమ్మహాత్ములు మహేంద్రవైభవముచే మహేంద్రపదమున తులఁదూగుచుండి యీనిర్భాగ్యునికొఱకు రాజ్యము గోల్పోయి యడవుల నిడుమలు పడుచుండఁగా అంగనాసమేతుఁడనై మీకొమారుఁడనని నే నేమని చె

ప్పికొందును? అమ్మహాత్ములను మరల నాంధ్రరాజ్య సింహాసనంబునఁ గూర్చుండఁబెట్టినపుడు నేనే మీకొమారుఁడ ననుటకు నోరాడును. సర్వజనులకు సమ్మతిమై యుండు నందుచేత వివరింపకున్నవాఁడ. నిదెపోయి సపర్యాలోనర్చి చనుదెంచెద నేఁజెప్పిన ట్లొనరింపుము.

అని కళాభానుం డాశ్రమమార్గముగా వెడలిపోయె. భువనమోహిని సుశీలానామనముచెంత కరిగి "బాలా! మనము యుద్యానవనమునకుం బోయివత్తము రమ్ము. అనవరత మి ట్లొకటేవిధమున చింతిల్లుచున్న దేహయాత్ర బహుదుష్కరముగాదె యమ్మ. య" న్ననియె. సుశీలయు గన్నులనుండి వెడలు నీరును దుడిచికొని వేడినిట్టూర్పుచే లేచి "అమ్మా! నేనేమియుఁ జింతిల్లలేదు. శీఘ్రముగా మాతాపితరులసన్నిధికో లేక శ్రీపాదశర్మవారిసమీపమునకో తుదకు దేహముక్తనై యమునిసమీపమునకో యింకను బోవకున్నదాననే? యీ క్రూరాత్ములా లుండిననేమి లేకుండిననే మని యనుకొనుచున్నదాన నింతియే" ననుచు భువనమోహినీసమీపమున కేతెంచె. నొకరిచేయి యొకరుపట్టుకొని యుద్యానవనముం బ్రవేశించి యటునిటుఁ బరికింపుచు లతలం బొందికపఱచుచు లతాంతములం జిదుముచు చిగుళ్లు గిల్లుచు బక్షులం దోలుచు విహారముచేయుచుండ,

"క. శీలాచారసుశీలా, బాలా బాలేందుఫాల పలుక విదేలా
యేలాగైతివొగద నా, మాలిమి వీడకను జూచి మయిలలలనా."

అని వారలకు వినంబడియె. సుశీల దిగ్భ్రమవహించి యాదిశ నేచూచుచు నిలువంబడియె. మఱలనదియే వినుపించె.

యెవ్వరో నన్ను బిలచుచున్నారమ్మా యని సుశీల యనియె. పోయిచూడుము నేనిదే సరోవరంబున కరిగి జలపానం బాచరించెదనని సరోవరతీరమున కరిగి యటనుండి మఱల భువనమోహిని సౌధంబునకుం జనియె. సుశీలయు నాధ్వని వినుపించుచున్న దిశ కరిగి కదళీతరుమూలమునం దాసీనుండై మహాయాసముచే నిట్టూర్పువిడచుచున్నవాని, నడవులలో నిడుమలఁబడి సంచరించునపుడు కంటకపాషాణంబులు దగులుటచే నచ్చటచ్చటం జిరులుగల పాదములవాని, రతీదేవితోఁ పురుషించి యలిగి నిజరూపముతో వచ్చి కూర్చున్న మన్మథుం బోలియున్నవాని శ్రీపాదునింగాంచి పరమసంతోషముచే మైమఱచి నిలువంబడియె. నతం డేదియో వ్యక్తి తనకెదుట నిలచియున్నదిగదా యనుజ్ఞానము వదలి యెందో ధ్యానించుచుండి యదాటున ప్రజ్ఞగలిగి యెదుటనున్న కాంతాలలామం గని హా సుశీలా! సుశీలా యని యఱచుచుం బోయి గాఢాలింగనమాచరించి యానందముచే మైమఱచి నిలువంబడియె. సుశీలయు నాతనికౌఁగిలియందడంగి కన్నుల నీరువిడచుచు నాతని యెదపై నొఱిగియుండె. శ్రీపాదునకు మఱల స్మృతిగలిగె. సుశీల యాతనికౌఁగిలి విడిపించుకొని చేతులు జోడించుకొని నిలువంబడియె. శ్రీపాదుఁ డానందముచే "బాలా! నీవానాఁడంతర్హితవైనది మొదలిదివఱకు నీయందలి మమతచేఁ దిరిగి తిరిగి ప్రాణాపాయమైయున్న నోర్చుకొని మహానుభావునిచే రక్షింపఁబడి మఱల నిన్నుగంటి. నీకథయంతయు మాజననీదేవతవలన వింటి. నీకొఱకై ప్రయాగ కరుదెంచితి. మఱల నీవగపడకుండుటకు గారణం బెఱుంగక నేనును మీమేనమామ

యు నడవిలో దేవాలయముచెంత కరుదెంచి నూతండ్రిని మీ జనకునిం జూచి దైవయోగముచే నీలో యేలో నుంటిని. మాతండ్రియు మీతండ్రియు మీమేనమామయు మరల నెందు చనిరో నాకగపడ లేదు. నీయందే నురులుగొని యున్మత్తుండనగుటచే యీమార్గముగా నఱచుచు నిన్ను బిలుచుచు వచ్చి తనివిదీరం జూచితి. నీక ధన్యుండ నైతి. నాకష్టమంతయు ఫలియించె" నను చున్నంతలో "దేవా! మీవృత్తాంతమంతయు మామేనమామ గారివలనను భువనమోహినీదేవివలనను దెలిసికొనియున్న దాన.

ఉ. సేనల ఖేందుబారిఁబడి నిక్కము దక్కితి భూమినాథుచేఁ
గాననమందు భైరవనికాయముచేఁ బడి యార్య శ్రీకళా
భానువిభుండు ప్రోచె మిము భద్రము గంటిమి యమ్మహామహుల్
మాననికీర్తిసంపదల నందురుగాత చిరాయురున్నతిన్."

అని చెప్పి మఱల నేమియో చెప్పంబోవుచున్నంతనే శ్రీ పామఁ డాతురముచే "యేమీసుశీలా! నన్ను రక్షించినది కళాభానుఁడా వసుంధరుఁడా పొరపడుచున్నావా? నిక్క మెవ్వరు నన్ను రక్షించినవారో మఱలం దెల్పుము"

సుశీల:—కళాభానువసుంధరుఁడే నిక్కముగా మిమ్ము రక్షించినది.

శ్రీ:—రెండా డెవవే కళాభానుఁడనియెదవు. వసుంధరుఁడనియెదవు.

సుశీల:—స్త్రీ ఆరెండుపేరు లమ్మహానుభావునికే యమరియున్నవి. వారిజననీజనకు లిడినపేరు వసుంధరుండనియు, మహర్షు

లిడినపేరు కళాభానుండనియు నే వినియున్నదాన. భువన మోహినిపేరు వినియున్నది. నతం డిందేయున్నవాఁడు భువనమోహినియు నిందేయున్నది.

శ్రీ. పా:—తరుణీ! సంతోషసమయం బలవడినపుడొకటికొక టి సంతోషసమాచారములు తెరలుతెరలై వచ్చుచుండు ను ఇపుడు నా సంతోషమునకు మేరయే లేకున్నది. తొల్లి వేదపురుషుఁడు మనుష్యానందమునుండి వర్ణించుచుం బో యి బ్రహ్మానందమునం బడి చూచుటకు వీలులేక సూహిం చుటకు మనముచాలక వర్ణించుటకు సాధ్యముగాక తనశ క్తికొలఁది నాయానందసాగరమున నోలలాడి మఱల వెను దిరిగినరీతి నేను నట్టియానందమున జ్ఞప్తిలేకున్నవాఁడ. నన్ను రక్షించిన వసుంధరుఁడే కళాభానుఁడగుటయు, మఱల నిన్ను జూచుటయు నమ్మహాదేవియైన భువనమోహినీ సహితుఁడై కళాభానుఁ డిందున్నవాఁడనుటచేతను నేను ధన్యుఁడనైతి. ఆహా తరుణీ! వసుంధరుఁడు కళాభానుఁడగు టచేతనే యాప్రతిభ యాప్రతాపము యాకరుణ ఘోండా భైరవాశ్రమమునందుఁ బ్రవేశించి భైరవానుచరులను జా ర్వాకగణములను గాపాలికగణములను తుదకు ఘోండాభై రవునిఁ దానొకఁడే సంహరించె. నబలా నేనేమని జెప్పుదు. నాయుద్ధసమయమున నమ్మహాత్ముని జూచుటకును బల్క రించుటకును భయపడి యేవేళ కేమిబుట్టునో యని నా ప్రాణములను బిడికిలించియుంటిని తరుణీ! నాయానందము నకు మేర లేకున్నది. నీవే నాసంతోషదాయకవు. నీవే నా

సంసారసౌఖ్యభూమికవు. నీవే నాతపఃఫలసారదేవతవు. నీవే యఖిలాష్టైశ్వర్యసంధాయకవు.

అనుచు మితిమీఱినతమి మీఱ నామె చెంత కరిగి మురల కౌఁగిలించుకొని కొంతవడి నదేరీతి నిలువంబడియె. నామెయుఁ బ్రార్థనోక్తులచేఁ గరంబు విడిపించుకొని "మహాత్మా! మన బ్రాహ్మణధర్మమును యోచింపుఁడు. పితరులయనుజ్ఞచే నగ్నిసన్నిధి బ్రాహ్మవిధిగా బాణిగ్రహణమహోత్సవంబగుటవఱకు" నని సిగ్గుచేఁ దలవంచి యూరక నిలువంబడియె. శ్రీపాదుఁడను ప్రజ్ఞవాఁడమి "నామిత్రుఁ గళాభానువసుంధరుని జూపింపుము. భువనమోహినీదేవి నగపఱచు" మనియె. వారిరువు రాయుద్యానవనముననే భువనమోహినిని వెదకిరి. కానరాదయ్యె. సౌధమునకుం జని యందు గౌరీపూజకై, పూజాద్రవ్యముల సమకూర్చుచున్న భువనమోహినీదేవిం గాంచిరి. భువనమోహినియు చిఱునవ్వున నూతన వధూవరు లిరువురువచ్చితిరే సుశీలా యనియె.

సుశీల:—నూతనవధూవరులదర్శనమునకై నూతనవధూవరు లరుదెంచినారని చెప్పుచు నొకచోఁ నిలువంబడియె. శ్రీపాదుఁ డామెనుగాంచి "తల్లీ! వసుంధరుఁడు కళాభానుఁడు కళాభానువసుంధరుఁడు నాప్రాణరక్షకుఁ డెందరిగ" ననియె.

భువ:—అయ్యా యిచ్చటనే సమీపమునందున్న మునిదంపతులను దర్శించి వచ్చుటకై వెళ్లియున్నవారు కూర్చొనుఁడు.

శ్రీపా:—నేనును యమ్మునీంద్రుని దర్శించి నాప్రాణరక్షకుం గూడి చనుదెంచెదను.

అనిలేచి వెడల నుపక్రమించె. సుశీలయు నాతనివెంట నంటె. వారిప్రేమానుబంధమునుగాంచి భువనమోహిని యానందమొందె. నంతలో వసుంధరుడును జనుదెంచె. శ్రీపాదుం డాతనింగాంచి దబ్బుకొని "దేవా! బాల్యాది మిత్రుండనై సహాధ్యాయకుండనై యుండియు నిన్ను గళాభానుండని గుర్తింపలేకపోయితి నాయపరాధమును మన్నింపుము"

కళా:—శ్రీపాదా! నేనే కళాభానుండని నాచెల్లెలగు సుశీలాదేవివలన దెలిసికొనియుందువు గాదె నిన్ను. ఇందు నీయపరాధమేమిగలదు? ఆనాండు దాయాదుడవిలో నీవు నన్నుం గళాభానుండనని నేయర్థమగునట్లు ధ్వని గల్పించితివి. నేనేయాభావము తప్పించితి నందుచే నపరాధము నాయదిగాని నీయం దణుమాత్రము లేదు. నన్ను మన్నింపుము.

శ్రీపా:—ప్రాణరక్షకా! నీకొకయపరాధముగలదా? జగజ్జీవనహేతుభూతుం డగు శ్రీమదాదినారాయణాపరావతారునివలె నున్నవాడవే. జగదరిష్ట భేండాభైరవ సిద్ధ్యాలనంబొనరించి నాబోటియార్తుల ప్రాణభీతుల వేలకొలంది ప్రాణదానం బొనర్చిన కరుణామయుండవే. భైరవానుచరుల ఖండించునపుడు కోదండధరుండవైననీవు దండధరునివడువున మహాట్టహాసముచే నర్తించుచుం జూచుటకే యసాధ్యమై మామనము భయమందుచుండ భువనమోహినీప్రార్థితుండవై మమ్ము దయారసంబునం గాంచితివే. నర

నారాయణమహర్షులదయకుఁ బాత్రుండవై యద్వితీయాస్త్రశస్త్రప్రతిభాప్రభావము లెఱింగిన ధీరుండవే. జగన్మోహనానందసుందరాకారమునందున్న ప్రత్యంగిరామోహపాశంబులకుం జిక్కని నిక్కపుజితేంద్రియుండవే శ్రీరామచంద్రునివలె నొక్కబాణంబుననే భైరవానుచరుని శిక్షించి నన్ను రక్షించిన కోదండపండితుఁడవే. దుష్టరాక్షసచతుష్టయమును శిక్షించి లోకపాలసరోవరము నిష్కంటకం బొనర్చిన ప్రజోపకారివే. యెంతనిపొగడుదు? సిద్ధమహాత్ముఁడవగు నీకొకయుపచారముగలదా తండ్రీ? యని సరసములాడుచుండఁగా నొకదీర్ఘకాయుఁడరుదెంచి "దేవా! సభయంతయు సమకూడియున్నది. మీనిమిత్తమెదురుచూచుచున్నవారు. శీఘ్రముగా మిమ్ముఁ దోడ్కొనిరమ్మని మాసభాధ్యక్షుఁడు మిమ్ములను వేడుకొనుచున్నాఁడు. దయచేయవలయు" నని విన్నవించి వెడలిపోయె. కళాభానున కేమియుఁ దోఁపక "శ్రీపాదా! సభ జరుగునదెచ్చట? మనల నాహ్వానించిన సభాధ్యక్షుఁ డెవఁడు? నాకేదియుఁ దోఁచకున్నది. యిదిగాక నాశ్రమముచెంత కరిగి సమిత్కుశాదులఁ గైకొనిపోయి యొసంగ నాబుషీంద్రుఁడు నన్ను గాంచి "నాయనా! నీచే నియమింపఁబడినకొందఱు శబరార్భకులు మాకు వలయుపూజాద్రవ్యంబులును గందమూలాదుల నొసంగి రాత్రివేళల మాయాశ్రమముచుట్టు గావలియుందురు. మఱల నీవెందుకు బ్రయాసపడి వచ్చితివి" అని చెప్పె. నాకేమియుఁదోఁపక వారితో నేమియుఁజెప్పక వెడలివచ్చితి నే నెవ్వరికిని జెప్పలేదు. నామిత్రులగు శబరార్భకు

లీకోనయందు లేరు. ఇది యేమిమాయయో యనుకొని యుంటి నంతలో మఱల నిదియొకచిత్రము వినుచున్నాము. భువనమోహిని సుశీలరాకయు నటువంటిదే. నీవిందరు దెంచుటయు యోచింపఁదగినదే. యీవిషయములెట్లు జరుగుచున్నదో నీకేమయినా స్ఫురించుచున్నదా" యనియె. "దేవా! సర్వజ్ఞులైనతమకే స్ఫురింపకున్న కించిద్జ్ఞుఁడగు నే నెట్లుంగుదునే కానిమ్ము. చూచుచుండ నింకేమిజరుగునో" యనుచుండ భేరీభాంకారములు గుఱ్ఱములహేషారవంబులు యేనుఁగుల ఘీంకారములు జనముల కలకలధ్వనులు పూర్వదిశనుండి వీతెంచె. శ్రీపాదవసుంధరు లట్టె చూచుచుండఁగాఁ బడమరనుండి పర్వతోపమానమగు నొకగజంబునకు బంగారుచే నిర్మింపఁబడిన యంబారి యమర్పఁబడియుండె. ఘంటలు ఘణఘణధ్వను లీనుచుండె. ముఖమునకు బంగారుపట్ట మలంకరించి యుండిరి. అంబారిపై నొక శ్వేతచ్ఛత్ర మొప్పారుచుండె. యాగజముపై నిరువురు ఋషిదంపతులు గూర్చొని వచ్చుచుండిరి. వెనుక ముందఱ యిరువదిజనులు బల్లెములు ఖడ్గములు పట్టుకొని వచ్చుచుండిరి. పరికింపఁగా వసుంధరుని పితరులే నాయేనుఁగపై నున్నవారు. ఆయేనుఁగ వచ్చి వచ్చి సౌధమునకు సమీపమున నిలువఁబడియె. నంతలో తూర్పుదిశయందుగల విపరీతధ్వనులు సమీపించె. ఐరావతోపమానమగు నొకగజమునకు రాజోచితాలంకారము లొనర్పంబడియుండెను. మఱియొక మత్తేభమునకు బ్రాహ్మణోచితయలంకారములు సవరింపఁబడియుండె నాలుగుగుఱ్ఱములపై యాశ్వికులు ముప్పది

రెండాయుధములు ధరించి బారులు దీరి వచ్చుచుండిరి. వారి వెనుక నొకవిధమయినబూరుగధ్వనులతో గగ్గరకట్టెలతో ధ్వజదండములతో మకరతోరణములతో నెఱ్ఱనిదుస్తులు గలవారుకొందఱు నీవిధముగా బారులుదీఱి వచ్చుచుండిరి. వారి వెనుకల యుచ్చైశ్శ్రవోపమానంబగు నొకయశ్వంబుపై నల్లనియంగరకాయు పసుపుశిరోవేష్టమును నడుమునకుఁ ర్మనిర్మితమైన పట్టెడయు ధరించి ఖడ్గముఁబట్టుకొని యొకపురుషుఁడు చనుదెంచుచుండె. నతఁడు సౌధము చెంత కరుదెంచి యశ్వంబునుండి దిగి లోపలఁ జనుదెంచి వసుంధరునకు నమస్కరించి "మహాత్మా! సభయంతయు తమకొఱకై వేచియున్నది. యీప్రధానగజంబుపైఁ దామును మఱియొక్కగజంబుపై శ్రీపాదశర్మయును వధూసమేతముగా నారోహించి దయచేయువలయు" నని ప్రార్థించె. కళాభానుఁడు నిర్విణ్ణుఁడయ్యె. శ్రీపాదుఁడు దిగ్భ్రమవహించె. సుశీలాభువనమోహినులు వెరగందిరి. పడమరనుండి జనుదెంచు యేనుఁగవచ్చి సౌధద్వారమందునిలచె. వసుంధరుఁడు తటాలున నాగజరాజముచెంత కరిగి నమస్కరించి నిలువఁబడియె. "నాయనా! యిందెందో సభజరుగుననియు నాసభకు నీవుగూడా జనుదెంతువనియు మమ్ములను రమ్మని బలవంతపఱచి యీభటగణము లీయేనుఁగ నెక్కఁ బ్రార్థించిరి. అచ్చట కేమయినా మాకుమారుఁడు చనుదెంచునేమో యను నాశచే వచ్చుచున్నా" మనిరి. వసుంధరుఁడు చిత్తమని నమస్కార మొనరింప నాప్రధానాశ్వారోహకుఁడు పలువిధముల గజారోహణ మొనర్పుమని ప్రార్థించెఁ గాని

యీవిశేషమేమో చూతమని వసుంధర శ్రీపాదులు గజం
బులపై నెక్కిరి. భువనమోహినీదేవియు సుశీలయు వారి
చెంత నుపవిష్టలైరి. భేరీప్రముఖమంగళవాద్యములును వం
దిమాగధుల కైవారములును జెలరేఁగె. మూఁడేనుఁగులు
మహావైభవముచేఁ దూర్పుదిశగా మరలె. ఋషిదంపతులా
గజమున కుభయపార్శ్వములయందును వసుంధర శ్రీపా
దులగజము లేతెంచుచుండె నదిగాంచి యావృద్ధదంపతు
"లాహా! యీకుమారుం డెవ్వరో యిరువదియేనుసం॥లు
గల వయస్సున కీగుణనిధి యింతప్రసిద్ధపూర్షుఁడై యింతవై
భవవంతుఁడై యున్నవాఁడే కాని సభజరుగునుగదా! అం
దేమివిశేషము లుండునో యీకుమారుని నామమేమో వి
చారింపనగు" ననుకొని సంభాషించుచుఁ దమపుత్రుఁ డ
గపడనందుకు బశ్చాత్తాపముఁ జెందుచు వచ్చుచుండిరి.
సర్వవైభవసమేతముగా పూర్వదిశాభిముఖులై పోవుచుం
డ నొకపట్టణ మగపడియె. నాపట్టణపుగోపురము లాకాశ
మున కొరయుచున్నవి. మహాద్వార మత్యున్నతంబై యే
కాదశకవాటయుక్తంబై శుద్ధస్ఫటికశిలావినిర్మితగోపురము
చేఁ బ్రకాశించుచుండె. సప్తభూమాష్టభూమాంతఃపురము
లనేకములుగలవు. మణిఖచితకవాటములు గలవు వేయే
ల? యనేకామరావతీపట్టణముల వైభవమంతయుఁ దెచ్చి
యొకచోట బ్రహ్మదేవుఁడు సృజించినట్లుండె. ఆపట్టణము
నకు దక్షిణభాగమున మహామన్నతేంద్రసీలమఃశిఖరికల్పిత
వప్రావృతంబై యంధకారబంధురంబై యొకక్రోశమాత్ర
విశాలంబు గల్గి వాయువునకైనను బ్రవేశింప నలవిగాని గొ

ప్ప భవనము వెలుఁగుచుండె. నాపురముచుట్టు శ్రీమన్నా
రాయణస్మరణ సేయుచు భక్తులు గుంపులుగుంపులుగా
నుండిరి. అవియంతయుఁ గాంచి వసుంధర శ్రీపాద నరేం
ద్రచంద్రులు రోమాంచకంచుకితశరీరులైరి. పురంబునఁ
బ్రవేశించినంతనే మహాద్వారంబునందున్న పెద్దఘంట త
నంతట తానే ఘణఘణధ్వనులు సల్పె. భేరిమ్రోఁగె. పుర
వీధులలోఁ బ్రతిగృహాంగణంబునందును "మహాపురుషా!
స్వాగతము స్వాగత" మని పటములు వ్రాసియుంచియుం
డెను. మనవారల కేమియుఁదోఁపక తుదకొక మహామంట
పంబుఁ జూచిరి. ఆమంటపమధ్యమున భగద్ధగాయమానంబై
న యగ్నికుండమున నొకసింహాసనం బలంకరింపఁబడియుం
డె. నందుపై గదాదండం బొక్కచేతను భయంకరత్రిశూ
ల మొక్కచేతను ధరియించి నల్లనిశరీరకాంతి యొప్పార
ననర్ఘరత్నఖచిత కిరీటకుండలహారనూపురాదిభూషణము
లు వెలుగొంద నొకపాద మగ్నియందును మఱియొకపాద
ము క్షీరభాండమునందు నుంచుకొని పర్వతాకారమున
దంష్ట్రికరాళభయదాకారంబుచే నొకదివ్యమూర్తి గూ
ర్చొని యుండె. ఆతనిశిరంబుపై పెద్దయినుపగుదియ వ్రేల
గట్టఁబడియుండె. ఇరుపార్శ్వములయందు పెద్దసింహా
సనములు రెం డమర్పఁబడియుండె. ఇరుప్ర క్కనేకతాళప
త్రపుస్తకములు దొంతరలుగాఁ దీర్చి ముందు భాగమునఁగూ
ర్చొనియుండిరి. నాలుగువర్ణములవారును సభ నలంకరించి
యుండిరి. స్త్రీలకు బ్రత్యేకముగా నొకస్థానం బమర్పఁబడి
యుండె. నదియంతయుఁగాంచి పరమానందభరితులై యా

ముప్వురు వధూసమేతముగా గజములనుండి దిగి మంటప సోపానము లెక్కుచుండ నాసభాధ్యక్షుఁడు "మహాపురుషులారా! స్వాగతము. ఈసింహాసనంబుల నలంకరింపవలయు" నని చెప్పుచుండ సభలో నుండి ముప్వురుపురుషు లెదురేగి కైదండ యొసఁగి నరేంద్రచంద్ర వసుంధరుల నాసభాధ్యక్షున కిరుపార్శ్వంబులందున్న యాసనములపైనను, శ్రీపాలుని బ్రాహ్మణజనాగ్రాసనంబునందునుగూర్చుండఁ బ్రార్థించిరి. సతీమతల్లులు స్త్రీజనోచితసింహాసనంబులయం దధిష్ఠింపవలయు ననుచుండ గంధర్వాంగనలం బోలు సుందరులు ముప్వురావృద్ధాంగనామణులఁ దోడ్కొని వచ్చి బహుమానపూర్వకముగాఁ గూర్చుండ నియోగించిరి. సభయంతయుఁ జంద్రోదయసమయంబున ఘూర్ణమానంబగు మహోదధివలె నుండెను. నపుడు కొందఱు వేత్రహస్తులరుదెంచి నాసభాధ్యక్షుని కెదుర నిలువంబడి "మహాత్మా! మార్తాండనందనా! జగజ్జనధర్మకర్మవిచారణదక్షా! యమధర్మరాజా! బహుపరాక్కని కైవారములొనర్చి యొకచోఁ గూర్చుండిరి. సభ్యులందఱు దమమనంబుల పట్టలేనిసంతోషమున నాహా! మాభాగ్యమే భాగ్యము సజీవులై యమసభం గాంచితిమిగదా! యిచ్చట సమవర్తిపరిపాలనంబేరీతిజరగునో చూడవలయుఁ బాతకులవిచారణలు వినవలయు ననుకొనుచుండిరి. వసుంధరుఁ డాశ్చర్యమొందియుండెను. సభయంతయు నిశ్శబ్దముగానుండెను. నాసభాధ్యక్షుఁడైన యముండు లేచి సభకు నమస్కరించి యిట్లనియుపన్యసించె. "సభ్యులారా! సతీమతల్లులారా! పరమేశ్వరుఁ

డు నాకీ యధికార మొసఁగియున్న వాఁడు. యీయధికారమున నేదేని యధర్మమో పక్షపాతమో యొనర్చితినా యీసింహాసనంబు క్రిందనున్న సంకర్షణనామకమైన కాలాగ్ని నన్ను దహించివేయును. పైన వ్రేలఁదీసియున్న యీమహాగదియుబడి నాతల పగులును. ఇపుడు నాయాజ్ఞ నొనర్చుచున్న యీకాలదండమే యీకాలపాశమే యీ మృత్యుదేవతయే నన్ను హత మొనర్చును. ఇది పరమేశ్వరుని చండశాసనము. ఏమాత్రము ధర్మలోప మాచరింపఁగూడదు. ప్రపంచమునందుగల సమస్తజీవుల ధర్మకర్మంబులం జూచుచున్న యాకర్మసాక్షి. యాసూర్యభగవానుఁడే నాధర్మపరిపాలన కొకసాక్షి ప్రతిదినంబును సర్వలోకములు మనోవేగముతోఁ సంచరించి ప్రతిప్రాణియొక్క పుణ్యపాపము లెఱింగి దెల్పుచుండెడి శ్రవణదేవత లొకసాక్షి. మృత్యురూపకమైన ప్రతిదేహధారియొక్క ఛాయయే యీదేహి ప్రత్యహంబొనర్చు సుకృతదుష్కృతముల మాగణికులైన చిత్రగుప్తులయొద్ద కేతెంచి వ్రాయించుచుండుటచే నదియొకసాక్షి. పుణ్యపాపముల తారతమ్యము నారసి సమమైన దండనలు విధించుచుండుటం జేసియే నాకు సమవర్తి యనియు, యముఁడనియు ధర్మరాజనియుఁ బహువిధములయిన పేరులు గల్గినవి.

ఈదినమున మహావిచిత్రకరమైన పాపంబు లొనర్చిన ప్రాణు లనేకమంది విచారింపఁబడుదురు. నాపుణ్యోదయవశమున భూలోకమునఁగల మహాపురుషులందఱు వారివారికార్యంబులకొఱకువచ్చి యీలోకమున నీస్థానమున నీసభ నలం

కరించియున్నవారు. ప్రజల నతిధర్మమార్గముగాఁ బరిపాలించు
మనునిభులైన రాజచంద్రులును నిరతాహితాగ్నిపరులును బరమే
శ్వరధ్యానమానసులును బరోపకారపారీణులునగు బ్రాహ్మణోత్త
ములును విచ్చేసియున్నవారు. ఈమహాపురుషుఁడీసభ నలంకరిం
చుట శ్రీమదాదినారాయణమూర్తి ప్రేరణమేగాని వేరులేదు.
అనుజ్ఞనొసంగితిరేని ప్రేతల రావించి విచారించెద” ననిన
సభ్యులందఱు నానందమొంది మంచిదనిరి. “దూతలారా! నేఁ
డు నొద్దెచ్చియున్న ప్రేతల నొకరొక్కరినే తీసుకొని రం”డని
నమాత్రముననే యాసభయంతయు భయముచెందునంతటి
హుంకారములచే నిరుపుర క్రూరాకారుఁ డొకపురుషు నిచ్చ
కొనిగ్రుడ్డుచు లోనఁ బ్రవేశించి సమవర్తికెదుట నిలువంబెట్టి
రి. యాప్రేతను జూచినమాత్రముననే యాసభలోనున్న యొక
బ్రాహ్మణుఁడు కనురెప్ప వ్రాల్పక యాతని నెగాదిగఁ జూచి
యేమియో మాట్లాడ నుంకించి మిన్నకుండె. ఋషియైయున్న
నరేంద్రచంద్రమహారాజును యాతనిం గాంచి యేదియో భ్ర
మ చెందుచుండె. నంత “చిత్రగుప్తా! యీప్రేతయొక్క
వృత్తాంత మీసభవారికి వినుపింపు”డనిన మహాప్రసాదమని
చదువుట కుపక్రమించె. ఇతఁడు గోదావరీనదీతీరమున మహేం
ద్రవరమను పట్టణమున నరేంద్రచంద్రమహారాజుచెంత మంత్రి
యైయుండె. నితనిపేరు కాళీభద్రుఁడు. ఆరాజేంద్రునకు బిడ్డ
లు లేక నైమిశారణ్యమునకు దపంబొనర్ప నేగుచు రాజ్యభార
మీతనియందుంచి వెడలె. నితఁడు బహుక్రూరుఁడును దురా
శాపరుఁడునగుటచే నచటికొన్ని దినములకే ప్రజలకు దండధరుఁడై
దోఁచుచుండె. దైవోత్సవములు నిల్పివైచె. బ్రాహ్మణవృత్తుల

కు బన్నులు విధించె. దేవాలయములు పడగొట్టించి రాజ్యాం
గవిషయికస్థానములం గావించె. పలువిధములైన పన్నులచేఁ
బ్రజలను వేధింపఁదొడఁగె. యేమనుజుఁడేని పన్నొసంగుట కా
లస్య మొనర్చెనేని యతనిగతి యమబాధయే మేలనుపించు
చుండె. బ్రాహ్మణులన్న యీదురాత్మునికి మహాద్వేషము.
ప్రజోపయోగకార్యము లొక్కటియు సల్పఁడయ్యె. ధర్మాల
యములు నన్నసత్రములు నిల్పివేసె. పరగణములకును మండ
లములకును దేశములకును దనవారి నధికారంబు లొసంగె.
ఆదేయధికారమునందున్న తనవారికి నితరులకు నెలవేతనము
లందఁ బక్షపాతమొనర్చె. వర్ణాశ్రమాదులు చక్కఁగా విచా
రింపఁడయ్యె. జారులు చోరులు ప్రబలిరి. వారిబాధచేఁ బ్రజ
లెంత మొత్తుకొనినను నిశ్చయమును విచారింపక బలవంతుఁడై
యెవ్వరు ద్రవ్యమొసంగెదరో వారికే మేలొనర్చు నధికారులను
నియమించి వారియోగ్యత తాను బరిశీలింపక ప్రజాద్రోహ మొ
నర్చె. కాఁపురము లొనర్చుటే కష్టమయ్యె. క్షామకాలమున బీద
ల కన్నవసతు లొనర్పక ప్రజలకు పన్నులసౌకర్యము గూర్పక
యెంతవేఁడుకొన్నను నప్పులియ్యక సర్వులను గోడుగుడుపించె.
ప్రజలచేఁ బలువిధములు లాగినద్రవ్యమంతయు వేతనములు
మొదలగు నెలవులుపోను నికరలాభమును రాజభాండారము
నందుంపక తనస్వగృహంబున నిలువ గల్పించె. నాద్రవ్యమును
స్వకార్యములకును బ్రజలకు సంబంధములేని కార్యములకును
వ్యయపఱచుచుండె. తానెచ్చటనో యెవ్వరికిఁగానరాక మహాం
తఃపురమం లో జేరుకొని తనవైభవములయందే తనవిలాసముల
యందే ప్రొద్దుపుచ్చుచు ప్రజలుతమకష్టసుఖములు చెప్పుకొను

టకే వీలు లేనట్టును బహుప్రయత్నములచే నతని జూచునంతటి ముఖ్యకార్యమైనయెడల నాతనిసర్వస్వమును విక్రయించినను నాతనిదర్శనమున కయ్యెడి శులుకములకు చాలనంతటి నిర్బంధముల నేర్పఱచి క్రూరుఁడై వర్తిల్లె. ఆరాజేంద్రునిమిత్రుఁడైన సుబ్రహ్మణ్యశర్మయొక్క సర్వస్వము నపహరించి కట్టుబట్టలతో భార్యతో పలాయనమగునట్లు క్రూరశాసనమొనర్చె. దినమున కొకశాసనము నేర్పఱచి మునుపున్న శాసనానుసారము లభించియుండు ప్రజలయొక్క హక్కుల కంతరాయములు గల్పించె. నాసుబ్రహ్మణ్యశర్మ యిప్పుడు ప్రయాగయందున్నవాఁ" డనుచున్నంతనే నాసభలోనున్న యొకబ్రాహ్మణుఁడు లేచి "మహాత్మా! ద్రోహీ! నన్ను భ్రష్టుఁ బట్టించితివిగదరా పాపాత్మా!" యని లేచుచు "ఆ విద్యాసూర్యనారాయణశాస్త్రిగారు యీవిధి వేసయ్యా మా దేశపు సంగతి" యనిన సందఱు చిత్రప్రతిమలవలెఁ జూచుచుండిరి. వసుంధరుఁడా బ్రాహ్మణుని గాంచి "యోహో తామేనా? సుబ్రహ్మణ్యశాస్త్రిగారూ మీకే నాయింతటి కష్టబాధ పెట్టుట" యనిన "మహాత్మా! తామచ్చటనే యున్న నారాజసమునకు త్తమైయుండువియుండగా మేమెందెందో వెదకితిమి మీ నగరపత్రికల" ననుచున్నంతనే నరేంద్రచంద్రమహారాజుగారు "అయ్యా బ్రాహ్మణోత్తమా! సుబ్రహ్మణ్యశాస్త్రి నాప్రియమిత్రమా వందనములు. నేను మిత్రఘాతకుఁడను నాయందు కటాక్షింపు" మని దిగ్గునలేచె. నతని గాంచి యాబ్రాహ్మణుఁడు గుర్తింపలేక "మునీంద్రా! తామెవ్వరో గుర్తింపలేకయున్నాను. మీకంఠధ్వనిమాత్రము మారాజేంద్రుని బోలియున్నది" అనిన "మిత్రమా! ఆనరేంద్రచం

ద్రుఁడే యీద్రోహి" యనియె. సుబ్రహ్మణ్యశాస్త్రి యానంద మొంది బిరబిర నందఱిని ద్రొబ్బుకొనుచు జనుదెంచి రాజు నాలింగనము గావించుకొని "రాజేంద్రా! నీ కీవేష మేమి? సామంతరాజులు కానుక లొసంగుచుండ పేరోలగమున దేవేంద్రవైభవమున నుండెడు నీకీ దర్భ భస్మ రుద్రాక్ష జటావల్కలము లలవడియున్నవా హాతవిధీ! యెంతటివాని నేమిగతిబట్టించితి"వని దుఃఖించుచుండె. నపరాధస్థానమందున్న కాళీభద్రుఁ డచ్చటినుండియే "రాజేంద్రా! నరేంద్రచంద్రా! యీద్రోహి యీనీచుఁడు నీకు వందనం బొనరించుచున్నవాఁడు. నే జేసిన ప్రజాద్రోహమున కెడతెగని బాధ లనుభవించుచున్నాను. బ్రాహ్మణోత్తమా! నాకు గర్వభంగం బయిన దింకను నీకు నాపై ద్వేష మేని శాపం బొసంగుము. దగ్ధమయ్యెద" ననిన నా బ్రాహ్మణుఁడును రాజును నావల నూరకుండిరి. వారిం గాంచి సభయందు గూర్చొనియున్న మఱియొక పురుషుఁడు లేచి "రాజేంద్రా! మీదాసుఁడు వీరసేనుఁ డభివందన మొనర్చుచున్నాఁడు కరుణింపు" మనిన "యోహో సైన్యాధిపతీ! భేండాభైరవయుద్ధమందు నీవు వారిచేఁ జిక్కి భైరవునకు బలియైతివని కింవదంతి. క్షేమముగానున్నవాఁడవుగదా" యనిన "మహాత్మా! నాకథనంతయుఁ జెప్పతరముకాదు. తమదర్శనమైనందుకు సంతసించుచున్నా" ననుచున్నంతనే సద్దు సద్దని యమభటులచే వారింపఁబడియె. ధర్మరాజు భటులంజూచి "యీద్రోహిని స్తంభమునకుఁ గట్టివేసి మఱియొక ప్రేతను దీసికొనిరం"డని యాజ్ఞాపించె. మువ్వురుపురుషులను పాశములచే బంధించి ఘోరాకారులగు దూతలు వారిని గ్రుద్దుచు బాదుచు

చు వారు కుయ్యో మొఱ్ఱోయని మొత్తుకొనుచుండ సభలోఁ బ్రవేశపెట్టిరి. వారింగాంచి ధర్మరాజఘనరౌద్రాకారమున గన్నుల నిప్పులురుల పటపటమని పండ్లుగొఱికి హుంకరించినంతనే సభయంతయు భయమొంది నిర్విణ్ణులైరి. "చిత్రగుప్తా! వీరివృత్తాంతమేమో చదువు" మనిన చిత్తమని చదువుచున్నాఁడు. "భూమండలమున పాంచాలదేశమందు మణిస్యందనమను పట్టణమున విభావసుండను రాజుకలఁ డాతనికి భువనమోహినీదేవి యనఁగల యొకతెయే కుమార్తె. పుత్రులు లేరు. ఆతనిపినతండ్రికొమారుఁడు దుశ్శీలుఁడనువాఁ డితఁడు. ఇతనిపెద్దకొమారుఁడు శంబరవర్మ. ఇతనిచిన్నకొమారుఁ డులూకసేనుఁడనువాఁడు. మఱియొకఁడు" అనుచుండగానే సుబ్రహ్మణ్యశర్మ సూర్యనారాయణశాస్త్రి దిగ్గున లేచి "అయ్యో వీరాయరణ్యములోనే చచ్చిపోయిరే. మఱల నిచ్చటికెట్లువచ్చిరని మరల యోహో యిదియమలోకముగదా" యని సిగ్గుచేఁ గూర్చుండిరి. మఱల సద్దు సద్దని భటులకరతాళధ్వను లుప్పతిల్లె. చిత్రగుప్తుఁ డిట్లుచదివె. "ఆరాజునకు పుత్రులు లేనందున దుశ్శీలుఁడు ప్రతిదినము రాజుచెంత కరిగి రాజేంద్రా! మీకు పుత్రులు లేరు. పుత్రులు లేనివారలకు గతులు లేవని శాస్త్రములు ఘోషించుచున్నవి. దత్తపుత్రునైనను స్వీకరింపవలెను. ఇదో నారెండవకొమారుఁ డులూకసేనుని నీకు దత్తొసంగెదఁ గైకొనుమని చెప్పుచుండె. నారాజేంద్రునకు దత్తుగొనుట యిష్టము లేదు. ఈతఁ డీప్రస్తావన దెచ్చినపుడంతయు దుశ్శీలా! నాకేకపుత్రికనే నాబిడను బాసియుండఁజాల నెవఁడైనా తగుమైన వరునకొసఁగి యీరాజ్యమిచ్చి యింటనే నిల్పుకొని

రెద. నావల వారికొకపుత్రుఁడు గలిగెనేని వాఁడే వంశకర్తయగునని చెప్పుచుండె. దుశ్శీలునకు రాజ్యాపేక్షచే నామాటలు రుచింపలేదు. ఒకదినము తనకొడుకును దాను గలసి యీభువనమోహిని భూమియందుండుటచేఁగదా దత్తుతీసికొనుటకు రాజొప్పకయున్నాఁడు. ఈమెను సంహరించితిమేని విధిలేక అపుడు దత్తుతీసికొనును గనుక ఆమెను సంహరింతమని సమయము వేచియుండిరి. ఆభువనమోహినీదేవి ప్రతిశుక్రవారమునాఁడును భువనేశ్వరీదేవికి బూజలొనర్చి వచ్చుచుండుట వాడుక. యొక దినమునం దట్లు పూజించి వచ్చుచుండ నీముగ్గురు తమ వేషముల మార్చుకొని వికారాకారములతో దుశ్శీలుఁడు వీరుఁడనియు, శంబరవర్మ శకుంతుఁడనియు, నులూకసేనుఁడు కౌశికుఁడనియును మారుపేర్లు పెట్టుకొని చోరులవలె నామెను సంహరించుటకు నోటబట్టలు దూరిగి, కాలుచేతులు బిగియఁగట్టి హిమాలయారణ్యములోని కెత్తుకొనిపోయి యడవియం దొక పాడుదేవాలయమునందుంచి చంపుదమా వలదా యని యోచించుచుండఁగా యీసభయందున్న సుబ్రహ్మణ్యశర్మ సూర్యనారాయణశాస్త్రిగారు వీరలవలనఁ గొంతయాలస్యమగుచుండె" ననుసరికి సభయందు గూర్చొనియున్న యొక రాజపురుషుఁడు లేచి "ఆహాదురాత్ములారా! దుశ్శీల శంబరవర్మ యులూకసేనులారా! పాపాత్ములారా! మీరేనా నాబిడ్డను యడవులపాలొనర్చి చంపివేసితిరి. అయ్యో నాచెంతనుండి నాబిడ్డను వెదకువారివలె నెంతో పశ్చాత్తాపమొందుచు నెంతటికపటనాటకమును జూపుచుంటిరిరా ద్రోహులారా" యని యఱచుచున్నంతనే స్త్రీజనమధ్యముననున్న భువనమోహినీదేవి లేచి

"అవ్వా. క్షేమముగా నున్నావా? నేనిందే యున్నా" ననియె. నారాజునకు దిక్కుదోచక యిది యేమో యని స్త్రీజనము లెట్లు చూచె. భువనమోహినీ దేవి లేచి నిలచియుండె. నామెను గాంచి యింతని తెలిసి చెప్ప శక్యము గాని యానందముచే "తల్లీ సుఖముగా నున్నావా? నేను ధన్యాత్ముండను. ప్రాణవంతురాలవై యున్నావుగదా! యీదురాత్ములు నీ కెంతకష్టములు గలిగించిరో? హా పరమపురుషా! నారాయణా! నాబిడ్డను మరల నాకొసంగితివే తత్ప్రసాదమునకు కృతజ్ఞుండనో" ననుచున్నంత వసుంధరుండు తనమనంబున "నోహో! యీమహానుభావుండు మా భువనమోహినీతల్లి పతి యనుమాట యథార్థమై యుండవలయు నిమ్మహాసియుం డీలోకమున నెట్లు చనుదెంచెనో యీసుబ్రహ్మణ్యశర్మ సూర్యనారాయణశాస్త్రులు గా రెట్లు వచ్చిరో యీసభ పూర్తియైనపిమ్మట విచారింపవలయు. చోరులరూపకముగా నీదురాత్ములు మాయూరాదిమచ్చరము చూపించియున్నారు. వీరు చోరులు కారు యేమియో గురుద్రోహపరులై యీకాంతను జంపుటకుం దెచ్చియుండవలయునని నేనాండనుకొన్నట్టియు యున్న" దని యోచించుచుండంగా మరల సట్టు సద్దను భటులకరతాళనులచే సభ నిశ్శబ్దమయ్యె. అంత చిత్రగుప్తుండు మరల చదువ నుపక్రమించె. "ఈదురాత్ము లా బ్రాహ్మణులను బాధించి స్తంభములకు గట్టివేసి చంపడమునకు నిశ్చయించుకొని పోవుచుండ నాలుదిక్కులంతయు మారుమ్రోగునట్లు ప్రాణములపై యాశవదలి యరచుచున్న భువనమోహినీదేవి యార్తధ్వని విని బేతాళుని బంధవిముక్తికొఱకును, భేండాభైరవసంహారముకొఱకును ప్రతిజ్ఞ యొనర్చి బదరికారణ్యమునకుం బోవు

చున్న శ్రీకళాభానువసుంధరుం డతివేగముగాఁ జనుదెంచి
వీరిని దన్ని, యామెను దేవాలయమునందున్న బ్రాహ్మణులను
గట్లు విడిపించి యీమువ్వురిప్రాణసంరక్షణ మొనర్చె" ననుస
రికి సుబ్రహ్మణ్యశర్మ మఱల లేచి "మహానుభావా! మహాపు
రుషా! వసుంధరా! నీవేనా కళాభానువసుంధరుండవు. మా
రాజకుమారుఁడైన నీవలన మేమందఱు రక్షింపఁబడియున్నను
నిన్ను దెలిసికోలేమైతిమే తండ్రీ నేను యోచించితి నీప్రతాప
ము, నీవిద్యానైపుణ్యము, నీదయారసము. ఈకాలమున వసుం
ధరుఁ డనువాఁడు గలఁడా యనియుంటిమి. ఇపుడు నా మనస్సం
దేహము తీరియున్నది. నాయనా యెంతమందిని ప్రాణాపా
యమునుండి తప్పించియున్నావు. ఎట్టి దుర్మార్గులను మట్టుబెట్టి
యున్నావు. ఇరువదియైదుసంవత్సరముల కెంతటిప్రతిష్ఠావం
తుఁడవై యున్నా" వని పొగడుచున్న నరేంద్రచంద్రమహారా
జునకు సంతోషమున బ్రజ్ఞలేక కొంతవఱకు స్తబ్ధుఁడైయుండి
దిగ్గున లేచి, "అయ్యో కుమారా! నీవేనా కళాభానుఁడవు. చి
న్నతనమందు ఋషులచెంత విద్యాభ్యాసమునకు విడిచినదా
దిగా నిన్ను జూడకుండినందున గుర్తింపలేకపోయితి. తండ్రీ
తగుసమయమున నే వచ్చి మాతల్లిని పెద్దపులిబారినుండి తప్పిం
చి, మాతృఋణము దీర్చుకొంటివి. ఎంతటివాఁడవైతివప్పా"
యని కళాభానుని గట్టిగా నాలింగనము చేసికొని నిలువఁబడి
యె. స్త్రీజనములయందున్న ప్రియంవదాదేవి లేచి "కుమా
రా! కళాభాను! వసుంధరా! నాప్రాణదాతా! తండ్రీ! మఱల
నిన్నీనాఁటికి జూడగంటి. యేదీ యిచ్చటికరుదెంచి నాకొకము
ద్దొసంగి పొమ్ము కుమారా" యనిన తండ్రిబాహువులలో

నాలింగితుఁడైయుండి విడిపించుకొని తండ్రికి నమస్కరించి, తల్లి కచ్చటనుండియే వందన మాచరించి నిలువంబడియె. సభ్యులందఱు కన్నుల నీరునించిరి. భువనమోహినీదేవి తనదండ్రిని గన్గొంచు నానందపరవశయై తనభర్తయశస్సునకు ద్విగుణీకృతానందపతియయ్యె. సుబ్రహ్మణ్యశర్మ ప్రియంవదాదేవులుఁ గుశలప్రశ్నలారసె. తామందఱు మఱల నొకచోఁ జేరినందులకు శ్రీపాదుఁడు మైమఱచియుండె. ఆవెంటనే విభావసుమహారాజుగారు లేచి "కళాభానువసుంధరా! నీకు జయమగుఁగాక! నాబిడ్డను బ్రతికించి పుణ్యము గట్టికొంటివి తండ్రీ" యనుచున్నంత "రాజుగారూ! యీమహానుభావుఁడు చోరులబారినుండితప్పించుట కొకయుక్తి పన్నాఁడు. ఇంకను మహాయసాధ్యకార్యమొనర్చి నీపుత్రికను రక్షించియున్నాఁడు. నీపుత్రికనేగాదు ప్రపంచమునం దెందఱోప్రాణములఁ రక్షించియున్నవాఁడు వినుమని శ్రీపాదుఁ డిట్లుపలికె, చోరులబారినుండి రక్షించి యీపాడుదేవాలయమునందుంచె. ప్రభాతంబగుటయు నిత్యకృత్యములకై యందఱు నెడలిరి. మీసుత నొకతెయే యుండుటఁగాంచి భేండాభైరవభటు లెత్తుకొనిపోయిరి" యనఁగానే అయ్యో అని రొమ్ముమోదుకొని విభావసుఁడు దబ్బున నేలకుఁ బడియె. మఱల నాతనిఁ గూర్చుండఁబెట్టి జరిగినకథ చెప్పెద. మీరుభయపడక వినవలయునని సేదదేర్చి "అట్లెత్తుకొనిపోయియున్న సమాచార మెఱింగి అంతకుమునుపే భేతాళునికొఱకు ప్రతిజ్ఞచేసియున్నవాఁడగుటచే నరనారాయణాశ్రమంబునఁ దపం బాచరించి వారిని మెప్పించి వారివలన ననేకాస్త్రశస్త్రములం బడసి వామదేవమహర్షివలన హయరత్నములు రెంటిని సంపాదించి భై

రవాశ్రమమున కరిగి, వేయిమంది చార్వాకుల వేయిమంది భైరవానుచరుల మూఁడునూర్లు గుఱ్ఱముల నలువదిరథికులను దానొక్కఁడే మైదుఁగడియలలో ధ్వంసమొనరించి భైరవశిలను నూఱుశకలంబు లగునట్లు పగులఁగొట్టి ఖేండాభైరవుని సంహరించి మీసుతను బలిగాకుండా ప్రాణసంరక్షణమొనర్చి నా ప్రాణరక్షణమొనర్చి బేతాళునికట్లు విడిపించి మహోపకారం బొనర్చిన మహానుభావుఁ డితఁడే"నని చెప్పినమాత్రముననే విభావసునకు నరేంద్రచంద్రునకు దిగులువొడమె, "ఆహా! ఖేండాభైరవుఁడు సంహారమాయెనా యాయాశ్రమ మంతమైనదా"యని దిగ్భ్రమఁజెంది కళాభానుని జూచుటకే భయపడిరి. నరేంద్రచంద్రునకు నాపుత్రుఁ డింతటిప్రతాపప్రభావవంతుఁ డయ్యెఁగదా యని సంతసము పట్టఁజాలకుండె. విభావసుఁడు కళాభానుని కేయివిధములఁ బొగడుచుండగా నద్దు నద్దు యను భటులకోలాహలములు వినుపించె నంత మఱలఁ జిత్రగుప్తుఁడిట్లు చదివె. "భువనమోహినిని దమభారినుండి తప్పించె ననురోషముచే మోసగించి కళాభానుని చంపవలెనని యొకభయంకరముగు గుహలోఁ ద్రోబ్చి ద్వారములను బలమైనశిలల పొందుపఱచి వచ్చినదురాత్ములు వీ"రనునంతనే యాదురాత్ముల నచట కట్టివేసి మఱియొకప్రేతను దీసికొనిరమ్మని యముఁ డాజ్ఞాపించె. దూతలొకపురుషుని బట్టుకొనివచ్చి యాతని యెదుట నిలువంబెట్టిరి. చిత్రగుప్తా! యితనిపాపములేవో చదువుమన్న "యితఁడు మణిస్యందనేశుఁడైన విభావసుమహారాజుగారిచిన్న భార్యమేనల్లుఁడు. ఇతనిపేరు లోమకేశుఁడు. భువనమోహినీదేవి నితనికొసంగవలెనని తల్లిదండ్రు లనుకొనియుండిరి. ఆమె సమ్మతింపక

కళాభానువసుంధరుని వరియింపవలెనని యుండె. నామెను
చోరుల బారింబడినప్పటినుండి యామెను వెదకుచు నరణ్యము
లలోఁ దిరుగుచుండి దేవాలయమునం దా కాంతను రక్షించియు
న్న కళాభానుని తేజఃప్రతాపములం గాంచి యత్సముందట
తాను భూపప్రయోజనము లేదనియు సీతయుండిన తనకా
భువనమోహిని దక్కదనియు, నేవిధముననైన సీతని మోస
గించి చంపవలయునని నిశ్చయించి సమయము వేచియుండి
మోసగించి పెద్దపర్వతమునుండి జరతలోనికిం ద్రోబ్బిన మహా
ద్రోహి. పతివ్రతాశిరోమణియైన భువనమోహినీదేవిని కామ
వికారోక్తులచే మనసు నొప్పించిన పాపాత్ముఁడితని కేమిశిక్ష
యునర్పవలెనో తామే యోచింపవలె"నని చదివి చిత్రగుప్తుఁ
డు చాలించె. సభ్యులందఱు "అయ్యో పాపాత్మా! యెంతటి
క్రూరకృత్య మొనర్చియున్నవాఁడీద్రోహి" యనిరి. జరతలోఁ
బడి యెంత బాధ చెందితివో కుమారా! యెట్టియిక్కట్టులకుఁ
బాల్పడియున్నవాఁడవని నరేంద్రచంద్రుఁడు కళాభానునిశిరం
బు నివిరి దుఃఖించె. సుబ్రహ్మణ్యశర్మయు శ్రీపాదుండును
కళాభానునిం గాంచి "మహాపురుషా! ఆగుహాలో ద్రోయఁ
బడినపుడును, జరతలో బడినపుడును నీ వేవిధముగాఁ దప్పిం
చుకొంటివో, మరల నిన్ను జూచుభాగ్యము మాకు లభ్యమ
గుటెట్లనో మాకెఱుంగింపవలె"నని యడిగిన లేచి నిలువంబడి
మేఘగంభీరవాక్కులచేత నక్కథయంతయుం జెప్పి కూర్చొని
యె. అందఱు మహాశ్చర్యమొంది యవతారపురుషుండవని పొ
గడుచు జరతలోఁ బడునపు డెవరో పట్టుకొని యిసుకతిన్నెపైఁ
బరుండఁబెట్టినట్లయ్యెనని చెప్పితిరిగదా! అట్లొనర్చినవారెవ్వరో

మమ్ము సభయందుఁ జేర్చినవారెవ్వరో తలంచుకొన్న నెంతయో
చిత్రముగాఁ దోఁచుచున్నది. ఇదియంతయు నీతపఃప్రభావమో
నీపరాక్రమవిశేషమో యని సభయంతయు బలువిధముల
ననుకొనుచుండ నొకమెఱుపు వొడమె. నందఱు కన్నులుమో
డ్చి తెఱచుసరికి విభావసుమహారాజు, భువనమోహిని, శ్రీపా
దుఁడు, విశ్వావసుశర్మ, సూర్యనారాయణశాస్త్రి, సుబ్రహ్మ
ణ్యశర్మ, నరేంద్రచంద్రమహారాజు, వీరసేనుఁడు, ప్రియంవ
దాదేవి, సుశీల, కళాభానుండును మఱియు బంధితులైయున్న
దుశ్శీల, శంబరవర్మ, యులూకసేన, లోమకేశులు దప్ప మిగత
సభ్యులం దెవరినిగన్నను భూతప్రేతపిశాచములై యుండిరి.
సభాధిపతియైనయముం డంతర్హితుఁడయ్యె. సభయంతయు
నిర్విణ్ణముచే నిశ్శబ్దంబై చూచుచుండ గుహ మహానాస వైనా
యక లాలాజిహ్వ పింగాక్ష రోహిణకర్మ కరాళ లోహితా
క్షాది భూతంబులు గొల్చుచుండఁ బెద్దత్రిశూలము ధరించుకొ
ని బేతాళుఁడు కళాభానున కెదుట నిలచి "జయ కళాభానువ
సుంధరా! భేండాభైరవసంహారవీరా! సర్వకళాకలాపభోజా!
వసుంధరా! విజయీభవ"యని పొగడె. శ్రీపాదాదులు విస్మ
యులై చూచుచుండిరి. బేతాళుఁడు శ్రీపాదాదులం గాంచి
"సభాసదులారా! భువనమోహినీదేవిని వెదకుచుఁ జనుదెంచిన
విభావసుమహారాజు నవశుంగా నొనర్చి, దత్తసహోమాదు
లొనర్చ నొడంబఱచి మీయందఱసమక్షమున యీమశ్శీ
లాదుల శిరంబులు నమలి దేహము లగ్నికుండమునందు ద్రో
బ్చిన ట్లగుపఱచి యచ్చటినుండి యీడ్చుకొనివచ్చి నాఁటనుండి
వీరితప్పిదములకుఁ దగుప్రాయశ్చిత్తముగా యమదండనయే నే

లనుపించునంతటిబాధలు పెట్టుచుండి మిమ్మాదఱిని యీసభ
చేర్చి వీరికార్యాగ్రముల బయలు బెట్టినవాఁడను నేనే. ఈమహా
పురుషుఁడు జరతారోఁ బడుచుండ సీతనింబట్టుకొని యిసుకతిన్నె
పై పరుండఁబెట్టి యేవిధమైన బాధ లేకుండునట్లొనరించి, ఆ
వల లోమకేశునికి భువనమోహినీస్వరూపమున బాధలు పెట్టి
తలక్రిందుగా వ్రేలదీసినవాఁడను నేనే. భోండాభైరవసంహారమై
నంతనే యీతని యాజ్ఞచే భువనమోహినిదేవి నాదేవాలయ
మూగుంచక యీనాగలోకంబునం గుద్యానవనసౌధంబునం
దుంపఁ దోల్లి నాచే రక్షింపఁబడిన సుశీలాదేవినిసహా దెచ్చి
యిచటఁ జేర్చి మీకన్యోన్యసందర్శనం బొనరించి యీమహాను
భావుని మనస్సంతోషం బొనరింపఁ బ్రయత్నించినవాఁడను నే
నే. ఆహా! యీసహాయము లిమ్మహాత్మున కేమాత్రమో యి
తం డొనర్చిన జగదద్భుతాద్వితీయప్రతాపసహాయము నిది
చెప్ప నాకు సిగ్గగుచున్న" దని చెప్పుచున్నంతనే నరేంద్రచం
ద్రుఁడు కుమారుని దేజఃప్రతాపముల కానందమొంది తనకు
త్రైలోక్యసింహాసనాధిపత్యము వచ్చినంతటి సంతోషమున
నుబ్బి దిగ్గునలేచి కుమారుని గౌఁగలించుకొని యావల బేతా
ళుం గాంచి "భూతాధీశా! నాపుత్రుని రక్షించి మఱల నేను
భూమియందుండునట్లొనర్చిన పుణ్యమూర్తి"వని పొగడి కూ
ర్చొనియె. సుబ్రహ్మణ్యశర్మ లేచి "భూతరాజా! నాకూఁతురు
నా భోండాభైరవుని బారినుండి రక్షించి నామనస్సంతోష పెట్టి
తివి మహాత్మా" యని పొగడి కూర్చొనియె. సూర్యనారాయ
ణశాస్త్రియు, విభావసుండును లేచి "కళాభానువసుంధరా!
మాబిడ్డలను రక్షించి భూతరాజుం గాపాడి శాశ్వతయశంబుఁ

జెందితివి. నీయట్టికరుణామయుని మేమెందును గానలే” దని పొగడి కూర్చుండిరి. బంధితులు నలువురు బహుబాధల నొందినవారగుటచేఁ దట్టుకొనలేక, లజ్జచేఁ దలవ్రాల్చియే “మహాత్మా! వసుంధరా! మే మపరాధులము. మాతప్పిదమునకుఁ దగుదండన యీభూతరాజే యొనర్చి యున్నవాఁడు. ఇఁక తట్టుకొనలేము. ఇష్టమున్న నమ్ము విడచిపెట్టుము. అటులేకున్న నొకటేతూరి మాశిరంబులం ద్రుంపుము. నీవు కరుణామయుండవు. బహుమందిని రక్షించిన క్షత్రియోత్తమునకు మమ్ము రక్షించుటొక యెక్కువగాదు. శరణ్యుండవు, తేజోమూర్తివి. కల్యాణభూయిష్ఠుండవు. పుణ్యపురుషా! ఇదే వందనశత మర్పించెద” మని వేఁడుకొన్నవారి ప్రార్థనవిని వసుంధరుఁడు బేతాళుంగాంచి “భూతాధిపా! ఈయపరాధులకుఁ దగుశిక్ష యొనర్చియున్నవాఁడ విఁక వీరికి బంధనమో విముక్తియో మనకు సంబంధించినదిగాదు. విభావసుమహారాజుగారికిని వారిపుత్రికకును సంబంధించియున్నది. వారల కిష్టమున్న విడిచిపెట్టనగును. లేకున్న ఖండింపనగునని చెప్పుచు, అపాంగవీక్షణముల భువనమోహినింగాంచి చిఱునవ్వుచే నూరకుండె. “సర్వస్వతంత్రులైన మీరు మాకప్పగించుట న్యాయముగాదు. మీరెయ్యది యొనర్చినను మాకు సమ్మతమే”నని చెప్పి వారిద్దరు మిన్నకుండిరి. వారందఱీరీతి మరల ప్రసంగించుట కుపక్రమించిరి.

కళా:—సుబ్రహ్మణ్యశర్మగారూ! కాళీభద్రునివిషయమై మీరేమి చెప్పిన నట్లొనరింపనగును. మీయభిప్రాయమేమి?

సుబ్ర:—బ్రాహ్మణులు తమకుఁ దెలిసిన వేదచోదిత ధర్మము వింతకుమునుపే స్మృతులుగా వ్రాసియున్నవారు. యేయ

పరాధికిఁ దగుదండనం బెయ్యదియో విమర్శించిన నందే యగపడును. అందున నీకుఁ దెలియనిధర్మములు, ధర్మసూక్ష్మములు గలవే? నాపైన నీదురాత్ముని శిక్షావిధి చేయకుము. నీయిష్టము.

నరేంద్ర:—భూతేశా! బ్రాహ్మణోత్తములారా! నాకొకటి తోఁచుచున్నది. మీరందఱు సమ్మతింతురేని విమర్శించుచున్నవాఁడ.

అందఱు:—ఆహా! స్వర్ణమునకు సుగంధమబ్బినట్లగదా మహానుభావా! సత్యమూర్తీ! నీతీర్మానమును గాంచి దేవేంద్రాదులైనను దృప్తిఁజెందుదురే మేమెంతవారము? యీశిక్షావిధి మీరే విమర్శింపవలయు.

నరేం:—కాళీభద్రుఁడు బహుకాలమునుండి నాచెంత మంత్రిపదవియందుండియు నీతనిదుర్గుణములు వెల్లడించకుండుటం బట్టియో లేక నేనుగమనించకుపేక్ష సేయుచుండుటం బట్టియో నివురులుచుండిన అగ్ని మండినది. అట్టిదుర్గుణములను విచారించకుండుటచేఁ బ్రథమతప్పిదము నాయందలవడియున్నది. మఱియు రాజు ప్రజాద్రోహియై స్వలాభపరుఁడై నిరంతరమును వహించి పరిపాలించెనేని అట్టిదురాత్ముఁడు అట్టిచండాలుఁడు అట్టివంశనాశకుఁడు శరీరమును విడిచి యమలోకమున దమిస్ర అంధతామిస్ర రౌరవాది మహానరకములఁ బహురోమాయుతవత్సరములు యాతనలం జెందుచుండునుగాన నీతఁడొనరించిన గొప్పతప్పిదమునకు మన మెంతటిక్రూరదండన విధించినను స్వల్ప

మే. రాజదండన మొందువారికి యమదండన లేదని చెప్పా దు రందుచే నీతనికి మనమేవిధమైనదండన యొనర్పక విడిచిపెట్టనగును. లోసుకేశుఁడు నాకుమారున కెక్కుడవకీడొనర్చి యున్నవాఁడైనను నేను సహించితి. నాపుత్త్రుఁడు ప్రతాపభాస్కరుఁడై యశఃపూరితుఁడై నేఁడు నాకగపడుట యిది నాకు సంతోష కాలము. ఈతనికేవిధమైనదండనయొనర్చినను విభావసుమహారాజుగారు సమ్మతించినను వారి దేవేరికి సంతాపకరముగా నుండును. భువనమోహినీదేవి కొఱకై యడవులలో నిడుములు బడియున్నవాఁడగుటచే నాతనిశిక్షింపక విడచిపెట్టుటయే ధర్మము. వారివారిపాప కృత్యములకు దగుదండన యమలోకములో ననుభవింపఁగలరు. ఇఁక దుశ్శీల శంబరవర్మ యులూకసేనులొనర్చిన యపరాధ మపారమైనది. ఇందున కెంతటికఠినదండనయుఁ జాలదు. వీరు విభావసుమహారాజుగారికి ముఖ్యజ్ఞాతులై యున్నవారు. వీరిని ఖండించినంతట పుత్రికాలాభసంతోషసాగరనిమగ్నుండైన యమ్మహారాజున కశుచి నాచరింపవలసివచ్చును. వారివారి ఘోరకృత్యమునకుఁ బశ్చాత్తాపముచే వారే నశింతురుగాత! మనమేటికి సంతోష కాలమున నిట్టికాఠిన్యం బవలంబింపవలయు నిదియే నాయభిప్రాయము.

అనినమాత్రముననే సభవారును భూతరాజును మహాసంతోషమొంది యిట్టికరుణాపయుద్రునిగన్న కడు పింకెట్టి దయారసము వెల్లిగురియుచుండునో గణియింపఁగలమే? ధర్మ

ము. సత్యము. సాధువాదము జయము. స్వస్తి యని పలువిధములచేఁ బొగడిరి. కళాభానుఁడు బేతాళునితో,

కళా:—బేతాళా! నామిత్రులు, సర్వశాస్త్రకోవిదులు, నాకై యెంతటిపనికైనను వెనుదీయనివారు, నాప్రతిజ్ఞాపరిపూర్ణవేళలయందు బంధితుఁడైయున్న నీకాహారమొసంగుచున్న పుణ్యాత్ములైన శబరార్భకుల నిరువదియైదువేలమందిని యిచ్చటికిం దోడ్తెర భూతముల కాజ్ఞనిడుము.

విశ్వా:—ఆహా! ఆనాఁ డడవియం దశ్వత్థవృక్షంబుపై బంధింపఁబడి శబరార్భకులచే నాహారము గొనుచుండిన భూతమవు నీవే ననుకొన్నాను. నీవు పిలుచుచుండినను భయముచేఁ బర్వెత్తిపోయితిని. బేతాళరాజా! నన్ను మన్నింపుము.

బేతా:—నిదానించిచూచి యోహో తామా స్వామివారూ! బహుధైర్యశాలురు. నేను బిలచుచుండినను భయములేదని చెప్పుచుండినను నాకు బదులుచెప్పక మాటాడక తిరిగి చూడక గోచియూడిపోవుచుండ జుట్టువీడిపోవుచుండ యొకపత్రిక జారి క్రిందఁ బడిపోవ బరువెత్తిన విశ్వావసుశర్మగారు తామేగదా! నేనంత మంత్రపాశములచే బంధింపఁబడి బాధనొందుచుండినను యీబ్రాహ్మణునియవస్థచూచి నాకు విపరీతము నవ్వువచ్చినది. కళాభానువసుంధరా! భువనమోహినీదేవి యీతనివెంటనే నీకు సందేశవార్త నంపియుండినది. నన్ను గాంచి భయపడి జారి పోఁగొట్టుకొన్న యాకమ్మ మనశ్రీపాదశర్మ సుశీల నన్వేషించుచు

వచ్చి యచ్చటచ్చటఁబడియుండినఁ గైకొనిబదరికారణ్యము న నీకు గాన్పించెను. నితఁడామార్గముగాఁ బోవుచుండుట నేఁ గాంచితినిగాని పలుకరించిన నితఁడేమిగతి బట్టునో యని యూరకుంటిని. ఈవిశ్వావసుశర్మగారియవస్థ తలఁచుకొన్నప్పుడంతయు నాకు నవ్వువచ్చుచున్నది.

కళా:—బ్రాహ్మణుఁడు పాప మాతఁడే మటువంటిబాధల ననుభవించి యున్నవాఁడు. ఇతఁడు ధైర్యశాలి యనియే చెప్పనగునని విశ్వావసుశర్మగారూ నాఁడు హరిద్వారము నందు జూచియుంటిని. మఱల మిమ్ముఁ జూడలేదావిశ్వావసముచే నాకొఱకై బహుబాధల నొందియున్నవారు. మీ ఋణము నే నెపుడు దీర్చుకొనవలయు.

విశ్వా:—మహాత్మా! భువనమోహినీదేవి పాణిగ్రహణమహోత్సవసమయ మేతెంచుచున్నది. ఇఁక నాఋణము దీరుట కెంతయో కాలము కావలయునా? శ్రీపాదా! ఆజ్ఞ యేది? చదివెద ననిన కళాభానుఁడు వలదని సైగచేసె. భువనమోహిని ప్రసన్నవదనయయ్యె:—అపుడు బేతాళుఁడు, "మహాత్మా! శబరార్భకుల నేఁటికిచటికి రప్పింపవలయు"

కళా:—నే నిచ్చటనుండియే దిగ్యాత్ర మరుగవలయు. వారిచేఁ గొన్ని యాజ్ఞాపత్రికలు మునుముందుగా దేశాధీశ్వరుల కెఱుంగింపవలయు ప్రజల నాజ్ఞాపింపవలయు నందుకొఱకు.

బేతా:—మహాత్మా! కొన్ని యాజ్ఞాపత్రములప్రతులు నా

చెంతనున్నవి యవి విమర్శింపనగును. యీపత్రములు శ్రీపాదశర్మ చదువవలయును.

అని మూఁడుపత్రములోని సంగతులన్నియుఁ గ్రమముగాఁ జదివి శ్రీపాదుఁడు చాలించియూరకుండె. "భూతేశా! నాహృదయములో నెయ్యది యాచరింపవలెనని సంకల్పించియుంటినో అవియన్నియు నీ వెఱింగియున్నవాఁడవు. ఇంతటి మహాత్ముఁడవై యుండియు నాసీమనిచే నెట్లు బంధింపఁబడితివో ఘట్టిభావికాలగతు లెఱింగిన నీవా నాఁడు నీబంధవిముక్త్యోపాయమును మార్గమునందు నాకు రాఁబోవు గుహాప్రవేశాదు లెఱింగింపవైతి వేల? అని కళాభానుఁడనియె.

బేతా:—దేవా నేనేమి చెప్పుదును? ఆపాపి మంత్రపాశములు నన్ను బంధించుటచే నాశక్త్యాదియు స్ఫురింపకుండె. మేధాశక్తి లేకుండె. ఆఁకలియు బాధయు అఱచుటయు నిమూఁడును దేయులిచుండె. నెంతయో సాహసమున బదరికారణ్యమునకేగి నరనారాయణుల నాశ్రయింపుమని కొన్ని సంగతులుమాత్రము చెప్పితిననుచుండఁగా నాపట్టణమునకు నాల్గుదిశలనుండియు గహాకహార్భటులు సముద్రమునవలె ఘోషింపనయ్యె. నదియేమోయనిచూచుచుండగా లక్షలకొలఁది భూతములు పభాభవనముఁ బ్రవేశించి బేతాళకళాభానులకు వందనములొనర్చిరి. వారిగాంచి యేమిసమాచారమని బేతాళుఁడడిగె. కొందఱు: దేవా! తమయాజ్ఞానతి నాంధ్రదేశమునకేగి యాజ్ఞాపత్రిక నారాజుచెంత చదివితిమి. అతఁడొక లెక్కగొనక తిరస్కరించె.

నాతనితో యుద్ధమొనర్చి సైన్యమును బంధించి విజయన
గరంబునందున్న ప్రతినిధిని నారాజను బట్టికొని వచ్చి
యున్నాము. వీరే వారని చూపించిరి.

మఱికొందఱు: దేవా! తమయానతి నాజ్ఞాపత్రికలు గైకొని
పోయి ప్రతిభూపాలునకుం జూపించితిమి. భేండాభైరవునిసంహ
రించి బేతాళునిరక్షించియున్నవాఁడని విని కళాభానువసుంధ
రునాజ్ఞాపత్రికయన్నమాత్రముననే యాజ్ఞను శిరసావహించి
యభివాదపత్రికలుఁ వ్రాయుచుఁ గానుకలు సమర్పించియున్న వా
రు. రాజులందఱొసంగిన ద్రవ్యమంతయు నాంధ్రదేశమున మ
హేంద్రవరమున రాజభాండాగారముల, రాచనగరియందును
వేయేల? కోటకు లోపలిభాగమంతయు నించి వచ్చియున్న
వారము. హరిద్వారభూపాలుఁ డాజ్ఞాపత్ర మొప్పక మాతో
యుద్ధమొనరించి తట్టుకొనలేక యరణ్యములకుఁ బర్వెత్తె. మే
మాపట్టణమును స్వాధీనమందుంచుకొని కొన్ని భూతముల నచ
టను గొన్ని భూతముల నాంధ్రదేశమునకుఁ గాఁపుంచి వచ్చియు
న్నవారము. మీయానతిమేరకు పాంచాలదేశముజోలికిఁ బోవ
కరుదెంచితి మనిరి,

కొందఱు:—రాజోత్తమా! మీయాజ్ఞాపత్రములు గైకొని
ప్రతిపల్లెయందును ప్రతియూరునందును భేరీధ్వానముతో
నందఱికిం దెలియులాగు వినుపించితి మందఱు కళాభాను
వసుంధరుఁడు తమకు సార్వభౌముఁడని సంతోషించుచున్న
వారు. కొన్ని దేశములయందు ధనుర్ధారియైన కళాభానుని
ప్రతిమను శిలలయందు జెక్కించి జ్యోతులు మోయుచు

దేవుఁడని భావించి మ్రొక్కులు చెల్లించుచున్నవారు. కొన్ని పాండవులమిట్టలపై గల గుళ్ళకు ముందుపార్శ్వముల నాశిలలనాటి ప్రార్థనలు చెల్లించి పూజించుచున్నవారు. ఇండ్లయందు కళాభానుపటమును వ్రాయించుకొని యర్చించుచున్నవారు. కొందఱాపటములను మహావైభవముతో మహోదుత్సవము సేయుచున్నవారు. ఇదియే మావృత్తాంతము.

అనునంతలో ఘంటలుఘణఘణమ్రోయుచుండఁగా నొకవిమానము వియన్మార్గముననుండి వచ్చి యాసభామధ్యమునం దంతరాళముగా నిలువఁబడియె. అందొకసిద్ధపురుషుఁడు కూర్చొనియుండె. నాతనింగాంచి సభ్యులందఱు సాష్టాంగ నమస్కారము లొనరించిరి. కళాభానుండును నమస్కరించి నిలువఁబడియుండ నాసిద్ధపురుషుం డిట్లనియె. "కళాభానువసుంధరా! నీవు పుణ్యపురుషుండవు. అవతారపురుషుండవు. భేండాభైరవచార్వాకాది ప్రపంచద్రోహులను సంహరించి ధర్మస్థాపనమొనర్చుటకై శ్రీమహావిష్ణు కళాంశమున జన్మించి యున్నవాఁడవు. విష్ణుకళచే జన్మించి భానుప్రభచేఁ బ్రకాశించుచుండుటచే మహర్షులు నీకు కళాభానుండని నామకరణం బొనర్చి. ఇంకను నిన్ను లోకైకవీరుండనియు, సకలవిద్యాభోజుండనియు, వసుంధరుండనియు, భేండాభైరవాంతకుండననియుఁ బ్రజలు పొగడుచుందురు. నీవు కొంతకాలము రాజ్యపరిపాలనం బొనర్చి. పిమ్మట నీపుత్రుల నభిషిక్తులఁగాఁ జేసి కలాపగ్రామంబున మూలక రాజాదులంగూడి తపంబాచరించుచుండుము. కలికాలముగాన అపుడపుడు దుర్మార్గులను

సంహరించి సన్మార్గులను రక్షించి ధర్మస్థాపనం బొనర్చెదవని దేవతల వేడికోలు నీకు విన్నవించియున్నవాఁడ. నీవంశంబున మహాధర్మశీలురైన రాజులు జనియించి ప్రజాపరిపాలనం బొనరింతురు. నీకు సార్వభౌమాభిషేకం బొనరించి రమ్మని సర్వనదీ సముద్రోదకముల నీకలశంబునం జేర్చి దేవత లొసంగియున్నవా" రనినమాత్రముననే సభవారందఱు సమ్మతించిరి. విజయనగ రేశ్వర మశ్శిలానులకు గట్లు విడిపింపఁబడియె. సుబ్రహ్మణ్యశర్మ, సూర్యనారాయణ శాస్త్రి, విశ్వావసుశర్మాదులు సిద్ధపురుషునానతిచేఁ బట్టాభిషేకసుముహూర్తము నిశ్చయించి మంత్రములం జెప్పుచుండ నరేంద్రచంద్రుఁడు తనకుమారునకు యువరాజ్య లాంఛనం బగు స్వర్ణపట్టిక ముఖంబునంగట్టె. సిద్ధపురుషుం డభిషేకించి స్వర్ణరత్నవిరాజమానంబైన కిరీటమకరకుండలాంగదాదులు శిరఃకర్ణభుజభాగంబుల నలంకరించె. సుశీలాసహాయముచే ప్రియంవదాదేవి మంగళాక్షత లొసంగె. భూసురులు ఆశీర్వచనంబు లొసర్చిరి. విభావసు నరేంద్రచంద్రాది వృద్ధరాజులు దీవించిరి. భేరీభాంకారాది మంగళధ్వనులు చెలరేఁగె. నిట్లు మహావైభవమున సార్వభౌమరాజ్యాభిషేకంబైన యనంతర మందఱు వినునట్లుగా శ్రీపాదుని చెంతనున్న జాబుఁ గైకొని విశ్వావసుశర్మ లేచి "మహాపురుషులారా! ఇది మహోత్సవసమయము. భువనమోహినీదేవిగారిమ్మహాత్ముని కొసంగిన సందేశలేఖం జదివెద వినుఁడు.

"శ్రీకళాభానుభూపాలా.

శా. శ్రీరంజిల్ల పసిండిచాయగల నీశృంగారరూపంబునన్
సాహోదారదిశావిజృంభితయశస్సామ్రాజ్యభాగ్యంబునన్

క్రూరారీంధనహవ్యవాహసమశక్తిస్ఫారశౌర్యంబు వో
రూరన్ భూసురవర్యుఁ డెన్నగను నేనుత్సాహినై యెప్పుడున్.

శా. నీపాదాబ్జమరందగంధవతినై నీధ్యానమాహాత్మ్యనై
నీపారాయణసువ్రతప్రతిభనై నేనుందు నిక్కంబుగా
భూపాలాత్మజ శీఘ్రయానమున సంపూర్ణాదరాయత్తతన్
గాపాడంగదె రాగదే దయ సదాకళ్యాణసంధాయకా.

సీ. వేవ నాసందేశభావంబు మరువక యెప్పుడు వచ్చెదో యిందువంశ
వచ్చి కాదనక నన్ వరియించి కళ్యాణ మెప్పుడు జేసెదో యిందువంశ
చెంది సద్గతిమార్గసిద్ధపూర్ణాశయముల్ యెప్పుడు గాంచెదో యిందువంశ
కాంచి దివ్యానందకైవల్యసామ్రాజ్య మెప్పుడు వడసెదో యిందువంశ

గీ. గాన నీయాన నామనఃప్రాణదాన
మేను మేనుయుతంబుగ మీకొసంగి
నాను నానోము సఫలంబుగా నొనర్చి
భార్యగాఁ గొను మోకళాభానుభూపా."

(స్వస్త్యస్తు)

భువనమోహినీదేవి.

చదివి ఫలమంత్రాక్షతలు గైకొని పత్రికాసమేతముగా కళాభానున కొసంగె. సిద్ధపురుషుఁ డిట్లనియె. "వసుంధరసార్వభౌమా! యీభువనమోహినీదేవి మహాలక్ష్మియంశముచే భువనేశ్వరీవరప్రసాదమున మహాసత్యసంధుఁడైన విభావసుమహారాజునకుం జనియించె. అట్టిపరదేవతాస్వరూపిణి వితరరాజపుత్రులకు లోమకేశున కొసంగఁ బ్రయత్నించిన యామె వరించునే? యిట్లని యామెకు స్ఫురింపలేదుగాని విద్యామేధాశక్తిచే వందలకొలఁదనరుఁ డగు మహామహావనప్రతాపైశ్వర్య

విద్యావంతుఁడు వరుఁడు కావలెనని కోరుచుండె నీవు నీమహా దేవిని పాణిగ్రహణం బాచరింపుము. శ్రీపాదశర్మసుశీలలకు వివాహ మొనరింపుఁ" డని యతం డంతర్హితుండయ్యె. బేతాళాదులతో సర్వజనులును పాంచాలదేశమున మణిస్యందనముం బ్రవేశించిరి. కాశీప్రయాగలనుండి శ్రీదేవి సునీతులను పిలిపించిరి. వీరసేనుఁ డెప్పటియట్లు సర్వసైన్యాధిపత్యశస్త్రంబును స్వీకరించి తనరాజునకే తాను సహాయం బొనరించితినని సంతోషమున మైమఱచియుండె. శబరార్భకులను రప్పించిరి. నైమిశారణ్యమహర్షుల యనుమతిచే వివాహముహూర్తము నిశ్చయించిరి. లోమకేశునకు రాజవంశంబునకుం జేరిన యొక కన్యకను సమకూర్చిరి. దుశ్శీలాదుల కారాజ్యముననేదియో గొప్పయధికార మొసంగఁబడియె. చోరలు తమయపరాధమునకుఁ బశ్చాత్తాప మొందుచు రాజునకు భక్తులై కళాభానునకు దాసులై బేతాళునకు భయపడుచు శబరార్భకులకు జంకుచు నిష్కపటతచేఁ దమయధికారములు నెఱవేర్చుచుండిరి. ముహూర్తసమయ మరుదెంచె. మహావైభవముచేఁ గళాభానుభువనమోహినీదేవి వివాహ మొకచోటను, శ్రీపాదసుశీలావివాహ మొకచోటను, లోమకేశవివాహ మొకచోటను జరగంబడియె. తగువైభవములతో మహేంద్రనరమునకుం జనిరి. యాంధ్రరాజ్యసింహాసనారూఢుఁడైన తమతండ్రికి నమస్కరించి తానును యువరాజ్యపట్టభద్రుఁడై శ్రీపాదుని మంత్రిత్వముతో వీరసేనుని సైన్యాధిపత్యము (బేతాళమిత్రత్వముతో భూతములతో రాజ్యంబేలుచుండి నరేంద్రచంద్రుఁడు సహాయముతో) తపోవనంబున కరిగె. కళాభానువసుంధరుఁడతిధర్మముగా

రాజ్యపరిపాలన మాచరించుచు భువనమోహినీదేవితో యిష్టోపభోగములొందుచుండ నిరువురుపుత్రు లుద్భవిల్లిరి. వారిలో రెండవవాఁడైన భానుమంతుఁడు మాతామహగోత్రంబునకు వంశకర్తగా నొసంగంబడియె. జ్యేష్ఠపుత్రుఁడైన రాజనరేంద్రుఁడు తండ్రిచెంత సకలధర్మంబు లెఱింగి వర్ధిల్లుచుండె.

కళాభానువిజయము

సంపూర్ణము.

మంగళం

స్వస్త్యస్తు.

శాంతిః. శాంతిః. శాంతిః.

ఉ. ప్రాకటయుల్బకమ్మయనుబ్రాహ్మణుఁడన్ వరపంచరత్నసు
శ్లోకమహార్ణవాబ్జుఁడగు సూరపపుత్రుఁడ సుబ్బరామసా
ఖ్యాకలితుండ శౌనకసమన్ శుభగోత్రయజుర్మహాగమ
శ్రీకరుఁడే నొసంగెదను జేకొనుమీ సుమ మాంధ్రభారతీ.

చెన్నపురి : గోపాలకృష్ణ ముద్రాక్షరశాలయందు ముద్రితము:—1927

సహస్రకంఠ రామాయణము.

వచనకావ్యము.

(అనఁగా వేయిశిరములుగల రావణునిచరిత్రము.)

ఈ కావ్య మందఱికిని సులభముగాఁ దెలియునట్లు మూలగ్రంథమును మఱి యితరపురాణ గ్రంథముల ననుసరించి తేటతెనుఁగుమాటలలో వ్రాయఁబడి చేతికిమిడికగనుండు డెమ్మి 8-పేజీలసైజున రమారమి 200పుటలుండులాగునఁ జక్కగ ముద్రింపఁబడి సిద్ధముగనున్నది. ప్రతులు కొద్దిగ ముద్రించినాముగనుక చదువఁగోరువారు శీఘ్రముగ ఈక్రిందిచిరునామాకు ఆర్డరిచ్చి తెప్పించుకొందు రని కోరుచున్నాము. దీని వెల, సాధారణప్రతి రు. 1-0-0 దళసరిప్రతి రు. 1-4-0

పోస్టుజార్జిప్రత్యేకము.

ఇందు శ్రీరామచంద్రుఁ డశ్వమేధయాగము చేయుటయు, సహస్రకంఠరావణుఁడు మాయోపాయమున నాయాగాశ్వముం గొనిపోయి దనపట్టణమున దాచియుంచుటయు, దాని నెఱిఁగి శ్రీరాముఁడు వానిమీఁద యుద్ధమునకై సైన్యము నాయత్తపఱచుకొని బయలుదేఱిపోయి యాంజనేయుని రాయబారము బంపుటయు, నాతఁడు శుకరూపముదాల్చి పోయి యాసహస్రకంఠునిసింహాసనముపై వ్రాలి యాతనితో సంభాషించుచుఁ దనకోఁతిరూపమును జూపి తోఁకఁబెంచి పీఠముగా నమర్చుకొని సామదానోపాయంబుల నాతనికి బుద్ధిచెప్పుటయు, నదివిని రావణుఁడు కోపగించుకొనుటయుఁ, దర్వాత నాంజనేయుఁడు సహస్రకంఠుని శృంగభంగ మొనర్చి రాముని

యొద్దకు వచ్చుటయు మున్నగు ఘట్టములందు ఆంజనేయుఁడు చేయుసాహసము లెంతయు వర్ణనాతీతములు. చదివినఁగాని తృప్తియుండదు. రావణుఁడు సేయు మాయోపాయము లత్యద్భుతములు. వానిని శ్రీరామచంద్రుఁడు సంహరించి యాగము నెఱవేర్చుట యెంతయుఁ గొనియాడఁదగినవి. ఇరుపార్శ్వములయందును యుద్ధవీరులసామర్థ్యము వేనోళ్లఁ బొగడఁదగినవి. వేయేల? ప్రతిస్త్రీపురుషులు బాలురును తప్పక చదివి తీరవలయును భక్తిరసప్రధానమగు చరిత్రము.

శతకంఠ రామాయణము.

వచనకావ్యము.

(అనఁగా నూఱుశిరములుగల రావణునిచరిత్రము.)

ఈకావ్య మందఱికిని సులభముగాఁ దెలియునట్లు మూలగ్రంథమును మఱియితరపురాణగ్రంథముల ననుసరించి తేట తెనుఁగుమాటలతో వ్రాయఁబడి చేతి కిమిడికగలిగి యుండునట్లు డెమి 8-పేజీల సైజున రమారమి 200 పుటలుండు లాగునఁ జక్కఁగా ముద్రింపఁబడి సిద్ధముగనున్నది. ప్రతులు కొద్దిగనే ముద్రించియున్నాము గనుక చదువఁగోరువారు శీఘ్రముగ ఈక్రిందిచిరునామాకు ఆర్డరిచ్చి తెప్పించుకొందురని కోరుచున్నాము. సాధా ప్రతి రు. 1-0-0 దళసరి ప్రతి రు.1-4-0.

పోస్టుజార్జి ప్రత్యేకము.

ఇందు శ్రీరామచంద్రుఁడు దశకంఠ రావణుని సంహారము చేసినయనంతరము అయోధ్యకువచ్చి పట్టాభిషిక్తుఁడై రాజ్యపాలనము చేయుచున్నప్పుడు దశకంఠ రావణుని మరణవా

ర్తవిని వాని జ్ఞాతియగు శతకంఠరావణుఁ డనువాఁడు శ్రీరామ చంద్రునియందుఁ జాల కోపము గొన్నవాఁడై రాముని సంహ రింపఁ దలంపుగొనుటయు, బ్రాహ్మణులను సాధువులను గోవులను మహర్షులను బాధింపఁ దొడంగినగాని శ్రీరా ముఁడు యుద్ధమునకు రాఁడని సహచరులవలన విని వారల బాధించుచుండుటయు మిక్కిలి యసూయతను ఘోరము ను గలిగించును. అంత వసిష్ఠాదిమహర్షులవలన నాశతకంఠుని దుండగములను శ్రీరామచంద్రుండు విని వారి కథయుప్రదాన మొసంగుట గరుణారస మొలుకుచుండును. రాముఁడు విభీష ణ సుగ్రీవాదులవలన సైన్యము నాయత్తపఱచికొని యుద్ధము నకు వెడలి యాంజనేయుని రాయబారముబంపుటయు, ఆది పరాశక్తియగు జానకి శతకంఠరావణుని సంహారమొన ర్చుటయు మున్నగుఘట్టములు అత్యంతవర్ణనీయములు. వేయే ల? ప్రతిస్త్రీపురుషులు బాలురును ముఖ్యముగఁ జదివితీర వలయును. మిక్కిలి భక్తిరసపూరితమైన చరిత్రము.

స్త్రీవ్రతరత్నావళి.

ఇందు యేఁబదితొమ్మిదివ్రతములు కలవు. ఒక్కొక్క వ్రతమును అనుష్ఠింపవలయుననే బుద్ధికిఁ దోఁచును. ప్రతివ్రత ముయొక్కఫలితమును విశదముగ వ్రాయఁబడియున్నది. కావున స్త్రీలందఱును దీనిని దప్పక చదివి యనుష్ఠించిన సకల సౌభాగ్యములఁ బొందగలరు. దీని వెల రూ. 1-0-0

వీరభారతి కంపెని,

నెం 36, ఆరుముగంమొదలివీధి, చాకలపేట, మదరాసు.